ఈడ్పుగంటి వారి

[12 రాశులకు]

# రాశిఫలాలు

(మాసవారి ఫలితాలతో)




నవగ్రహ మండల ధ్యాన శ్లోకము, నవగ్రహ స్తోత్రములు, శ్రీ రుద్రనమక త్రిశతి నామావళితో
సహా ప్రతి ఒక్కరూ వివిధ సందర్భాలలో పఠించవలసిన అతిముఖ్యమైన శ్లోకాలు




పంచాంగ కర్త

విశ్వవిద్యాలయ అగ్రశ్రేణి

తొలి మహిళా జ్యోతిష, వాస్తు శాస్త్ర పట్టభద్ర, జాతీయ అవార్డు గ్రహీత జ్యోతిష కళానిధి,
జ్యోతిష రత్నాకర, జ్యోతిష చూడామణి, జ్యోతిష దీప్తి, జ్యోతిర్వాస్తు విజ్ఞాన దీపిక

**డా॥ ఈడ్పుగంటి పద్మజారాణి**

ఎం.ఎస్సీ (గణితం), ఎం.ఎడ్., ఎం.ఏ. (తెలుగు), ఎం.ఏ. (సంస్కృతం), ఎం.ఏ (జ్యోతిషం), ఎం.ఏ. (ఫిల్),
పి.జి. డిప్లొమా (ఇంజనీరింగ్ వాస్తు), ఎం.ఫిల్., పి.హెచ్.డి


Dr Edupuganti Padmaja Rani

# నవగ్రహ మండల ధ్యాన శ్లోకములు

శ్లో॥

**ఆదిత్యాయచ సోమాయ మంగళాయ బుధాయచ**
**గురుశుక్ర శనిభ్యశ్చ రాహవే కేతవే నమః ॥**

## నవగ్రహ స్తోత్రములు

| | | |
|---|---|---|
| **రవి** : | జపాకుసుమ సంకాశం । కాశ్యపేయం మహాద్యుతిం<br>తమోరిం సర్వపాఘ్నం । ప్రణతోస్మి దివాకరం॥ | **6 వేలు** |
| **చంద్ర** : | దధి శంఖ తుషారాభం । క్షీరోదార్ణవ సంభవం<br>నమామి శశినం సోమం । శంభోర్ముకుట భూషణం ॥ | **10 వేలు** |
| **కుజ** : | ధరణీగర్భ సంభూతం । విద్యుత్కాంతి సమప్రభం ।<br>కుమారం శక్తి హస్తం । తం మంగళం ప్రణమామ్యహం ॥ | **7వేలు** |
| **బుధ** : | ప్రియంగు కలికాశ్యామం । రూపేణ ప్రతిమం బుధం<br>సౌమ్యం సత్వగుణోపేతం । తం బుధం ప్రణమామ్యహం ॥ | **17 వేలు** |
| **గురు** : | దేవానాంచ ఋషీనాంచ । గురుం కాంచనసన్నిభం<br>బుద్ధిమంతం త్రిలోకేశం । తం నమామి బృహస్పతిం॥ | **16 వేలు** |
| **శుక్ర** : | హిమకుంద మృణాళాభం । దైత్యానాం పరమంగురు<br>సర్వశాస్త్ర ప్రవక్తారం । తం భార్గవం ప్రణమామ్యహం ॥ | **20 వేలు** |
| **శని** : | నీలాంజన సమాభాసం । రవిపుత్రం యమాగ్రజం<br>ఛాయామార్తాండ సంభూతం । తం నమామి శనైశ్చరం ॥ | **19 వేలు** |
| **రాహు**: | అర్ధకాయం మహావీరం । చంద్రాదిత్య విమర్ధనం<br>సింహికాగర్భ సంభూతం । తం రాహుం ప్రణమామ్యహం ॥ | **18 వేలు** |
| **కేతు** : | పలాశ పుష్ప సంకాశం । తారకాగ్రహ మస్తకం<br>రౌద్రం రౌద్రాత్మకం ఘోరం । తం కేతుం ప్రణమామ్యహం ॥ | **7 వేలు** |





# శ్రీ రుద్రనమక త్రిశతీ నామావళి

ఈ నామావళితో శివునికి అభిషేకం చేసి అరకేజీ నల్ల నువ్వులతో పూజ చేసి పావుకేజి బెల్లం నివేదించి ఆ నువ్వులు బెల్లం కలిపి చిమ్మిలిగా ఆవుకి పెట్టడం మంచిది. దాని వలన సకల పాపపరిహారం, సర్వరోగ నివారణ, అపమృత్యు దోషనివారణ. సకలశుభాలు చేకూరుతాయి. ఏలినాటి శని, అష్టమశని, అర్ధాష్టమశని, శనిదశాదోష నివారణ పొందవచ్చు.

ఓం రుద్రమన్యవే నమః
ఓం రుద్రేషవే నమః
ఓం రుద్రధన్వనే నమః
ఓం రుద్రబాహుభ్యాం నమః
ఓం నీలగ్రీవాయ నమః
ఓం సహస్రాక్షాయ నమః
ఓం మధుషే నమః
ఓం తేభోయ నమః
ఓం ఆయుధాయ నమః
ఓం అనాతతాయ నమః
ఓం ధృష్ణవే నమః
ఓం హిరణ్యబాహవే నమః
ఓం సేనాన్యే నమః
ఓం దిశాం చ పతయే నమః
ఓం వృక్షేభ్యో నమః
ఓం హరికేశేభ్యో నమః
ఓం పశూనాం పతయే నమః
ఓం సస్పింజరాయ నమః
ఓం త్విషీమతే నమః
ఓం పథీనాంపతయే నమః
ఓం బభ్లుశాయ నమః
ఓం వివ్యాధినే నమః
ఓం అన్నానాంపతయే నమః
ఓం హరికేశాయ నమః
ఓం ఉపవీతినే నమః
ఓం పుష్టానాంపతయే నమః
ఓం భవస్యహేత్యై నమః
ఓం జగతాం పతయే నమః
ఓం రుద్రాయ నమః
ఓం ఆతతావినే నమః

ఓం క్షేత్రాణాంపతయే నమః
ఓం సూతాయ నమః
ఓం అహంత్యాయ నమః
ఓం వననాంపతయే నమః
ఓం రోహితాయ నమః
ఓం స్థపతయే నమః
ఓం వృక్షాణాంపతయే నమః
ఓం మంత్రిణే నమః
ఓం వాణిజాయ నమః
ఓం కక్షాణాం పతయేనమః
ఓం భువంతయే నమః
ఓం వారివస్కృతాయ నమః
ఓం ఓషధీనాంపతయేనమః
ఓం ఉచ్చైర్ఘోషాయ నమః
ఓం ఆక్రందయతే నమః
ఓం పత్తీనాంపతయే నమః
ఓం కృత్స్నవీతాయ నమః
ఓం ధావతే నమః
ఓం సత్త్వనాంపతయే నమః
ఓం సహమానాయ నమః
ఓం నివ్యాధినే నమః
ఓం ఆవ్యాధినీనాంపతయే నమః
ఓం కకుభాయ నమః
ఓం నిషంగిణే నమః
ఓం స్తేనానాంపతయే నమః
ఓం నిషంగిణే నమః
ఓం ఇషుధిమతే నమః
ఓం తస్కరాణాంపతయే నమః
ఓం వంచతే నమః
ఓం పరివంచతే నమః

ఓం స్తాయూనాంపతయే నమః
ఓం నిచేరవే నమః
ఓం పరిచరాయ నమః
ఓం అరణ్యానాంపతయే నమః
ఓం సృకావిభోయ నమః
ఓం జిఘాగ్ంసద్భ్యో నమః
ఓం ముష్ణతాంపతయేనమః
ఓం అసిమద్భ్యో నమః
ఓం ప్రకృంతానాంపతయే నమః
ఓం ఉష్ణీషిణే నమః
ఓం గిరిచరాయ నమః
ఓం కులుంచానాంపతయే నమః
ఓం ఇషుమద్భ్యో నమః
ఓం ధన్వావిభ్యో నమః
ఓం ఆతన్వానేభ్యో నమః
ఓం ప్రతిదధానేభ్యో నమః
ఓం ఆయచ్ఛద్భ్యో నమః
ఓం విసృజద్భ్యో నమః
ఓం అస్యద్భ్యో నమః
ఓం విధ్యద్భ్యో నమః
ఓం ఆసీనేభ్యో నమః
ఓం శయానేభ్యో నమః
ఓం స్వపద్భ్యో నమః
ఓం జాగ్రద్భ్యో నమః
ఓం తిష్ఠద్భ్యో నమః
ఓం ధావద్భ్యో నమః
ఓం సభాభ్యో నమః
ఓం సభాపతిభ్యో నమః
ఓం అశ్వేభ్యో నమః
ఓం అశ్వపతిభ్యో నమః



Dr Edupuganti Padmaja Ra

ఓం ఆవ్యాధినీభ్యో నమః
ఓం వివిధ్యంతీభ్యో నమః
ఓం ఉగణాభ్యో నమః
ఓం తృగ్ంహతీభ్యో నమః
ఓం గృత్సేభ్యో నమః
ఓం గృత్సపతిభ్యో నమః
ఓం వ్రాతేభ్యో నమః
ఓం వ్రాతపతిభ్యో నమః
ఓం గణేభ్యో నమః
ఓం గణపతిభ్యో నమః
ఓం విరూపేభ్యో నమః
ఓం విశ్వరూపేభ్యో నమః
ఓం మహద్భ్యో నమః
ఓం క్షుల్లకేభ్యో నమః
ఓం రథిభ్యో నమః
ఓం అరథేభ్యో నమః
ఓం రథేభ్యో నమః
ఓం రథపతిభ్యో నమః
ఓం సేనాభ్యో నమః
ఓం సేనానిభ్యో నమః
ఓం క్షత్తృభ్యో నమః
ఓం సంగృహీతృభ్యో నమః
ఓం తక్షభ్యో నమః
ఓం రథకారేభ్యో నమః
ఓం కులాలేభ్యో నమః
ఓం కర్మారేభ్యో నమః
ఓం పుంజిష్టేభ్యో నమః
ఓం నిషాదేభ్యో నమః
ఓం ఇషుకృద్భ్యో నమః
ఓం ధన్వకృద్భ్యో నమః
ఓం మృగయుభ్యో నమః
ఓం శ్వనిభ్యో నమః
ఓం శ్వభ్యో నమః
ఓం శ్వపతిభ్యో నమః
ఓం భవాయ నమః
ఓం రుద్రాయ నమః

ఓం శర్వాయ నమః
ఓం పశుపతయే నమః
ఓం నీలగ్రీవాయ నమః
ఓం శతికంఠాయ నమః
ఓం కపర్దినే నమః
ఓం వ్యుప్తకేశాయ నమః
ఓం సహస్రాక్షాయ నమః
ఓం శతధన్వనే నమః
ఓం గిరిశాయ నమః
ఓం శిపివిష్టాయ నమః
ఓం మీఢుష్టమాయ నమః
ఓం ఇషుమతే నమః
ఓం హ్రస్వాయ నమః
ఓం వామనాయ నమః
ఓం బృహతే నమః
ఓం వర్షీయసే నమః
ఓం వృద్ధాయ నమః
ఓం సంవృధ్వనే నమః
ఓం అగ్రియాయ నమః
ఓం ప్రథమాయ నమః
ఓం ఆశవే నమః
ఓం అజిరాయ నమః
ఓం శీఘ్రియాయ నమః
ఓం శీభ్యాయ నమః
ఓం ఊర్మ్యాయ నమః
ఓం అవస్వన్యాయ నమః
ఓం స్రోతస్యాయ నమః
ఓం ద్వీప్యాయ నమః
ఓం జ్యేష్ఠాయ నమః
ఓం కనిష్ఠాయ నమః
ఓం పూర్వజాయ నమః
ఓం అపరజాయ నమః
ఓం మధ్యమాయ నమః
ఓం అపగల్భాయ నమః
ఓం జఘన్యాయ నమః
ఓం బుధ్నియాయ నమః

ఓం సోభ్యాయ నమః
ఓం ప్రతిసర్యాయ నమః
ఓం యామ్యాయ నమః
ఓం క్షేమ్యాయ నమః
ఓం ఊర్వర్యాయ నమః
ఓం ఖల్యాయ నమః
ఓం శ్లోక్యాయ నమః
ఓం అవసాన్యాయ నమః
ఓం వన్యాయ నమః
ఓం కక్ష్యాయ నమః
ఓం శ్రవాయ నమః
ఓం ప్రతిశ్రవాయ నమః
ఓం ఆశుషేణాయ నమః
ఓం ఆశురథాయ నమః
ఓం శూరాయ నమః
ఓం అవభిందతే నమః
ఓం వర్మిణే నమః
ఓం వరూథినే నమః
ఓం బిల్మినే నమః
ఓం కవచినే నమః
ఓం శ్రుతాయ నమః
ఓం శ్రుతసేనాయ నమః
ఓం దుందుభ్యాయ నమః
ఓం అహనన్యాయ నమః
ఓం ధృష్ణవే నమః
ఓం ప్రమృశ్యాయ నమః
ఓం దూతాయ నమః
ఓం ప్రహితాయ నమః
ఓం నిషంగిణే నమః
ఓం ఇషుధిమతే నమః
ఓం తీక్ష్ణేషవే నమః
ఓం ఆయుధినే నమః
ఓం స్వాయుధాయ నమః
ఓం సుధన్వనే నమః
ఓం స్రుత్యాయ నమః
ఓం పథ్యాయ నమః



ఓం కాట్యాయ నమః
ఓం నీప్యాయ నమః
ఓం సూద్యాయ నమః
ఓం సరస్యాయ నమః
ఓం నాద్యాయ నమః
ఓం వైశంతాయ నమః
ఓం కూప్యాయ నమః
ఓం అవట్యాయ నమః
ఓం వర్ష్యాయ నమః
ఓం అవర్ష్యాయ నమః
ఓం మేఘ్యాయ నమః
ఓం విద్యుత్యాయ నమః
ఓం ఈధ్రియాయ నమః
ఓం ఆతప్యాయ నమః
ఓం వాత్యాయ నమః
ఓం రేష్మియాయ నమః
ఓం వాస్తవ్యాయ నమః
ఓం వాస్తుపాయ నమః
ఓం సోమాయ నమః
ఓం రుద్రాయ నమః
ఓం తామ్రాయ నమః
ఓం అరుణాయ నమః
ఓం శంగాయ నమః
ఓం పశుపతయే నమః
ఓం ఉగ్రాయ నమః
ఓం భీమాయ నమః
ఓం అగ్రేవధాయ నమః
ఓం దూరేవధాయ నమః
ఓం హంత్రే నమః
ఓం హనీయసే నమః
ఓం వృక్షేభ్యో నమః
ఓం హరికేశేభ్యో నమః
ఓం తారాయ నమః
ఓం శంభవే నమః
ఓం సుయోభవే నమః

ఓం శంకరాయ నమః
ఓం మయస్కరాయ
నమః
ఓం శివాయ నమః
ఓం శివతరాయ నమః
ఓం తీర్థ్యాయ నమః
ఓం కూల్యాయ నమః
ఓం పార్యాయ నమః
ఓం అవార్యాయ నమః
ఓం ప్రతరణాయ నమః
ఓం ఉత్తరణాయ నమః
ఓం ఆతార్యాయ నమః
ఓం ఆలాద్యాయ నమః
ఓం శష్ప్యాయ నమః
ఓం ఫేన్యాయ నమః
ఓం సికత్యాయ నమః
ఓం ప్రవాహ్యాయ నమః
ఓం ఇరిణ్యాయ నమః
ఓం ప్రపథ్యాయ నమః
ఓం కింశిలాయ నమః
ఓం క్షయణాయ నమః
ఓం కపర్దినే నమః
ఓం పులస్తయే నమః
ఓం గోష్ఠ్యా నమః
ఓం గృహ్యాయ నమః
ఓం తల్ప్యాయ నమః
ఓం గేహ్యాయ నమః
ఓం కాట్యాయ నమః
ఓం గహ్వరేష్ఠాయ నమః
ఓం హ్రదయ్యాయ నమః
ఓం నివేష్ప్యాయ నమః
ఓం పాంసవ్యాయ నమః
ఓం రజస్యాయ నమః
ఓం శుష్క్యాయ నమః
ఓం హరిత్యాయ నమః

ఓం లోప్యాయ నమః
ఓం ఉలప్యాయ నమః
ఓం ఊర్వ్యాయ నమః
ఓం సూర్మ్యాయ నమః
ఓం పర్ణ్యాయ నమః
ఓం పర్ణశద్యాయ నమః
ఓం అసగురమాణాయ నమః
ఓం అభిఘ్నతే నమః
ఓం అఖ్ఖిదతే నమః
ఓం ప్రఖ్ఖిదతే నమః
ఓం కిరికేభ్యో నమః
ఓం దేవానాగ్ం నమః
ఓం హృదయేభ్యే నమః
ఓం విక్షీణకేభ్యోయ నమః
ఓం ఆమీవత్కేభ్యో నమః
ఓం రుద్రాయ నమః
ఓం తవసే నమః
ఓం కపర్దినే నమః
ఓం ద్విపదే నమః
ఓం చతుష్పదే నమః
ఓం గోఘ్నే నమః
ఓం పూరుషఘ్నే నమః
ఓం క్షయద్వీరాయ నమః
ఓం భగవతే నమః
ఓం పృథివ్యాం రుద్రేభ్యో నమః
ఓం అంతరిక్షే రుద్రేభ్యో నమః
ఓం దివి రుద్రేభ్యో నమః
ఓం అన్నేషుభ్యో నమః
ఓం వాతేషుభ్యో నమః
ఓం సర్వేషుభ్యో నమః
ఓం దశప్రాచీభ్యో నమః
ఓం దశదక్షిణాభ్యో నమః
ఓం దశప్రతీచీభ్యో నమః
ఓం దశోదీచీభ్యో నమః
ఓం దశోర్ధ్వాభ్యో నమః



Dr. Edupuganti Padmaja Rani

# తమ అవసరానికి అనుగుణంగా ప్రతి ఒక్కరూ వివిధ సందర్భాలలో పఠించవలసిన అతి ముఖ్యమైన శ్లోకాలు

### ఆపదలు తగ్గడానికి

(ఈక్రింది మంత్రం 108 సార్లు జపించవలెను)

గౌరీవల్లభకామారే కాలకూట విషాదన ।
మాముద్ధరాపదాంభోధేః త్రిపురఘ్నాంతకాంతక ॥

### సత్‌కార్య సిద్ధికి

(ఈక్రింది మంత్రం 108 సార్లు జపించవలెను)

ఆంజనేయ మహాబాహో హరిరాజ హరిప్రియ ।
త్వంమాంనిరీక్ష్య శీఘ్రంమే సత్కార్యం సఫలంకురు ॥

### సర్వకార్యసిద్ధికి

(ఈక్రింది మంత్రం 108 సార్లు జపించవలెను)

నమఃసర్వనివాసాయ సర్వశక్తియుతాయచ।
మమాభీష్టంకురుష్వాశు శరణాగతవత్సర ॥

### నిద్ర లేచిన తరువాత

(ఈక్రింది మంత్రం 21 సార్లు జపించవలెను)

కాశ్యాం దక్షిణా దిగ్భాగే కుక్కుటో నామ వై ద్విజ ।
తస్య స్మరణ మాత్రేణ దుస్స్వప్న శ్శుభదో భవేత్ ॥

### శత్రువులపై విజయం

(ఈక్రింది మంత్రం 21 సార్లు జపించవలెను)

మర్కటేశ మహోత్సాహ సర్వశోక వినాశన।
శత్రూన్ సంహర మాంరక్ష శ్రియందాపయమేప్రభో।

### కార్యసిద్ధి, అధికారుల ఆదరణ, ఉద్యోగప్రాప్తి

(ఈక్రింది మంత్రం 1108 సార్లు జపించవలెను)

శ్రీ రాజమాతంగ్యై నమః

### గృహప్రాప్తి - వాస్తు దోష నివారణ

(ఈక్రింది మంత్రం 1108 సార్లు జపించవలెను)

చింతామణి గృహాంతస్థా శ్రీమన్నగరనాయికా ॥

### భూ ప్రాప్తికి

(ఈక్రింది మంత్రం 1 గంటసేపు జపించవలెను)

శ్రీ వరాహాయధరణ్యుద్ధారణాయ నమ ॥



### గృహకలహ నివారణ - గృహసౌఖ్యం

(ఈక్రింది మంత్రం 1108 సార్లు జపించవలెను)

సదా శాంతాసదాశుద్ధా గృహచ్ఛిద్ర నివారిణీ ।
సత్సంతానప్రదారామా గ్రహోపద్రవనాశినీ ॥

### పురుషులకు వివాహసిద్ధి

(ఈక్రింది మంత్రం 108 సార్లు జపించవలెను)

విశ్వావసో గంధర్వరాజ కన్యాం సాలంకృతాం।
మమాభీప్సితాం ప్రయచ్ఛ ప్రయచ్ఛ నమః ॥

### స్త్రీలకు వైవాహిక జీవన సౌఖ్యం

(రోజుకు 2000 చొప్పున 40 రోజులు జపించవలెను)

హరిస్త్వామారాధ్య ప్రణతజన సౌభాగ్య జననీం ।
పుమానారీభూత్వా పురరిపు మపిక్షోభమనయత్ ॥
స్మరోపిత్వాం నత్వా రతినయనలేహ్యేనవపుషా ।
మునీనామప్యంతః ప్రభవతిహి మోహాయ మహతాం ॥

### సత్సంతాన ప్రాప్తి

(ఈక్రింది మంత్రం 1108 సార్లు జపించవలెను)

దేవకీసుత గోవింద వాసుదేవ జగత్పతే ।
దేహిమే తనయం కృష్ణ త్వామహం శరణం గతః ।
నమోదేవ్యై మహాదేవ్యై దుర్గాయై సతతం నమః
పుత్రసౌఖ్యం దేహిదేహి గర్భరక్షాం కురుష్వనః ॥

పుణ్యం పెరగడానికి, కార్యంలో విజయానికి పోటీ పరీక్షల్లో విజయానికి,
కోర్టు వ్యవహారాల్లో విజయానికి

**శ్రీరామ జయరామ జయజయ రామ** (3 గంటలు)

పోయిన వస్తువులు దొరకడానికి, ఇంటినుండి వెళ్ళినవారు తిరిగి రావడానికి,
అమ్మాయికి మంచి వరుడు లభించడానికి, అబ్బాయికి మంచి వధువు లభించడానికి,
శ్రమ, కాలం, ధనం, వ్యర్థం కాకుండా ఉండడానికి, అవసరానికి డబ్బు
సమకూరడానికి

రావలసిన డబ్బు రావడానికి –

**సుమంతో సుమంతో శ్రీ కార్తవీర్యార్జునాయ నమః** (3 గంటలు)



Dr Edupuganti Padmaja Rani

# నక్షత్రములు వాటికి సంబంధించిన పేర్లు

| నెం. | నక్షత్ర పాదములు, రాశులు | మొదటి అక్షరం | | | | గణము |
|---|---|---|---|---|---|---|
| 1. | అశ్వని 4 పాదములు మేషము | చూ | చే | చో | లా | దేవ |
| 2. | భరణి 4 పాదములు మేషము | లీ | లూ | ల | లో | మనుష్య |
| 3. | కృత్తిక 1వ పాదం మేషం, 2,3,4 వృషభం | ఆ | ఈ | ఊ | ఏ | రాక్షస |
| 4. | రోహిణి 4 పాదములు, వృషభం | ఓ | వా | వీ | వూ | మనుష్య |
| 5. | మృగశిర, 1,2 వృషభం 3,4 మిథునం | వే | వో | కా | కి | దేవ |
| 6. | ఆరుద్ర 4 పాదములు మిథునం | కూ | కం | జ్ఞ | ఛ్ఛా | మనుష్య |
| 7. | పునర్వసు 1,2,3 మిథునం 4 కర్కాటకం | కే | కో | హా | హీ | దేవ |
| 8. | పుష్యమి 4 పాదములు కర్కాటకం | హు | హే | హొా | డా | దేవ |
| 9. | ఆశ్లేష 4 పాదములు కర్కాటకం | డీ | డూ | డే | డో | రాక్షస |
| 10. | మఖ 4 పాదములు సింహం | మా | మి | మూ | మే | రాక్షస |
| 11. | పుబ్బ 4 పాదములు సింహం | మో | టా | టీ | టు | మనుష్య |
| 12. | ఉత్తర 1వ పాదం సింహం 2,3,4 కన్య | టే | టో | పా | పీ | మనుష్య |
| 13. | హస్త 4 పాదములు, కన్య | పూ | షం | ణ | ఠ | దేవ |
| 14. | చిత్త 1,2 పాదములు కన్య 3,4 తుల | పే | పో | రా | రి | రాక్షస |
| 15. | స్వాతి 4 పాదములు తుల | రూ | రె | రో | త | దేవ |
| 16. | విశాఖ 1,2,3 పాదములు తుల4 వృశ్చికం | తీ | తూ | తే | తో | రాక్షస |
| 17. | అనూరాధ 4 పాదములు వృశ్చికం | నా | నీ | నూ | నె | దేవ |
| 18. | జ్యేష్ఠ 4 పాదములు వృశ్చికం | నో | యా | యీ | యూ | రాక్షస |
| 19. | మూల 4 పాదములు ధనుస్సు | యే | యొ | భా | భీ | రాక్షస |
| 20. | పూర్వాషాఢ 4 పాదములు ధనుస్సు | భూ | ధా | ఖా | డా | మనుష్య |
| 21. | ఉత్తరాషాఢ 1వ పాదము ధనుస్సు 2,3,4 మకరం | బే | బో | జా | జి | మనుష్య |
| 22. | శ్రవణం 4 పాదములు మకరం | జూ | జే | జో | ఖా | దేవ |
| 23. | ధనిష్ఠ 1,2 మకరం 3, 4 కుంభం | గా | గీ | గూ | గే | రాక్షస |
| 24. | శతభిషం 4 పాదములు, కుంభం | గో | సా | సీ | సు | రాక్షస |
| 25. | పూర్వాభాద్ర 1,2,3, కుంభం 4 మీనం | సే | సో | దా | ది | మనుష్య |
| 26. | ఉత్తరాభాద్ర 4 పాదములు మీనం | దు | శ్యం | ఝా | థా | మనుష్య |
| 27. | రేవతి 4 పాదములు మీనం | దే | దో | చా | చి | దేవ |





# ✦✦ రచయిత్రి పరిచయం ✦✦

**పేరు** : **డా॥ ఈడుపుగంటి పద్మజారాణి**

**వృత్తి** : ప్రిన్సిపాల్, బి.ఎడ్. కళాశాల, హైదరాబాద్

**ప్రవృత్తి** : పద్మముఖి జ్యోతిర్వాస్తునిలయం...కన్సల్టెంట్

**భర్త** : శ్రీ ఈడుపుగంటి నందగోపాల్, ఎం.ఎస్సీ, ఎం.బి.ఎ.,
సీనియర్ మేనేజర్ (ఐ.టి), బ్యాంక్ ఆఫ్ బరోడా, హైదరాబాద్.

**విద్య** : ఎం.ఎస్సీ (గణితం), ఎం.ఎడ్, ఎం.ఏ, (తెలుగు), ఎం.ఏ. (సంస్కృతం),
ఎం.ఏ. జ్యోతిషం–గోల్డ్ మెడల్), ఎం.ఏ. (ఫిలాసఫీ), బి.ఎల్., బి.ఎడ్.
(థర్డ్ మెథడ్), ఎం.సి.వై.టి (యోగా), పి.జి.డిప్లొమా (ప్రొఫెషనల్ కౌన్సిలింగ్)
ఎం.ఫిల్(ఎడ్యు), పి.జి.డిప్లొమా (మెడికల్ ఆస్ట్రాలజీ)
పి.జి.డిప్లొమా (ఇంజనీరింగ్ వాస్తు), పి.హెచ్.డి.

**గౌరవ డాక్టరేట్** : ఇంటర్ అమెరికన్ యూనివర్సిటీ ఫ్లోరిడా (అమెరికా)
(జ్యోతిషంలో అంతర్జాతీయ స్థాయిలో)

**ఇతర రంగములు** : ఆధ్యాత్మిక, యోగా, సాహిత్య, జ్యోతిష, వాస్తు, సంఖ్యా శాస్త్రాలు, జ్యోతిషం,
వాస్తు ద్వారా ప్రొఫెషనల్ కౌన్సిలింగ్

**ముద్రిత రచనలు** : నటులు – జాతక యోగాలు,
యోగులు – యోగ జాతకులు,
ఖర నామ సంవత్సర నుండి పంచాంగ రచన

**అవార్డులు / టైటిల్స్ (జ్యోతిషంలో)** : జ్యోతిర్వాస్తు విజ్ఞాన సంస్థ, హైదరాబాద్ వారి బంగారుపతకం,
కులపతి స్మారక పురస్కార్, జ్యోతిర్ వాస్తు ప్రజ్ఞా విశారద,
జ్యోతిష విశ్వ విజయ్, సంకట మోచనాచార్య (కలకత్తా)
జ్యోతిష చూడామణి మహర్షి కాలజ్ఞానం పత్రిక వారి పునస్కారం
జ్యోతిష రత్నాకర భవిష్య వాణి మాసపత్రిక వారి పునస్కారం

**అవార్డులు / టైటిల్స్** : కృషి రత్న, మాతృశ్రీ, ప్రకృతి మాత,
ఎన్.టి.ఆర్ పంచరత్న స్మారక పురస్కారం, ఎక్సలెన్సీ అవార్డు,
ఉగాది పురస్కారం ఆం.ప్ర. సాంస్కృతిక శాఖ

**శుభం**



Dr Edupuganti Padmaja Ra



# మేషరాశి :

**అశ్వని 1,2,3,4 పాదములు**
**భరణి 1,2,3,4 పాదములు కృత్తిక 1వ పాదము**

**ఆదాయం 14 - వ్యయం 02 రాజపూజ్యం 04 - అవమానం 05**

స్వస్తిశ్రీ చాంద్రమాన శ్రీ జయనామ ఉగాది నుండి మేషరాశి వారికి గురుడు 18.06.2014 దాకా తృతీయమున మిథునరాశియందు ఆ తర్వాత నుండి చతుర్థమున కర్కాటకరాశియందు, రాజ్యాధిపతి, లాభాధిపతియైన శని నవంబర్ 2 దాకా సప్తమమున తులారాశియందు ఆ తరువాత నుండి అష్టమమున వృశ్చికరాశియందు సంచరించును. అలాగే రాహువు జూలై 12 వరకు సప్తమమున తులలో శనితో కలసి, అటుపిమ్మట షష్టమమున కన్యారాశియందు సంచారము. ఇక కేతువు లగ్నమున మేషరాశియందు జూలై 12 వరకు అటు తర్వాత వ్యయమున మీనరాశియందు సంచారము చేయుట జరుగును. గురుడు తృతీయ సంచారముచే జూన్ 18 వరకు దూరప్రాంత ప్రయాణములు, పుణ్యక్షేత్ర సందర్శన, మిత్రులనుండి చక్కని సహాయ సహకారములు, ప్రోత్సాహము లభిస్తుంది. స్నేహితుల వలన శుభవార్తా శ్రవణము, దగ్గర ప్రయాణములు సైతం కలసివచ్చే అవకాశాలు మెండు. చేతికి రావలసిన ధనము చేతికి అందుతుంది. ఆర్థిక సమస్యలు పరిష్కారము. పెద్ద పరిశ్రమలు ప్రారంభించే వారికి నూతన పథకాలు, ప్రణాళికలు వేసుకుంటారు. ఉన్న స్థానాన్ని అభివృద్ధి పరచుకుంటారు. గురువులు, పెద్దలు సహకారంతో అనుకున్న లక్ష్యాన్ని సాధిస్తారు. గురు ప్రభావము వలన వ్యాపారములో ఇబ్బంది పెట్టే సిబ్బందిని, భాగస్తులను తొలగిస్తారు. జీవిత భాగస్వామితో సమస్యలు సర్దుబాటు అవుతాయి. ఉన్నతవిద్యను ఆశించే విద్యార్థుల లక్ష్యము నెరవేరుతుంది. వివాహ ప్రయత్నాలు ఫలిస్తాయి. విదేశీ వ్యవహారాలు చాలావరకూ కలసివస్తాయి. శని తులలో సప్తమ సంచారముచే భాగస్వాములతో విభేదాలు, ఇతరుల మాటలు వినటంవలన దగ్గరవార్ని దూరం చేసుకోవటం, దూరప్రాంత ఉద్యోగావకాశాలు, విదేశీ సంస్థలలో వృత్తి, విదేశీ మిత్రుల కలయిక ఉంటుంది. తల్లికి, గృహమునకు దూరంగా ఉండుట, ఋణ సమస్యలు, శత్రువుల వలన ఇబ్బందులు, భార్యకు అనారోగ్య సూచనలుండవచ్చు. తల్లిదండ్రుల సహకారం తగ్గటం, పిల్లలకి దూరంగా ఉండటం లేదా సంతానంతో విభేదాలు, విద్యార్థులు తల్లిదండ్రులకి దూరంగా విద్యాపరంగా వెళ్ళటం, వాహనాలు రిపేరు, పాత వాహనాలను అమ్మటం, గృహమార్పు లేదా స్థానచలనం మొ॥ అవకాశాలున్నాయి. విద్యార్థులకి చదువుపైన శ్రద్ధపెట్టటం చాలా అవసరమైన సమయము. తల్లిదండ్రులకి వైద్యపరమైన ఖర్చులు పెట్టవలసిన అవకాశాలున్నాయి. రాహువు సప్తమమున సంచారము వలన జూలై 12 దాకా భాగస్వాములకు సరియైన వారిని ఎన్నుకోవలసిన సమయము లేదా మోసాలకి గురి అయ్యే సూచనలు క్రొత్తగా ఎన్నుకునేముందు ఆచితూచి అడుగు వేయటం కీలకం! వివాహాలు సైతము వాయిదాపడే అవకాశాలు. వ్యసనాలబారినపడే అవకాశాలు, సాధ్యమైనంతవరకూ చెడు అలవాట్లకి దూరంగా ఉండటం మేలు. చెడు వ్యక్తుల స్నేహము, సహకారము వల్ల ఇబ్బందులు అధికము. అందుచే అత్యంత జాగరూకత అవసరము. చేయని నేరాలు, నిందలకు గురి అవ్వటం, ప్రయాణంలో విలువైన వస్తువులు చేజారే అవకాశాలు కేతువు లగ్నంలో ఉండటం వలన మానసిక అశాంతి. నిర్ణయాలు సరిగా తీసుకోలేక పోవటం, నూతన వ్యక్తులు, గురువులు ఆధ్యాత్మిక, పుణ్యకార్యక్రమాలలో ప్రోత్సాహం, పాల్గొనటం. బద్ధకం, శరీరంపై శ్రద్ధ తగ్గటం, నరాల వ్యాధులకి అవకాశాలు. పనులు వాయిదా వేసే మనస్తత్వము, ముఖ్యమైన విషయాలలో చురుకుదనం తగ్గటం, ఆరోగ్యపరంగా నిరాశ, నిస్పృహ, పురాణ శ్రవణం, ఆశ్రమాల పర్యటన, మంచి విషయాలపై ఆసక్తి, ఆయా రంగాల వ్యక్తులను కలవటం మొ॥నవి జరిగేందుకు అవకాశాలున్నాయి. వాహన ప్రమాదములు, శత్రువులదాడి మొ॥నవి జరుగకుండా పరిహారాలు పాటిస్తే మంచి ఫలితాలుంటాయి. ఇక జూన్ 18 తర్వాత స్థిరాస్తులు, గృహ ప్రయత్నములు జరుగుతాయి. గృహ, వాహన యోగములు. విద్యలో శ్రద్ధ పెరుగుతుంది. అభివృద్ధి లభిస్తుంది. తల్లిగారి ఆరోగ్యము బాగుంటుంది. గృహవాతారణం చక్కగా ఉంటుంది. శుభకార్యాలు జరుగుతాయి. ప్రాథమిక విద్యలో అభివృద్ధి, ఆకస్మిక ధనలాభము, పెద్దల ద్వారా ఆస్తులు, విలువైన వస్తువులు లభ్యము. నూతన ఉద్యోగ ప్రయత్నాలు, కంప్యూటర్స్,





సాఫ్ట్‌వేర్ రంగాలలో అభివృద్ధి. ట్రాన్స్‌ఫర్‌లు, స్వంత ప్రాంతానికి రావాలన్న ఆకాంక్ష, ఆశలు ఫలిస్తాయి. గృహ, శుభ, వ్రత, పూజా, పుణ్యక్షేత్రాల ఖర్చులు. తల్లిగారికి విలువైన ఖర్చులు పెట్టటం మొదలైనవి మంచి ఖర్చులు జరుగు సూచన. ఇక నవంబర్ 2 తర్వాత శని అష్టమస్థానమున వృశ్చికరాశియందు ప్రవేశము వలన పదవీభంగాలు, రాజకీయనాయకులకి ఇబ్బందులు, అవమానములు, వృత్తిపరంగా చికాకులు, గతంలో తప్పులకి ఇపుడు పనిష్మెంట్‌లు, పరువు, ప్రతిష్ఠ భంగం, కుటుంబ సభ్యుల మధ్య కలహాలు, అపార్థాలు, ఒకరితో ఒకరికి చికాకులు, విమర్శలు. దూరము అవ్వటం, సమయానికి ధనము అందక ఆర్థిక ఇబ్బందులు, మాటవల్ల గొడవలు, సంతానంతో వ్యతిరేకత, సంతానం దూరం అవ్వటం మాటలవలన, చెడువార్తలు వినాల్సి రావటం మొ॥ చికాకులు అధికంగా వుంటాయి. (శనికి సంబందించి 'అష్టమశని'కి శాంతి, జపాలు, శివునికి అభిషేకం మంచి ఫలితాలు ఇవ్వటం వుంటుంది.) రాహువు/కేతువు జూలై 12 తర్వాత 6, 12 స్థానాల్లో సంచారముచే గ్యాస్ట్రిక్ సమస్యలు, న్యాయస్థానాల్లో పాతకేసులు పరిష్కారము అనుకూలంగా అయినా నష్టముండవచ్చు. వృత్తిలో (డాక్టర్లు, ప్లీడర్లు) అభివృద్ధి వుంటుంది. రాహువు 6వ ఇంట కన్యారాశి యందు సంచారము ఆ కాలమునందు సంవత్సరాంతము వరకూ కూడా పాతబాకీలు వసూలు, అన్యాయ మార్గంలో ధనార్జనచేయువారికి ధనసంపాదన పెరగటం, అనవసరమైన ఖర్చులు అధికముగా జరగటం సూచన. కేతువు మీనములో వ్యయమున సంవత్సరాంతము వరకూ వుండుటచే పుణ్యకార్యక్రమాలు దేవాలయ ఖర్చులు, అనాధాశ్రమాలు, హాస్పిటల్స్,కి విరాళాలు ఇవ్వటం, గుప్తదానాలు వుంటాయి.

లగ్న అష్టమాధిపతియైన కుజుడు కన్యారాశియందు జూలై 13 వరకు షష్టమ సంచారము వలన న్యాయస్థానములో విజయాలు, వైద్య, న్యాయవాద వృత్తి ప్రోత్సాహం, శత్రువులపై విజయము, ఆరోగ్యం బాగుంటుంది. ప్రత్యర్థులకన్న ముందుంటారు. ఎలక్షన్స్, పోటీపరీక్షలు, ఇంటర్వ్యూలలో మంచి ఫలితాలు. ఉన్నత విద్యనిమిత్తము ఋణప్రయత్నాలు ఫలించుట, కోర్టు సమస్యలు నెరవేరటం! ఆశించిన ఫలితాలు పొందటం జరుగుతుంది. కుజుడు సప్తమమున (తులారాశియందు) సెప్టెంబర్ 3 దాక వున్న సమయమున భాగస్వామ్యముల మధ్య విబేధాలు మీకే అనుకూలముగా వుంటాయి. అనుకూలంగా లేని వ్యక్తులు దూరము అవుతారు. వృత్తిలో కీలకమైన మార్పులు జరుగుతాయి. అదనపు ఆదాయానికి చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. కుటుంపబరమైన ఖర్చులు పెరుగుతాయి. ఇక అష్టమస్థానమైన వృశ్చికరాశియందు అంగారకుడు (అక్టోబర్ 18వరకు) ప్రయాణాల్లో జాగ్రత్తలు అవసరము. ఎలక్ట్రిక్, సాహస కృత్యాలవారు వాహనాలు నడిపేవారు అప్రమత్తంగా వుండాలి. ఆకస్మిక ధనలాభం, కుటుంబ సభ్యుల మధ్య విభేదాలు, దగ్గర ప్రయాణాల్లో ప్రమాదాల సూచన. శరీరానికి గాయాలు అయ్యే అవకాశాలు, ధనము రావటము ఖర్చు అవటము జరుగుతుంది. (కుజుడు నడిచే సమయాల్లో పరిహారాలు పాటిస్తే అన్నివిధాల యోగదాయకంగా వుంటుంది. ముఖ్యంగా మంగళవారంనాడు హనుమంతునికి ఆకుపూజ, సుబ్రహ్మణ్యేశ్వరునికి పాలాభిషేకము చేసుకోవటం చాలా మంచిది.) ఇక నవమస్థానమైన ధనూరాశియందు కుజుడు (27 నవంబర్ వరకూ) దూరప్రయాణాలకి అవకాశము, పుణ్యక్షేత్ర సందర్శన, తండ్రిగారి సహకారం, అధికార రాజకీయ నాయకుల ప్రోత్సాహం, పెద్దవారితో కలసి నూతన వ్యవహారములు ఎగ్రిమెంట్స్‌కి అవకాశము, పార్టీలు మారే అవకాశముంటుంది. ఇంక అంగారకుడు దశమస్థానము అయిన మకరములో ఉచ్ఛలో (4 జనవరి దాక) చాలా స్పీడుగా వుంటారు. నూతన కార్యక్రమాల ప్రారంభం, రియల్‌ఎస్టేట్, భూముల కొనుగోలు ఆశాజనకంగా వుంటుంది. స్థిరాస్తులు పెరుగుతాయి. స్థిరాస్తుల అభివృద్ధి, కొత్తవెంచర్లు లాభసాటిగా వుంటాయి. పిల్లలు సహకరిస్తారు. కొత్త ఆలోచనలు అమలు పరుస్తారు. ఇక అంగారకుడు లాభస్థానమైన కుంభరాశియందు ప్రవేశము వలన (అనగా 12 ఫిబ్రవరి వరకూ వుండుట వలన) అధికమొత్తంలో ధనము చేతికి అందుతుంది. దూరప్రాంత స్నేహితుల నుండి అనుకున్న ప్రయత్నాలు ఫలిస్తాయి. రహస్య ఆదాయము లభించే అవకాశాలున్నాయి. వారసత్వంగాగాని, అదృష్టంగాగాని ప్రైజు, లాటరీద్వారా గాని లాభాలుంటాయి.

అంగారకుడు వ్యయస్థానమైన మీనరాశియందు (12 ఫిబ్రవరి నుండి) వుండుట వలన స్థిరాస్తి కొనుగోలు ప్రయత్నాలు, అన్నదమ్ములకి ఆర్థిక సహకారాలు అందిస్తారు. అనవసర వ్యయాలు మీకు



Dr. Eduruganti Padmaja Ra

ఎక్కువగా వుంటాయి. డిపాజిట్‌లు చేస్తుంటారు. ఋణాలు తీర్చటం, వైద్యపరమైన ఖర్చులు, శత్రువులపై కేసులు వేయటం, న్యాయపరంగా, వైద్యపరంగా, ఋణాలు, పెట్టుబడులకి అవకాశము. భూమి అభివృద్ధికి కృషి చేస్తారు.

## మేష రాశి - నెలవారీ ఫలితములు

**ఏప్రిల్ 1-7 :** ఇరుగుపొరుగుతో సత్సంబంధాలు, ఋణాలు వసూలు, జీవితభాగస్వామి నుండి ఆర్థికసహాయం, విద్యార్థుల అవసరాలకి, అభివృద్ధికి ధనవ్యయము, శత్రువులపై విజయము, భాగస్తులతో విభేదాలు ప్రభుత్వానికి చెల్లించాల్సిన పన్నులు చెల్లించుట.

**ఏప్రిల్ 8-15 :** దైవసంబంధ కార్యక్రమాల్లో పాల్గొనటం, యోగా, మెడిటేషన్, విద్యలపై ఆసక్తి, నిరుద్యోగులకు వుద్యోగ అవకాశాలు, జీవితభాగస్వామికి వృత్తిలో అభివృద్ధి, ఋణాలు తీర్చే ప్రయత్నాలు చెయ్యటం అన్నదమ్ములకి ఆర్థిక సహకారము, కోర్టు సమస్యలు పరిష్కారము, ఆనందపరంగా వుండటము.

**ఏప్రిల్ 16-22 :** వ్యక్తిగత హోదా పెరుగుదల, నాయకత్వ లక్షణాలు, ఇతరులపై ఆధిపత్యము, నూతన అగ్రిమెంట్స్, వృత్తిరీత్యా దూరప్రాంత ప్రయాణాలు భాగస్వాములు ఒప్పందాలు రద్దు, కుటుంబ ఆదాయము పెరుగుదల, శుభవార్తలు వింటారు. పుణ్యకార్యక్రమాలలో పాల్గొంటారు. మంచివారికి సహకరిస్తారు.

**ఏప్రిల్ 23-30 :** జీవితభాగస్వామితో ఆర్థిక సహకారము, బంధువులతో విరోధము వలన ఆర్థిక నష్టము, స్థిరాస్తులపై ఆదాయము లభిస్తుంది. క్రీడాకారులకి ప్రోత్సాహకరంగా వుంటుంది. నూతన ఒప్పందాలు చేసుకుంటారు. దగ్గరవున్న పుణ్యక్షేత్ర సందర్శన చేస్తారు.

**మే 1-7 :** కుటుంబంలో శుభకార్య నిర్వాహణలు జీవితభాగస్వామికి విలువైన కానుకలు, ధనం వెచ్చింపు, మేధావుల నుండి సలహాలు, సూచనలు చేస్తారు. తల్లితరపు బంధువులను కలుస్తారు, పోటీదారులపై విజయము సాధిస్తారు. భాగస్థుల మధ్య చెల్లించాల్సిన ధనము చెల్లిస్తారు. సెటిల్‌మెంట్ అనంతరము.

**మే 8-15 :** ప్రభుత్వోద్యోగుల హోదా పెరుగుతుంది. రాజకీయ నాయకులకి పేరు ప్రతిష్టలు. వాక్చాతుర్యంతో కుటుంబ సమస్యలు పరిష్కారము. కోర్టు సమస్యలు పరిష్కరించి రావాల్సిన ధనము వస్తుంది. బంధువుల సంబంధ శుభకార్యాలలో పాల్గొనటం, ఆత్మీయుల కలయికలు ఆనందంగా.

**మే 16-22 :** ఆచార వ్యవహారాలు, అలవాట్లలో మార్పు వస్తుంది. మంచి పనులకి ప్రోత్సాహము, దేవాలయ అభివృద్ధికి ప్రోత్సాహము, కుటుంబ అవసరాలకు విలువైన వస్తువుల సేకరణ వుంటాయి. నమ్మివారు మోసము చేస్తారన్న విషయాన్ని గమనిస్తారు. కుటుంబంలో ఒకరినుండి విమర్శలు ఎదుర్కొంటారు.

**మే 23-31 :** వ్యక్తిగత అవసరాలకి నూతన వస్త్రాలకి, అలంకార వస్తువులు సమకూర్చుకుంటారు. గృహమార్పిడి ప్రయత్నాలు ఫలిస్తాయి. స్థిరాస్తులపై పెట్టుబడి పెడతారు. విద్యార్థులు ఉన్నత విద్యా ప్రయత్నాలు ఫలిస్తాయి. హాస్టలు మొ॥వాటిలో ప్రవేశానికి సీట్లు లభిస్తాయి. స్త్రీలకు అనారోగ్యము.

**జూన్ 1-7 :** నూతన వ్యాపార ఒప్పందాల ప్రయత్నాలు చేస్తారు. భార్యాభర్తల మధ్య విభేదాలు, చెడ్డవ్యక్తుల పరిచయము వలన పేరు ప్రతిష్టల భంగము కలుగుతుంది. పిల్లలు కుటుంబ అవసరాలకి తగిన ఆర్థిక సహాయము చేస్తారు, మేధావులతో పరిచయాలుంటాయి. పోటీ పరీక్షలలో విజయము లభిస్తుంది.

**జూన్ 8-15 :** న్యాయవాదులు, ఉపాధ్యాయులకి ప్రోత్సాహకరంగా వుంటుంది. శ్రమకి తగిన గుర్తింపు, తల్లిగారి అనారోగ్యమునకు వైద్యుల సంప్రదింపులు. ముఖ్యమైన కార్యక్రమాలు వాయిదా పడతాయి. ఇరుగుపొరుగుతో సత్సంబంధాలు, శుభవార్తలు వింటారు. మంచి కార్యక్రమానికి



సహకరిస్తారు.

**జూన్ 16-22 :** స్థిరాస్తులపై ఆదాయము లభ్యము, మీ కుటుంబంలో ఒకరికి నూతన వుద్యోగము, నూతన వ్యాపార ఒప్పందాలు చేసుకోవటము, ప్రభుత్వ ఉద్యోగుల సహాయసహకారం ఋణ ప్రయత్నాలు ఫలిస్తాయి. విద్యార్థులు చదువులో ప్రోత్సాహకరంగా వుంటుంది. తల్లితరపు బంధువులు సహకరిస్తారు.

**జూన్ 23-30 :** క్రొత్తవిద్యను నేర్చుకునే ప్రయత్నాలు చేస్తారు. కుటుంబ అవసరాలకి జీవిత భాగస్వామి సహకరిస్తుంది. గృహము, ఇల్లు మారే ప్రయత్నాలు ఫలిస్తాయి. బంధుమిత్రులను కలుసుకుంటారు. గృహవాతావరణము ప్రశాంతంగా వుంటుంది. బంధువులతో సమస్యలు పరిష్కరించుకుంటారు.

**జూలై 1-7 :** ప్రారంభించిన పనులు అతికష్టంగా పూర్తి. శరీరము సహకరించిక ముఖ్యమైన పనులు వాయిదా, గృహములో శుభ, పుణ్య కార్యక్రమాలు నెరవేరుస్తారు. విద్యార్థులకి పోటీ పరీక్షలలో విజయము. ప్రభుత్వం నుంచి ప్రోత్సాహము లభిస్తుంది. ఆత్మీయులను కలుసుకుంటారు.

**జూలై 8-15 :** నిరుద్యోగులకి దూరప్రాంత వుద్యోగ అవకాశాలుంటాయి. ఆర్థిక సమస్యలు పరిష్కారము. ప్రభుత్వ అధికారుల సహకారము, నూతన ఒప్పందాలు చేసుకోవటము, ఆధ్యాత్మిక కేంద్ర సందర్శన స్థిరాస్తులు కొనే ప్రయత్నాలు చెయ్యటము, గురువులను సత్కరించటము వుంటుంది.

**జూలై 16-22 :** నిరుద్యోగులకి నూతన ఉపాధి అవకాశాలు, సంతాన విషయములో శుభవార్తలు వింటారు. గృహములో అనారోగ్యము వలన వైద్యుల సంప్రదింపు, గృహమునకు కావాల్సిన వస్తువులు సమకూర్పు, భాగస్తులతో విభేదాలు, మేధావులైన మిత్రుల కలయిక, ఇరుగుపొరుగు సహకారము.

**జూలై 23-31 :** దగ్గరబంధువులతో విరోధాలు, అనారోగ్య సమస్యలు, ఇతురల ఇంట నివాసపరిస్థితి, శుభకార్య ప్రయత్నాలు చెయ్యటము, వివాహ ప్రయత్నాలు వాయిదా పడతాయి. గురువులను కలుసుకోవటము, మంచికార్యక్రమాలకి సహకరింపు.

**ఆగస్ట్ 1-7 :** భార్యాభర్తల మధ్య విభేదాలు, టెక్నికల్ రంగము వారికి నూతన అవకాశాలు, విద్యార్థులకి విద్యలో గుర్తింపు, విజయము లభిస్తాయి. తల్లితరపు బంధువులతో విభేదాలు, వ్యతిరేకత, స్థిరాస్థులపై పెట్టుబడి, గృహమార్పు, ప్రయత్నాలు ఫలింపు, వ్యాపార ఒప్పందాలు రద్దు చేసుకుంటారు.

**ఆగస్ట్ 8-15 :** ఆశ్రమాల సందర్శన, నిరుద్యోగులకు నూతన వుద్యోగ అవకాశాలుంటాయి. గృహములో శుభవార్తలు, దగ్గర బంధువులను కలుసుకోవటము, వృత్తిలో ఇతరుల జోక్యము వలన ఇబ్బందులు, స్త్రీలకి నూతన ఉద్యోగ అవకాశాలు, పుణ్యకార్య్రమకాలకి ధనము సద్వినియోగ పరచుకుంటారు.

**ఆగస్ట్ 16-22 :** నూతన ఉత్సాహముతో క్రొత్తకార్యక్రమాలు ప్రారంభిస్తారు. గృహ అవసరాలకి కావాల్సిన వస్తువులు సమకూర్పు, పిల్లల అభివృద్ధితో శుభవార్తలు, దొంగస్వామీజీని నమ్మి మోసపోవటము, ఆత్మీయుల కలయికలు గృహములో శుభకార్యాలు జరగటం.

**ఆగస్ట్ 23-31 :** స్థిరాస్తులు సమకూర్చుకుంటారు. విద్యార్థులకి దూరప్రాంతములో విద్యావకాశాలుంటాయి. భాగస్వామితో ఒప్పందాలు రద్దు. సంతానము అభివృద్ధి. నూతన అవకాశాలు, వివాహ ప్రయత్నాలు ఫలింపు, స్వంతవూరిలో వున్న బంధుమిత్రుల కలయిక వుంటుంది.

**సెప్టెంబర్ 1-7 :** కుటుంబంలో ఒకరి ఆదాయము పెరుగుతుంది. ముఖ్యమైన పనులు వాయిదా దగ్గర బంధువులతో విరోధాలు, కోర్టు సమస్యలు, చర్మ అజీర్ణం సంబంధమైన వ్యాధుల వలన ఇబ్బందులు, దూరప్రాంత ప్రయాణాలు, ఇతరుల గృహములో నివాసము వుండాల్సి రావటము, తల్లిగారి ఆరోగ్యము బాగుంటుంది.

**సెప్టెంబర్ 18-15 :** స్థిరాస్తులపై పెట్టుబడి పెడతారు. దూరప్రాంత వుద్యోగ ప్రయత్నాలు

ఫలింపు, గృహములో పూజలు, పునస్కారాలు చేస్తారు. పిల్లల అభివృద్ధితో శుభకార్యాలుంటాయి. ప్రయాణాల్లో జాగ్రత్త వహించాల్సి వుంటుంది. తల్లితరపు బంధువుల సహకారము అధికారములో వున్న స్త్రీల కలుసుకుంటారు.

**సెప్టెంబర్ 16–22 :** ఆధ్యాత్మిక కేంద్రాలు సందర్శనలుంటాయి, దగ్గర బంధువులతో విరోధాలుంటాయి. నిరుద్యోగులకి పోటీ పరీక్షలలో విజయము, ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. శుభకార్యాలు వాయిదాలు, విద్యార్థులకి శ్రమకి తగిన గుర్తింపు వుంటుంది.

**సెప్టెంబర్ 23–30 :** ఆత్మీయుల కలయికలు, వివాహ విషయములో అంగీకారానికి వస్తారు. బంధువులతో సమస్యల పరిష్కారము. తల్లిగారి ఆరోగ్యానికి వైద్య సంప్రదింపులు, మిత్రులతో నూతన వ్యాపార ఒప్పందాలు చేసుకుంటారు. ఆకస్మిక, అనుకోని సంఘటనలు ఆందోళనకి గురిచేస్తాయి.

**అక్టోబర్ 1–7 :** విహారయాత్రలలో పాల్గొంటారు. దూరప్రాంతములోని పుణ్యక్షేత్రాల సందర్శన, అధికారములో వున్న స్త్రీలతో విరోధము, వ్యాపార భాగస్వాములతో విభేదాలు, వాహనాలు రిపేరుంటుంది. దూరప్రాంతములో స్థిరాస్తికొనుగోలు ప్రయత్నాలు.

**అక్టోబర్ 18–15 :** వృత్తిలో తాత్కాలిక అభివృద్ధి. అదనపు బాధ్యతల స్వీకరణ. ఆశ్రమాలు సందర్శనలుంటాయి. పిల్లలకి నూతన వుద్యోగ అవకాశాలు. కుటుంబ సభ్యుల నడుమ విభేధాల పరిష్కారము, అనారోగ్య సమస్యలు, భాగస్థుల మధ్య విరోధాలు, గొడవలు. తల్లితరపు బంధువులతో ఉత్సాహం, ప్రోత్సాహం.

**అక్టోబర్ 16–22 :** గృహనిర్మాణ ప్రయత్నాలు చేస్తారు. వ్యాపారములో పోటీ పెరుగుతుంది. జీవితభాగస్వామి అనారోగ్య సూచనలు. తల్లిగారి యోగక్షేమాలు తెలుసుకొని వారికి కావాల్సిన సౌకర్యాలు సమకూర్పు. సంతానములో ఒకరికి నూతన ఉద్యోగ అవకాశాలు. స్త్రీలతో విరోధాలు పరిష్కరించే దిశగా ఆలోచనలు.

**అక్టోబర్ 23–30 :** వ్యక్తిగత పేరు ప్రతిష్టలు పెరుగుతాయి. పోటీదారులపై విజయము లభ్యము. ప్రేమికులు వివాహ విషయములో ఒక అంగీకారానికి వస్తారు. వ్యాపార భాగస్తుల వలన ధననష్టము. జీవిత భాగస్వామి వృత్తిరీత్యా దూరంగా వెళ్ళటంతో ఆ కారణాన తాత్కాలిక ఎడబాటు.

**నవంబర్ 1–7 :** కోర్టు సమస్యలు పరిష్కరించబడతాయి. వృత్తిలో అభివృద్ధి, తల్లి తరపు బంధువుల సహకారము. శుభకార్య ప్రయత్నాలు ఫలిస్తాయి. సంతానానికి దూరప్రాంతములో వుద్యోగ అవకాశాలు, పుణ్యక్షేత్ర సందర్శనలుంటాయి. మంచి కార్యక్రమానికి ధనము విరాళముగా ఇవ్వటము.

**నవంబర్ 8–15 :** స్థిరాస్తులపై ఆదాయము పెరుగుదల, బంధువులతో సమస్యలు పరిష్కారము, నూతన వ్యాపార ఒప్పందాలు చేసుకుంటారు. పిల్లల వివాహ, శుభకార్యాలు ఫలిస్తాయి. విద్యార్థులకి దూరప్రాంతములో ఉన్నత విద్యా అవకాశాలు, నిరుద్యోగులకి వుద్యోగ ఫలింపు ప్రయత్నాలు సాగుతాయి.

**నవంబర్ 16–22 :** మిత్రులతో కలసి క్రొత్త వ్యాపారాలు ప్రారంభిస్తారు. అదనపు ఆదాయానికి చేయు ప్రయత్నాలు ఫలిస్తాయి. తల్లి తరపు బంధువులతో విరోధాలు, ఆకస్మిక ధనలాభము. చిట్స్, ఇన్సూరెన్స్ ద్వారా రావాల్సిన ధనము వస్తుంది. దీర్ఘకాలిక పెట్టుబడి వుంటుంది. స్త్రీలకు నూతన ఉద్యోగ అవకాశాలు.

**నవంబర్ 23–30 :** కుటుంబ సభ్యులతో కలసి పుణ్యక్షేత్ర సందర్శన. ఉద్యోగములో అదనపు వదాయము. విలువైన కానుకలు లభిస్తాయి. విద్యార్థులకి విద్యలో అభివృద్ధి, గుర్తింపు వుంటుంది. వాహనాల వలన ఇబ్బందులు, స్త్రీలకు నూతన వుద్యోగ అవకాశాలు. శుభవార్తలు వింటారు.

**డిసెంబర్ 1–7 :** వ్యక్తిగత సామర్థ్యంపెంపు. ఉద్యోగములో అభివృద్ధి. అధిక బాధ్యతలు, ప్రభుత్వ వుద్యోగులకి బదిలీలు, అధికారుల వలన వత్తిడి, దీర్ఘకాలిక వ్యాధులచే ఇబ్బందులు, తల్లితరపు బంధువులను కలుసుకోవటము, ఋణ ప్రయత్నాలు ఫలింపు, ఆకస్మిక సంఘటనలు.



**డిసెంబర్ 8–15 :** చిన్ననాటి మిత్రులను కలుసుకోవటము. ఇరుగుపొరుగుతో సత్సంబంధాలు. వారికి సహకారము. వృత్తిలో హెూదా పెరగటము. గృహ నిర్మాణానికి కావల్సిన ఏర్పాట్లు. బంధువులతో కలసి పుణ్యక్షేత్రాల సందర్శనలు, శుభవార్తలు నిర్వాహణ లుంటాయి. బహుమానాలు లభిస్తాయి. కుటుంబంలో చక్కని వాతావరణము.

**డిసెంబర్ 16–22 :** వృత్తిలో సహవుద్యోగులపై ఆధిపత్యము వహించటం, స్థిరాస్తులపై పెట్టుబడి, తల్లిగారి అనారోగ్యముకై వైద్యుల సంప్రదింపు, స్త్రీలతో విరోధాలు, విద్యార్థులకి తగిన వున్నత విద్య, వుద్యోగాలు, శ్రమకి తగిన గుర్తింపు, పిల్లల విషయములో చాలా ఆనందకరమైన విషయాలు, హెూదా పెరగటము.

**డిసెంబర్ 23–30 :** టెక్నికల్, పోలీస్ రంగాల వారికి ప్రోత్సాహకరంగా వుంటుంది. కుటుంబ గౌరవము పెరుగుతుంది. స్త్రీలకు నూతన ఉద్యోగ అవకాశాలు లభ్యము. అధికారులు సహకారము వుంటుంది. విద్యార్థులకి ఉన్నత విద్యా అవకాశాలు వస్తాయి. మంచి పరిచయాలు.

**జనవరి 2015, 1–7 :** నూతనోత్సాహంతో క్రొత్తపనులు. అదనపు ఆదాయానికి నూతన ప్రయత్నాలు ఫలిస్తాయి. కుటుంబంలో శుభకార్యాలు నిర్వహిస్తారు. ప్రభుత్వోద్యోగులకు ట్రాన్స్‌ఫర్, అభివృద్ధి. కుటుంబ సభ్యుల ఆదాయము పెరుగుదల, నూతన వుద్యోగ లాభములు.

**జనవరి 18–15 .** వృత్తిలో అభివృద్ధి. నూతన వ్యాపార ఒప్పందాలు చేసుకోవటము, కుటుంబంలో ఒక కీలక వ్యక్తికి వృత్తి లభించటం, ఆకస్మిక ధనము, దీర్ఘకాలిక పెట్టుబడి ఫలిస్తుంది. ఇన్సూరెన్స్, చిట్స్ వలన లాభాలు, విలువైన కానుకలు లభిస్తాయి. రహస్య ఆదాయము.

**జనవరి 16–22 :** వృత్తిరీత్యా ప్రయాణాలు, మిత్రులతో కలసి నూతన వ్యాపార ఒప్పందాలు, అధికారుల మధ్య వేధింపు, స్థిరాస్తులపై ఆదాయము పెరుగుదల, పోటీదారులపై విజయం, వృత్తిలో అదనపు బాధ్యతలు, శుభకార్యాలకి ప్రయత్నాల ఫలింపు, వ్యక్తిగత సామర్థ్యం పెంపు.

**జనవరి 23–30 :** స్వంతవూరిలో స్థిరాస్తిపై పెట్టుబడి. జీవితభాగస్వామి హెూదా, ఆదాయము పెరుగుతాయి. ప్రేమికులు, వివాహ విషయములో ఒక ఒప్పందానికి వస్తారు. తల్లితండ్రుల సౌకర్యాలు సమకూర్పు. వృత్తిలో అదనపు ఆదాయము లభ్యము.

**ఫిబ్రవరి 1–7 :** జీవితభాగస్వామి అభివృద్ధికి సహకారము. పార్ట్‌నర్‌షిప్‌లు కలసి వస్తాయి. వృత్తిలో అధికారుల వేధింపులు, చికాకులు, మిత్రులను కలుస్తారు, దగ్గర ప్రయాణాలు ఫలిస్తాయి, రహస్య ఆదాయము, ఆకస్మిక ధనలాభముంటుంది. అకస్మిక వృత్తిలో అభివృద్ధి.

**ఫిబ్రవరి 18–15 :** వ్యవసాయ అభివృద్ధికి ప్రయత్నాలు చేస్తారు. అదనపు ఆదాయానికి క్రొత్త ప్రయత్నాలు ఫలింపు. తల్లి తరపు బంధువులతో విభేదాలు, వృత్తిలో ఆకస్మిక మార్పులు, అధికారుల వలన ఇబ్బందులుంటాయి. జీవిత భాగస్వామి సహకారముతో సమస్యలు పరిష్కారము, ఆధ్యాత్మిక కేంద్రాల పర్యటన.

**ఫిబ్రవరి 16–22 :** జీవిత భాగస్వామికి అనారోగ్యము, కుటుంబ ఖర్చులు పెరగటము, పెద్దవ్యక్తులతో పరిచయాలు, ధననష్టము, ఆత్మీయులను కలుసుకోవటము, పిల్లలు ఆర్థికంగా సహకారము, వారికి వుద్యోగఅవకాశాలు, వృత్తిలో మార్పుకి ప్రయత్నాలు చేస్తారు. స్థిరాస్తులపై పెట్టుబడి.

**ఫిబ్రవరి 23–28 :** జీవిత భాగస్వామి వలన ధనవ్యయము, కుటుంబంలో విందు, వినోదాలు, శుభకార్యాలు, దీర్ఘకాలిక పెట్టుబడులు పెట్టడం, స్పెక్యులేషన్, షేర్ల విలువ పెరిగి వానిపై లాభాలు, పిల్లలు ఆర్థిక సహకారము, నూతన వ్యాపార ఒప్పందాలు చేసుకోవటముంటుంది.

**మార్చి 1–7 :** కోర్టు సమస్యలు పరిష్కారము, నూతన ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. స్వామీజీలను నమ్మి మోసపోవటం, తల్లిగారి ఆరోగ్యము బాగుంటుంది. వృత్తిలో అదనపు బాధ్యతలు, ప్రభుత్వోద్యోగుల సహకారము, రాజకీయ నాయకులకు గుర్తింపు, గౌరవము.



Dr. Edupuganti Padma ja Ra

**మార్చి 18-15 :** జీవిత భాగస్వామికి దూరప్రాంతములో వుద్యోగ అవకాశాలు, భార్యాభర్తల మధ్య తాత్కాలిక ఎడబాటు, చికాకులు, చెడ్డవ్యక్తుల పరిచయాలు, దగ్గర బంధువుల విరోధాలు, వృత్తిలో ఆకస్మిక మార్పులు, గృహములో విలువైన వస్తువులు పోగొట్టుకుంటారు. వ్యాపారములో అదనపు ఆదాయముంటుంది.

**మార్చి 16-22 :** వ్యక్తిగత అలంకరణకి శ్రద్ధ పెరుగుతుంది. నూతన అలంకరణ వస్తువులు, వస్త్రాల సమకూర్పు. పిల్లల వున్నత విద్యకై ధనము వెచ్చింపు, ప్రభుత్వానికి చెల్లించాల్సిన పన్నులు చెల్లింపు, కోర్టు సమస్యలు పరిష్కారము, దానిద్వారా లభించే సొమ్ము లభ్యము.

**పరిహారం :** *విఘ్నేశ్వరునికి గరికతో అర్చన, సంకట నాశన గణేష్ స్తోత్రం పారాయణం, ప్రతి శుక్రవారం హనుమాన్ ఆలయ దర్శనం, హనుమాన్ చాలీసా పారాయణం, వృద్ధులకు రోగగ్రస్తులకు సేవ చేయుట వారికి కావలసిన సదుపాయములు సమకూర్చుట, కులదైవాన్ని ఆరాదించుట, మంగళవారం నియమం పాటించుట.*

**గమనిక :** గోచార రీత్యా రాశి ఫలములు అశుభముగా వుండి, దోషములు వున్నప్పటికీ, మీ జననకాల దశాఫలములు శుభముగా వుంటే రాశి ప్రస్తుత అశుభ ఫలాలు స్వల్పంగా జరుగును. చిన్నచిన్న పరిహారాలు పాటించి శుభఫలితాలను పొందగలరు.

✦ ✦ ✦



## వృషభరాశి : కృత్తిక 2,3,4 పాదములు రోహిణి 1,2,3,4 పాదములు మృగశిర 1,2 పాదములు

**ఆదాయం 08 - వ్యయం 11    రాజపూజ్యం 07 - అవమానం 05**

స్వస్తిశ్రీ చాంద్రమాన శ్రీ జయనామ ఉగాది నుండి వృషభరాశి వారికి 18.06.2014 దాకా అష్టమ, లాభాధిపతియైన గురుడు మిధునరాశి యందు ద్వితీయమున, అటు తర్వాత కర్కాటక రాశిలో తృతీయ సంచారము, నవమ రాజ్యాధిపతియైన శని నవంబర్ 2 దాక తులారాశి యందు, అటు తర్వాత వృశ్చికరాశి యందు సంవత్సరాంతము వరకు సంచరించును. రాహువు, కేతువుల సంచారములో జూలై 12 దాకా షష్ట వ్యయస్థానములలోను, జూలై 13 నుండి సంవత్సరము అంతా పంచమ, లాభస్థానములైన కన్య, మీన రాశులలో సంచరించును. గురువు వలన జూన్ 18 దాకా ఆర్థికపరమైన అభివృద్ధి ఉంటుంది. ఆకస్మిక ధనలాభం. ఇన్సూరెన్స్ చిత్రపరిశ్రమ ద్వారా ఎక్కువ మొత్తంలో ధనం లభిస్తుంది. కుటుంబంలో శుభకార్యాలు జరుగుతాయి. సంతానం విషయంలో ఆర్థిక మెరుగు, కుటుంబ సభ్యులకి ఆదాయం, దూరప్రాంతంలో విద్య, ఉద్యోగం రావటం వలన దూరంగా వెళ్ళటం ఉంటుంది. కటుంబ గౌరవం పెరుగుతుంది. కుటుంబంలోని ఒకరి ప్రవర్తన వలన కుటుంబానికి చెడ్డపేరు వచ్చే అవకాశాలున్నాయి. ధనలాభం ఉన్నా కాని మానసిక శాంతి, సంతృప్తి ఉండే అవకాశాలు లేవు. జూన్ 18 తర్వాత తృతీయ ప్రవేశం వలన మిత్రులతో మనస్పర్థలు, నిందలు, నేరారోపణలకి గురౌతారు. ప్రయాణంలో జాగ్రత్తలు అవసరం. (గౌతమ స్మరణ చేయాలి). మేధావులైన వ్యక్తులు మిత్రులు అవుతారు. తోడబుట్టినవార్కి (తన తర్వాత వార్కి) గౌరవ ప్రతిష్ఠలు పెరుగుతాయి. వృత్తిలో మార్పులు వస్తాయి. మిత్రులనుండి, సోదరులనుండి సహకారం, ఇరుగుపొరుగువారితో సత్సంబంధాలు పెరుగుతాయి. మిత్రుల సహకారంతో అదనపు ఆదాయం ప్రయత్నాలు ఫలిస్తాయి. వృత్తిలో సహ వుద్యోగులతో సహకారం ఉన్నప్పటికీ కొందరివల్ల చికాకులు ఎదురయ్యే అవకాశాలు అధికం. ఇతరుల సలహాలకన్న సొంత నిర్ణయాలతో ముందుకు వెళ్ళటం వృత్తిలో మంచిది. నమ్మిన వ్యక్తులు పెద్ద మనుషులుగా వ్యవహరిస్తూ ఇబ్బందులకు, మోసాలకు గురిచేసే అవకాశాలున్నాయి. ఊహించనివిధంగా స్థిరాస్తులు అమ్మే ప్రయత్నాలు చేస్తారు. భార్య తరఫున స్థిరాస్తులు, అనారోగ్య సూచనలు, సంఘంలోని వ్యక్తుల వలన ఇబ్బందులు ఏర్పడతాయి. తండ్రిగారి పేరు ప్రతిష్టలకు భంగం, తండ్రికి ఆరోగ్యపరంగా అనుకోని



ఇబ్బందులు, ఉన్నతవిద్యకు ఆటంకాలు, నూతన ప్రయత్నాలు అతి కష్టంమీద నెరవేరుతాయి.

భాగ్యరాజ్యాధిపతి శని వలన నవంబర్ 2 దాకా వృత్తి వ్యవహారంలో మంచి విజయం, వృత్తిలో ఆదాయం పెరుగుతుంది. తలపెట్టిన ఎటువంటి కార్యాన్నైనా విజయవంతంగా పూర్తి చేస్తారు. పోటీదారుల సవాళ్లు త్రిప్పికొడతారు. దీర్ఘకాలిక పెట్టుబడులు పెడతారు. ఉద్యోగులకి ప్రమోషన్స్, కోర్టు సమస్యలకు పరిష్కారము. ఋణవిముక్తులవుతారు. కంప్యూటర్, ఫైనాన్స్‌రంగాలవారికి చాల లాభాలు వస్తాయి.

నిరుద్యోగులకు క్రొత్త ఉద్యోగ అవకాశాలు వస్తాయి. సినీకళారంగం వారికి మంచి యోగదాయకమైన కాలం. దూరప్రాంతాలకు ప్రయాణిస్తుంటారు. నీలో వున్న ప్రతిభకు సరియైన గుర్తింపు. సేవకులు సహకరిస్తారు. న్యాయవాద వృత్తిలో వారికి మంచి అవకాశాలు. పేరు ప్రతిష్టలు పెరుగుతాయి. స్థిరాస్తి విషయంలో కోర్టు వ్యవహారాలు పరిష్కారం అవుతాయి. విద్యార్థులకి క్యాంపస్ సెలక్షన్స్‌కి అవకాశాలు, నూతనంగా పరిశ్రమలు స్థాపించేవారికి పనులు సులభంగా నెరవేరుతాయి. కావలసిన ఆర్థిక వనరులు లభ్యం. నవంబర్ 2 నుంచి నవమ, రాజ్యాధిపతి అయిన శనిదేవుడు సప్తమరాశి అయిన వృశ్చికరాశిలోకి ప్రవేశిస్తాడు. జీవిత భాగస్వామికి అభివృద్ధి, తాత్కాలికంగా ఎడబాటు. వ్యాపార భాగస్వాములతోను, ఆరోగ్యపరంగా కూడా చికాకులు ఎదుర్కొంటారు. ఆత్మీయుల ఎడబాటు విచారాన్ని కల్గిస్తుంది. ఇంటిలో పెద్దల ఆరోగ్యం కొంచెం నిరాశకు గురిచేస్తుంది. పనులలో ఉత్సాహం తగ్గుతుంది. దూరప్రాంత ప్రయాణాలలో అటంకాలు, ఇబ్బందులు. వృషభం వారికి రాహువు, కేతువు, షష్ఠ, వ్యయ స్థానములలో సంచరించునపుడు సంసార జీవితంలో ఆకస్మిక చిక్కులు, అకాలనిద్ర, జూదంలో ధననష్టము, దుష్ట వ్యక్తుల వలన సమస్యలు, మానసిక చింత సమస్యలు ఎదుర్కొనవలసి వస్తుంది. జూలై 13 తర్వాత రాహు ప్రభావం వలన సంతాన విషయంలో అసంతృప్తి, ఆత్మీయులు దూరం కావడం, సంతానంకోరే దంపతులకు జాగ్రత్త అవసరం. ఆలోచనలు సక్రమంగా ఉండక సరియైన నిర్ణయాలు తీసుకోలేరు. చిన్నపిల్లల ఆరోగ్య విషయంలో జాగ్రత్తలు అవసరం. స్పెక్యులేషన్ విషయంలో ఇతరులకి వీలైనంతవరకు సలహాలు ఇవ్వడంలో జాగరూకతతో మెలగాలి. రేసులు, పందాలు, జూదాలు మొదలైనవాటికి దూరంగా ఉండటం మేలు. ప్రేమికులమధ్య అపార్థాలు ఎక్కువగా ఉంటాయి. చెడు ఆలోచనలు, వ్యసనాలు మనసుని ఇబ్బంది పెట్టడం జరుగుతుంది. నిద్రలేని సూచనలు, ఏదో కారణంగా కుటుంబానికి దూరంగా వుండాల్సి వస్తుంది. విద్యార్థులకి జ్ఞాపకశక్తి సన్నగిల్లుతుంది. విద్యకన్న ఇతర విషయాలపై ఆసక్తి పెరుగుతుంది. అనవసర విషయాలలో పాల్గొని విద్యకి ఆటంకాలు కలిగే అవకాశాలున్నాయి. కేతువు లాభ స్థాన సంచారం వలన తల్లిగారి తండ్రి నుండి సహాయ సహకారాలుంటాయి. గురువులు, ఆధ్యాత్మిక వ్యక్తుల ఆశీస్సులుంటాయి. దైవకార్యాలపై ఆసక్తి పెరిగి, పుణ్యకార్యక్రమాలలో పాల్గొనటం, అపరిచిత వ్యక్తుల సహకారం లభించటం జరుగుతుంది. న్యాయసహకారం కూడా లభిస్తుంది. విఘ్నేశ్వరపూజ వలన లబ్ధి పొందుతారు. వృషభరాశిలోని వ్యాపారస్తులకి, డ్రైఫ్రూట్స్, వక్కలు, ఖర్జూరం, ఆధ్యాత్మిక వస్తువులు మొదలైన వ్యాపారులు చేసేవారికి లాభదాయకంగా ఉంటుంది.

కుజుడు సప్తమ వ్యయాధిపతిగా కన్యారాశిలో జూలై 13 వరకు పంచమ స్థాన సంచారం వలన సంతాన విషయంలో అధిక ఖర్చులు, ప్రేమికులమధ్య అవగాహనా లోపము, ఉన్నతవిద్యలో ఆటంకాలు సరియైన నిర్ణయాలు తీసుకోలేక పోవడం, అనవసరమైన ఖర్చులు, ఆదాయం తగ్గడం, అన్నదమ్ములతో విభేదాలుంటాయి. కుజుడు సప్తమ వ్యయాధిపతిగా తులారాశిలో (సెప్టెంబర్ 3 దాకా) షష్ఠ స్థాన సంచారము వలన ఋణదాతల నుండి వత్తిడి పెరుగుతుంది. ఆరోగ్య విషయంలో వైద్యుల సంప్రదింపు, ఔషధసేవ, కోర్టు వ్యవహారాలలో అసహనం, చికాకులు, ఆర్థికపరమైన చికాకులు కుంగదీస్తాయి. న్యాయవాదులకి, హాస్పిటల్స్‌కి ఖర్చులు చేయవలసి వస్తుంది. అజీర్ణ సంబంధ వ్యాధుల సూచన. జీవితభాగస్వామి ఆరోగ్య విషయంలో కొంచెం అందోళన. ప్రత్యర్థులు ఇబ్బంది పెట్టడం వలన నిరాశ. కుజుడు సప్తమ వ్యయాధిపతిగా (ఆక్టోబర్ 18 దాకా) వృశ్చికరాశిలో సప్తమ స్థాన సంచారము వలన భార్యాభర్తలమధ్య మనస్పర్థలు, చిన్నచిన్న విషయాలకే కలహాలు, వ్యాపార భాగస్వాముల మధ్య అవగాహన లోపాలు, ఇతరుల జోక్యంతో వృత్తిలో చికాకులు ఎదుర్కొంటారు. కుటుంబపరమైన



Dr. Eduri Padmaja Rani

ఖర్చులవలన ఆర్థికపరమైన చిక్కులు, రావలసిన ధనం రాకపోవడం మొదలైనవాని వలన కుటుంబ సభ్యులతో మాటామాట పెరిగి అన్యోన్యత తగ్గే సూచనలున్నాయి. వాహనాలు నడిపేవారు జాగ్రత్త వహించండి.

కుజుడు సప్తమ వ్యయాధిపతిగా (నవంబర్ 27 దాకా) ధనుస్సు రాశిలో అష్టమ స్థాన సంచారం వలన సాహస వృత్తులవారు జాగ్రత్తగా ఉండాలి. స్థిరాస్తుల కొనుగోలు ప్రయత్నాలు చేస్తారు. వాహన చోదకులు ప్రయాణ సమయాల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. కొన్ని సందర్భాలలో నిందలు, చికాకులు, బాధిస్తాయి. గతంలో చేసిన పొరపాట్లకి ప్రతిఫలము ఈ సమయం. కోర్టు విషయంలో ఆశాభంగాలు, పేరుప్రతిష్టలకి భంగం, చెడ్డవ్యక్తుల సహచర్యంవల్ల ఇబ్బందులు, వృధా వ్యయం కనుక జాగ్రత్తలు వహించండి.

కుజుడు సప్తమ వ్యయాధిపతిగా (జనవరి 4 వరకు) మకరంలో ఉచ్ఛ స్థానములో నవమ సంచారం వలన ఖర్చులు పెరుగుతాయి. జీవిత భాగస్వామికి ఖర్చు, భాగస్వాములతో సెటిల్‌మెంట్, స్థిరాస్తులు కొనడానికి ప్రయత్నాలు, దూరప్రాంత ప్రయాణాలకి అవకాశాలున్నాయి. కుటుంబ సమస్యలు, సభ్యులమధ్య అవగాహనారాహిత్యం వుంటుంది. కుజుడు సప్తమ వ్యయాధిపతిగా ఫిబ్రవరి 12 వరకు రాజస్థానంలో కుంభరాశియందు సంచరించు కాలంలో వృత్తిలో మార్పుకి చేయు ప్రయత్నాలు ఫలిస్తాయి. ఉద్యోగస్తులకి ఉద్యోగంలో మార్పు ఉంటుంది. (ట్రాన్స్‌ఫర్, చోటు మార్పు) జీవిత భాగస్వామికి ఉపాధి అవకాశాలున్నాయి. వ్యాపార అభివృద్ధికి అదనపు పెట్టుబడి పెట్టవలసి ఉంటుంది. వృత్తి వ్యాపారాభివృద్ధికి ప్రయత్నాలు, భాగస్వాముల నుంచి ధనం అందుతుంది.

కుజుడు సప్తమ వ్యయాధిపతిగా (ఫిబ్రవరి 12 నుండి) మీనరాశిలో లాభస్థాన సంచార సమయంలో పార్టనర్స్, జీవిత భాగస్వామి సహకారం, ప్రోత్సాహం లభిస్తాయి. స్థిరాస్తులపై ఆదాయం పెరగటం, సంఘంలోని వ్యక్తులతో సమస్యల పరిష్కారాలు, కుటుంబంలోనివారికి ఉద్యోగ అవకాశాలు, మిత్రులు, సంతానం, సహకారం పెరగటం, ఆర్థిక సమస్యలు పరిష్కార సూచనలు. పోలీసు డిపార్ట్‌మెంటువారికి నూతన అవకాశాలుంటాయి. గతంలో కొన్న భూమివిలువ పెరగటం, రియల్ ఎస్టేట్ వారికి అభివృద్ధి.

## వృషభ రాశి - నెలవారీ ఫలితాలు

**ఏప్రిల్ 1-7 :** వృత్తిలో లాభదాయకం, ప్రోత్సాహం, ఉన్నతవిద్య ప్రయత్నాలు ఫలిస్తాయి. కుటుంబ ఖర్చులు పెరగటం, ఆకస్మిక ఆదాయం, చిట్స్ మొ॥ ధనం అందటం, కుటుంబంలో గౌరవ ప్రతిష్టలు, మాటకి విలువ, శుభ కార్యాలు. ఉపాధ్యాయులు, న్యాయవాదుల ఆదాయం పెరుగుతుంది. గుర్తింపు లభిస్తుంది. పిల్లలకి విద్య అందించటంలో వ్యక్తిగత శ్రద్ధ తీసుకావాల్సి వుంటుంది. ప్రేమికులమధ్య ఎడబాటు, మనస్పర్థలు.

**ఏప్రిల్ 8-15 :** స్థిరాస్తులపై ఆదాయం, విలువ పెరగటం, కోర్టుసంబంధ అంశాలలో రాజీ ప్రయత్నాలు చేస్తారు. ఆధ్యాత్మిక క్షేత్ర సందర్శన, గుప్తదానాలు చెయ్యటం మరియు అనవసర ఖర్చులు, ప్రభుత్వం నుండి రావలసిన ధనము రావటం, బ్యాంక్ నుంచి చేసే ఋణప్రయత్నాల ఫలింపు. విద్యార్థుల స్కాలర్‌షిప్స్ లభించుట. స్త్రీలకి నూతన ఉద్యోగ అవకాశాలు, పుట్టింటి సహకారము, కానుకలు పొందటం, తల్లినుండి ఫైనాన్స్ సహకారము, పుణ్య కార్యాక్రమాలు నిర్వహిస్తారు.

**ఏప్రిల్ 16-22 :** స్థిరాస్తులకై పెట్టుబడి, గృహంమారే అవకాశాలు, ఆలోచనలు, అన్నదమ్ములు, స్నేహితులతో విరోధాలు. వృత్తిరీత్యా ప్రయాణాలు, సంఘవిద్రోహశక్తులతో విరోధాలు. జాగ్రత్తగా ఉండాల్సిన అవసరముంది. స్పెక్యులేషన్‌లో ఆకస్మిక నష్టాలు, దెబ్బతినటం, ప్రభుత్వానికి చెల్లించే టాక్స్‌లు చెల్లించటం, తల్లి ఆరోగ్యముకై వైద్యుల సంప్రదింపులు. విద్యార్థులకి జ్ఞాపకశక్తి తగ్గి పరీక్షలలో ఆశించని ఇబ్బందులు.

**ఏప్రిల్ 23-30 :** వ్యక్తిగత అవసరాలు, విందు, వినోద, వ్యసనాలకై అనవసర ఖర్చులు, కుటుంబ





ఖర్చులు పెరగటం, ఎలక్ట్రానిక్, కంప్యూటర్ విద్యాసంబంధ, పిల్లల ఖర్చులు, వ్యక్తిగత ఆరోగ్య మెడికల్ ఖర్చులు పెరుగుతాయి. స్త్రీలలో వృత్తిరీత్యా ప్రమాదము. పై అధికారులతో చికాకులు, కుటుంబలో స్త్రీల మధ్య విభేదాలతో మానసిక చికాకు, ధన నష్టము, విలువైన వస్తువులు చేజారటము, రహస్యంగా ఇష్టమైన వ్యక్తుల కలయిక. ప్రేమికులమధ్య ఎడబాటు, అపోహలు, స్నేహము పేరిట మోసాలుంటాయి.

**మే 1-7 :** ఈవారం వీరికి ఉత్సాహంగా ప్రారంభం అవుతుంది. ఋణాలు వసూలు అవుతాయి. ఆదాయము రెండు మూడు మార్గాల ద్వారా లభిస్తుంది. స్త్రీలనుండి సహకారం లభిస్తుంది. వ్యాపారభాగస్వాములతో విభేదాలు విడిపోయే ప్రయత్నాలు. వృత్తిలో అనవసర వ్యక్తుల జోక్యంతో ఎదురుదెబ్బలు. విద్యార్థుల విద్యకై పెద్దలు ధనము ఏర్పాటు. దూరప్రాంతాలలో విద్యావకాశాలు లభించటం, తండ్రిగారికి అనారోగ్య సమస్యలు, కుటుంబ ఖర్చులు పెరగటం, రహస్య సమావేశాలు.

**మే 8-15 :** వ్యాపారాభివృద్ధికి నూతన ఆలోచనలు, క్రొత్త విషయాలు తెలుసుకునే ప్రయత్నాలు. వ్యక్తిగత అభివృద్ధికై ప్రయత్నాలు. దూరప్రాంత మిత్రుల సహకారము. దీర్ఘకాలంగా పెట్టిన పెట్టుబడులు లాభంగా తిరిగి రావటము. ఆకస్మిక ధనలాభం. వృత్తిలో పోటీ పెరగటం, నూతన వ్యక్తులతో పరిచయాలు. వివాహ ప్రయత్నాలు వాయిదా. గృహ అవసరాలకై ఎలక్ట్రానిక్ వస్తువులు (హీటర్, ఏ.సి. లాంటివి) కొనటం వుంటుంది. గృహములో శుభకార్యాల నిమిత్తము ధన సమకూర్పు.

**మే 16-22 :** దూరప్రాంత ప్రయాణాలు, చిన్ననాటి మిత్రులను కలవటం, ఋణాలు వసూలు. ఆరోగ్యపరంగా కొన్ని జాగ్రత్తలు అవసరము. అధిక శ్రమవలన ఇబ్బందివలన అనారోగ్యాలు, ఔషధ సేవలుంటాయి. ఉన్నతవిద్య అవకాశాలు, గుర్తింపు, ఆధ్యాత్మిక కేంద్రాల సందర్శనలు. కుటుంబంలో శుభకార్యాలు. వాని నిమిత్తమై ఎక్కువ ఖర్చులు. సోదరసోదరీలచే సహాయ సహకారాలుంటాయి. స్పెక్యులేషన్ ఆకస్మిక నష్టాలు ఉంటాయి. వృత్తిరీత్యా అదనపు బాధ్యతలు స్వీకరించి రావాల్సి ఉంటుంది.

**మే 23-30 :** కుటుంబంలో బంధుమిత్రులచే ఖర్చులు, గృహమునకు రాకపోకలు. విద్యార్థులకి ఉన్నత విద్యావ కాశాలు. పిల్లల దగ్గరనుండి కుటుంబ అవసరానికి ధన సహకారము. కుటుంబంలో ఒకరికి ఉపాధి అవకాశాలున్నాయి. ఋణములు తీర్చే ప్రయత్నాలు. వైద్యసంబంధ ఖర్చులు. రహస్యంగా వ్యక్తులను కలుసుకుంటారు. వ్యక్తిగత అవసరాలకై ఖర్చులు, మనసు చికాకుగా, డిస్టర్బ్‌గా ఉండటం, దూరప్రాంత సమాచారము ఉత్సాహాన్ని, ఆనందాన్ని కల్గిస్తుంది.

**జూన్ 1-7 :** జీవితభాగస్వామికి అనారోగ్యము కారణంగా తాత్కాలిక ఎడబాటు. విద్యార్థులు ఉన్నతవిద్యకై దూరప్రాంత విద్యావకాశాలు, కుటుంబ సభ్యులతో కలసి ముఖ్యంగా తల్లితోకలసి పుణ్యక్షేత్ర సందర్శనాలు. రావల్సిన ధనము రావటం. ఋణాలు తీర్చే ప్రయత్నాలు, వాహన కొనుగోలు ప్రయత్నాల ఫలింపు. అజీర్ణసంబంధ వ్యాధులు ఇబ్బంది పెడతాయి. స్థిరాస్తులకై ఆదాయము లభిస్తుంది. దేవాలయ, ఆశ్రమాలకి విరాళాలు ఇస్తారు.

**జూన్ 8-15 :** పిల్లల విద్యావకాశాలకి ధనము ఋణముగా తేవాల్సి వుంటుంది. వృత్తిలో సహోద్యోగులతో ఇబ్బంది, అసహనము పెరుగుట, ఇన్‌స్టాల్‌మెంట్స్, వాయిదాలు సక్రమంగా కడతారు. వైద్యసంబంధ ఖర్చులు, కోర్టు కేసుల విషయమై న్యాయవాదులతో చర్చ, పరిష్కారమార్గాలపై యోచన. రావాల్సిన ధనము సమయానికి అందక ముఖ్యమైన కార్యక్రమాలు వాయిదా, వృత్తిరీత్యా అధిక ప్రయాణాల అవసరము ఉంటుంది. అధికశ్రమచే ఆరోగ్యానికి ఇబ్బందులుంటాయి. జాగ్రత్తలు తీసుకోండి.

**జూన్ 16-22 :** స్థిరాస్తులపై ఆదాయ లభ్యము. విద్యార్థులు విద్యలో ముందంజ. కొంతకాలంగా దూరంగా వున్న కుటుంబసభ్యులు మరల దగ్గరవుతాయి. కుటుంబ సభ్యుల సంఖ్య పెరగటం, కుటుంబంలో నూతన వ్యక్తుల కలయిక. ఋణ సమస్యలు పరిష్కారము అవుతాయి. ఆకస్మిక ధనలాభము. తండ్రిగారి ఉద్యోగములో హోదా పెరగటం, స్త్రీలకి విలువైన కానుకలు ఇస్తారు. గృహాలంకరణ వస్తువులకై ఖర్చు.

**జూన్ 23-30 :** ఆరోగ్యముపై శ్రద్ధ. వ్యక్తిగత అలంకరణకై సేకరణ, బంగారం మొ॥వి సమకూర్పు.



Dr. Edupuganti Padmaja Ra

దర్జాగా, దాబుగా కనిపించే అవకాశాలు. కంటికి సంబంధ అనారోగ్యము, సంతానముచే ఆర్థిక సహాయముంటుంది. మంచి స్థాయి మిత్రులు ఏర్పడతారు. ఇరుగు పొరుగుతో సత్సంబంధాలు, ప్రయాణాలలో విలువైన వస్తువులు పోగట్టుకుంటారు. అజీర్ణ, గ్యాస్ట్రిక్ సంబంధ వ్యాదులచే ఇబ్బంది. వృత్తిరీత్యా ఎక్కువగా ప్రయాణాలు చేయాల్సి వస్తుంది.

**జూలై 1-7 :** పోటీ పరీక్షలలో విజయము లభ్యము. వ్యక్తిగత హోదా, పేరుప్రతిష్టలు పెరుగుతాయి. స్థిరాస్తులపై ఆదాయము వస్తుంది. ప్రయాణాలు ఎక్కువగా ఉంటాయి. కోర్టు సంబంధ విషయాల పరిష్కారము. కుటుంబపరమైన ఖర్చులవలన ఆదాయము తగ్గటం, ఖర్చులు పెరగటం, మీ సలహాలవలన ఇతరులు నష్టపోయే అవకాశాలున్నాయి. పెట్టుబడుల విషయములో ఆచితూచి నిర్ణయాలు తీసుకోవాలి.

**జూలై 8-15 :** ఋణ ప్రయత్నాలు ఫలిస్తాయి. వృత్తిలో మార్పుకై ప్రయత్నాలు చేస్తారు. కోర్టు సంబంధమైన చికాకులు ఏర్పడతాయి. ఆలోచనలు సరిగా ఉండవు. సంతానము అభివృద్ధికి కొన్ని మార్పులు, స్పెక్యులేషన్ విషయములో తప్పు నిర్ణయాలు. గ్యాస్ట్రిక్, అజీర్ణ సంబంధ వ్యాధులు. స్త్రీలకి నూతన ఉద్యోగ అవకాశాలు. మిత్రుల సలహా, సహకారముతో సమస్య పరిష్కారము. జ్యోతిష్కులు, పెద్దలు, మేధావుల ఆశీస్సులు, సలహాలు పొందటం.

**జూలై 16-22 :** కుటుంబంలో శుభకార్యాలు, పూజలు. మేధావులతో చర్చ. కుటుంబ ప్రతిష్ట పెరగటం, అధికారుల నుండి సహకారము లభిస్తుంది. పోటీ పరీక్షలలో విజయము. క్రీడాకారులకి ప్రోత్సాహకరంగా వుంటుంది. సంతానంలో ఒకరికి విద్య, ఉద్యోగ అవకాశాలుంటాయి. వృత్తిరీత్యా అధిక ప్రయాణాలు. వృత్తిలో పోటీ పెరగటం వుంటుంది, కోర్టు సంబంధ బకాయిలలో మనసు ఇబ్బంది.

**జూలై 23-30 :** ఋణ ప్రయల్నాలు ఫలిస్తాయి. ఆదాయం పెరుగుదల, ప్రేమికులమధ్య అపోహలు, అపార్థాలు. వ్యసనాలకై ఆసక్తి, వైద్యుల సంప్రదింపు. (పొట్టకి సంబంధించిన అనారోగ్యాలు). తండ్రిగారి సహకారము లభిస్తుంది. స్థిరాస్తులకై పెట్టుబడి, గృహ సంబంధమైన అంశాల మరమ్మత్తు చేయిస్తారు. సంతానము ప్రవర్తన విషయములో ఒక విషయము మనకి మనస్తాపమును కలిగిస్తుంది. వృత్తిలో సహచరులచే ఇబ్బందులుంటాయి.

**ఆగస్ట్ 1-7 :** కళారంగమువారికి మంచి అవకాశాలుంటాయి. కీలకమైన ఒప్పందాలు చేసుకుంటారు. క్రొత్త వ్యాపార ఒప్పందాలు లాంటివి వుంటాయి. ప్రభుత్వ అధికారులచే సహాయ సహకారములో ముఖ్యమైన సమస్యలు తీర్చుకుంటారు. కోర్టు సమస్యలు పెద్దల సహకారముతో పరిష్కారములు. జీవిత భాగస్వామితో కొంచెం మాట పట్టింపులు, అపోహలు వుంటాయి. పోటీ పరీక్షలలో విజయము. క్రీడాకారులకి అనుకూలమైన సమయము.

**ఆగస్ట్ 8-15 :** ఈ వారము ప్రారంభంలో ముఖ్య కార్యక్రమాలు వాయిదా. మేధావుల సలహాలు స్వీకరిస్తారు. వృత్తిలో అనవసర వ్యక్తల జోక్యముతో అసహనము, చికాకు. ప్రేమికులు, ఇష్టమైన వ్యక్తులు, స్నేహితులు పరస్పర దూషణతో దూరము. వ్యసనాలపై ఆసక్తి పెరుగుతుంది. విద్యార్థులు విద్యాసంబంధంకాక మిగిలిన విషయాలపై శ్రద్ధ పెట్టటటం, చెడ్డ స్నేహితులు ఏర్పడటం ఉంటుంది. న్యాయవాదుల సంప్రదింపులు. విదేశీమిత్రుల సలహాలు, చిన్ననాటి స్నేహితుల కలయిక, నూతన ఒప్పందాలు చేసుకుంటారు.

**ఆగస్ట్ 16-22 :** చిన్ననాటి మిత్రుల కలయిక, వారి సమస్యలు పరిష్కారము, వారికై ఖర్చు. స్వంత ఊరిలో స్థిరాస్తి సేకరణ ప్రయత్నాలు చేస్తారు. వృత్తిపరమైన అభివృద్ధికి మేధావుల సలహాలు స్వీకరిస్తారు. వ్యక్తిగత అభివృద్ధికి ప్రయత్నాలు. రాజకీయ నాయకులతో ప్రోత్సాహకరంగా ఉంటుంది. స్త్రీలకి నూతన ఉద్యోగావకాశాలు లభిస్తాయి. స్పెక్యులేషన్ వ్యాపారస్థులు ఆచితూచి నిర్ణయాలు తీసుకోవాలి. వాటికి దూరంగా ఉండాలి. వృత్తిలో పోటి పెరుగును.

**ఆగస్ట్ 23-30 :** ప్రభుత్వానికి చెల్లించాల్సినవి చెల్లిస్తారు. స్త్రీలతో విభేదాలుంటాయి. ఇరుగుపొరుతో ధన నష్టముంటుంది. ఆకస్మిక ప్రయాణాలు. వృత్తిలో పనిభారము ఎక్కువగా ఉంటుంది.



జీవితభాగస్వామితోగాని, వ్యాపార భాగస్వామితోగాని విభేదాలుంటాయి. ప్రయాణాలలో విలువైన వస్తువులు పోయే సూచనలున్నాయి. నూతన మిత్రులు, పరిచయాలు ఏర్పడతాయి. రేసులు, జూదాలలో నష్టాలుండే అవకాశాలు.

**సెప్టెంబర్ 1-7 :** వృత్తిలో సహఉద్యోగులచే ఇబ్బంది, ఋణదాతలచే ఒత్తిడి, భాగస్వాములు విడిపోవటము. మీ సలహాల వలన ఇతరులకి నష్టము వుంటుంది. వృత్తిలో మార్పుకై ఆలోచనలు, వ్యవసాయముపై మక్కువ. వ్యవసాయక్షేత్ర సందర్శనలు. చర్మ సంబంధమైన వ్యాధులు, కుటుంబ సభ్యులతో మనఃస్పర్థలు.

**సెప్టెంబర్ 18-15 :** జీవిత భాగస్వాటతో రాజీపడి సమస్యలు పరిష్కరించుకొని ఒక అవగాహనకి వస్తారు. మనసుకి సంతోషము కలిగే వార్తలు వింటారు. అధిక సంపాదనకై నూతన ఆలోచనలు చేస్తారు. విదేశీ మిత్రుల సహకారం లభ్యము. గృహ అవసరాలకి సంబంధించి నూతన వస్తువుల సేకరణ వుంటుంది. విద్యార్థులు కొత్త కోర్సులు నేర్చుకునే ప్రయత్నము చేస్తారు. పోటీపరీక్షలలో విజయము వలన నూతన ఉద్యోగ అవకాశాలు కోరుకున్నచోట లభ్యము. తండ్రిగారి వ్యక్తిగత హోదా లేదా ప్రతిష్ట పెరుగుతుంది. ప్రభుత్వ వాహన సౌకర్యం.

**సెప్టెంబర్ 16-22 :** వివాహ ప్రయత్నాలు వాయిదా. పుణ్యక్షేత్రాలు (దగ్గరలో) సందర్శన. వాహనాలు గృహ మరమ్మత్తులుంటాయి. గృహాలంకారమునకై క్రొత్త వస్తువులు కొంటారు. వృత్తిలో హోదా, సహకారము, ప్రతిష్టలు పెరుగును. చర్మ, అజీర్ణ, కంటి సంబంధ అనారోగ్యాల విషయములో జాగ్రత్త. విద్యార్థులకి విద్యపై శ్రద్ధ పెరుగుతుంది. శుభవార్తలు, ప్రయాణములో నూతన వ్యక్తుల పరిచయము, సహకారము, తల్లి ఆరోగ్యము బాగుంటుంది. ఇష్టమైన వ్యక్తులను కలుసుకుంటారు.

**సెప్టెంబర్ 23-30 :** అధిక సంపాదనకై క్రొత్త ఆలోచనలు చేస్తారు. సంతానం, కుటుంబ సంబంధిత మంచి వార్త వింటారు. ఉద్యోగపరంగా, ఆదాయము పెరుగుతుంది. గృహ అవసరాలకై ధనము ఖర్చు. తల్లిగారితో విభేదాలుంటాయి. ధన నష్టము జరిగే సూచన. విలువైన వస్తువులను కోల్పోతారు. ప్రభుత్వ ఉద్యోగులకి అధికారులచే వేధింపులుంటాయి. స్వంత ఆలోచనలతోస్వయంకృతాపరాధాలకి అవకాశము. రేసులు, జూదం, స్పెక్యులేషన్ వారు వానికి దూరంగా వుంటేమేలు. కోర్టు కేసులు వాయిదా!

**అక్టోబర్ 1-7 :** వారం ప్రారంభంలో ముఖ్యమైన కార్యక్రమాలు వాయిదా వేసుకోవటం మంచిది. కుటుంబ సభ్యుల మధ్య విభేదాలు వస్తాయి. స్త్రీలకి అనారోగ్యాలు, వ్యక్తిగత పేరు ప్రతిష్టలకి ఇబ్బంది. అధికారుల వలన ఇబ్బందులు, నూతన వ్యసనాలపై ఆసక్తి, ఆర్థిక విషయాలలో ఋణదాతలచే ఒత్తిడి. ఆధ్యాత్మిక, జ్యోతిషవేత్తల సలహాలు, చుట్టాల సహకారము వలన సమస్యలు పరిష్కారు, వివాహ ప్రయత్నాలు వాయిదా.

**అక్టోబర్ 18-15 :** గతంలో దూరమైన వ్యక్తులు, (మీకిష్టమైవారు) తిరిగి కలుస్తారు. ఇతరుల జోక్యము వలన కుటుంబ కలహాలు, భార్యభర్తల విభేధాలు, ఆరోగ్య విషయములో వైద్యుల సంప్రదింపు, మిత్రుల నుండి ఆర్థిక సహకారము లభిస్తుంది. ఋణాలు తీర్చే ప్రయత్నాలు చేస్తారు. స్నేహితుల చేతిలో నమ్మకద్రోహము. ఆరోగ్య విషయములో జాగ్రత్తలు అవసరము. కుటుంబములో వారికి వృత్తి ఉద్యోగావకాశాలు ముఖ్యమైన పనులు వాయిదా పడే అవకాశాలున్నాయి.

**అక్టోబర్ 16-22 :** ప్రభుత్వ ఉద్యోగులకి అధికారుల వలన ఒత్తిడి, వృత్తిపరమైన మార్పులకై యోచనలు. రావల్సిన ధనము సకాలములో రాక ముఖ్యమైన కార్యక్రమాలు వాయిదా. ఇరుగు పొరుగుకి సహకారము. న్యాయపరమైన సమస్యలు పరిష్కారము. వివాహ ప్రయత్నాలకి ఆటంకాలు ఏర్పడతాయి. చెడు ఆలోచనలు, వ్యసనాలపై ఆసక్తి, రహస్యంగా వ్యక్తులను కలవటము మొ॥ రహస్యంగా దాచాలనుకున్న అంశాలు బయటపడి వదనివల్ల ఇబ్బందులు.

**అక్టోబర్ 23-30 :** సంతానానికి దూరప్రాంత ఉద్యోగావకాశాలు. నూతన పెట్టుబడులు పెట్టటం,



Dr Eduppuganti Padmaja Ra

సాహస వృత్తులవారు, వాహనాలు వేగంగా నడిపేవారు జాగ్రత్తగా వుండటము మంచిది. భూమి వలన లాభము వుంటుంది. స్థిరాస్తులు తాకట్టు పెట్టి దానికై ధనము సేకరిస్తారు. కంప్యూటర్ రంగము, సినీరంగము, బ్యాంక్‌వారికి మంచి అవకాశాలు లభిస్తాయి.

**నవంబర్ 1-7 :** మిత్రుల సహకారంతో నూతన వ్యాపారప్రారంభానికి ప్రయత్నాలు చేస్తారు. ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలున్నాయి. స్త్రీల ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. ఇరుగుపొరుగు సహకరిస్తారు. విద్యార్థులకి జ్ఞాపకశక్తి తగ్గుతుంది. చర్మసంబంధ అనారోగ్యాలతో చికాకులు, ఆకస్మిక ప్రమాదాలకి అవకాశమున్న రీత్యా, సాహస వృత్తులవారు జాగ్రత్తలు తీసుకోవాలి. దూరప్రాంత పుణ్యక్షేత్ర సందర్శన వుంటుంది.

**నవంబర్ 8-15 :** వృత్తిలో మార్పుకై ప్రయత్నాలు, ఆలోచనలు. జీవితభాగస్వామితో సమస్యలు పరిష్కారము. పార్ట్‌నర్స్ దగ్గర నుండి రావాల్సిన ధనము వస్తుంది. రియల్ ఎస్టేట్ వారికి భూముల విలువ పెరుగుతుంది. అదనపు ఆదాయము లభిస్తుంది. జీవితభాగస్వామి ఉద్యోగ సూచనలు. విందువినోదాలలో, వినోద కార్యక్రమాలలో పాల్గొంటారు. బంధువులతో, అధికారులతో విరోధాలు రాకుండా జాగ్రత్తపడండి. (అధికారులైన స్త్రీలతో విభేధాలు).

**నవంబర్ 16-22 :** వారం ప్రారంభములోనే అన్ని విషయాలలో జాగ్రత్తలు తీసుకోవాలి. స్వంత వూరు దర్శిస్తారు. స్థిరాస్తులు కొనుగోలు ప్రయత్నాలు చేస్తారు. దగ్గర బంధువులతో విభేదాలు. కోర్టు సమస్యలు జీవిత భాగస్వామి నూతన ఉద్యోగ అవకాశాలు. అధికారుల వలన ఇబ్బందులు. ఆకస్మిక ప్రమాదాలు. ఆధ్యాత్మిక ప్రసంగాలు వింటారు. పుణ్య, సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు.

**నవంబర్ 23-30 :** భాగస్వాముల మధ్య విభేదాలు, ధననష్టము. వృత్తిలో మార్పులు, స్త్రీల వలన పేరు ప్రతిష్టలకి భంగము. దీర్ఘకాలిక పెట్టుబడులు, వృత్తిరీత్యా దూరప్రాంత ప్రయాణాలు. ప్రయాణములో అధికార హోదా వున్న వ్యక్తుల పరిచయాలు. వృత్తిలో మార్పుకై ఆలోచనలు. వ్యాపార అవసరాలకి వాహనాలు కొనుగోలు, ప్రభుత్వోద్యులకి బదిలీలు, స్త్రీల వలన చికాకులు, విలువైన వస్తువులు ప్రయాణములో నష్టము.

**డిసెంబర్ 1-7 :** బంధువులతో కలిసి నూతన ఒప్పందాలకి ఆలోచనలు. దూరప్రాంత వ్యాపార విస్తరణకి ప్రయత్నాలు. జీవిత భాగస్వామి పేరు ప్రతిష్టలు పెరుగుతాయి. దూరప్రాంత మిత్రుల నుండి సలహాలు పాటిస్తారు. వారి వలన సరియైన ప్రోత్సాహము లభిస్తుంది. వ్యక్తిగత అవసరాలకి, విందువినోదాలకై అనవసరంగా ఎక్కువ ఖర్చు, వృధా చేస్తారు. రేసులు, జూదాలలో నష్టములుంటాయి జాగ్రత్త.

**డిసెంబర్ 8-15 :** మిత్రులనుండి రావాల్సిన ధనము చేతికి అందుతుంది. వ్యాపార అభివృద్ధికి అదనపు పెట్టుబడి, వివాహ ప్రయత్నాలు ఫలింపు, క్రొత్త ఎగ్రిమెంట్స్ చేసుకుంటారు. పిల్లలకి ఉద్యోగ అవకాశాలు, హోదా కలిగినవి, కుటుంబంలో శుభకార్యాలు, విందు వినోదాలు, దీర్ఘకాలిక పెట్టుబడి పెడతారు. ఆకస్మిక అదృష్టము తలుపు తడుతుంది. విలువైన కానుకలు లభ్యము.

**డిసెంబర్ 16-22 :** ఆకస్మిక ధనలాభము. గతములో చేసిన కృషికి తగిన గుర్తింపు. సంతానము సక్రమంగా విద్యను పూర్తి చేయటము. వ్యక్తిగత హోదా పెగుతుంది. ఈ వారము చాలా విధాలుగా అనుకూలము. జీవిత భాగస్వామికి హోదా పెరగటం. వృత్తిలో ఇంక్రిమెంట్స్, స్వంతవూరిలో స్థిరాస్తుల సమకూర్పు వుంటుంది. మిత్రుల, అన్నదమ్ముల మధ్య సంబంధాలు దూరమయిన భావనలుంటాయి. కలవరపెట్టే ఆలోచనలుంటాయి.

**డిసెంబర్ 23-30 :** వాహనాలు, విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. జీవిత భాగస్వామి వృత్తిలో హోదా, ఆదాయము పెరుగుతుంది. విద్యార్థులకి దూరప్రాంతాల్లో వున్నత విద్యా అవకాశాలుంటాయి. స్వయంకృతాపరాధాలు, స్వంత ఆలోచనతో వానితో నష్టాలు గతంలో ఒప్పందాలు రద్దుచేసుకుంటారు. స్త్రీలతో విభేదాలు, స్పెక్యులేషన్‌లో చికాకులు, వారం ప్రారంభములో ముఖ్యమైన





ఒప్పందాలు వాయిదా వేసుకోవటము మంచిది.

**జనవరి, 2015, 1-7 :** ఈ వారం చాల సంతోషంగా ప్రారంభం అవుతుంది. దగ్గరి బంధువులను, మిత్రులను కలుసుకుంటారు. వృత్తిలో మార్పుకొరకు చేయు ప్రయత్నం ఫలిస్తుంది. జీవితభాగస్వామికి వృత్తిలో అభివృద్ధి కలిగి వారి ఆదాయం పెరుగుతుంది. పిల్లల వివాహ ప్రయత్నము ఫలిస్తాయి. ప్రేమికులు పెళ్ళి విషయంలో ఒక అంగీకారమునకు వస్తారు. స్థిరాస్తుల విలువ పెరిగి వాటిపై ఆదాయం పెరుగుతుంది. షేర్లు, జూదం, రేసులు మొ॥న వాటిలో నష్టం వస్తుంది. వ్యక్తిగత అలవాట్లలో మార్పు వస్తుంది. గుప్తరోగాలు బయటపడతాయి.

**జనవరి 18-15 :** దగ్గర బంధువులు లేదా మిత్రులతో కలసి నూతన వ్యాపార ఒప్పందాలు చేసుకుంటారు. మిత్రులు, బంధువులతో కలసి దూరప్రాంతంలో జరుగుతున్న ముఖ్యమైన ప్రదేశాన్ని సందర్శిస్తారు. ఒక వ్యక్తితో వున్న పరిచయం వలన మీ పేరు ప్రతిష్టలకు భంగం కలుగుతుంది. ఆధ్యాత్మిక ప్రసంగాలు వింటారు. పూజ్యులైన పెద్దవారిని కలుసుకొని వారి సలహాలు స్వీకరిస్తారు. చెడు అలవాట్లనుండి బయటపడే ప్రయత్నం చేస్తారు.

**జనవరి 16-22 :** దూరప్రాంత ఉద్యోగ ప్రయత్నాలు వృత్తిరీత్యా ఎక్కువ ప్రయణాలు చేయాలి. విద్యాసంబంధ అంశాలలో ఉన్నతవిద్యకి సంబంధ పనులు పూర్తవుతాయి. కుటుంబంలోని వారికి దూరప్రాంత సంబంధిత పనులు ఫలిస్తాయి. ఇన్సూరెన్స్, చిట్స్ మొ॥ ధనము అందుతుంది. వ్యాపార అభివృద్ధికి అదనపు పెట్టుబడి పెడతారు. దూరప్రాంతంలో వ్యాపార విస్తరణకి చేయు ప్రయత్నాలు ఫలిస్తాయి.

**జనవరి 23-30 :** దూరప్రాంత మిత్రులు మీ క్షేమ సమాచారాలు తెలుసుకుంటారు. మీకు తగిన సహకారాన్ని అందిస్తారు. విద్యార్థులకి విద్యలో వెనుకంజ, ఇబ్బందులు, వృత్తిలో అదనపు ఆదాయము లభ్యము. వృత్తిలో స్త్రీల సహకారము లభ్యము. స్వయంకృషితో వ్యక్తిగత అభివృద్ధికై కృషిచేస్తారు. ఆరోగ్యముకై తగిన జాగ్రత్తలు తీసుకోవటం మేలు.

**ఫిబ్రవరి 1-7 :** వ్యాపారములో క్రొత్త భాగస్తులను చేర్చుకుంటారు. వృత్తి వ్యవహారాలలో కీలకమైన మార్పులు చేస్తారు. వ్యక్తిగత వ్యాపార అవసరాలను అదనపు సహాయకులని ఏర్పరచుకుంటారు. గతంలో ఇచ్చిన ధనము తిరిగి మిత్రులనుండి రావలసినది లభిస్తుంది. చెడు ఆలోచనలు, అలవాట్లనుండి బయటపడే ప్రయత్నాలు చేస్తారు. సంతాన ఉన్నతవిద్యకి ఎదురైన ఆటంకాలు తొలగిపోతాయి.

**ఫిబ్రవరి 18-15 :** వృత్తి వ్యవహారాలలో జీవిత భాగస్వామి సహకారము ఉంటుంది. కుటుంబ పేరు ప్రతిష్టలు పెరుగుతాయి. అనవసర ఆలోచనలు కలవరము వలన నిద్రలేమి. మీరు తీసుకునే నిర్ణయాలు ఇతరులకి నష్టముంటుంది. విద్యార్థులు దూరప్రాంత విద్య, ఉద్యోగ అవకాశాలున్నాయి. వృత్తిపరంగా బాధ్యతలు, శ్రమ, చురుకు లేమి కలుగుతాయి.

**ఫిబ్రవరి 16-22 :** భాగస్వామి సహకారము వృత్తిలో పెరగటం, ఋణ ప్రయత్నాలు ఫలిస్తాయి. కుటుంబ సభ్యులమధ్య విరోధాలు. నూతన వ్యక్తులతో పరిచయాలు. పార్ట్‌నర్స్ వలన ధనము, సహకారము ఉంటాయి. ఇష్టమైన వ్యక్తుల కలయిక. వితంతు స్త్రీ, సన్యాసుల వలన లాభాలు, శుభకార్య ప్రయత్నాలు గృహంలో.

**ఫిబ్రవరి 23-30 :** మీ కుటుంబంలో ఒక సభ్యునికి దూరప్రాంతంలో ఉపాధి మార్గాలు వృత్తిరీత్యా అధిక ప్రయాణాలు, శ్రమ. ప్రభుత్వోద్యోగులకి అధికారుల ఇబ్బందులు, వేధింపులు. పాతబాకీలు వసూలు అవ్వటం. బంధువుల సంబంధ శుభకార్యాలలో పాల్గొనటము. పరిచయంలేని వ్యక్తులతో మోసం, ధననష్టం ఉంటాయి.

**మార్చి 1-7 :** దీర్ఘకాలిక ఋణ ప్రయత్నాలు ఫలిస్తాయి. స్థిరాస్తులపై ఆదాయం లభిస్తుంది. కుటుంబంలో శుభకార్యాలు జరుగుతాయి. మిత్రులు అవసరానికి నిలబడతారు. నూతన విషయాలకై ఆసక్తి, శోధన, మంచిగురువు లభిస్తాడు. వృత్తిలో హోదా, బాధ్యతలు పెరుగుతాయి. దూరప్రాంతములో



Dr. Edupuganti Padmaja Rani

వారు మీకై ఆలోచిస్తారు. అపరిచితులు మిమ్మల్ని మభ్యపెట్టి ఇబ్బంది పెడతారు. వ్యసనాలలో జాగ్రత్తగా ఉండాలి.

**మార్చి 18-15 :** ఋణాలు తీర్చే ప్రయత్నాలు చేస్తారు. పన్నులు చెల్లిస్తారు. ప్రభుత్వ సంబంధమైనది. వృత్తిలో అనుకోని మార్పులు కలవరపెడతాయి. ప్రభుత్వోద్యోగులకి టెంపరరీ మార్పులుంటాయి. ఉన్నత అధికారులు సహకరిస్తారు. స్థిరాస్తుల విలువ పెరిగి వాటిపై ఆదాయం లభిస్తుంది. గృహ అవసరాలకి విలువైన వస్తువులు కొంటారు. వారం మధ్యలో ముఖ్యమైన కార్యక్రమాలు వాయిదా వేయండి. ఒప్పందాలు వాయిదా పడతాయి.

**మార్చి 16-22 :** ప్రయాణాల్లో విలువైన వస్తువులు పోగొట్టుకుంటారు. దగ్గర బంధువులు, స్నేహితులు మోసం చేసే ప్రయత్నాలు చేస్తారు. స్త్రీల వలన పేరు ప్రతిష్టలకి భంగం. జీవిత భాగస్వామికి వ్యక్తిగత హోదా పెరిగే అవకాశమున్నది. అదనపు ఆదాయానికి పార్ట్‌టైం వృత్తులు చేయాలని సంకల్పిస్తారు. వ్యవసాయము మొ॥ వానికి ప్రోత్సాహకరంగా ఉంటుంది.

**పరిహారం** : *గురు చరిత్ర పారాయణ, గోవులకు సేవ చేయుట గురువులను సత్కరించుట, సంకష్టహరచతుర్ధి వ్రతము చేయుట, మాసశివరాత్రి రోజు శివునికి అభిషేకం చేయుట ప్రతి మంగళవారం హనుమాన్ ఆలయ ధర్శనం, హనుమాన్ చాలిసా పారాయణ, శుక్రవారం నియమంగా ఉండుట.* మినుములు, ఉలవలు ఆవుకి ఆహారంగా పెట్టటము, చాలా మంచిది, దుర్గాదేవికి కుంకుమ పూజ.

**గమనిక :** గోచార రీత్యా రాశి ఫలములు అశుభముగా వుండి, దోషములు వున్నప్పటికీ, మీ జననకాల దశాఫలములు శుభముగా వుంటే రాశి ప్రస్తుత అశుభ ఫలాలు స్వల్పంగా జరుగును. చిన్నచిన్న పరిహారాలు పాటించి శుభఫలితాలను పొందగలరు.

✪ ✪ ✪



## మిధున రాశి : మృగశిర 3,4 పాదములు ఆరుద్ర 1,2,3,4 పాదములు పునర్వసు 1,2,3 పాదములు

**ఆదాయం 11 - వ్యయం 08 రాజపూజ్యం 03 - అవమానం 01**

స్వస్తిశ్రీ చాంద్రమాన శ్రీ జయనామ ఉగాది నుండి 18-06-2014 దాక సప్తమ రాజ్యాధిపతియైన గురుడు రాశిలోనే సంచారము, అటు తర్వాత ద్వితీయమున కర్కాటక రాశిలో, అష్టమ, భాగ్యాధిపతియైన శని నవంబర్ 2 దాక పంచమమున తులారాశిలో, ఆ తరువాత షష్ఠమమున వృశ్చికరాశిలో సంవత్సరము అంతా సంచరించును, ఇక రాహు, కేతువుల గమనాలు చూస్తే జూలై 12 దాక పంచమ లాభస్థానముల యందును, ఆ పిమ్మట చతుర్ధ, రాజ్యస్థానముల సంచారము.జూన్ 18 దాకా స్వయంకృషితో వ్యక్తిగత అభివృద్ధికి చేయు ప్రయత్నాలలో అనేక రకాల ఆటంకాలు ఎదురవుతాయి. ప్రయాణాలు ఎక్కువగా చేయ్యాల్సి వస్తుంది. పుణ్యక్షేత్ర సందర్శనలు, తల్లిగారి వ్యక్తిగత ఆరోగ్యంపై శ్రద్ధ అవసరం. జీవిత భాగస్వామి మాటకి విలువ, సంతానం కలిగే సూచనలు, ఉన్నత విద్యలో ప్రకాశం, దూరప్రాంతల్లో ఉద్యోగం, వివాహ ప్రయత్నాలు ఫలిస్తాయి, నూతన విషయాలు తెల్సుకోవటం, పేరు ప్రతిష్టలు పెరుగుతాయి, కొద్దిపాటి ఆటంకాలు ఎదురైన ప్రతిపనిలో తెలివితేటలతో పరిష్కారము.

జూన్ 18 తర్వాత వృత్తిలో హోదా, ఆదాయము పెరుగుతాయి, ఉపాధ్యాయులకి, జ్యోతిష్కులకు, వాక్చాతుర్యం, అవకాశాలు పెరుగుతాయి. ఆకస్మిక ధనలాభము వస్తుంది. వృత్తిలో జీవిత భాగస్వామికి అభివృద్ధి, విద్యార్థులు పోటీలో విజయము, ఆరోగ్య పరంగా జాగ్రత్తలు అవసరము, ఋణ ప్రయత్నాలు ఫలిస్తాయి. కుటుంబంకై వైద్య పరంగా ఖర్చులు పెరుగుతాయి. ఋణాలు చేస్తారు, మాట చలామణి పెరుగుతాయి. కుటుంబంలో గౌరవం పెరుగుతుంది. మాటకు విలువ పెరుగుతుంది. కుటుంబంలోని వారికి మంచి అవకాశాలు, కుటుంబం నుండి ఒకరికి దూరంగా అభివృద్ధి పరంగా వెడతారు. సంతానం,



విద్య, వివాహ పరంగా ముందుకి వెడతారు. పరిశోధనా జ్ఞానము, ఆధ్యాత్మిక చింతన, గతంలో పడిన కష్టానికి ప్రతిఫలం, మేధావులతో సంఘంలో పేరు ప్రతిష్టలుంటాయి. కుటుంబ సభ్యుల మధ్య ఐకమత్యం, పుణ్య కార్యక్రమాలు, తరచు బంధు మిత్రుల కలయిక, కుటుంబము సందడిగా వుంటుంది, వివిద కార్యక్రమాలలో పాల్గొంటారు. భారీకాయులు శరీరాన్ని నియంత్రించుకోవాలి, ఆహార స్వీకరణ, విందుల్లో పాల్గొనటం వల్ల శరీరము పెరగకుండా తగిన జాగ్రత్తలు అవసరము. మీ సలహాలు పాటించి ఇతరులు లాభపడతారు. సంవత్సరాంతంలో భార్యకు సంబంధిత ఆరోగ్యం ఆందోళనగా వుండవచ్చు ప్రత్యేక శ్రద్ధ అవసరము!

శని జూలై 13 దాక రాహువుతో కలసి వుండుట వలన తీసుకున్న నిర్ణయాలు సరిగా వుండవు, స్పెక్యులేషన్ వారు జాగ్రత్త, వృత్తిపరంగా ఇబ్బందులు, ఇతరుల సలహాలు సంప్రదింపుల వలన, వృత్తిలో అనుకోని ఇబ్బందులు కలవర పెడతాయి, వృత్తి భంగం ఇతరుల జోక్యం వలన కొన్ని అవాంఛనీయ సంఘటనలు వుంటాయి. వృత్తిలో మార్పు కొరకు చేయు ప్రయత్నాలు ఫలిస్తాయి. పిల్లల విషయములో వచ్చే సమాచారము వల్ల మానసిక సంఘర్షణకి లోనవుతారు, పిల్లలకి సంబంధించిన అంశాలలో జాగ్రత్తగా వ్యవహరించడం మంచిది. పిల్లల స్వంత నిర్ణయాలతో మీరు ఇబ్బంది పడాల్సి వస్తుంది. పెద్దల వారసత్వం ఆస్తులు చేతికి వస్తాయి, ఇన్సూరెన్స్, చిట్స్ ద్వారా ఆశించిన ధనము చేతికి అందుతుంది. దీర్ఘకాలిక ధనము చాలాకాలంగా రావల్సినది చేతికి అందుతుంది. కుటుంబ ఆదాయం పెరుగుతుంది. జీవిత భాగస్వామికి ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. బ్యాంకింగ్, కంప్యూటర్, ఇన్సూరెన్స్, వారికి వృత్తిలో హోదా, అదనపు ఆదాయము, నిరుద్యోగులకి ఈ రంగాలలో ఉద్యోగావకాశాలు, సినిమా, టెలివిజన్, పత్రికారంగము వారికి ప్రోత్సాహకరంగా వుంటుంది. వారికి నూతన అవకాశాలు, కళాకారులు, ప్రతిభకు తగిన గుర్తింపు ప్రభుత్వ సంబంధమైన గుర్తింపు లభిస్తుంది. సంతానార్థులు కొంచెం జాగ్రత్తలు తీసుకునే అవసరమున్నది. ప్రేమికులు సరైన అవగాహన లేక కమ్యూనికేషన్ గ్యాప్‌తో దూరము అయ్యే అవకాశమున్నది.

నవంబర్ 2 నుండి శని షష్ఠమస్థితి వలన మెకానికల్ రంగము, పోలీస్, నేవీ, సైన్యము మొదలైన వారికి ఉద్యోగాల్లో అవకాశముంది. వృత్తిపరమైన స్థిరత్వము లభిస్తుంది. ట్రాన్స్‌ఫర్, ప్రమోషన్స్, ఆశించిన బదిలీలు, తండ్రిగారి ఆరోగ్యం గురించి శ్రద్ధ అవసరము. లీగల్ సమస్యలు పరిష్కారము, మిత్రుల సహకారము వుంటుంది. ప్రతిభకు తగిన గుర్తింపు క్రీడాకారులకు చక్కని అవకాశాలు. విద్యార్థులు, నిరుద్యోగులు పోటీలో విజయము సాధించి, ఆశించిన స్థానాలు పొందుతారు. ఉన్నత విద్య, ఉద్యోగము కోసం చేయు ప్రయత్నాలు విదేశాలకై ఫలిస్తాయి. వైద్యపరమైన ఖర్చులు పెరుగుతాయి. స్థిరాస్థి ప్రయత్నాలు కొనుగోలు ఫలిస్తాయి. ఉన్నత విద్యలో స్కాలర్‌షిప్‌లు ప్రభుత్వ సహకారము విద్యార్థులకు లభిస్తుంది. వృత్తిలో శ్రమ అధికము, అదనపు బాధ్యతలుంటాయి.

రాహువు పంచమంలో జూలై 12 దాకా వుండుటవలన వ్యసనాలకై ఆసక్తి, సంతాన సంబంధిత, స్పెక్యులేషన్, మొదలగు విషయాలలో జాగ్రత్తలు, అలాగే కేతువు లాభస్థానములో సంచారకాలమునందు, అనవసర ఆలోచనలు, ప్రేమికుల మధ్య ఎడబాటు, తల్లితండ్రుల సహకారము, మంచి విషయాలపై ఆసక్తి, వితంతువుల వలన లాభము ఆశీస్సులు లభ్యమవుతాయి. 12 జూలై తర్వాత రాహువు చతుర్ధస్థానమున కన్యారాశి యందు, కేతువు దశమమున మీనరాశి యందు సంచారము వలన, తల్లి ఆరోగ్యము కొంచెం ఆందోళన, అపార్థాలు, సంతానం తల్లికి దూరంగా హాస్టలులో చేరటం, మాతృప్రేమకు దూరము, స్వంత ఊరునుండి, ఇంటినుండి కూడా వెళ్ళే ఆలోచన, విద్యలో ఆటంకాలు, స్థిరాస్థి అమ్మే ప్రయత్నాలు, అనవసర ఖర్చులు, అధిక ఆశకి పోయి వున్నది పోగొట్టుకోవటము, స్థిరాస్థి కొనుగోలుల ఇబ్బందులు, మోసాలు, ఆస్తులు ఆక్రమణకి గురి అవ్వటము, ఇతరుల ఆధీనములో వున్నా ఆస్తులు చేతికి రావటము, కష్టము, వృత్తిలో మార్పు ప్రయత్నాలు ఫలిస్తాయి. ఉద్యోగ భంగాలు, వృత్తిలో ఇతరుల జోక్యము, చేస్తున్న సంస్థకి నష్టము, ఉద్యోగములో ఆశాభంగాలు.

కుజుడు కన్యారాశిలో జూలై 12 దాక ఉండుట వలన షష్ఠ లాభాధిపతిగా, తల్లి ఆరోగ్య విషయమున జాగ్రత్తలు, ప్రాధమిక విద్యా అవరోధాలు, స్థిరాస్థులపై ఆదాయాలుంటాయి. ఇల్లు ఋణము చేసి మరమ్మత్తులు చేయించటం, వాహనాల వలన ఇబ్బందులు తల్లితో, తల్లి సంబంధ వ్యక్తులతో అవగాహనా



Dr. Edupuganti Padmaja Rani

లోపము, భార్యకి అనారోగ్యము, వృత్తిలో ఆదాయము తగ్గటం, గృహానికి కావల్సిన వస్తువులు ఋణము పై లభిస్తాయి.

కుజుడు పంచమమున తులారాశియందు సెప్టెంబర్ 6 దాక ఉండుట వలన, సంతానానికి సంబంధించి ఆశించిన ఆనందము తగ్గుతుంది. పౌరుషము, కోపము పెరుగుతాయి. భావోద్వేగాలకి లోను కావటము, వాహనప్రయాణాల్లో జాగ్రత్తలు అవసరము, ఋణ ప్రయత్నాలు ఫలిస్తూ, మెడికల్ బిల్స్ ఋణాలు లభిస్తాయి. ఇన్‌స్టాల్‌మెంట్స్, వాయిదాలు చెల్లిస్తారు, వ్యక్తిగత ఆలోచనలు, అవసరాలకై ఖర్చు.

కుజుడు షష్టమున వృశ్చికరాశియందు అక్టోబర్ 18 దాకా ఉండుట వలన కోర్టు సమస్యలు పరిష్కారము, తండ్రికి సంబంధించిన ఋణసంబంధ ఇబ్బందులుంటాయి. అన్నదమ్ముల మధ్య విబేధాలుండే సూచనలు, వ్యక్తిగత ఆరోగ్యము, మానసిక ఆందోళనలతో దెబ్బలనడుమ. అతికష్టంగా చెల్లించాల్సిన ధనము చెల్లిస్తారు, అసహనానికి గురి అవ్వటము, కొంచెం జాగ్రత్తగా వుండాలి. వృత్తిలో అధికారులతో చివాకులు సహోద్యోగుల మధ్య సహకారము లభించక, వృత్తిలో అశాంతి. ఋణదాతలచే ఋణ ఒత్తిడి పెరగటం, (పరిష్కారానికి హనుమంతుని దేవాలయ సందర్శన, వడమాట వేయటము.)

కుజుడు సప్తమమున ధనూరాశి యందు నవంబర్ 27 దాకా ఉండుట వలన జీవిత భాగస్వామికి అనారోగ్యము, భాగస్థులతో విబేధాలు, వృత్తిలో శ్రమ పెరగటము, కుటుంబ సమస్యలు. ఋణ ప్రయత్నాలు ఫలించటం, మేనమామ నుండి ఆర్థిక సహాయము, స్థిరాస్థులనుండి ఆదాయము, కుటుంబ సభ్యుల మధ్య ఘర్షణలు, స్నేహితుల నుండి ఆర్థిక సమస్యలు పరిష్కారానికి ప్రయత్నము చేస్తారు. మాట వలన గొడవలుంటాయి.

కుజుడు అష్టమమున మకరరాశి యందు జనవరి 4 దాకా ఉండుట వలన ఆకస్మిక ధనలాభము, గుప్తరోగాలు బయటపడటం. జీవిత భాగస్వామి మాటలు వినాలి. వారి ప్రకారము నడవాలి. ఆదాయము పెరగటం, శత్రువులు మనపై విజయం సాధించటం, వృత్తిలో శ్రమ, అదనపు బాధ్యతల స్వీకరించడము, వ్యాపారాభివృద్ధికి ఋణ ప్రయత్నాలు ఫలించటం. ఈ సమయమునందు ఆచి తూచి మాట్లాడటము ఎంతో అవసరము, ప్రయాణాల్లో జాగ్రత్తలు చాలా అవసరము! నవమమున కుంభరాశి యందు ఫిబ్రవరి 12 దాకా ఉండుట వలన తండ్రి ఋణాలు, ఆరోగ్యముపై శ్రద్ధ అవసరము, విద్యార్థుల ఋణ ప్రయత్నాలు ఫలిస్తాయి. వైద్యనిమిత్తము ప్రకృతి ఆశ్రమాలు పర్యటన దగ్గర బంధువులు, స్నేహితులతో విరోధాలు, అవగాహనా రాహిత్యము. రావల్సిన సమాచారము సరైన సమయానికి అందక ఇబ్బందులు. తల్లి ఆరోగ్యము, ఋణంలో స్థిరాస్థి వాహనాలు రిపేరు, తోటలు, పాడిపరిశ్రమలు, వ్యవసాయముపై మక్కువ పెరుగును.

కుజుడు రాజ్యస్థానమున మీనరాశి యందు ఫిబ్రవరి 12 దాకా ఉండుట వలన వృత్తిలో సమస్యలు, అదనపు బాధ్యతలు, ఆదాయము, శ్రమాంతర విజయములు స్వతంత్ర వృత్తి ప్రారంభమునకై ఆలోచనలు. రియల్ ఎస్టేట్‌కి అభివృద్ధి, శ్రమకు తగిన ప్రతిఫలము తగ్గటము. స్పెక్యులేషన్ నందు నష్టాలు! నూతన ఉద్యోగ ప్రయత్నాలు ఫలించుటము.

## మిధున రాశి - నెలవారీ ఫలితములు

**ఏప్రిల్ 1-7 :** వృత్తిమార్పుకై ప్రయత్నాలు, మధ్యవర్తులకి, కమీషన్ వ్యాపారస్థులకి లాభసాటి స్థిరాస్థులపై పెట్టుబడి పెడతారు. కుటుంబంలో ఒకరి ఆరోగ్యము ఆందోళనకరంగా వుంటుంది. పిల్లల అభివృద్ధికి ఆటంకాలు, విద్యార్థులు చదువుపై శ్రద్ధ, విద్యావంతులైన స్త్రీలతో పరిచయాలు. తల్లి తరపు బంధువులనుండి ఆదాయము స్పెక్యులేషన్, జూదము, లాటరీలలో నష్టాలు.

**ఏప్రిల్ 8-15 :** వ్యక్తిగత పేరు ప్రతిష్టలు పెరుగుతాయి. స్వయంకృషితో ధనసంపాదన చేయు ప్రయత్నాలు ఫలిస్తాయి. వివాహ ప్రయత్నాలు ఫలిస్తాయి. ఆదాయము సంతృప్తి కరంగా వుంటుంది. గృహమునకు అవసరమైనవి సమకూర్చు, వాహనాలు మరమ్మత్తు, జ్ఞాపకశక్తి తగ్గుతుంది.

**ఏప్రిల్ 16-22 :** దూరప్రాంత ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి, వృత్తిరీత్యా అధిక ప్రయాణాలు,



సోదర సోదరీమణుల నుండి సహకారము, వారి సలహాలు స్వీకరిస్తారు. స్థిరాస్తుల విలువ పెరిగి వానిపై ఆదాయము పెరుగుతుంది. అజీర్ణ, నరముల సంబంధ పనులు ఇబ్బంది. జీవిత భాగస్వామి సహకారము ప్రోత్సాహము.

**ఏప్రిల్ 23-30 :** వారం ప్రారంభములో ముఖ్యమైన కార్యక్రమాలు వాయిదా పడతాయి, ప్రేమికుల మధ్య అవగాహనా లోపము వుంటుంది. మీడియేటర్స్‌కి, లాయర్స్‌కి వృత్తిలో ప్రోత్సాహకరముగా వుంటుంది. వివాహ ప్రయత్నాలు ఫలిస్తాయి.

**మే 1-7 :** నూతన వ్యాపారములు, క్రొత్త వ్యక్తులతో అగ్రిమెంట్స్, వృత్తిలో అధికారుల సహకారము, స్థిరాస్తులకై ఆదాయము. గృహములో పరిస్థితులు అనుకూలించక మానసిక అశాంతికి గురి అవుతారు. సంతానములో ఒకరికి ఉద్యోగ అవకాశాలు, వృత్తిలో స్త్రీల సహకారము ఉంటుంది.

**మే 8-16 :** సంఘంలో పేరు ప్రతిష్టలున్న వ్యక్తుల కలయిక, సహకారము, దైవభక్తి పెరుగుదల, ఆధ్యాత్మిక కేంద్రాల సందర్శన, బంధువుల ఇంట రెండు, మూడు రోజులు బస చేస్తారు. అధికారులైన మిత్రుల సహకారముంటుంది. ప్రేమికుల మధ్య అవగాహనా లోపము, స్థిరాస్థులపై పెట్టుబడి పెడతారు.

**మే 16-22 :** గృహమునకు కావల్సిన ఎలక్ట్రానిక్ వస్తువులు కొనుగోలు చేస్తారు. ప్రభుత్వానికి చెల్లించాల్సిన పన్నులు చెల్లిస్తారు. తోడబుట్టిన వారికి ఆర్థికంగా సహకరిస్తారు. ఋణ ప్రయత్నాలు ఫలిస్తాయి. అజీర్ణ సంబంధ వ్యాధులు ఇబ్బంది పెడతాయి. వృత్తిలో అదనపు బాధ్యతలు.

**మే 23-30 :** జీవితభాగస్వామి మీ అభివృద్ధికి అన్ని విధాల సహకారము, విద్యార్థులు ఉన్నతవిద్యలో చేరే ప్రయత్నాలు ఫలిస్తాయి. మేధావులైన వ్యక్తుల పరిచయాలు మాలో వున్న ప్రతిభకు సరైన గుర్తింపు లభిస్తుంది. వైద్యులను సంప్రదిస్తారు.

**జూన్ 1-7 :** స్థిరాస్తులు కొనుగోలు ప్రయత్నాలు ఫలిస్తాయి. గృహములో ఒకరి అనారోగ్యము ఆందోళనను కలిగిస్తుంది. సంతానమునకు విదేశీ అవకాశములు వస్తాయి. స్పెక్యులేషన్, రేసులు మొదలైన వారు చాలా జాగ్రత్తగా వుండాల్సిన కాలము. స్త్రీలతో నూతన పరిచయాలు.

**జూన్ 8-16 :** ఉన్నత విద్యకు దూరప్రాంత ప్రయత్నాలు చేస్తారు. దూరప్రాంత మిత్రులను కలుసుకుంటారు. వృత్తిలో అనుకోని మార్పులు జరుగుతాయి. గృహములో కలహాలు అశాంతిని కలిగిస్తాయి. స్థిరాస్తులకై ఋణ ప్రయత్నాలు ఫలిస్తాయి. వైద్య సంబంధ ఖర్చులు, తలపెట్టిన కార్యక్రమాలు విఘ్నాలు వాయిదా!

**జూన్ 16-22 :** కళాకారులు, రచయితలు, కవుల ప్రతిభకు సరైన గుర్తింపు విద్యార్థులు ఉన్నత విద్యలో సులభంగా ప్రవేశిస్తారు క్రీడాకారులలో ప్రోత్సాహ పరంగా వుంటుంది. నూతన ఉత్సాహంలో అన్ని కార్యక్రమాలు త్వరగా పూర్తి చేస్తారు. వారము మధ్యలో కొన్ని కార్యక్రమాలు వాయిదా వేసుకుంటారు!

**జూన్ 23-30 :** జీవిత భాగస్వామికి వృత్తిలో హోదా, గౌరవము పెరుగుతాయి. పిల్లల విద్యకోసము ఎక్కువ మొత్తములో ధనము ఖర్చు చేస్తారు. తల్లి తరపు బంధువుల సహకారము, వ్యక్తిగత సంతోషాలను, విందు వినోదాలకు ఎక్కువ ధనము ఖర్చు. వృత్తిలో ఇతరుల జోక్యంతో మీపై కొన్ని నిందలు వస్తాయి.

**జూలై 1-7 :** మీలో ఉన్న ప్రతిభకు గుర్తింపు. వ్యక్తిగత హోదా,పేరు ప్రతిష్టలు పెరుగుతాయి. మీరు తీసుకునే నిర్ణయాల వల్ల ఇతరులకి నష్టము, వృత్తిలో ఆదాయము పెరుగుతుంది. వాక్చాతుర్యంతో కుటుంబ సమస్యలు పరిష్కారము, శుభకార్యాల నిమిత్తము ఎక్కువ ధనము ఖర్చు చేస్తారు. ఆడంబరంగా కార్యక్రమాలు నిర్వహిస్తారు.

**జూలై 8-16 :** వ్యక్తిగత సామర్థ్యము పెంచుకునే కొత్త కోర్సులు నేర్చుకుంటారు. మేనేజ్‌మెంట్ రంగములోని వారికి మంచి అవకాశాలు. దూరప్రాంతములకు ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. స్థిరాస్తులపై పెట్టుబడి పెడతారు కుటుంబ అవసరాలకి ధనము జీవిత భాగస్వామి నుంచి లభిస్తుంది. ఆదాయము పెరుగుతుంది.

**జూలై 16-22 :** వ్యక్తిగత హోదా పేరు ప్రతిష్టలు పెరుగుతాయి. స్త్రీలు విలువైన వస్తువులు,



Dr Eduru Padmaja Ra

నగలు సేకరిస్తారు. వ్యక్తిగత సౌకర్యాలలో సౌకర్యవంతమైన వస్తువులు సమకూర్చు, స్త్రీలకు నూతన ఉద్యోగ అవకాశాలు వృత్తిలో బదిలీలు, విలాసవంతమైన వస్తువులు వస్తాయి గృహములోకి!.

**జూలై 23-30 :** అదనపు ఆదాయానికి చేయు ప్రయత్నాలు ఫలింపు, కవులు, కళాకారులు, మీడియారంగము వారికి మంచి గుర్తింపు, సంతానము అభివృద్ధిలో ఆటంకాలు, ఇబ్బందులు ఏర్పడతాయి. గృహమార్పుకి చేయు ప్రయత్నాలు ఫలిస్తాయి. వృత్తిలో ఉత్సాహము తగ్గుతుంది. కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, కుటుంబ సభ్యుల సంఖ్య పెరుగుతుంది.

**ఆగష్టు 1-7 :** వృత్తిలో ఆదాయము పెరుగుదల, జీవిత భాగస్వామితో సహాయ సహకారం, తల్లిగారి ఆరోగ్యముకై శ్రద్ధ అవసరము, వృత్తిలో మార్పుకిచేయు ప్రయత్నములు ఫలిస్తాయి. మీ సంతానములో ఒకరు మీకు ఆర్థికంగా సహకరిస్తారు. కుటుంబ పేరు ప్రతిష్టలు పెరుగుతాయి. ఆధ్యాత్మిక ప్రసంగాలు వింటారు.

**ఆగష్టు 8-15 :** ఉపాధ్యాయులు, న్యాయవాదులకి వృత్తిపరమైన ప్రోత్సాహము, కుటుంబంలో శుభకార్యాలు జరుగుతాయి. మానసిక అశాంతికి లోనవుతారు. స్పెక్యులేషన్, రేసులు, మొదలగు వానికి దూరముగా వుండుట, మీ వృత్తిలో అనవసర వ్యక్తుల జోక్యము వలన కొంచెం ఇబ్బందికి గురి అవుతారు.

**ఆగష్టు 16-22 :** ఇరుగు పొరుగుతో సత్సంబంధాలు మెరుగు పడతాయి. వ్యాపారస్తులు క్రొత్త భాగస్థులతో వ్యాపార విస్తరణ వుంటుంది. ఆదాయము సంతృప్తి కరముగా వుంటుంది. తల్లివైపు బంధువుల సహకారము కుటుంబ పేరు ప్రతిష్టలు పెరుగుదల, విద్యార్థుల విద్యకి ఆటంకాలు ఏర్పడతాయి.

**ఆగష్టు 23-30 :** కుటుంబ సభ్యుల మధ్య తగాదాలు అసహనానికి గురి అవుతారు. స్త్రీల వలన పేరు ప్రతిష్టలకి భంగము, కుటుంబ ఖర్చులు పెరుగుతాయి. మిత్రుల సహకారములో సమస్యా పరిష్కారము, వృత్తులే నిరుత్సాహము. అజీర్ణ, నరముల సంబంధ వ్యాధులచే ఇబ్బంది.

**సెప్టెంబర్ 1-7 :** విద్యార్థులకి చదువుపై శ్రద్ధ తగ్గి, ఇతర విషయాలపై ఆసక్తి. బ్యాంకింగ్, ఫైనాన్స్, కంప్యూటర్ రంగము వారికి దూరప్రాంతాల్లో ఉద్యోగ అవకాశాలు, క్రీడాకారులకి ప్రోత్సాహంగా, పోటీ పరీక్షలలో విజయము. జీవిత భాగస్వామి ఆదాయము పెరుగుతుంది.

**సెప్టెంబర్ 8-15 :** శుభవార్త ప్రయత్నాలు ఫలిస్తాయి. వృత్తిలో ఆదాయము లభిస్తుంది, కోర్టు సమస్యలు పరిష్కారము, ప్రభుత్వ అధికారుల నుండి ప్రోత్సాహము, ఆరోగ్య విషయములో వైద్యుల సంప్రదింపులు, వృత్తిలో మార్పుకై చేయు ప్రయత్నాలు ఫలిస్తాయి. దగ్గరలోని పుణ్యక్షేత్రాలు సందర్శిస్తున్నాయి, చర్మ సంబంధ వ్యాధులు ఇబ్బంది పెడతారు.

**సెప్టెంబర్ 16-22 :** అధికారములో వున్న స్త్రీలనుండి ప్రోత్సాహము, నూతన ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి, ఋణ ప్రయత్నాలు ఫలిస్తాయి, కుటుంబ అవసరాలకి ఎక్కువ ధనము ఖర్చు చేయవలసి వస్తుంది, పుణ్య కార్యక్రమాలలో పాల్గొంటారు, కుటుంబములో పూజా పునస్కారాలు జరుగుతాయి.

**సెప్టెంబర్ 23-30 :** గృహము, స్థలము చేయు మార్పు ఫలిస్తాయి, మీ వాక్చాతుర్యంతో వృత్తిలో సమస్యలు పరిష్కారమవుతాయి, ఇరుగు పొరుగు స్త్రీలతో తగాదాలు ఏర్పడతాయి. ప్రయాణాల్లో విలువైన వస్తువులు పోగొట్టుకుంటారు, గృహములో పరిస్థితులు అసహనాన్ని కలిగిస్తాయి.

**అక్టోబర్ 1-7 :** నూతన వ్యాపార ప్రారంభానికి చేయు ప్రయత్నాలు ఫలిస్తాయి, వృత్తి, వ్యాపారములలో కుటుంబ సభ్యుల సహకారము పెరుగుతుంది. గృహములో విలువైన వస్తువులు రిపేరు వృత్తిలో శత్రువులు పోటీ పెరుగుతాయి, దూరప్రాంత ప్రయాణాలకై చేయు ప్రయత్నాలు ఫలిస్తాయి. దూరప్రాంత ప్రయాణాలు కూడా చేస్తారు ఆనందకరముగా!

**అక్టోబర్ 8-15 :** వృత్తిలో పోటీ పెరిగి, ఆధ్యాత్మిక ప్రసంగాలు వింటారు. గృహములో స్త్రీల ఆరోగ్యము ఆందోళన కలిగిస్తుంది. విద్యార్థులు జ్ఞాపకశక్తి తగ్గుతుంది. చదువులో వెనుకంజ వేస్తారు, ఉద్యోగ ప్రయత్నాలు వాయిదా పడతాయి. వృత్తి రీత్యా ప్రయాణములు చెయ్యాల్సి వస్తుంది. దూరప్రాంతల పుణ్య క్షేత్ర సందర్శన.



**అక్టోబర్ 16-22 :** కుటుంబ ఆదాయము, పరస్పర సహకారము పెరుగుతాయి, గృహమునకు కావల్సిన విలువైన వస్తువులు సేకరిస్తారు. వృత్తిలో అదనపు ఆదాయము లభిస్తుంది. పుణ్యక్షేత్ర సందర్శన ఆశలు నెరవేరతాయి. వృత్తిలో ఇతరుల జోక్యము మీకు తీవ్ర అసహనాన్ని గురిచేస్తుంది.

**అక్టోబర్ 23-30 :** భార్య భర్తల మధ్య తాత్కాలిక ఎడబాటు లభిస్తుంది. స్త్రీలకు నూతన ఉద్యోగావకాశములు వుంటాయి. పరిచయము లేని వ్యక్తుల నుంచి ధననష్టము జీవిత భాగస్వామికి కూడా వృత్తి, విద్యార్థులు వెనుకబడి చదువులో మార్పులు, చదువు కొరకు దూరప్రాంత ప్రయత్నాలు ఫలిస్తాయి.

**నవంబర్ 1-7 :** రియల్ ఎస్టేట్ వ్యాపారులు, మీడియేటర్స్, ఏజంట్స్‌కి కొత్త అవకాశాలు వస్తాయి, కుటుంబ సమస్యలు, వాక్చాతుర్యంతో పరిష్కారం, జీవితభాగస్వామి వ్యాపారభాగస్వామితో విభేధాలు, వారం ప్రారంబములో ముఖ్యమైన పనులు వాయిదా వేసుకుంటారు. చికాకులుగా వుంటుందీ వారము.

**నవంబర్ 8-15 :** సంతానమునకు ఉన్నత ఉద్యోగాలు, శుభవార్తలు వారికి సంబంధించి మీలో ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. వృత్తిరీత్యా దూరప్రాంత ప్రయాణాలు చేస్తారు. దాంపత్య సౌఖ్యానికి ఇబ్బందికరముగా వుంటుంది. బ్యాంకింగ్ ఫైనాన్స్, సినీ రంగం వారికి మంచి అవకాశాలు.

**నవంబర్ 16-22 :** పోటీ పరీక్షలలో విజయం లభిస్తుంది. మీలో ఉన్న తెలివి తేటలకు ప్రతిభకు సరి అయిన గుర్తింపు లభిస్తుంది. కుటుంబ సభ్యుల అభివృద్ధికి సహాయ పడతారు, మీ వాక్ చాతుర్యంతో కుటుంబ సభ్యుల సమస్యలు పరిష్కరిస్తారు, వృత్తిలో అదనపు ఆదాయం లభిస్తుంది. స్త్రీలకు ఉద్యోగ అవకాశములు లభిస్తాయి. వృత్తి వ్యాపారములో నిరుత్సాహ పరుస్తాయి, కోర్టు సమస్యలు వాయిదా పడతాయి

**నవంబర్ 23-30 :** స్త్రీలతో విరోధములు, ఆర్థిక నష్టములు, నమ్మినవారిచే తీవ్రంగా మోసపోవుదురు, మధ్యవర్తిగా ఉండి నష్టపోతారు, గృహంలో కుటుంబ సభ్యుల మధ్య గొడవలు పెరిగి న్యాయస్థానం వరకు వెళ్లే అవసరం ఏర్పడుతుంది. ఋణదాతలనుండి ఒత్తిడి పెరుగుతుంది, ఎన్ని సమస్యలు వచ్చినప్పటికి వాటిని మీతెలివి తేటలతో పరిష్కరించుకుంటారు. స్పెక్యులేషన్ కలసి వస్తుంది.

**డిసెంబర్ 1-7 :** పోటీ పరీక్షలలో విజయం లభిస్తుంది, ప్రభుత్వ ఉద్యోగ ప్రయత్నం ఫలిస్తాయి, వృత్తిలో అదనపు ఆదాయము లభ్యము, వాహన బెదదలు, ప్రమాదకరమైన వృత్తులవారు జాగ్రత్తగా ఉండాల్సిన అవసరము, విద్యార్థులకు ప్రోత్సాహకరంగా వుంటుంది. అనుకున్న గమ్యము చేరతారు.

**డిసెంబర్ 8-15 :** అదనపు ఆదాయ ప్రయత్నాలు కుటుంబ సభ్యుల పరస్పర సహకారము, ప్రేమికులు వివాహ విషయములో ఒక అంగీకారానికి వస్తారు. దూరప్రాంత ఉద్యోగ అవకాశాలు ఫలిస్తాయి, వాక్చాతుర్యంతో అందర్నీ ఆకట్టుకుంటారు, వ్యక్తిగత ప్రతిష్ట పెరుగుతుంది.

**డిసెంబర్ 16-22 :** విలాసవస్తువులు సేకరిస్తారు, వృత్తిలో మార్పు కొరకు చేయు ప్రయత్నాలు ఫలిస్తాయి, తల్లిగారి ఆరోగ్యంపై శ్రద్ధ అవసరము, కోర్టు సమస్యలు పరిష్కారము, వ్యాపార భాగస్వాముల మధ్య విభేద పరిష్కారాలు, స్థిరాస్తులు కొనే ప్రయత్నాలు ఫలిస్తాయి.

**డిసెంబర్ 23-30 :** వ్యాపారములో నూతన భాగస్థులను కలుపుకుంటారు, వ్యాపార విస్తరణ దూరప్రాంతాల్లో చేయాలనుకుంటారు. విద్యార్థులకి దూరప్రాంతాల్లో ఉన్నత విద్యావకాశాలు, మేనేజ్‌మెంట్ రంగము వారికి ప్రోత్సాహకరము, ప్రేమికులు వివాహ విషయములో అనుకూలముగా స్పందిస్తారు.

**జనవరి 2015, 1-7 :** నూతన ఉత్సాహముతో కొత్త కార్యక్రమాలు ప్రారంభిస్తారు, గతములో మీ పెట్టుబడి అధిక లాభములు తిరిగి వస్తుంది. ఆకస్మిక ధనలాభము కలుగుతుంది, జీవిత భాగస్వామి మీపై ఆధిపత్యములై ప్రయత్నాలు చేస్తారు. వృత్తిలో శ్రమ, పోటీ పెరుగుతాయి.

**జనవరి 8-15 :** స్వంత ఊరులో స్థిరాస్తులు కొనుగోలు చేయు ప్రయత్నాలు ఫలిస్తాయి, మీలో ఉన్న విద్యకు సరైన గుర్తింపు ప్రోత్సాహము లభిస్తుంది, మధ్య ఆగిన విద్యను తిరిగి కొనసాగిస్తారు, భార్య భర్తల మధ్య అవగాహనా లోపము ఏర్పడుతుంది. వృత్తి వ్యాపారాలు నిరుత్సాహంగా వుంటాయి.

**జనవరి 16-22 :** వివాహ ప్రయత్నాలు ఫలిస్తాయి, ఆర్థిక సమస్యలు పరిష్కారము అవుతాయి,



Dr. Eduruganti Padmaja Rani

వృత్తిరీత్యా దూరప్రాంత ప్రయాణాలు చేసే అవకాశముంది, విలువైన వస్తువులు పోగొట్టుకునే అవకాశముంది. వృత్తిమార్పుకై చేయు ప్రయత్నాలు ఫలిస్తాయి.

**జనవరి 23-30 :** జీవిత భాగస్వామికి వృత్తిలో హోదా పెరుగుతుంది, వివాహ ప్రయత్నాలు ఫలిస్తాయి, దూరప్రాంత విహారాలు చేస్తారు, కుటుంబ సభ్యులతో యాత్రలు చేస్తారు, కోర్టు సమస్యలు పరిష్కరించబడతాయి. వృత్తిలో ఆశించిన హోదా పెరుగుతుంది.

**ఫిబ్రవరి 1-7 :** నూతన ఉత్సాహంతో క్రొత్త కార్యక్రమాలు ప్రారంభిస్తారు, క్రొత్త విద్యలు నేర్చుకునే ప్రయత్నాలు చేస్తారు, ప్రేమికులు వివాహ విషయంలో అంగీకారం, ఋణ సమస్యలు పరిష్కారము, విద్యార్థులకి చదువుపై శ్రద్ధ తగ్గుతుంది, తండ్రిగారి ఆరోగ్య విషయములో శ్రద్ధ తీసుకోవలసిన అవసరము ఉన్నది.

**ఫిబ్రవరి 8-15 :** రావల్సిన ధనము సకాలములో రాకపోవటము వలన ముఖ్యమైన కార్యక్రమాలు వాయిదా పడతాయి. తల్లిగారి ఆరోగ్య విషయములలో అనుకోని చికాకులు, స్పెక్యులేషన్ వ్యాపారము ప్రోత్సాహకరముగా వుంటుంది. వృత్తిలో అనవసర వ్యక్తుల జోక్యము వలన ఇబ్బందికరంగా వుంటుంది.

**ఫిబ్రవరి 16-22 :** వృత్తిలో ప్రతిభకు తగిన గుర్తింపు ఆదాయము, ప్రమోషన్‌లు ఉంటాయి, పిల్లల నిర్ణయాలు మీకు చికాకులు, అసహనాన్ని కలిగిస్తాయి, వారంలో స్త్రీలనుండి ప్రోత్సాహము లభిస్తుంది, భార్య భర్తలు పరస్పరము ఒకరికొకరు సహకరించుకుంటారు. కుటుంబములో శుభకార్యాలు జరుగుతాయి.

**ఫిబ్రవరి 23-30 :** విద్యార్థుల ప్రతిభకు గుర్తింపు, చదువు సక్రమంగా పూర్తి చేసుకుంటారు, సమయస్ఫూర్తితో వృత్తిలో వచ్చే సమస్యలు పరిష్కారము, తల్లి తరపు బంధువుల నుండి రావల్సిన ధనము వస్తుంది. కుటుంబ సమస్యలు పరిష్కారము అవుతాయి. తండ్రిగారి సహకారములతో కోర్టు సమస్యలు పరిష్కరించుకుంటారు.

**మార్చి 1-7 :** కుటుంబంలో శుభకార్యాలు వేడుకగా జరిపిస్తారు, వృత్తిలో స్త్రీల సహకారము పెరుగుతుంది, వ్యక్తిగత అభివృద్ధికై కొత్త కొత్త కోర్సులు నేర్చుకుంటారు. క్రొత్త వ్యక్తులతో సంబంధాలు ఏర్పడతాయి, ఇతర భాధ్యతలు మోయవలసి వస్తుంది. బంధువుల ఇంటిలో బస చేస్తారు.

**మార్చి 8-15 :** వృత్తిలో హోదా, గుర్తింపు లభిస్తుంది, ఇతరుల వ్యవహారాలకి మీరు మధ్యవర్తిగా వుండి నష్టపోతారు, మీ సంబంధము లేని బాకీలు మీరు చెల్లించవలసి వస్తుంది. గృహములో సమస్యలు ఎక్కువగా వుంటాయి. రహస్యంగా ఇష్టమైన వ్యక్తులను కలుసుకుంటారు. భూములపై ఆదాయము లభిస్తుంది.

**మార్చి 16-22 :** విద్యార్థుల ప్రతిభకు తగిన గుర్తింపు లభిస్తుంది. మేనేజ్‌మెంట్ విద్యార్థులకి మంచి గుర్తింపు, క్రీడాకారులకి ప్రోత్సాహకరంగా వుంటుంది. వారం మధ్యలో ముఖ్య విషయాలు వాయిదా పడతాయి, నూతన వ్యాపార ఒప్పందాలు చేసుకుంటారు. పిల్లలు ఆర్థికంగా సహకరిస్తారు, మనసులో కోరికలు నెరవేరుతాయి.

**పరిహారాలు** : *విష్ణు సహస్రనామ పారాయణం, ప్రతినెల మాస శివరాత్రి రోజున శివునికి అభిషేకం చేయుట, ప్రతిరోజు సూర్య నమస్కారం, ఆదిత్య హృదయం పారాయణ సుబ్రమణ్యస్వామివారి ఆరాధన, వృద్ధులకు సేవ చేయటం, వారికి గొడుగు, దుప్పట, జోళ్ళు, వంటి ఉపయోగపడే వస్తువులు ఇవ్వటం.*

***గమనిక*** : గోచార రీత్యా రాశి ఫలములు అశుభముగా వుండి, దోషములు వున్నప్పటికి, మీ జననకాల దశాఫలములు, శుభముగా వుంటే రాశి ప్రస్తుత అశుభ ఫలాలు స్వల్పంగా జరుగును, చిన్న చిన్న పరిహారాలు పాటించి శుభఫలితాలను పొందగలరు.

✤ ✤ ✤







## కర్కాటక రాశి : పునర్వసు 4 పాదము పుష్యమి 1,2,3,4 పాదములు ఆశ్లేష 1,2,3,4 పాదములు

**ఆదాయం 05 - వ్యయం 08 రాజపూజ్యం 06 - అవమానం 01**

స్వస్తిశ్రీ చాంద్రమాన శ్రీ జయనామ ఉగాది నుండి జూన్ 18-06-2014 దాక షష్ఠ, భాగ్యాధిపతియైన గురుడు వ్యయస్థానమైన మిధునరాశి యందు, ఆ తర్వాత లగ్నమున కర్కాటకరాశిలో, సప్తమ, అష్టమాధిపతియైన శని చతుర్ధమున నవంబర్ 2 దాక ఆ తర్వాత పంచమమున వృశ్చికరాశియందు, జూలై 12 దాక రాహు, కేతువులు చతుర్థ, రాజ్యస్థానములైన తుల, మేషములలోనూ, ఆ తర్వాత కన్యా, మీనరాశులయందు తృతీయ, నవమ స్థానములయందు సంవత్సరము అంతా సంచరించును. జూన్ వరకు వ్యయస్థాన గురువు వలన మంచి కార్యక్రమాలకు చేయు ఖర్చులు ఉంటాయి. బ్యాంకు ఋణములు తీర్చుట, విద్య, వివాహము వైద్య పరమైన వాటికి ఎక్కువ ఖర్చు చేయవలసి వస్తుంది. విదేశాలలో ఉన్నతవిద్య కొరకు చేయు ప్రయత్నాలు ఫలిస్థాయి, దానికి కావలసిన ఋణం కూడ లభిస్తుంది. ఉన్న ప్రదేశం నుండి మారాలి అనుకునేవారి ప్రయత్నం నెరవేరుతుంది, స్థిరాస్తులపై ఉన్న సమస్యలు పరిష్కారం అగును, సంతానం కొరకు భార్య లేదా భార్యతరుపు బంధువులకొరకు ధనం ఖర్చు చేయవలసి వస్తుంది. జూన్ 19 నుండి గురువు జన్మరాశిలో ప్రవేశించుట, అన్ని విధాల మంచి ఫలితములు, సంతానం విషయంలో అభివృద్ధి ఉంటుంది. తండ్రిగారి పేరు ప్రతిష్టలు పెరుగుతాయి, ఉన్నత విద్య, దూరప్రాంత ప్రయాణాలు కలిసి వస్తాయి. మంచి పద్ధతుల ద్వారా ధన సంపాదన కలుగుతుంది. వ్యక్తిగత హోదా గౌరవం పెరుగుతుంది. సంఘంలో పేరు ప్రతిష్టలు ఉన్నత వ్యక్తులనుండి సహకారం, గౌరవం లభిస్తుంది. సంతానం ఆశించే దంపతుల కోరిక నెరవేరుతుంది. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. దైవసంబంధమైన కార్యక్రమాలలో ఎక్కువగా పాల్గొంటారు. చెడు అలవాట్లకు, వ్యసనాలకు, స్వస్తి చెపుతారు. విద్యార్థులకు విద్యపై శ్రద్ధ పెరిగి పరీక్షలలో మంచి ఫలితాలు సాధిస్తారు. వివాహం కానివారి వివాహ ప్రయత్నాలు ఫలిస్తాయి. జ్యోతిష్యం, రాజనీతి వాస్తు మొ॥ విద్యలు నేర్చుకుందాం అనేవారి ఆశయం నెరవేరుతుంది. ఉత్తముడైన గురువు లభించుట వలన మీలో ఉన్న ప్రతిభ తెలివి తేటలు వెలుగులోకి వస్తాయి. నిరుద్యోగులు పోటీ పరీక్షలలో విజయం సాదిస్తారు. విద్యార్థులు వారు కోరుకున్న కోర్సులలో ప్రవేశం సులభంగా లభిస్తుంది.

ఈ రాశివారికి శని నవంబర్ 2 దాక చతుర్ధ స్థానమందు అర్ధాష్టమ శనిగా సంచారము చేయుటవలన అనేక పొరపాట్లు, తప్పులు, చేయుటవలన హోదా, పరువు ప్రతిష్టలకు భంగం కలుగుతుంది. తప్పు అని తెలిసిన కూడా చేయవలసివస్తుంది. ప్రతిపనికి అడ్డంకులు కలుగుతాయి. సొంత ఊరునుండి ఆత్మీయుల నుండి తల్లి ప్రేమకు దూరం అవుతారు. ఋణములు ఎక్కువగా చేయవలసి వస్తుంది. మనస్సుకు కష్టం కలిగించే వార్తలు వినవలసి వస్తుంది. ప్రభుత్వ ప్రైవేటు రంగంలోని ఉద్యోగస్తులు ఏదోవిధంగా పై అధికారుల నుండి ఇబ్బందులను ఎదుర్కొనవలసి వస్తుంది. ఉద్యోగం విడిచిపెట్టుట లేదా దీర్ఘకాలిక సెలవుపై వెళ్ళుట వంటివి జరుగును. ఆస్మా, దగ్గు, లివరుకు సంబంధించిన వ్యాధులు రాకుండా జాగ్రత్తపడాలి. ఇంట్లో వారి ప్రవర్తన వలన మనస్సు కష్టపడుతుంది. భార్య పిల్లల ఆరోగ్యాలు నిరాశ జనకంగా ఉంటాయి. హాస్పిటల్ దర్శించే అవకాశం ఉన్నది. నవంబర్ 2 నుండి పంచమ స్థానం సంచారం వలన భాగస్వామ్య వ్యాపారంలో ఉన్నవారు భాగస్తులు నుండి విడిపోవుట గాని, మోసపోవుట గాని జరుగును. పిల్లల యొక్క అభివృద్ధి నిరాశగా ఉంటుంది. భార్యా భర్తల మధ్య అవగాహన లోపం ఏర్పడుతుంది. వివాహ ప్రయత్నాలు ఆలస్యం అవుతాయి. ప్రేమికుల మధ్య ఎడబాటు కలుగుతుంది. కుటుంబ సభ్యుల నుండి విమర్శలు ఎదుర్కొని వారినుండి దూరం అవుతారు. చేతికి రావలసిన ధనం సమయానికి రాకపోవుట వలన ముఖ్యమైన పనులు వాయిదా పడును. జ్ఞాపకశక్తి తగ్గుతుంది. సరి అయిన నిర్ణయాలు తీసుకోలేక పోవుట వలన స్పెక్యులేషన్, షేర్ వ్యాపారం చేసేవారు నష్టపోతారు. కామెర్లు, అజీర్ణ సంబంధ వ్యాధులు బాదపెడతాయి. ఉద్యోగస్తులకు రావలసిన ప్రమోషన్ల ఆగిపోవును. చెడ్డవ్యక్తులతో పరిచయం పేరు ప్రతిష్టలకు భంగం కలుగుతుంది.



Dr Edupuganti Padmaja Rani

13-07-2014 వరకు దశమ స్థానంలో కేతు గ్రహ సంచారము వలన వృత్తిలో ప్రోత్సాహకరంగా లేక పోవడం ఉద్యోగం కోల్పోవటం, వంటి సంఘటనలు జరుగుతాయి. వృత్తి, ఉద్యోగ, వ్యాపారములు సరిగా నిర్వహించ లేకపోవుట, కష్టపడి వృద్ధిలోనికి తీసుకొని వచ్చిన వ్యాపారమును ఇతరులకు అప్పగించి, వేరే వృత్తి చూసుకొనుట. 13-07-2014. నుండి సంవత్సరాంతము వరకు భాగ్య స్థానమైన మీనరాశి సంచారము వలన పుణ్యక్షేత్రములు సందర్శన దైవభక్తి పెరిగి దైవపూజలు ఎక్కువగా చేయుదురు. దేవునికి మొక్కుకున్న మొక్కుబడులు చెల్లించుట, భజనలు దైవ కార్యములు చేయుట, భక్తి ప్రచారములో పాల్గొనుట. జూలై 13 దాక చతుర్థ స్థానములో రాహు సంచారము వలన సొంత ఇంటిని గ్రామమును విడిచి వెళ్ళుట, మాతృప్రేమకు దూరమగుట, విద్యకు ఆటంకములు, కపట స్వభావం, ఇతరులను మోసం చేయాలనే ఆలోచన, ఋణముల వలన గాని శత్రువుల వలన గాని భూ గృహ, వాహనముల వంటివి, విలువైన వస్తువులు పోగొట్టుకొనుట, స్థిరాస్తులపై చిక్కులు గృహంలో ఎవరో ఒకరు తరచూ అనారోగ్యమునకు గురి అగుట, విలువైన వస్తువులు తాకట్టు పెట్టుట. 13-07-2014 నుండి తృతీయ స్థానములో సంచారము వలన ధైర్య సాహసములు పెరుగును, సాహసవృత్తుల ద్వారా విజయము, సేవాభావం పెరుగును, అనుకున్న పనులు కొంచెం ఆలస్యం, దగ్గర ప్రాంతాలు సందర్శన, కొన్ని సమస్యలు పరిష్కారం, జీవికి సంబంధించిన అనారోగ్యములు దాయాదులతో విరోధము, నీచమార్గముల ద్వారా ధనాదాయములు.

గ్రహముల అననుకూలత వలన ప్రారంభంలో యోగించినట్లున్న చివరి నిమిషంలో పనికి ఇబ్బందులుంటాయి. ప్రతిదీ పరీక్ష సమయంలా వుంటుంది. వృత్తి వ్యాపారాలలో చోరభయం, మాట పట్టింపులు, నిద్రలేమి, లోలోపల అంతరంగ ఘర్షణలుంటాయి. ఇంటా బయటా అనవసర వ్యక్తులతో గొడవలు.

పంచమ రాజ్యాధిపతియైన కుజుడు కన్యారాశిలో తృతీయమున (ఉగాది నుంచి జూలై 12 దాక) వృత్తిలో మార్పులు, నాయకత్వ లక్షణాలు, పోటీ పెరగటం, ఇరుగు పొరుగుపై ఆధిపత్యము, తోడబుట్టిన వార్కి ఇబ్బందులు, ప్రయాణాల్లో ఇబ్బందులు, ప్రమాదాలుంటాయి. ఆత్మీయులైన మిత్రులు ఏర్పడటం, వృత్తిలో నూతన ఒప్పందాలుంటాయి. సంతానమునకు పోటీ పరీక్షలలో నెగ్గటము, దగ్గర ప్రయాణాలు చేస్తారు.

కుజుడు తులారాశిలో చతుర్థమున ప్రవేశించు సమయమున సెప్టెంబర్ 6 దాకా ఉండుట వలన స్థిరాస్తులు పెట్టుబడి వ్యాపారాలు, వ్యవసాయము చేసే ఆలోచన, తల్లి తరపు బంధువులతో స్థిరాస్తులతో గొడవలు, సమస్యలు, వ్యాపార విస్తరణకి ప్రయత్నాలు, స్థిరాస్థి అభివృద్ధికి కృషి చేయుటము, రియల్ ఎస్టేట్ రంగము వారికి ప్రోత్సాహము, సంతానము, ఆత్మీయులు దూరము కావటము, స్థిరాస్థి విషయములో చికాకులు తల్లి ఆరోగ్యము విషయములో చికాకులు, వృత్తిలో ఇతరుల జోక్యము, మార్పుకి ప్రయత్నాలు, అదనపు బాధ్యతలుంటాయి. రియల్ ఎస్టేట్ వారికి బాగుంటుంది.

కుజుడు వృశ్చికరాశిలో పంచమమున అనగా అక్టోబర్ 18 దాకా ఉండుట వలన వ్యక్తిగత సామర్థ్యము, వృత్తిలో మార్పులుంటాయి, సంతానానికి ఉద్యోగ అవకాశాలు లభ్యము, తొందరపాటు నిర్ణయాలుంటాయి. తెలివితేటలు ఉపయోగించి వ్యాపారాభివృద్ధి చేస్తారు. మీ నిర్ణయాల వలన మీకే ఇబ్బందులు పిల్లలకి అనారోగ్యముగా వుండవచ్చు, పోటీ పరీక్షలలో సంతానానికి విజయము, వృత్తిలో ఆకస్మిక మార్పులు, స్థిరాస్తులపై ఆదాయము పెరగటము, వానికై సమస్యలు పరిష్కారము, సమయస్ఫూర్తితో సమస్యల నుండి బయటపడతారు, జీవితభాగస్వామికి ఆదాయము పెరుగుతుంది. గృహ ప్రయత్నాలు ఫలిస్తాయి. తండ్రికి గుర్తింపు లభిస్తుంది.

కుజుడు షష్టమస్థానమైన ధనూరాశి నవంబర్ 27 దాకా ఉండుట వలన కోర్టు సమస్యల నుంచి విముక్తి, పోటీ పరీక్షలలో విజయము, నూతన ఉద్యోగావకాశాలు లభ్యము, వృత్తిలో అదనపు బాధ్యతలు, శత్రువులపై పట్టు సాధిస్తారు. వృత్తిలో విజయము, ఋణాలు తీరుస్తారు. ఆరోగ్యపరంగా ఉత్సాహంగా వుంటారు. సేవాకార్యక్రమాలలో పాల్గొంటారు.



కుజుడు సప్తమస్థానమైన మకరరాశిలో జనవరి 4 దాకా ఉండుట వలన వృత్తిలో అభివృద్ధి ప్రేమికుల మధ్య మనస్పర్ధలు, ఎడబాటు, వివాహాలు వాయిదా, ప్రయత్నకార్య భంగము, నూతన భాగస్వామి ఒప్పందాలు, ఉత్సాహంతో కార్యక్రమాలు పూర్తి, వృత్తిలో ప్రతిభతో రాణింపు, టాలెంట్ బాగుంటుంది. జీవిత భాగస్వామికి వృత్తిలో అభివృద్ధి, పార్ట్‌నర్స్‌తో విభేదాలు, ఒకరిపై ఒకరు ఆధిపత్య ప్రయత్నాలు, కుటుంబంలో చికాకులు.

కుజుడు అష్టమస్థానమైన కుంభరాశిలో ఫిబ్రవరి 12 దాకా ఉండుట వలన వృత్తిలో తాత్కాలిక అభివృద్ధి, ఆదాయము పెరగటం, స్థిరాస్తులపై పెట్టుబడులు, భూమి విలువ పెరగటం, ఆకస్మిక సంఘటనలు, ప్రయాణాల్లో జాగ్రత్తలు అవసరము, పిల్లలకి ఉద్యోగావకాశాలు. ఆకస్మిక సంఘటనలు జరగటము, ఆందోళన కలిగించే వార్తలుంటాయి.

కుజుడు నవమస్థానమైన మీనరాశిలో ఫిబ్రవరి 12 నుండి ఉండుట వలన సంతానాన్కి విదేశీ అవకాశాలు, తెలివి తేటలకి తగిన గుర్తింపు, వృత్తిలో మార్పులు, పేరు ప్రతిష్టలు పెరగటం, సేవా, పుణ్య కార్యక్రమాలలో పాల్గొనటం, మంచిపనుల సహకారము, వృత్తిలో ఆకస్మిక మార్పు, పేరు ప్రతిష్టలకి పాకులాడి వ్యక్తిగత హోదా పెరుగుతుంది.

## కర్కాటక రాశి - నెలవారీ ఫలితములు

**ఏప్రిల్ 1-7 :** కొత్త వ్యాపారమునకు కావలసిన ప్రయత్నాలు చెస్తారు. ఋణ ప్రయాత్నాలు ఫలిస్తాయి. సంఘంలో పేరు ప్రతిష్ఠలు, పలుకుబడి పెరుగుతాయి. కుటుంబ కలహాలు వలన మానసిక అశాంతి, నిరుద్యోగులు పోటీ పరీక్షలలో విజయం, వాహనములు నడిపేటపుడు జాగ్రత్త అవసరం, పుణ్య కార్యక్రమాల కొరకు దూరప్రాంత ప్రయాణముల కొరకు ధనవ్యయం.

**ఏప్రిల్ 8-15 :** వృత్తిలో మార్పుకు చేయు ప్రయత్నాలు ఫలిస్తాయి, నాయకత్వ లక్షణాలు పెరుగుతాయి. ఇల్లు మారాలి అనుకునేవారి ప్రయత్నాలు ఫలిస్తాయి. విద్యార్థులు చదువులో వెనుక బడతారు, ఇతరుల గృహంలో నివశిస్తారు, తల్లిగారి ఆరోగ్యం గురించి శ్రద్ధ తీసుకుంటారు. గృహంలో విలువైన వస్తువులు పోగొట్టుకుంటారు. ఋణములు తీర్చే ప్రయత్నం చేస్తారు.

**ఏప్రిల్ 16-22 :** దగ్గరి బంధువులు స్నేహితులతో విరోధం ఏర్పడుతుంది, దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారం అవుతాయి, నూతన ఒప్పందాలు వాయిదాపడతాయి. స్థానమార్పుకు చేయు ప్రయత్నాలు ఫలిస్తాయి, ఉద్యోగస్థులకు ట్రాన్స్‌ఫర్‌లు ఉంటాయి. క్రీడాకారులకు ప్రోత్సాహకరంగా ఉంటుంది. వాహనముల వలన ఇబ్బందులు, స్త్రీలతో విరోధం, నిందలు, విలాసల కొరకు ధనం ఎక్కువగా ఖర్చు అగును, కుటుంబ సభ్యులతో బేదాభిప్రాయాలు వృత్తిలో అదనపు బాధ్యతలు, అధికారుల వలన వేదింపులు, అదనపు ఆదాయం, కుటుంబ సభ్యులకు అనారోగ్యం ఋణములు చెల్లించుట, దేవాలయాలు సందర్శించుట, మంచిపనులకు సహకారం, వృత్తిరీత్యా పెద్దవారితో పరిచయాలు, కుటుంబ ఆదాయం పెరుగును.

**మే 1-7 :** వ్యక్తిగత సామర్థ్యం పెరుగుతుంది. మనసులో ఉన్న కోరికలు నెరవేరుతాయి, స్త్రీలకు నూతన ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి, విలువైన ఆభరణములు సమకూరుతాయి. కంప్యూటర్, బ్యాంకింగ్ రంగంలో వారికి విదేశి అవకాశములు వస్తాయి, స్థిరాస్తులు కొనే ప్రయత్నాలు వాయిదా పడతాయి. మాతృప్రేమకు దూరం అవుతారు. ఇతరుల గృహంలో బస చేస్తారు.

**మే 8-15 :** ఆలోచనలు అమలుపరుస్తారు, నూతన ఒప్పందాలు లభిస్తాయి, మిత్రుల ద్వారా శు భవార్తలు వింటారు, వాహనముల వలన ప్రమాదములు, ఇబ్బందులు, గృహంలో విలువైన వస్తువులు పోవుట, మనశ్శాంతి లేకపోవుట, వృత్తిలో అదనపు ఆదాయం భాధ్యతలు పెరుగుతాయి, హోదా పెరుగుతుంది, అధికారుల నుండి సమస్యలు వేదింపులు, చెడ్డవారితో కాలక్షేపం.

**మే 16-23 :** ఆదాయం పెరుగుతుంది, కుటుంబ సభ్యులు స్నేహితులు సహాయపడతారు, వృత్తిలో మార్పులు పోటీ పరీక్షలలో విజయం, నిరుద్యోగులకు దూర ప్రాంతంలో ఉద్యోగ అవకాశములు, శు



Dr. Edupuganti Padmaja Rani

భకార్యముల కొరకు విందులకొరకు ఎక్కువ ధనం వ్యయం అగును. స్థిరాస్తుల క్రయ విక్రయములలో లాభం పొందుతారు. నూతన ఒప్పందాలు చేసుకుంటారు.

**మే 24-31 :** విద్యార్థులకు కావలసిన పుస్తకములు, ఎలక్ట్రానిక్ పరికరాలు, స్టేషనరి వంటివి కొనుగోలు చేస్తారు. ఒప్పందాలు రద్దు చేసుకుంటారు, స్నేహములకు సహాయపడతారు, ఋణములు తీరుస్తారు, వాహన సౌకర్యం, స్థిరాస్థులపై పెట్టుబడి, వృత్తిలో మార్పుకు ప్రయత్నాలు, వృత్తిలో స్త్రీల సహకారం, కుటుంబంలో స్త్రీలకు అనారోగ్యం, శుభకార్యాల కొరకు ధనవ్యయం.

**జూన్ 1-7 :** కోర్టు వ్యవహారములతో న్యాయవాదులను కలుసుకుంటారు, నిపుణుల సలహా తీసుకుంటారు, వృత్తిలో మీ శ్రమకు తగిన గుర్తింపు వస్తుంది. గృహంలో సమస్యలు, మానసిక అశాంతికి గురి చేస్తాయి. మిత్రులతో కలసి పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు, స్థిరాస్తుల అమ్మకాలు కొనుగోలు వ్యవహారాలలో నష్టం వస్తుంది. ఆదాయం పెరుగుతుంది, ప్రభుత్వ ఉద్యోగులు, రాజకీయ నాయకులు సహకరిస్తారు.

**జూన్ 8-15 :** గృహంలో స్త్రీల అనారోగ్యం ఆందోళన కలిగిస్తుంది, మిత్రులకొరకు సొంత అవసరాలకు సరదాలకు ధనం వృధా చేస్తారు, దూరప్రాంతంలో ఉన్న గురువులను కలుసుకొని క్రొత్త విషయాలు తెలుసుకుంటారు. వాహనముల వలన ఇబ్బందులు నష్టములు, వృత్తి వ్యాపారాలలో మార్పుకు ప్రయత్నాలు. స్థిరాస్తులపై సమస్యలు, విద్యార్థులు ఉన్నత విద్యకొరకు దూరప్రాంత ప్రయాణం.

**జూన్ 16-22 :** సంతానం అభివృద్ధికి ప్రయత్నం చేస్తారు. వారి అవసరాలకు కావలసిన సౌకర్యములు, వస్తువులు సమకూర్చుతారు. జీవిత భాగస్వామి సహకరిస్తుంది. వారం మధ్యలో ముఖ్యమైన పనులు వాయిదా పడతాయి. అనవసర ప్రయాణముల వలన కాలం వృధా అవుతుంది. కుటుంబ ఖర్చులు పెరుగుతాయి. ప్రభుత్వం వారికి చెల్లించవలసిన పనులు చెల్లిస్తారు.

**జూన్ 23-30 :** శతృవులపై విజయం సాధిస్తారు, అనారోగ్య సమస్యలనుండి విముక్తి, దైవభక్తి పెరుగుతుంది. చెడు అలవాట్లకు దూరంగా ఉంటారు. పలుకుబడి కలిగిన వారి సహాయంతో ముఖ్యమైన పనులు పూర్తి చేసుకుంటారు. విద్యార్థులకు విదేశి విద్యా అవకాశములు, నిరుద్యోగులకు దూరప్రాంతంలో ఉద్యోగ అవకాశములు.

**జూలై 1-7 :** మేధావులు విద్యావంతులు అయిన స్నేహితులు లభిస్తారు, ప్రయత్నించిన పనులు విజయవంతం అవుతాయి. వృత్తిలో ప్రోత్సాహం గుర్తింపు లభిస్తుంది. మిత్రులకు సహకరిస్తారు, ఒప్పందాలు రద్దు చేసుకుంటారు, వృధా ప్రయాణములు, అనవసర ఖర్చులు, మనస్సుకు కష్టం కలిగించే వార్తలు వినడం, గృహమార్పులకు ప్రయత్నాలు.

**జూలై 8-15 :** శతృవులపై విజయం, కోర్టు సమస్యలు పరిష్కారం, దైవసంబంధ కార్యక్రమాలలో పాల్గొనుట, స్థిరాస్తులపై లాభం, స్త్రీలకు ఉద్యోగ అవకాశములు, ప్రియమైన వ్యక్తులను కలుసుకోవడం, గృహ అవసరాలకు కావలసిన వస్తువులు కొనుగోలు, అధికారుల కొరకు మిత్రులకొరకు ధనవ్యయం, విద్యార్థులకు విద్యలో ఆటంకాలు, చెడ్డకార్యక్రమాలలో పాల్గొనడం.

**జూలై 16-23 :** అనారోగ్య సమస్యలు, వ్యక్తిగత అభివృద్ధికి అడ్డంకులు, సంతానం విషయంలో శుభవార్తలు, శుభకార్యక్రమాలలో పాల్గొనుట, బంధువులకు విలువైన వస్తువులు బహుమతిగా ఇచ్చుట, రహస్య సమాలోచన అనవసర ఖర్చులు, స్థిరాస్తులపై పెట్టుబడి.

**జూలై 24-30 :** వ్యక్తిగత సామర్థ్యం గుర్తింపు పెరుగుతుంది, అధికార హోదా కలుగుతుంది. రాజకీయ నాయకులకు గుర్తింపు, ప్రజాధరణ లభిస్తాయి, మనస్సుకు కష్టం కలిగించే సంఘటనలు జరుగుతాయి. విందు వినోదాలకు శుభకార్యముల కొరకు ధనం వృధా అవుతుంది. గృహంలో ఒకరి అనారోగ్యం ఆందోళనగా ఉంటుంది. దీర్ఘకాలిక పెట్టుబడులు పెడతారు.

**ఆగష్టు 1-7 :** ఆదాయం కన్నా ఖర్చులు అధికంగా ఉంటాయి. ఆధ్యాత్మిక కార్యక్రమాలకు, గృహ అవసరాలకు, శుభకార్యముల కొరకు ఖర్చులు ఎక్కువగా ఉంటాయి, నూతన ఒప్పందాలు కలిసివస్తాయి,





వ్యక్తిగత సామర్థ్యం పెరుగుతుంది. కొత్త విద్యలు నేర్చుకుంటారు. విద్యార్థులకు గుర్తింపు వస్తుంది. వృత్తిరీత్యా దూరప్రాంత ప్రయాణాలు, స్థిరాస్తులపై పెట్టుబడి.

**ఆగష్టు 8-15 :** మేధావులతో గురువులతో చర్చలు, పెద్దలపై గౌరవం దైవభక్తి పెరుగుతాయి. మంచి అలవాట్లు సాంప్రదాయాలను గౌరవిస్తారు. పోటీతత్వం పెరుగుతుంది. విద్యార్థులకు ఉన్నత విద్యా అవకాశాలు, నిరుద్యోగులకు దూరప్రాంతంలో ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. గృహం కొనే ప్రయత్నము, విదేశీ అవకాశాలు, మిత్రప్రేమకు దూరం అవటం.

**ఆగష్టు 16-22 :** నూతన వస్త్రాలు, అలంకార వస్తువులు సేకరిస్తారు, వ్యక్తిగత అలంకరణపై శ్రద్ధ పెరుగుతుంది, ఉపాధ్యాయులకు కళాకారులకు ప్రోత్సాహకరంగా ఉంటుంది. ఆత్మీయుల నుండి శుభ వార్తలు వింటారు. స్థిరాస్తులు అమ్మకాలు కొనుగోలు వ్యవహారములు నిరుత్సాహ పరుస్తాయి. గృహంలో వస్తువులు రిపేరుకు వస్తాయి.

**ఆగష్టు 23-30 :** వృత్తిలో మార్పులు, అదనపు భాధ్యతలు, సంతానంలో ఒకరికి ఉద్యోగ అవకాశాలు, స్థిరాస్తులపై ఉన్న సమస్యలు పరిష్కారం అవుతాయి. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు, మంచి పనులకు ప్రోత్సహిస్తారు, ఆర్థిక సమస్యలు పరిష్కారం అవుతాయి. అదనపు ఆదాయం లభిస్తుంది.

**సెప్టెంబర్ 1-7 :** దైవభక్తి పెరుగుతుంది, పుణ్యకార్యక్రమాలలో పాల్గొంటారు. ఆదాయము పెరుగుతుంది, స్నేహితుల సహకారము, గృహమార్పుకి ప్రయత్నాలు ఫలిస్తాయి. విదేశీ అవకాశాలు ఫలిస్తాయి, ఆత్మీయుల కలయిక వృత్తులో అదనపు బాధ్యతలు, శ్రమ పెరుగుతాయి.

**సెప్టెంబర్ 8-15 :** కుటుంబ హోదా, గౌరవము పెరుగుతాయి. వాక్చాతుర్యం పెరుగుతుంది, కంటికి సంబంధించిన అనారోగ్యములు క్రొత్త విషయాలు తెలుసుకునే ప్రయత్నాలుంటాయి. స్థిరాస్తులకై పెట్టుబడులు పెడతారు. వృత్తిరీత్యా ప్రయాణాలు, ముఖ్యమైన పనులు వాయిదా పడతాయి, పిల్లల అభివృద్ధికి ఆటంకాలుంటాయి.

**సెప్టెంబర్ 16-22 :** సాంప్రదాయాలను గౌరవిస్తారు, వ్యక్తిగత ఆరోగ్యం క్షీణిస్తుంది, ఆదాయం పెరుగుతుంది, విలువైన కానుకలు, అవార్డులు గుర్తింపులు లభిస్తాయి. మేధావులతో పరిచయాలుంటాయి. స్వంత గ్రామం సందర్శిస్తారు, బంధువులకి సహకరిస్తారు. ఆర్థిక సహకారాలు అందిస్తారు, అత్తగారింటికి పోటీతత్వం పెరుగును.

**సెప్టెంబర్ 23-30 :** స్థిరాస్థులపై ఆదాయము లభ్యము, శుభకార్యాలలో పాల్గొంటారు. ఆర్థిక పరిస్థితి మెరుగు, అధికారులు సహకరిస్తారు. నిరుద్యోగులకి ఉద్యోగ అవకాశాలుంటాయి. నూతన వ్యాపారాలు మొదలుపెట్టే ఆలోచనలుంటాయి. సరైన నిర్ణయాలు తీసుకోలేకపోతారు. వృత్తిలో నిరుత్సాహంగా వుంటారు.

**అక్టోబర్ 1-7 :** ఆచార వ్యవహారాలలో మార్పు వస్తుంది, దైవభక్తి పెరుగుతాయి, సాంప్రదాయాలను గౌరవిస్తారు, గురువులను గౌరవించి సత్కరిస్తారు. అధికారములో నున్న వ్యక్తులను కలుసుకుంటారు. విదేశీ ప్రయత్నాలు ఫలిస్తాయి. దూరప్రాంతములో ఉద్యోగ ప్రయత్నాలు నిరుద్యోగుల వ్యక్తిగత ఆరోగ్యంకై శ్రద్ధ ఎక్కువగా తీసుకోవాలి!

**అక్టోబర్ 8-15 :** పుణ్యక్షేత్ర సందర్శనాలుంటాయి. వైద్య, ఉపాధ్యాయ, జ్యోతిష్కులకి ప్రోత్సాహకరంగా వుంటుంది. సంఘంలో పేరు ప్రతిష్టలు పెరుగుతాయి. ధనాదాయము పెరుగుతుంది. ప్రయాణాల్లో వాహనాల వలన ఇబ్బందులు స్నేహితుల చేతిలో మోసాలు. వృత్తిలో మార్పులు, అభివృద్ధి, ఇతర గృహములలో నివసిస్తారు పర్యటనలో!

**అక్టోబర్ 16-22 :** నూతన ఉత్సాహంతో క్రొత్త పనులు ప్రారంభం, విందు వినోదాలలో పాల్గొనటము, ఖరీదైన కానుకలు ఇవ్వటము, స్థిరాస్థులపై పెట్టుబడి గృహ, వాహనాలకి మరమ్మత్తులు, ఇరుగుపొరుగు వారితో మనస్పర్ధలు, పేచీలు, చికాకులు, స్నేహితులతో మోసాలు, ఆధ్యాత్మిక విషయాలు చర్చింపు.

**అక్టోబర్ 23-30 :** వ్యాపార ఒప్పందాలు రద్దు, గృహ అవసరాలకి విలువైన వస్తువులు సమకూర్చుట,



Dr Edupuganti Padmaja Rani

మీ కుటుంబంలో వారికి ఉద్యోగ అవకాశాలు, గృహంలో స్త్రీల మధ్య విరోధము, ఇంట్లో విలువైన వస్తువులు పోవటం, కోర్టు సమస్యలు పరిష్కారం, పోటీ పరీక్షలలో విజయము.

**నవంబర్ 1-7 :** నూతన ఉత్సాహంతో క్రొత్త పనులు ప్రారంభము, శత్రువులు, పోటీలో విజయము, మేధావుల సలహాలు పాటించటం, విలువైన వస్తువుల సమకూర్చుట, ఆత్మీయులు దూరము కావటము, పిల్లల అభివృద్ధి, ప్రోత్సాహముగా లేక నిరుత్సాహమునకు మీరు గురి కావటము.

**నవంబర్ 8-15 :** మనసులో కోరికలు నెరవేరటం, ఇష్టమైన వ్యక్తులను కలవటం, వృత్తిరీత్యా ప్రయాణం, నిరుద్యోగులకి దూరప్రాంత ఉద్యోగ అవకాశాలు, శుభకార్యలలో పాల్గొనటము, విద్యార్థుల ఉన్నత విద్యలో ఆటంకాలు, పిల్లల విషయములో ఆందోళనకరమైన వార్తలు వినటము, వైద్య వృత్తి వారికి ప్రోత్సాహము.

**నవంబర్ 16-22 :** విద్యార్థులకి దూరప్రాంత ఉద్యోగ, విద్యావకాశాలు, గృహమార్పులుకి అవకాశాలు, విదేశీ విద్య, విదేశీ ప్రయాణాలు, స్త్రీలకు ఉద్యోగ అవకాశాలు, ఋణ సమస్యల నుండి విముక్తి, ఆధ్యాత్మిక చింతన, దైవభక్తి, పుణ్యకార్యాలలో పాల్గొంటారు. ఉద్యోగులకి బదిలీలు అధికారులచే చికాకులుంటాయి.

**నవంబర్ 23-30 :** క్రీడాకారులకి ప్రోత్సాహకరంగా వుంటుంది. వృత్తిలో ఆకస్మిక మార్పులుంటాయి. విద్యార్థులకి ఉన్నత విద్యావకాశాలుంటాయి. ఆత్మీయులను కలుసుకుంటారు. విందు వినోదాలలో పాల్గొనటముంటుంది. కళాకారులకి ప్రోత్సాహము, గుర్తింపు లభ్యము, సంఘంలో పేరు ప్రతిష్టలు, గౌరవము గుర్తింపు ఉంటాయి.

**డిసెంబర్ 1-7 :** జీవిత భాగస్వామికి దూరప్రాంత ఉద్యోగ అవకాశాలుంటాయి. భార్య భర్తల మధ్య తాత్కాలిక ఎడబాటు, ఒకరిపై ఒకరు ఆధిపత్య ప్రయత్నాలు ఆత్మీయులు దూరుము కావటము, మీ సంతానానికి విదేశీ అవకాశాలు ప్రేమికుల మధ్య మనస్పర్ధలు, అపోహలు విదేశీ ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి.

**డిసెంబర్ 8-15 :** వ్యక్తిగత అవసరాలకి, అలవాట్లకి ధనవ్యయము, తల్లి తరపు బంధువులతో విరోధము, స్థిరాస్తులపై గౌరవము, కోర్టు సమస్యలు, ఆర్థిక పరమైన ఇబ్బందులు, దైవభక్తి పెరిగటము, పుణ్యక్షేత్ర సందర్శన, మంచి విషయాలు తెలుసుకోవటం, సాంప్రదాయాలు గౌరవించుట.

**డిసెంబర్ 16-22 :** చిన్ననాటి స్నేహితులను కలవటం, ఇరుగుపొరుగుకి సహాయము చేస్తారు, పిల్లల అభివృద్ధి నిరుత్సాహంగా వుంటుంది. బంధువులతో విరోధాలుంటాయి, వృత్తిలో మార్పులు, అధిక శ్రమ, అధికారంలో వున్న స్త్రీల వలన ఇబ్బందులు అనారోగ్య సమస్యల వలన వ్యక్తిగత ఇబ్బందులతో పనులు వాయిదా.

**డిసెంబర్ 23-30 :** వ్యాపార భాగస్థులతో విభేదాలు, జీవిత భాగస్వామితో సమస్యలను పరిష్కరించుకోవటము, స్పెక్యులేషన్ వ్యాపారము, జూదము మొదలగు వానిలో నష్టాలుంటాయి. ఋణాలు చెల్లించే ప్రయత్నాలు, అధికారులతో రాజీలు చేసుకోవటము, ఉద్యోగములో అభివృద్ధి, ఆకస్మిక మార్పులు చోటు చేసుకునే అవకాశాలు.

**జనవరి 2015, 1-7 :** వ్యక్తిగత సామర్ధ్యము పెరుగుతుంది, సంఘంలో గౌరవము, పేరు ప్రతిష్టలు పెరుగుతాయి, సంతానానికి దూరప్రాంతములో ఉద్యోగ అవకాశాలు లభ్యము, ఋణ ప్రయత్నాలు ఫలిస్తాయి. పోటీలో విజయము లభిస్తుంది. వృత్తిలో సహోద్యోగుల సహకారము లభిస్తుంది.

**జనవరి 8-15 :** కుటుంబములో శుభకార్యాలు, ఆత్మీయులు దూరము అవుతారు. మీరు తీసుకున్న నిర్ణయాలతో ఇతరులకి నష్టముంటుంది. ప్రయాణాల్లో ఇబ్బందులు, విలువైన వస్తువులు పోగొట్టుకుంటారు. నూతన వ్యాపార ఒప్పందాలు, ప్రేమికుల మధ్య పరస్పర అవగాహన.

**జనవరి 16-22 :** ప్రయాణములో జాగ్రత్తలు, వాహనాలు నడిపేవారు జాగ్రత్తగా వుండాలి.



ఆకస్మిక సంఘటనలు, ఆత్మీయులు దూరము కావటము, నిరుద్యోగుల దూరప్రాంత ఉద్యోగావకాశాలు, నూతన ఒప్పందాలు, వృత్తిలో అదనపు బాధ్యతలు, భాగస్తులతో రాజీలు.

**జనవరి 23-30 :** సాంప్రదాయాలను గౌరవించటము, పుణ్యక్షేత్రాలు దర్శించటముంటుంది. నాయకత్వ లక్షణాలు పెరుగుతాయి. జీవిత భాగస్వామి పెత్తనము చెలాయించటము, అధికారునికై ఇద్దరు పోటీ, స్థిరాస్తిపై విలువలు, ఆదాయము పెరుగుతుంది. ఆకస్మిక ధన లాభము.

**ఫిబ్రవరి 1-7 :** భార్యా భర్తల మధ్య తాత్కాలిక ఎడబాటు, క్రొత్త వ్యక్తుల పరచయాలు రహస్యంగా కలుసుకోవటం వృత్తిలో అభివృద్ధి, అదనపు బాధ్యతలుంటాయి. అనారోగ్య సమస్యలు, సంతానాన్ని దూరప్రాంత ఉద్యోగ అవకాశాలు, వ్యక్తిగత అలవాట్లకి ధనము వ్యయము చేస్తారు.

**ఫిబ్రవరి 8-15 :** బంధువులతో సమస్యలు పరిష్కరించుకుంటారు, ఇష్టమైన వ్యక్తులు దూరము అవుతారు, దూరప్రాంత ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి, వ్యసనాలకి లోనుకాకుండా, జాగ్రత్తపడాలి, మనసుకి కష్టం కలిగే వార్తలు, వాహనాలతో ఇబ్బందులు, ప్రమాదాలు, చెడ్డ వ్యక్తులతో పరిచయాలకి దూరంగా వుంటే మేలు.

**ఫిబ్రవరి 16-22 :** జీవిత భాగస్వామికి దూరంగా ఉద్యోగావకాశాలు, తాత్కాలిక ఎడబాటుంటుంది. పిల్లల అభివృద్ధికి అడ్డంకులు, ఆత్మీయులతో మనస్పర్ధలు వస్తాయి, విహార యాత్రలలో పాల్గొనటము, వ్యక్తిగత ఆరోగ్యానికి భంగము, ఔషధ సేవలు.

**ఫిబ్రవరి 23-30 :** సంతానాన్ని దూరప్రాంత ఉద్యోగ అవకాశాలు, మనసులోని కోరికలు నెరవేరటం, తల్లితరపు బంధువుల సహకారము, వ్యక్తిగత అభివృద్ధికి క్రొత్త కోర్సులు అధ్యయనము, ఉపాధ్యాయులు నూతన ఉద్యోగ అవకాశాలు లభ్యము, భాగస్వాముల మధ్య విభేదాలుంటాయి.

**మార్చి 1-7 :** ఆత్మీయులను కలుసుకుంటారు, దైవభక్తి పెరుగుతుంది, కుటుంబంలో ఒకరికి గౌరవము, హోదా పెరుగుతాయి, సంఘంలో పేరు ప్రతిష్టలు, గౌరవము పెరుగుతాయి, స్త్రీలకు ఉద్యోగ అవకాశాలుంటాయి. ఇరుగు పొరుగుతో సత్సంబంధాలుంటాయి, స్పెక్యులేషన్ మొదలగు వానిలో నష్టములు.

**మార్చి 8-15 :** బంధువులతో సమస్యలు పరిష్కారము అవుతాయి. శుభకార్యక్రమాలలో పాల్గొంటారు. ఆత్మీయులు దూరము అవుతారు, ఆకస్మికాదాయం లభ్యము అవుతుంది. పుణ్యక్షేత్ర సందర్శనాలు, ఆరోగ్యముకై జాగ్రత్తలు తీసుకుంటారు.

**మార్చి 16-22 :** వ్యక్తిగత హోదా పెరుగుతుంది, వ్యాపార అవసరాలకు నూతన వాహనాలు సమకూర్పు, క్రొత్త విషయాలు తెలుసుకుంటారు. విద్యార్థుల సామర్ధ్యము పెరుగుతుంది. వృత్తిరీత్యా దూరప్రాంత ప్రయాణాలు జీవిత భాగస్వామితో సమస్య పరిష్కారము.

**పరిహారం :** *శనిగ్రహమునకు 800 గ్రా॥ నల్లనువ్వుల నూనెతో శనివారం అభిషేకం చేయుట, రామ రక్షా స్తోత్ర పారాయణ, ప్రతినెల మాస శివరాత్రి రోజు శివునికి అభిషేకం, హనుమాన్ ఆలయంలో 4 మంగళవారములు 108 తమలపాకులతో అర్చన, వృద్ధులైన స్త్రీలను ఆదరించుట వారికి సేవలు చేయుట వారికి ఉపయోగపడే వస్తువులు ఇచ్చుట.*

***గమనిక :*** గోచార రీత్యా రాశి ఫలములు అశుభముగా వుండి, దోషములు వున్నప్పటికి, మీ జననకాల దశాఫలములు, శుభముగా వుంటే రాశి ప్రస్తుత అశుభ ఫలాలు స్వల్పంగా జరుగును, చిన్న చిన్న పరిహారాలు పాటించి శుభఫలితాలను పొందగలరు.



Dr. Eduruganti Padmaja Ra



# సింహరాశి : మఖ 1,2,3,4 పాదములు పుబ్బ 1,2,3,4 పాదములు ఉ.ఫ 1 పాదము

**ఆదాయం 08 - వ్యయం 02 రాజపూజ్యం 02 - అవమానం 04**



స్వస్తిశ్రీ చాంద్రమాన శ్రీ జయనామ ఉగాదినుండి 18-06-2014 దాకా పంచమ, అష్టమాధిపతియైన గురుడు లాభస్థానమైన మిధునరాశియందు, ఆ తర్వాత వ్యయస్థానమైన కర్కాటక రాశిలో సంచారము, షష్ట, సప్తమాధిపతియైన శని నవంబర్ 2 దాకా తృతీయమైన తులారాశిలో ఆ తర్వాత అర్ధాష్టమ శనిగా వృశ్చికరాశిలో సంవత్సరమంతా సంచారము చేయును. ఇక రాహు, కేతువులు జూలై 12 దాక తృతీయ, భాగ్యస్థానములలో తుల, మేషరాశులయందు, ఆ తర్వాత ద్వితీయ, అష్టమముల యందు కన్య, మీన రాశులయందు సంవత్సరము అంతా సంచరించును. జూన్ 18 దాకా గురుడు సంచారము చేయు సమయమున ఆశించిన కార్యక్రమాలు నెరవేరుతాయి. పిల్లల ప్రతిభకు గుర్తింపు, ఇష్టమైన వ్యక్తులు కలవటము, ప్రేమికులకి విజయము, తెలివి తేటలు గుర్తింపు, ఆదాయము, ఉద్యోగానికి సంబంధ శుభవార్తలు వినటము, సంతానార్ధులకి సంతానము, ఇరుగుపొరుగు వారితో సత్‌సంబంధాలు, అన్నదమ్ముల సహకారము, దగ్గర ప్రయాణాలు కలసి వస్తాయి. వివాహ ప్రయత్నాలు ఫలిస్తాయి. భాగస్వాముల విభేధాలు తగ్గుతాయి. భార్య భర్తల అనురాగము పెరుగుతుంది. శత్రువులు మిత్రులుగా మారతారు. మంచి స్నేహితులు లభిస్తారు, తన తరువాత వారికి వివాహము లాభము, చాలకాలంగా పరిష్కారము కానివి పరిష్కారము. అన్ని రంగాలలో అభివృద్ధి, ఇన్సూరెన్స్, చిట్స్, ఆకస్మిక ధనలాభము, స్పెక్యులేషన్, షేర్స్ కలసి రావటము. అవార్డులు గుర్తింపు మొదలైనవి గురుబలము వల్ల లాభిస్తాయి. జూన్ 18 తర్వాత వ్యయమునందు ఉచ్ఛలో పంచమ, అష్టమాదిపతి గురువు ప్రవేశముతో ఊహించని విజయాలు, వ్యక్తిగత హోదా లభ్యము, జ్ఞాపకశక్తి పెరగటము, స్థిరాస్థి కొనుగోలు ప్రయత్నాలు ఫలింపు, విద్యార్థులు హాస్టల్‌లో వుండి తల్లితండ్రులకి దూరంగా విద్యను అభ్యసిస్తారు. గృహమునందు శుభ పుణ్యకార్యాలు నిర్వాహణ, వ్యవసాయము కలసి రావటము, వాహనము, గృహము, తల్లికి సంబంధించిన విషయములపై శ్రద్ధ, స్వంత చోట గృహనిర్మాణము, శత్రు,రోగ,ఋణ విముక్తి, పోటీ పరీక్షలలో విజయం, వృత్తిలో అభివృద్ధి, ఉద్యోగస్థులకి కోరిన చోటికి బదిలీలు, మార్పులు, దీర్ఘకాలిక పెట్టుబడి, స్థిరాస్థి కొనటం, ఇన్సూరెన్స్, చిట్స్ వాయిదాలు సక్రమంగా చెల్లించటం, రియల్ ఎస్టేట్ వారికి ఉత్సాహముగా, ప్రోత్సాహముగా వుండటం, రెస్టారెంట్, మినరల్ వాటర్, బార్‌లు అనుకూలమైన లాభము, పాడిపరిశ్రమ, వ్యవసాయము, హొటల్స్, అభివృద్ధికి సూచనలు, ఈ రంగంలో వారు అభివృద్ధి ఆశాజనకంగా వుంటుంది. శత్రువులు, మిత్రులుగా, సమస్యలు పరిష్కారము, శత్రువుల సహకారము, పుణ్యకార్యక్రమాలు, దేవాలయ అభివృద్ధి మొదలగు సేవా కార్యక్రమాలలో పాల్గొనటం, విరాళాలు, సందర్శన, సేవా, దూరప్రాంత పుణ్యక్షేత్ర సందర్శన, విద్యకై అభివృద్ధిగా సాగుతాయి. విద్యాసంస్థలు, మొదలగు అభివృద్ధి కరంగా వుంటాయి. స్వంత భవనాల సమకూర్పు, అవసరానికి పాత గృహముల మరమ్మత్తు, అలంకారాలుంటాయి. చిన్న ఉద్యోగాలైనా నిరుద్యోగులకి లభిస్తాయి, మెడికల్ రంగము వార్కి అభివృద్ధి, ప్రమాద నివారణ, పెద్ద మొత్తములో ధనము లభ్యము, ఈ రాశివారికి గురువు వలన మంచి ఫలితాలుంటాయి.

నవంబర్ దాకా తృతీయము నందు ఉచ్ఛలో శని షష్ట, సప్తమాధిపతి అవ్వటము వలన మరియు జూలై 12 దాకా రాహువులో కలసి సంచారము చేయుట వలన, జీవిత భాగస్వామికి సంబంధించి ఉద్యోగలాభము, రాజకీయ నాయకులకి ప్రజల సపోర్ట్, క్రీడాకారులకి ప్రోత్సాహము, వ్యక్తిగతముగా, సేవకులు, ప్రజల సహకారం పెరుగుతుంది. తోడబుట్టిన వారు, స్నేహితులతో కొన్నిసార్లు విభేదాలుంటాయి. సంతానానికి అనారోగ్య సమస్యలు, వారి విద్యపరంగా దూరం అవ్వటం ఉంటుంది. సంతాన విషయంలో నిరాశ వారి ప్రవర్తన, ఆలోచనలు యిబ్బందికరంగా వుంటాయి. దూర ప్రాంతాలలో వృత్తికి సంబంధించిన ప్రయత్నాలు ఫలించటం, భాగాస్వామికి ఖర్చులు, తండ్రిగారి ఆరోగ్యము కొరకై వైద్య ఖర్చులు ఉంటాయి. భాగస్వాములతో సెటిల్‌మెంట్, స్నేహితుల కొరకు ఋణ ప్రయత్నాలకు, పోటీ పరీక్షలలో ఉద్యోగ ప్రయత్నాల కొరకు ఖర్చు అధికంగా ఉంటుంది. మోసపోకుండా జాగ్రత్తలు



తీసుకోవలెను. భార్యకు, భర్తకు ఉద్యోగ సంబంధ ఎడబాటు సూచన. వ్యక్తిగత జీవితంలో సుఖం తగ్గుతుంది (దాంపత్య అనురాగం) అన్యవ్యక్తుల పరిచయం వలన పేరు ప్రతిష్టలకు ఇబ్బంది, స్థాయికి తగని వ్యక్తుల పరిచయము, వ్యక్తిగత ప్రతిష్టకు భంగం వాటిల్లే సూచన ప్రయాణాల కొరకు మంచినీరులా ధనం ఖర్చు.

నవంబర్ తరువాత శని వృశ్చికంలో అర్ధాష్టమశనిగా సంచరించు సమయమున మనసుకి కష్టం కలిగించే వార్తలు వినటం, తల్లి ప్రేమకి, స్వంత ఇల్లు మొదలయిన వానికి దూరంగా వెళ్ళే పరిస్థితులు, గృహ వాతావరణం సమస్యలమయంగా ఉండటం, విద్యార్థుల చదువుకి ఆటంకం, తల్లికి ఇబ్బందులు, మానసిక అశాంతి, చికాకులు, అన్ని వైపుల శాంతి కరువు ఋణ దాతల ఒత్తిడి, శత్రువులకి మనపై విజయ అవకాశాలు, సహోద్యోగుల సహకారం తగ్గుదల ప్రభుత్వ, ప్రయివేటు ఉద్యోగస్తులకి వృత్తిలో తీవ్ర ఒత్తిడి, అధికారులనుండి ఇబ్బంది, శ్రమకు తగిన గుర్తింపు ఉండదు. వైద్యపరమైన ఖర్చులు, అధిక శ్రమ వల్ల విశ్రాంతి తగ్గుతుంది. చర్మ సంబంధ, పంటి సంబంధ వ్యాధుల వల్ల ఔషధ సేవ, శత్రువు, రోగ, ఋణ సమస్యలు, కోర్టు సమస్యలు మానసిక అశాంతి న్యాయసంబంధ అంశాలు అంతగా అనుకూలించవు, స్థిరాస్తులపై కొత్త సమస్యలు, వాహనాలు మొదలైనవి ఇబ్బందులు కల్గిస్తాయి. ఉద్యోగస్తులకి తీవ్ర అసౌకర్యం, పనిభారం అధికారుల వేదింపులు, కొన్ని సందర్భాలలో పనిలో ఒత్తిడి, సౌకర్యాలు తనకి, భాగస్వామికి కూడా తగ్గడం, ప్రతిదీ మనసుకి కష్టముగా ఎదుర్కోవాలి, వ్యక్తిగత ఇబ్బందులు, సుఖాలు తగ్గుదల, అన్ని విధాల ఖర్చులు, మాతృ వర్గీయుల సహకార లోపం. తల్లి, మేనమామలతో ఇబ్బందకరమైన వాతావరణం (నివారణకై తగిన పరిహారాలు పాటించే సూచన) శరీర సౌఖ్యం తగ్గటం, బెంగ, డిప్రెషన్, ఆహారం, శుభ్రతపై, వృత్తిపై శ్రద్ధతగ్గి, తద్వారా వృత్తికి సంబంధించిన ఇబ్బందులు, వ్యక్తిగత హోదాలకు భంగం, సమయం వృధా, తీవ్ర అసంతృప్తి, గృహ, భాగస్వామితో సహకార రాహిత్యం, చెడు వ్యసనాలపై ఆసక్తికి లోనయ్యే అవకాశాలు, దీర్ఘకాలిక వ్యాధులు, ఇబ్బందిపెట్టడం వల్ల ఔషధ సేవలుంటాయి. శరీర సహకారం లేకపోవడం వలన వృత్తికి దూరంగా, వృత్తి పరమైన ఆటంకాలు ఏర్పడటం, స్థిరాస్తులకై ఋణ ప్రయత్నం చేయటం కూడా ఉంటుంది. విద్య, వృత్తపరంగా ఆటంకాలు, కుటుంబ పరమైన అసంతృప్తి అనుకున్న పనులు సకాలంలో నెరవేరకపోవటం.

రాహువు శనితో కలసి తులారాశి, కేతువు మేషరాశి సంచారము చేయు కాలంలో తోడబుట్టిన వారితో (అక్కా చెల్లెలు), విభేదాలు, స్నేహితులచే మోసం, కంప్యూటర్ విద్య, విదేశీ ప్రయత్నాలు, కులాంతర వివాహాలకై మనసు మొగ్గటం, ప్రేమ ప్రయత్నాల వైపు అడుగులు, ఫలించని ఆలోచనలు డిస్ట్రబ్ చెయ్యటం. క్రీడాకారులకి, కంప్యూటర్ పరిశోధక రచయితలకి జర్నలిస్టులకి ప్రోత్సాహకరంగా వుంటుంది. విదేశీ వస్తువుల వల్ల, మిత్రుల వల్ల సహకారం. కేతు ప్రభావం వల్ల (భాగ్యస్థాన సంచారంవల్ల) ఆధ్యాత్మిక చింతన, దైవభక్తి, వ్యక్తిగత అలంకరణపై శ్రద్ధ తగ్గటం, తండ్రిగార్కి కూడా దైవభక్తి పెరగటం, వారి ఆరోగ్య పరంగా శ్రద్ధ తీసుకోవాల్సి రావటం. కొన్ని సందర్భాలలో తండ్రిగారితో విభేద సూచన, వితంతువులు, సన్యాసి, సాధువులుతో పరిచయాలు.

కన్యరాశి యందు రాహువు సంచరించు సమయంలో జయనామ సంవత్సరాంతము వరకు దగ్గర బంధువులతో విరోధం, కుటుంబ ఖర్చులు పెరుగుతాయి. కుటుంబంలోవారి ప్రవర్తన వలన, వారు దూరం అవటం వలన, వాక్కు వలన ఇబ్బందులు, ఎంత ధనం వున్న ఉపయోగం లేని ఖర్చులు. చెవి, గొంతు, ముక్కు సంబంధించిన వ్యాధులు గుప్తవ్యాధులకు కూడ సూచన, ఇన్సూరెన్స్, ధనం కూడా రావచ్చు. ఇక కేతువు అష్టమ స్థానములో మీన రాశియందు సంచరించు కాలమున దూరప్రాంత ప్రవేశ సందర్శన, రహస్య విద్యలు (మంత్ర శాస్త్రము, జ్యోతిషము) నేర్చుకొనే తలంపు, ఆకస్మిక వార్తలు వింటారు. విచిత్ర సంఘటన కలవర పెడుతుంది. గుప్తదానాలు విరాళాలు సేకరణ కొంచెం మనఃక్లేసమునకు గురి అయ్యే వార్తలు. ఆరోగ్యంపై అనవసర భ్రాంతులు, గుప్త వ్యాధులు బయలుపడే అవకాశం ఉంది. దాంపత్య జీవితంపై విరక్తి కలుగును, మానసిక అశాంతికి లోనవటం కూడా జరుగుతుంది.

చతుర్ధ, భాగ్యాధిపతి అయిన కుజుడు ద్వితీయంలో కన్యారాశి యందు జూలై 12 దాకా ఉ



Dr. Edupuganti Padma Ja Ra

ండుట వలన గృహ, భూ, స్థిరాస్తులపై ఆదాయం, తల్లి తండ్రుల దగ్గర నుండి ఆర్థిక సహకారం ప్రోత్సాహం ఉంటాయి. పిల్లలకి ఉన్నత విద్య, స్కాలర్‌షిప్స్, స్వంత తెలివితేటలతో వ్యవసాయ అభివృద్ధి ప్రయాణాలలో జాగ్రత్తలు తీసుకోవాలి, కుటుంబ ప్రతిష్ట పెరగటం, వ్యక్తిగత హోదా, కుటుంబంలో వ్యక్తి పెరగటం, ఆత్మీయులతో ఇబ్బంది, పౌరుష పదజాలము వలన, ఖర్చులు కూడా ఎక్కువగానే వుంటాయి. తగ్గించుకునే దిశగా ప్రయత్నించాలి.

కుజుడు తులారాశియందు సెప్టెంబర్ 4 దాకా ఉండుట వలన తోబుట్టువులతో సంబంధాలు ఇబ్బందులకు గురి చేస్తాయి. క్రీడారంగం వారికి అవకాశాలు, పనులలో ఉత్సాహం పెరుగుతుంది. దూర ప్రయాణ ఆలోచనలు, స్థిరాస్తులు, వాహనాలు విక్రయాలు, న్యాయ సంబంధ తీర్పులు అనుకూలము, శత్రు, రోగ, ఋణాల విముక్తి, శత్రువులపై విజయం, దూర ప్రయాణాలు, తండ్రి, గురువుల సహకారం, ఆధ్యాత్మిక చింతన, ఉన్నత విద్య ప్రయత్నాలు ఫలించటం, వృత్తిలో మార్పు అనుకూలం, పోలీసువారికి ప్రోత్సాహం, మాట చెలాయింపు పెరగటం, నిరుద్యోగులకి ఉపాధి అవకాశాలు.

కుజుడు వృశ్చిక రాశిలో చతుర్థములో అక్టోబర్ 18 దాకా ఉండుట వలన స్వంత ఇల్లు, స్థిరాస్తుల అభివృద్ధికై కృషి, స్థిరాస్తుల విలువ పెరుగుతుంది, భూసంబంధ అంశాలు రియల్ ఎస్టేట్ ప్రోత్సాహకరంగా వుంటాయి. తల్లి ఆరోగ్యం, విద్య విషయాలలో జాగ్రత్త అవసరం, భార్య, భాగస్వాములతో చికాకులు, పేచీలు, ఎడబాటు వృత్తి ఆదాయం పెరుగుతుంది. స్థిరాస్థులతో వ్యాపారం చేసేవార్కి లాభం, తండ్రికి సంబంధ వృత్తులలో ముందుకు వెళ్ళటం, తండ్రి సహకరించటం.

కుజుడు ధనూరాశిలో పంచమమున నవంబర్ 27 దాకా ఉండుట వలన తల్లికి స్థిరాస్తులపై ఆదాయం పెరగటం, బాకీలు వసూలు కావటం, పిల్లలకు సంబంధించిన జాగ్రత్తలు తీసుకోవటం, సంతానార్థులు, గర్భిణులు జాగ్రత్తలు తీసుకోవడం అవసరం, ఉన్నత విద్య అవకాశాలు, ఉపాసకులకు మంచి సమయము సంతాన విషయంలో ఆలోచనలు, వారి ఖర్చు, స్పెక్యులేషన్ షేర్స్ మొదలగునవి జాగ్రత్తలు అవసరం. పందాలు, జూదాలు, నష్టం సూచిస్తున్నాయి. కుజుడు మకరంలో ఉచ్ఛలో జనవరి 4 దాకా ఉండుట వలన న్యాయపరమైన అంశాలు అనుకూలంగా వుంటాయి. స్థిరాస్తులు ఋణాలు చేసి పొందుతారు. పోటీలో విజయం. క్రీడ మరియు నిరుద్యోగులకి ఆశాజనకంగా వుంటుంది. శత్రువులు మిత్రులుగా మెలిగే సూచన, తల్లి, తండ్రికి సంబంధించిన సమస్యలు, శత్రు, రోగ, ఋణ, పరిష్కారము కేసులలో విజయం లభిస్తుంది. ఉన్నత విద్య, దూరప్రాంత ప్రయాణాలు, అవార్డులు, గుర్తింపు, తండ్రికి సహకారము, ఋణాలు తీర్చటం, మెడికల్ బిల్స్ కట్టడం, ఇన్‌స్టాల్‌మెంట్స్, భవన సంబంధమైన పన్నులు చెల్లించటం, తల్లికి వైద్య ఖర్చులు, దూర ప్రాంత పర్యటన, స్థిరాస్థి పెట్టుబడి, లీగల్ మొదలైన ఖర్చులు వుంటాయి, వ్యక్తిగత పోటీ తత్వం పెరగటం, శత్రువులకి భయం కల్గటం, ప్రభుత్వ, రాజకీయ నాయకుల గుర్తింపు హోదా, విజయం వుంటుంది. మాట చలామణి వుంటుంది. గౌరవం పెరుగుతుంది. వైద్య, న్యాయవాద వృత్తివార్కి గుర్తింపు, అధికారులకి అందరూ సహకరిస్తారు.

కుజుడు కుంభరాశి యందు ఫిబ్రవరి 12 దాకా సప్తమ స్థానములో ఉండుట వలన భాగస్వాములతో, భాగస్తులు, కుటుంబ సభ్యులతో వివాదం తలెత్తే అవకాశాలు వున్నాయి. వృత్తి పరంగా చికాకులు, ఇబ్బందులు భార్య తరపు ఆదాయం, మాటల వల్ల గొడవలు, ఆత్మ విశ్వాసం పెరగటం, కంటికి ఇబ్బందులు ఉంటాయి. వివాహ ప్రయత్నాలు వాయిదా సంఘంలో వివాదాలు కూడా వుండవచ్చు, ఖాతాదారులతో సమస్యలు, కోపం ఉద్వేగము పెరగవచ్చు, భూ, గృహ, ఇంటి అద్దె మొదలయిన ఆదాయాలు పెరుగుతాయి.

కుజుడు ఫిబ్రవరి 12 నుండి మీనరాశిలో ఉండుట వలన అకస్మిక వార్తలు, అనుకోని విషయాలు వినటం, మనసుకి బాధ కలిగించే సంఘటనలు, ప్రమాదాలకి ఆస్కారం వుంది. ఇన్సూరెన్స్, చిట్స్‌ద్వారా రావలసిన ధనం వస్తుంది. అక్రమ, అన్యాయ మార్గాలలో సంపద పరులకి సంపాదన లభ్యం, కుటుంబంలో మనస్పర్థలు, చికాకులు, విమర్శలు, ఖర్చులు కుటుంబంలోవారికి ఎదురయ్యే ఇబ్బందులకి అశాంతి దారితీయటం ఇరుగుపొరుగు, మిత్రులు, అన్నదమ్ములతో సంబంధాలు ఉంటాయి. గతంలోని



ఒప్పందాలు రద్దు, కమ్యూనికేషన్స్ లోపం అవగాహన లోపం, అపార్థాలు, చిన్న ప్రయాణాలలో వస్తువులు నష్టం.

## సింహ రాశి - నెలవారీ ఫలితములు

**ఏప్రిల్ 1-7 :** ఆకస్మిక ధనలాభము, మీలో ఉన్న ప్రతిభకు గుర్తింపు, ప్రోత్సాహము పిల్లలనుండి సహాయ సహకారాలు, పుణ్యక్షేత్ర సందర్శన, పోటీ పరీక్షలలో విజయము, నూతన పరిచయాలు, ప్రభుత్వ అధికారుల వలన చికాకులు, అనవసరమైన ఆందోళనలు.

**ఏప్రిల్ 8-15 :** ఇన్సూరెన్స్, చిట్స్ ద్వారా రావల్సిన ధనము లభ్యము, షేర్ విలువలు పెరిగి ఆదాయము లభ్యము, అధికార హోదా లభ్యము నూతన విషయాలు తెలుసుకునే ప్రయత్నాలు చేస్తారు. స్త్రీలతో పరచయము కలుగుతుంది. క్రీడాకారులకి ప్రోత్సాహము.

**ఏప్రిల్ 16-22 :** పౌరుష పదజాలముల వలన కుటుంబ సభ్యుల మధ్య విబేధాలు, వృత్తిరీత్యా చేయు ప్రయత్నాలు ఫలింపు, వృత్తిరీత్యా ప్రయాణాలు ఎక్కువ, ఆకస్మిక ధనలాభముంటుంది. తండ్రిగారికి వ్యక్తిగత హోదా, పేరు ప్రతిష్టలు పెరుగుతాయి. స్థిరాస్థులకై ఆదాయముంటుంది.

**ఏప్రిల్ 23-30 :** మేనేజ్‌మెంట్ రంగములో వారికి నూతన ఉద్యోగ అవకాశములు జీవిత భాగస్వామి ప్రవర్తనలో అసహనము కలుగుతుంది. సంతానము విషయములో శుభవార్తలు ఆదాయము ప్రోత్సాహపరంగా వుంటుంది. ఋణాలు తీర్చే ప్రయత్నాలు చేస్తారు.

**మే 1-7 :** దూరప్రాంత ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి, మీలో ఉన్న ప్రతిబకు ప్రోత్సాహము, గుర్తింపు లభిస్తాయి. మనసులో వున్న కోరికలు నెరవేరుతాయి. విలువైన వస్తువుల సేకరణ, స్థిరాస్థులపై ఆదాయము లభిస్తుంది. ఆనందకరంగా వుంటారు.

**మే 8-15 :** భార్యతరపు బంధువులతో విరోధాలు విందు వినోదాలలో పాల్గొంటారు. వృత్తిలో అదనపు ఆదాయము లభిస్తుంది. పిల్లలు ఉన్నత విద్య కొరకై దూరప్రాంతము వెళ్ళే అవకాశము వస్తుంది. చిట్‌ఫండ్స్, షేర్స్‌పై, ఇన్సూరెన్స్ మొదలైన వానిపై లాభము కలుగుతుంది.

**మే 16-22 :** కుటుంబ సభ్యులమధ్య బేధాభిప్రాయాలు, వృత్తిలో అధికార హోదా, స్థిరాస్తులపై పెట్టుబడులు పెడతారు. చాలాకాలంగా ఎదురు చూసిన ధనము చేతికి అందుతుంది. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. గురువును కలసి వారి దీవెనెలు పొందుతారు, తల్లితండ్రుల యోగక్షేమాలు, లేదా స్వంత ఊరు సందర్శిస్తారు.

**మే 23-30 :** గతంలో దూరమైన ఆత్మీయులు తిరిగి దగ్గరవుతారు, ఆదాయము పెరుగుతుంది. పిల్లల ఉన్నత విద్యకై దూరప్రాంతాలకి పంపిస్తారు. జీవిత భాగస్వామి, వ్యాపార భాగస్థులతో విబేధాలు ఎక్కువవుతాయి. మీనుంచి సహాయము పొందిన వారే మిమ్మల్ని విమర్శిస్తారు.

**జూన్ 1-7 :** రాజకీయ నాయకులకి ప్రజాదరణ లభిస్తుంది. వారి సేవకు తగిన గుర్తింపు ప్రభుత్వోద్యోగుల హోదా పెరుగుతుంది. కఠినంగా మాట్లాడి దగ్గర బంధువులను దూరము చేసుకుంటారు. విద్యార్థులకి దూరప్రాంతములో ఉన్నత విద్యా అవకాశాలు లభ్యము. తల్లి తరపు బంధువుల సహకారము, క్రీడాకారులకి మంచి ప్రోత్సాహముంటుంది.

**జూన్ 8-15 :** కుటుంబ సభ్యుల మధ్య విబేధాలు, చికాకులు, అధిక ధనవ్యయము వృత్తిలో అధికారుల వేధింపులు, ఇరుగు, పొరుగు విమర్శలు వస్తాయి. ముఖ్యమైన కార్యక్రమాలు వాయిదా, మిత్రుల చేతికి మోసము జరుగుతుంది. క్రీడాకారులకి ప్రోత్సాహకరంగా వుంటుంది. వృత్తిమార్పుకై చేయు ప్రయత్నాలు ఫలిస్తాయి.

**జూన్ 16-22 :** పిల్లల విద్యకై అధిక మొత్తంలో ధనవ్యయము (ఉన్నత విద్యకై) స్థిరాస్తులకై ఆదాయము లభ్యము. వృత్తిలో ఆకస్మిక మార్పులు దూరప్రాంత పుణ్యక్షేత్ర సందర్శన. దగ్గర బంధువులతో విరోధాలు. రావల్సిన సమాచారము సరైన సమయములో రాకా ఇబ్బందులు, తండ్రి గారి సహకారములో

Dr. Edupuganti Padmaja Rani

సమస్యలు పరిష్కారము.

**జూన్ 23-30 :** ఇన్సూరెన్స్, చిట్స్, ఫీజులు అన్నీ చెల్లిస్తారు, కంటికి సంబంధమైన వ్యాధులు, మిత్రులతో విబేధాలుంటాయి. స్త్రీల వలన ధన నష్టము. ఇతరుల ఇంట బస చేయటం. స్థిరాస్తులపై ఆదాయము. రాజకీయ నాయకుల ప్రోత్సాహము.

**జూలై 1-7 :** వ్యక్తిగత అవసరాలకి, విందు వినోదాలకి ఖర్చుంటుంది, తల్లితండ్రిలు ఆర్థికంగా సహకరిస్తారు, మంచి కార్యక్రమాలకి ఆర్థిక సహకారాలు అందిస్తారు. వృత్తిలో మార్పుకి ప్రయత్నాలు ఫలిస్తాయి. భర్తతో విబేధాలు అధికమవుతాయి. విలువైన వస్తువులు చేజారతాయి. రాజకీయ నాయకులు ప్రత్యర్థులపై విజయము సాధిస్తారు.

**జూలై 8-15 :** వృత్తిలో హెూదా, ఆదాయము, గౌరవము పెరుగుతాయి, మీ అభివృద్ధికి ఇతరులు అసూయ పడతారు, కుటుంబ సభ్యుల మధ్య విబేధాలుంటాయి, కంప్యూటర్, ఫైనాన్స్, బ్యాంకింగ్ రంగము వారికి దూరప్రాంత ఉద్యోగవకాశాలు, స్థిరాస్తుల విలువ పెరిగి వానికై ఆదాయము లభ్యము, జీవిత భాగస్వామి వృత్తిరీత్యా దూరము వెడతారు.

**జూలై 16-22 :** క్రీడాకారులకి ప్రోత్సాహము, విద్యార్థులు పోటీ పరీక్షలలో విజయము, నిరుద్యోగులకి ఉద్యోగావకాశములు, వృత్తిలో ఆదాయము పెరుగుదల, ఇష్టమైన మిత్రుల కలయిక, స్థిరాస్తులపై పెట్టుబడి వుంటుంది. కుటుంబ ఆదాయము పెరుగుతుంది. విందువినోదాలకై వెచ్చిస్తారు.

**జూలై 23-30 :** కుటుంబ సభ్యుల మధ్య తాత్కాలిక ఎడబాటు, పేరు ప్రతిష్ఠల కొరకు ఎక్కువ ధనము ఖర్చు చేస్తారు. మిత్రుల నుంచి రావల్సిన ధనము లభిస్తుంది. విద్యార్థులు ఉన్నత విద్యను విజయవంతంగా కంప్లీట్ చేస్తారు. నిరుద్యోగులు పోటీ పరీక్షలలో విజయము, ఉద్యోగ లభ్యము వుంటాయి. వృత్తిలో మార్పులు.

**ఆగస్టు 1-7 :** సంతానము ఫీజుకొరకు, గవర్నమెంట్ పన్నులు చెల్లింపులు మొదలగునవి చెల్లిస్తారు, కుటుంబ సభ్యుల ప్రవర్తన అసహనము, చికాకులు కలిగిస్తుంది. ప్రయాణాల్లో మెలకువ, జాగ్రత్త అవసరము. మిత్రుల నుండి శుభకార్యాలు, శుభవార్తలు వింటారు. వృత్తిలో ఆదాయము పెరుగుతుంది.

**ఆగస్టు 8-15 :** ఈ వారము అనవసర ఖర్చులు అధికము, విందు వినోదాల పేరులు, స్నేహితులు బంధువులకి ఖర్చు అధికంగా చేస్తారు. ప్రయాణాలు అనవసరంగా, ముఖ్యమైన పనులు వాయిదా పడతాయి. స్నేహితులకి ఆర్థికంగా సహకరిస్తారు. భార్య భర్తల మధ్య అవగాహనా లోపముంటుంది.

**ఆగస్టు16-22 :** వ్యక్తిగత హెూదా, పేరు ప్రతిష్టలు పెరుగుతాయి. వృత్తిలో ప్రమోషన్స్ రాజకీయ నాయకుల గుర్తింపు, హెూదా లభిస్తాయి. దగ్గర బంధువుల సంబంధ శుభకార్యాలలో పాల్గొంటారు. వారికి విలువైన కానుకలు అందిస్తారు. వృత్తిలో ఆకస్మిక మార్పులకి అవకాశముంది. గుప్తదానాలు చేస్తారు.

**ఆగస్టు 23-30 :** నిరుద్యోగులకి ఉద్యోగవకాశాలు, క్రీడాకారులకి ప్రోత్సాహకరంగా వుంటుంది. జీవిత భాగస్వామితో వున్న విబేధాల వలన సౌఖ్యానికి లోటు వుంటుంది. స్త్రీల వలన ధన నష్టముంటుంది. బంధువులకి ఆర్థిక సహకారము చేస్తారు. సహాయము పడతారు.

**సెప్టెంబర్ 1-7 :** వృత్తిలో గౌరవము, హెూదా పెరుగుతాయి, క్రొత్త పరిచయాలు ఉత్సాహాన్ని, ఉల్లాసాన్ని కలిగిస్తాయి. పిల్లలు ఉన్నత విద్యకై దూరప్రాంతానికి వెళ్ళే అవకాశమున్నది. కంటికి, చెవికి సంబంధమైన ఇబ్బందులు కలవరపెడతాయి. స్వంత ఊరు సందర్శిస్తారు. బంధుమిత్రులను కల్సుకుంటారు. గుప్తదానాలు చేస్తారు.

**సెప్టెంబర్ 8-15 :** ప్రభుత్వోద్యోగులకి, రాజకీయనాయకులకి ఉత్సాహంగా వుంటుంది. వాహన సౌకర్యముంటుంది. ప్రత్యర్థులపై విజయము, విదేశీయుల నుంచి ఆర్థిక సహకారము లభ్యము. ఇతర భాషలు నేర్చుకునే ప్రయత్నము చేస్తారు. స్థిరాస్తులపై పెట్టుబడి పెడతారు. ఆధ్యాత్మిక కార్యక్రమములలో పాల్గొంటారు. దూరప్రాంత బంధువులను కలుసుకుంటారు.





**సెప్టెంబర్ 16-22 :** స్వయంకృషితో అనుకున్న ప్రయత్నాలు ఫలించటం, మీలో ప్రతిభకు గుర్తింపు, మీ అభివృద్ధి ఇతరులకి అసూయ, ఇరుగు పొరుగుతో సత్సంబంధాలు, జీవిత భాగస్వామితో సమస్యలు పరిష్కారము, రియల్ ఎస్టేట్, పాడిపరిశ్రమకి ప్రోత్సాహము దైవసంబంధ కార్యక్రమాల్లో పాల్గొంటారు.

**సెప్టెంబర్ 23-30 :** నూతన వ్యాపారానికి కావల్సిన ప్రయత్నాలు చేస్తారు, ఋణ ప్రయత్నాలు ఫలిస్తాయి. స్త్రీల వలన నిందలు, అపవాదులు, కుటుంబ సభ్యుల మధ్య పరస్పర దూషణ, దీర్ఘకాలిక పెట్టుబడి పెడతారు.

**అక్టోబర్ 1-7 :** స్థిరాస్థులు కొనుగోలు చేయు ప్రయత్నాలు ఫలిస్తాయి. నూతన వ్యాపార ఒప్పందాలు చేసుకుంటారు, అనవసర ఖర్చుతో ధనము వృధా చేస్తారు. స్వంత ఊరిలో తల్లితండ్రుల యోగ క్షేమాలు తెలుసుకుంటారు. క్రీడాకారులకి ప్రోత్సాహకరంగా వుంటుంది.

**అక్టోబర్ 8-15 :** ముఖ్యమైన కార్యక్రమాలు, పనులు వాయిదా పడతాయి. అనవసరమైన వ్యక్తులని కల్సుకొని సమయం వృధా చేసుకుంటారు. కుటుంబములో ఒకరి ప్రవర్తన వలన మీ పేరు ప్రతిష్టలకి, వ్యక్తిగత హెూదాకి భంగము కలుగుతుంది.

**అక్టోబర్ 16-22 :** సంతానములో ఒకరికి దూరప్రాంతాల్లో ఉద్యోగావకాశము, వృత్తిలో అధికారులలో చికాకులు, స్థిరాస్థులపై పెట్టుబడులు, కంప్యూటర్, బ్యాంకింగ్, ఉద్యోగులకి నూతన అవకాశాలు, పుణ్యక్షేత్ర సందర్శన, గుప్తదానాలు చేస్తారు.

**అక్టోబర్ 23-30 :** దూరప్రాంతాల్లో ఉద్యోగావకాశాలు ఫలిస్తాయి. ప్రయాణాల్లో విలువైన వస్తువులు పోగొట్టుకుంటారు. అత్తగారి తరపు బంధువులతో విరోధాలు, స్త్రీల వలన ధన నష్టముంటుంది, పిల్లల అవసరాలకి తగిన ఆర్థిక సహాయాన్ని అందిస్తారు.

**నవంబర్ 1-7 :** వృత్తిలో మార్పుకి చేయు ప్రయత్నాలు ఫలిస్తాయి. స్త్రీలకు ఉద్యోగ ప్రయత్నాలు బాగుంటాయి. జీవిత భాగస్వామికి దూరప్రాంతంలో ఉద్యోగావకాశము. భార్య భర్తల మధ్య తాత్కాలిక ఎడబాటు వుంటుంది. ఆధ్యాత్మిక వేత్తలను కలుసుకుంటారు. ప్రవచనాలు, ఆశీస్సులు.

**నవంబర్ 8-15 :** వృత్తిరీత్యా దూరప్రాంత ప్రయాణములు, తల్లిగారికి అనారోగ్యము వాహనము వలన ఇబ్బందులు, పిల్లల అభివృద్ధి విషయములు శుభవార్తలు వినటము, మంచికార్యక్రమాలకి ధనము సహకరిస్తారు. విదేశీ విందులలో, ప్రత్యేక ఆహారాలు తీసుకుంటారు గౌరవము పెరుగుతుంది.

**నవంబర్ 16-22 :** మిత్రుల ప్రోత్సాహము, అధికారంలో వున్న వ్యక్తులు వృత్తిలో సహకారము, ప్రభుత్వ ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. జీవిత భాగస్వామి హెూదా పెరుగుతుంది. పిల్లలకి దూరప్రాంతాల్లో ఉద్యోగవకాశాలు ఇతరులని సంతోష పెట్టడాన్ని విలువైన కానుకలు ఇస్తారు, ఆశించిన ఫలితాలు ఆశాజనకంగా వుంటాయి.

**నవంబర్ 23-30 :** గృహములో బంధువుల మధ్య విబేధాలు తీవ్రస్థాయిలో వుంటాయి. వృధా ప్రయాణాలు అనవసర వ్యక్తులని కలుసుకొని కాలము, ధనము వృధా చేస్తారు. రహస్య పెట్టుబడులు పెడతారు. దూరప్రాంతములో ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. మంచి కార్యక్రమానికి గుప్తదానాలు చేస్తారు.

**డిసెంబర్ 1-7 :** ముఖ్యమైన ప్రయాణాలు వాయిదా వేస్తారు, స్థిరాస్థులపై వున్న గొడవలవల్ల న్యాస్థానాలని ఆశ్రయించాల్సి వస్తుంది. మీ పౌరుష పదజాలము వలన ఆత్మీయులని దూరము చేసుకుంటారు. మీరు ఆత్మీయులనుకున్న వ్యక్తులే మీ మనసుని కష్టపెడతారు. స్త్రీలకి ఉద్యోగావకాశాలు, ప్రయత్నాలు ఫలించటం.

**డిసెంబర్ 8-15 :** ప్రభుత్వోద్యోగులకి అధికారుల సహాయ సహకారాలు, కోర్టు సమస్యలు పరిష్కారము, స్త్రీల వలన ధననష్టము, స్థిరాస్థులభివృద్ధికి ప్రయత్నాలు, వాహనాలు మరమ్మత్తు, చేయిస్తారు. మీలో ప్రతిభకు సరియైన గుర్తింపు స్త్రీల వలన శుభవార్తలు వింటారు.

**డిసెంబర్ 16-22 :** సోదరీసోదరుల యోగక్షేమాలు, వారి ఆర్థికాభివృద్ధికి ప్రయత్నము చేస్తారు.



Dr. Eduganti Padmaja Rani

తల్లి తండ్రులతో సమస్యలు పరిష్కారము చేసుకుంటారు. పిల్లల విషయములో శుబవార్తలు వింటారు. ఇష్టమైన వ్యక్తులని కలుసుకుంటారు. ప్రయాణములో విలువైన వస్తువులు పోగొట్టుకుంటారు.

**డిసెంబర్ 23-30 :** విద్యార్ధులకి దూరప్రాంతములో విద్యా అవకాశములు, వ్యక్తిగత పేరు ప్రతిష్టలు పెంచుకునే ప్రయత్నాలు, కొత్త విద్యలు నేర్చుకుంటారు దీర్ఘకాలిక పెట్టుబడులు పెడతారు ధన నష్టము కలిగించే వార్తలు వింటారు. ఇన్సూరెన్స్, బిల్స్ ద్వారా ఆదాయము లభిస్తుంది. పిల్లలు ఆర్ధికంగా సహకరిస్తారు.

**జనవరి 1-7 :** జీవిత భాగస్వామికి వున్న సమస్యలు పరిష్కారము, వృత్తిలో దూరప్రయాణాలు వృత్తిలో ఆకస్మిక మార్పులు, ఇరుగుపొరుగు దగ్గర బంధువులతో విరోధాలు, కంటికి సంబంధించిన ఇబ్బందులు, వైద్యులను సంప్రదించుట, పిల్లల సహకారములో సమస్యలు పరిష్కారాలు శస్త్రచికిత్సలు.

**జనవరి 2015, 8-15 :** భాగస్థులతో విబేధాలు, ఋణాలు తీర్చే ప్రయత్నము, స్థిరాస్థులు తాకట్టు పెట్టి ధనమును ఋణముగా తేవటము, సంతానము ఉన్నత విద్యకై ధనము ఖర్చు పెట్టటం కుటుంబ సభ్యులనుంచి వ్యతిరేకత, మనశ్శాంతి లేకుండుట, ఆధ్యాత్మిక కేంద్ర సందర్శన.

**జనవరి 16-22 :** ప్రయణాల్లో విలువైన వస్తువులు పోవటం, వాహనాల వలన ఇబ్బందులు, ప్రభుత్వ అధికారుల నుండి చికాకులు, ఋణ దాతల నుండి ఒత్తిడి అనవసర ప్రయాణాల్లో కాలము వృధా చేయటము, పిల్లల యోగక్షేమాలు తెల్సుకోవటం, మంచి కార్యక్రమాలకి ధనసహాయం.

**జనవరి 23-30 :** భార్యభర్తల విబేధాలు తాత్కాలిక ఎడబాటు, స్త్రీల వలన చికాకులు, పౌరుష పదజాలము, ఇతరులను దూషించటం, తండ్రిగారితో విబేధాలు, వైద్యులను సంప్రదించటం, మానసిక ఆశాంతికి లోనవ్వటం, విసుగుట.

**ఫిబ్రవరి 1-7 :** దూరప్రాంతములో వున్న బంధువులను కలుసుకుంటారు, కుటుంబ సభ్యుల మధ్య విబేధాలు, కోర్టు సమస్యలు, వృధాప్రయాణాలు ఖర్చులు, తల్లి తరపు బంధువుల నుండి సహకారము, ఆకస్మిక లాభము, అధికారులతో వేధింపులు, వృత్తిలో సమస్యలు, బాధలు.

**ఫిబ్రవరి 8-15 :** కుటుంబ ఖర్చులు విపరీతంగా పెరగటం, ఋణ ప్రయత్నాలు ఫలించటం, వైద్య సంబంధమైన ఖర్చులు, స్త్రీలతో విబేధాలు, పిల్లలభివృద్ధికి కృషి, రాజకీయ నాయకులకి వ్యతిరేకత, విమర్శలు అనవసర పనులలో కాలము వృధా త్రిప్పుట, అలసట,

**ఫిబ్రవరి 16-22 :** జీవిత భాగస్వామి ఆధిపత్య ధోరణి ఋణాలు తీర్చే ప్రయత్నాలు చేస్తారు. ఒక వ్యక్తితో పరచయము వలన మీ పేరు ప్రతిష్టలకి భంగము, కుటుంబ సభ్యులతో నివసన దూర ప్రాంత రక్తసంబంధములు, ఆత్మీయుల కలయిక పిల్లల వలన శుభవార్తలు.

**ఫిబ్రవరి 23-30 :** స్థిరాస్తులపై పెట్టుబడులు ఇష్టమైన వ్యక్తులు దూరము అవుతారు. కోర్టు సమస్యలు చికాకు పెడతాయి. వృత్తి వ్యవహారాలు ప్రోత్సాహకరంగా వుండవు.న కుటుంబంలో అనవసర వ్యక్తుల జోక్యము వుంటుంది. ఆధ్యాత్మిక కేంద్రాలు, మంచి సేవా కార్యక్రమాలు గుప్త విరాళాలు వుంటాయి.

**మార్చి 1-7 :** విద్యార్ధులు చదువులో వెనుకంజ ఋణదాతల ఒత్తిడి అధికారుల వేధింపు, జీవిత భాగస్వామికి మనస్పర్ధలుంటాయి. దూరప్రాంత ప్రయాణాలుంటాయి. అనవసర వ్యక్తులని నమ్మి మోసము కంటి అనారోగ్యాలు, అభివృద్ధికి ఆటంకాలు మానసిక అశాంతి, సహనము కోల్పోవటము! ఉత్సాహము నశించటము.

**మార్చి 8-15 :** కుటుంబ ఖర్చులు పెరగటము వేళకు సరైన ఆహారము లేకుండుట, బంధువులతో విరోధాలు, ఆత్మీయులు దూరము కావటము, వాహనాల వలన ఇబ్బందులు, ఆధ్యాత్మిక కేంద్రాలు సందర్శనాలు, స్త్రీలకి అనారోగ్యము, వారికి కుటుంబ సమస్యలు పెరగటము, స్త్రీలకి నిందలు రావటం, విమర్శలు ఎదుర్కొవటమ.

**మార్చి 16-22 :** వారం ప్రారంభములో ముఖ్యమైన కార్యక్రమాలు వాయిదా, ప్రయాణాల్లో



జాగ్రత్త అవసరము, విలువైన వస్తువులు చేత అవకాశములున్నాయి. అనవసర వ్యక్తుల పరిచయము వలన పేరు ప్రతిష్టలకి భంగము వస్తుంది. తల్లి ఆరోగ్యము పై శ్రద్ధ తీసుకోవలసిన అవసరమున్నది.

**పరిహారం** : ఆదివారం నియమంగా ఉండుట, ఆదిత్య హృదయం పారాయణ, సూర్య లేదా రామాలయాలను సందర్శించుట, ధీర్ఘకాల రోగులకు తండ్రి సమానులైనవారికి సేవ చేయుట, మందులకు కావలసిన ధనం సమకూర్చుట సంకటహరచతుర్ధి వ్రతము చేయుట, గోవులకు సేవచేయుట.

*గమనిక :* గోచార రీత్యా రాశి ఫలములు అశుభముగా వుండి, దోషములు వున్నప్పటికి, మీ జననకాల దశాఫలములు, శుభముగా వుంటే రాశి ప్రస్తుత అశుభ ఫలాలు స్వల్పంగా జరుగును, చిన్న చిన్న పరిహారాలు పాటించి శుభఫలితాలను పొందగలరు.

✦ ✦ ✦



## కన్యారాశి : ఉత్తర 2,3,4 పాదములు, హస్త 1,2,3,4 పాదములు చిత్త 1,2 పాదములు

**ఆదాయం 11 - వ్యయం 08 రాజపూజ్యం 05 - అవమానం 04**

స్వస్తిశ్రీ చాంద్రమాన జయనామ ఉగాది నుండి 18.06.2014 దాకా చతుర్ధ, సప్తమాధిపతియైన గురుడు మిధునరాశి యందు, తర్వాత లాభస్థానమైన కర్కాటక రాశి యందు సంచరించును. పంచమ షష్టాధిపతి యైన శని నవంబర్ 2 దాకా ద్వితీయమున తులా రాశి యందు తర్వాత తృతీయము వృశ్చిక రాశి యందు సంచారము, ఇక జూలై 12 దాక రాహు, కేతువులు ద్వితీయ అష్టమ స్థానములైన తుల, మేషరాశియందు అటు తర్వాత లగ్న, సప్తమములైన కన్య, మీన రాశులలో సంచారము చేయును సంవత్సరము అంతా. జూన్ 18 దాకా గురు ప్రభావముచే వృత్తిపరమైన ఇబ్బందులు, పనిభారం పెరగటం, కష్టానికి తగిన ప్రతిఫలము లభించక పోవటం ఉంటాయి. తల్లి మరియు భార్యవైపు నుండి ఆర్థిక సహకారం, కుటుంబ అవసరానికి తగిన ఆదాయం, వారిచే వృత్తిరీత్యా ప్రయాణాలు, వృత్తిలో మార్పు, బదిలీలు, గృహంలో అనుకూలమైన వాతావరణం ఉంటుంది. జ్యోతిష్కులు, ఉపాధ్యాయులకి వాక్చాతుర్యం. ఆదాయము పెరుగుతుంది. ఉద్యోగసంబంధంలో అనుకోని మార్పులు, విద్యలో శ్రద్ధ తగ్గటం, భాగస్వామికి మంచి అవకాశాలు, ఉపాధ్యాయ, న్యాయవాద వృత్తిలో పోటి పెరిగి కొత్త విషయాలు తెలుసుకునే ప్రయత్నం చేస్తారు. కుటుంబపరమైన శుభకార్యాలు, అదనపు బాధ్యతల వలన ఖర్చులు పెరుగుతాయి. వ్యక్తులమధ్య పరస్పర సహకారం తగ్గటం జరుగుతుంది. వ్యవసాయదారులకు, రైస్‌మిల్లర్స్, అహార ఉత్పత్తిదారులకు అభివృద్ధి ఆశాజనకంగా వుండదు. స్థిరాస్తులు, భూ, సంబంధిత లావాదేవీలలో అడ్డంకులు, చికాకులు ఏర్పడతాయి. కుటుంబ సభ్యుల ఆరోగ్యానికై ఖర్చు, గృహ, వాహన, వ్యవసాయ అభివృద్ధికై ఋణ ప్రయత్నాలు ఫలిస్తాయి. వైద్యపరమైన ఖర్చులు పెరుగుట, మేనమామ, ఋణదాతల నుండి ఒత్తిడి, కోర్టుతీర్పులు, ప్రతికూలంగా రావటం, పోటీతత్త్వం తగ్గటం, పరీక్షలలో ఆశించిన ఫలితాలయందు కొంచెం నిరాశ, వృత్తి వ్యాపారాలలో ఆదాయం తగ్గటం వలన ఋణాలు చేయటం, గతంలో కన్న దైవభక్తి తగ్గుతుంది.

జూన్ 19 నుండి గురువు లాభస్థాన ప్రవేశం వలన ఆశాజనకంగా ఉంటుంది. భూమి, స్థిరాస్తుల ఆదాయము, మాతృసౌఖ్యము, సంస్కారము గల వ్యక్తుల పరిచయము, భూమి, పాడిపరిశ్రమ ఆశాజనకంగా ఉంటాయి. స్థిరాస్తుల విలువ వాని ఆదాయం పెరుగుతాయి. విద్య, వ్యాపార అభివృద్ధి, భాగస్వాములనుంచి సహకారం, మంచి అవగాహన, వివాహ ప్రయత్నాలు అనుకూలంగా ఉంటాయి. భార్యభర్తలమధ్య అనురాగం పెరిగి గతంలో ఇబ్బందులు తొలుగుతాయి. పబ్లిక్‌తో కొత్త ఎగ్రిమెంట్స్ ఫలిస్తాయి. కొత్తఉద్యోగాలు, అవార్డులు, రివార్డులు వస్తాయి. శత్రువులపై విజయం లభిస్తుంది. చాలకాలంగా పరిష్కారము కాని సమస్యలు పరిష్కారం అవుతాయి. పండితులు, జ్యోతిష్కులు మొదలైన దైవసంబంధ వృత్తులకి పేరుప్రతిష్టలు పెరుగుతాయి. స్థిరాస్తుల కొనుగోలు, చిన్ననాటి స్నేహితులు, తోడబుట్టినవారి సహకారం, అభివృద్ధికి చేయూత, ప్రయాణాలు అనుకూలంగా సాగటం,



Dr. Edupuganti Padmaja Rani

ఇరుగుపొరుగువారితో సత్సంబంధాలు మెరుగుపడతాయి.

సంతాన అభివృద్ధి, వారి తెలివితేటలకి తగిన గుర్తింపు, శుభకార్యాలు చేయటం, సంతానం కోరే దంపతులకు అనుకూలం. ప్రేమికుల అంగీకారం మొదలైన అంశాలు అనుకూలంగా వుంటాయి. యాత్రలు చేస్తారు. ఉపాసన పెరుగుతుంది. దగ్గర బంధువులతో అనుకూలత, కవులు, రచయితలకి ప్రోత్సాహకరంగా వుంటుంది. ప్రభుత్వ సహకారం, వివిధ విషయాలు తెలుసుకునే పరిజ్ఞానం, గణితం మొదలైనవి, గౌరవం, మంచిపనులపై ఆసక్తి, దైవఆరాధన పెరుగుతాయి. స్త్రీలతో లాభాలు, బహుమతులు, భాగస్వామితో ఆనందకరంగా ఉంటుంది. యోగలో ప్రావిణ్యం సాధిస్తారు. స్నేహితుల పరస్పర సహకారం, సంతానం వల్ల ఆర్థిక సహాయం లభిస్తాయి. వివాహార్థులకు అనుకూలమైన సమయం. దాంపత్య జీవితం అనుకూలంగా ఉంటుంది. విందు వినోదాలలోను శుభకార్యాలలో పాల్గొనటం, మంచి సంఘటనలు జరగటం, ప్రతిభకు గుర్తింపు శత్రువులపై విజయం, స్పెక్యులేషన్‌లో లాభాలు, వ్రాతపని వల్ల లాభము, ఇతరులలో తప్పులు గుర్తిస్తారు. అత్తవారింటివైపు లాభాలుంటాయి. అగ్రిమెంట్ వల్ల లాభాలు, ప్రయాణాలుంటాయి.

శని నవంబర్ 2 దాకా తులలో ఉచ్ఛలో (జూలై దాకా రాహువుతో కలసి) వుండటం వలన కన్ను, ముఖము, మాట, కుటుంబము ఇబ్బందులుంటాయి. బంధువులతో స్పర్థలు, ఆహార స్వీకరణలో ఇబ్బందులు, కుటుంబ సభ్యులు జాతకునిపై ఆధారపడ్డ వారితో అననుకూలత, చిన్నపిల్లల విద్యలో ఆటంకాలు, వాయిదా, ఆర్థిక పరమైన ఇబ్బందుల వలన ఋణదాతల వత్తిడి వలన శత్రు, రోగ, ఋణాలు, చికాకులు తెప్పిస్తాయి. న్యాయపరమైన ఖర్చులు, మేనమామ వలన సమస్యలు చేతిలో ధనం లేకుండా ఉండటం, కుటుంబపరమైన వ్యాపారాల దెబ్బ, రావలసినవి కష్టంగా రావటం, ఇతరులని నమ్మి మోసపోవటం, ఇంటికి దూరంగా, సౌకర్యాలకి ఇబ్బంది, స్థిరాస్తుల సమస్యలు, వానిని వదిలేసే పరిస్థితి, ఆహారం, ఆరోగ్యం, వాహనాలకు సంబంధించిన ఇబ్బందులు పితృసంబంధ ఆస్తులను కోరుకోవటం, విద్యకి ఇబ్బందులు, తల్లితో సత్సంబంధాలు దెబ్బతినే అవకాశాలు, వ్యవసాయము, పాడి మొదలైన వాటిపై ఆసక్తి తగ్గటం, ప్రాథమిక విద్యకి ఇబ్బంది, వాహనయోగం, తప్పనిసరి పరిస్థితిలో ఆస్తులు అమ్ముకొనే అవకాశాలున్నాయి. అనుకోని వార్తలు విస్మయానికి గురిచేస్తాయి. మనసుకి కలవరం, నిద్రలేమి, దీర్ఘకాలిక అనారోగ్యాలు, భయం, మానసిక అశాంతి, విద్యా విఘ్నాలు, చేపట్టిన కార్యక్రమాలలో ఇబ్బందులు, భ్రమలు, చెడ్డవ్యక్తుల పరిచయం వున్నత స్థానం నుండి పతనము, భారి నష్టాలు, స్పెక్యులేషన్‌లోను, అన్నదమ్ములతో అశాంతి, పేరుప్రఖ్యాతులకి అపఖ్యాతి, వడ్డీవ్యాపారులకి ఇబ్బందికరంగా వుంటుంది. గతంలో చేసిన తప్పులకి ఇప్పుడు పనిష్‌మెంట్, వేధింపులకు గురి అవటం, మత మార్పులపై ఆలోచనలు, ఇన్సురెన్స్ ద్వారా కొంచెం డబ్బు అందుతుంది. ఆకస్మిక లాభము, ఋణప్రయత్నాలు, మెడికల్ బిల్స్, కోర్టుకేసులు పరిష్కారం వలన కొంత ధనం అందుబాటు. ఆర్థిక సహాయముకన్నా పెద్దన్నవల్ల మాటసహాయము అందుతుంది. శని నవంబర్ తరువాత తృతీయ స్థానమున వృశ్చికరాశిలోకి ప్రవేశించటంవలన క్రీడాకారులకు, వైద్య, న్యాయవాదులకి అనుకూలమైన సమయం. నూతన అవకాశాలుంటాయి. చాలాకాలంగా వృత్తిపరమైన సమస్యలకు పరిష్కారము, కొత్తకార్యక్రమాలు ప్రారంభిస్తారు. ఏలినాటి ప్రభావము నుండి దూరంగా వస్తారు. దూరమైన మిత్రులు, బంధువుల కలయిక, అపార్థాలు తొలగటం, ఆనందకరంగా వుంటుంది. పోటీలో నెగ్గటం, నిరుద్యోగులకి ఉపాధి, పోటీ పరీక్షలలో విజయాలు, ఆగని ప్రమోషన్స్, ఇంక్రిమెంట్స్ రావటం, పిల్లలు కూడ ఉన్నత విద్యకై దూరంగా వెళ్ళవలసి రావటం, కుటుంబంలోని సమస్యలు పరిష్కారమై ఒక రిలీఫ్ వస్తుంది. పిల్లల ప్రతిభకు గుర్తింపు, ఋణప్రయత్నాలు చేయటం, బహుమతులు రావటం, ఉపాసన, మంత్రశాస్త్రయోగా నైపుణ్యాలు పెరగటం, భాగస్వామి నుండి సహకారం, కులదేవత ఆరాధన, పుస్తకాలు రాయటంపై ఆసక్తి, తండ్రికి సంబంధించిన న్యాయ పరిష్కారాలు, ఋణాలు తీర్చటం, దీర్ఘకాలిక సమస్యలు తీరటం, విదేశీయానం ఋణములు ఫలిస్తాయి. పుణ్యనది స్నానం, గురువులు పెద్దల సహకారము, ఖరీదు అయిన వాహనాలు, మత సంబంధ ప్రదేశాల సందర్శన, గతంలో పడిన కష్టాలకి ప్రతిఫలం లభిస్తుంది. సంఘానికి ఉపకరించే పనులు చెయ్యటం, తీర్థయాత్రలు చేస్తారు. స్థానచలనం, వేరేచోట స్థిరపడటం, దూరప్రాంతంలో స్థిరాస్తుల సంపాదన, స్వయంకృతాలవల్ల ఇబ్బందులు, ఇతరులకి సహాయపడటం, అప్పులు ఇవ్వటం, అన్యప్రదేశజీవనం, స్థాయికి తగని పరిచయాలు, కొత్త అలవాట్లు,





ఆలోచనలు దీర్ఘకాలిక పెట్టుబడులు స్పెక్యులేషన్‌లో కష్టాలు, సంతాన సంబంధ విద్యకి ఖర్చులు.

జూలై 12 వరకు రాహువు ద్వితీయ స్థానమైన తులలో శనితో కలసి కేతువు అష్టమమున సంచారముచే వ్యక్తుల మధ్య ఎడబాటు, అభిప్రాయ భేదాలు, కుటుంబంలో కొందరి ప్రవర్తన వలన చెడ్డపేరు, మాటలవల్ల విభేదాలు, ధనంలేకపోవటం, కుటుంబంలో ఇతర వ్యక్తుల జోక్యం ఇ.ఎన్.టి.వ్యాదులు, ఇష్టములేని వ్యక్తులు ఇంటిలో కలవటం, మానసిక అశాంతి, కుటుంబలో వ్యక్తికి ఉపాధి నిమిత్తం దూరం కావటం, న్యాయపరమైన సమస్యలు పరిష్కారము, కంప్యూటర్, వైద్యం, నటన, టెలివిజన్, కళ, న్యాయ సంబంధ వృత్తులవారికి మంచి అవకాశము. పేరుప్రతిష్టలు, సేవకుల సహకారము గుర్తింపు ఏర్పడుతాయి. గుప్తరోగాలు, చర్మరోగాలు, అజీర్ణసంబంధ వ్యాధులు బాధించే సూచన, తండ్రి గారి ఆదాయ అభివృద్ధి. వృత్తిలో ఇతరుల జోక్యం, అక్రమంగా ఆర్జించే వారికి ఆదాయము పెరుగుదల, మంచి కార్యక్రమానికి ఆటంకాలు వృత్తివ్యాపారాలలో ఉత్సాహం తగ్గుదల, నూతన వ్యాపారం ప్రారంభానికి మిత్రుల సహకారము, వ్యాపార అభివృద్ధికి ఋణం లభిస్తుంది. వృత్తిలో బాధ్యతలు పెరుగుతాయి, డబ్బింగ్ కళాకారులకి, కెమెర, ఫోటోగ్రఫీ వారికి మంచి అవకాశాలు. జీవితంపై భయము, నిరాశ నిస్పృహ (స్వంత ఇంటికి దూరం) తల్లి అనారోగ్యం, సుఖాలపై విరక్తి, పుణ్యక్షేత్ర సందర్శన, విరాళాలు, గుప్తదానాలు, స్థిరాస్తులు వ్రాసేయటం, అలంకరణపై విముఖత, డిప్రెషన్, విద్యపై అనాసక్తి, నిద్రలేమి, భ్రాంతి, చెడువార్తలు, విస్మయానికి గురి అవ్వటం, పిల్లలు చదువురీత్యా హాస్టలులో వుండటం.

జూలై 13 నుండి రాహువు కన్యరాశిలోకి, కేతువు సప్తమ స్థానమైన మీనరాశిలోకి ప్రవేశించటం వలన అక్కరలేని పనులలో జోక్యం, ఇతరులకి అడగకుండానే పనులు చక్కబెట్టడం, దైవసంబంధ కార్యక్రమాలకి వ్యతిరేకం, చెడ్డకార్యక్రమాలకి ప్రోత్సాహం, వితండవాదం, ఆధిపత్యానికి ప్రయత్నం, ఆత్మవిశ్వాసం పెరగటం, వ్యసనాలపై ఆసక్తి, అన్యవ్యక్తుల పరిచయాలు, వ్యక్తిగత స్వార్థం పెరిగే సూచనలు, వాక్కు ఇబ్బందులు ఎదురవుతాయి. కాబట్టి అన్నీ ఆచితూచి అడుగులు వేయటం మంచిది. ప్రేమ, అన్యకుల వివాహాలు, పెద్దలకు వ్యతిరేకం, స్థాయితగని వారితో పరిచయం, జీవిత భాగస్వామితో ఇబ్బందులు, పిల్లల నిర్ణయాలు మనసుకు కష్టం కలిగిస్తాయి. మోసగాళ్ల చేతిలో ఇబ్బందులు, ఉపాసన, మంత్రశాస్త్రముపైన ఆసక్తి మన సలహాల వలన ఇతరులకి నష్టం, జూదం, పందాలలో ఓటమి. సాంప్రదాయానికి వ్యతిరేకత. తండ్రితో విభేదం. విదేశీగమనం, పెద్దలు గురువులని విమర్శించడం, మంచి వ్యక్తులని దూరంగా ఉంచటం, మంచి మాటను పెడచెవిన పెట్టడం, వ్యక్తిగత సంతోషంకోసం విలాసవంతమైన ప్రయాణాలు, ఖర్చులు. కేతువు వలన భార్యభర్తమధ్య, వ్యాపార భాగస్తులమధ్య విభేదాలు, వివాహ ప్రయత్నాలు వాయిదా, దాంపత్య సౌఖ్యానికి దూరంగా వుండటం, భార్యకు అనారోగ్య సూచన. (అన్నదమ్ములు, స్నేహితుల మధ్య అపార్థాలు విడిపోవటం, సంబంధ బాంధవ్యాలు దెబ్బతినటం, అపార్థాలు, దగ్గర ప్రయాణాలలో ఇబ్బందులు) వితంతు స్త్రీ, పెద్ద వయసుస్త్రీలతో పరిచయాలు. ధన సహకారం. ధైర్యం సన్నగిల్లడం, వనవాసాలు, చిన్నవృత్తిలో ప్రవేశించటం, విరాళాలు స్వీకరణ. భక్తి వైరాగ్యపెరుగుదల, చేసిన పూజలు ఫలించుట, పెద్దల ఆశీస్సులు ఆధ్యాత్మిక భావాలు, పూజ్యభావం పెరుగుతుంది. తృతీయ అష్టమాధిపతియైన కుజుడు జూలై 13 దాకా కన్యారాశిలోనే వుండటం వలన శరీరానికి సంబంధించిన బాధలు కలిగే సూచన, రక్తసంబంధ వ్యాధులు, అనారోగ్యం, ప్రమాదాలకి దూరంగా వుండాలి. వ్యాపారనష్టం, వ్యవహారాలలో ఇబ్బందులు, అవమానాలు, పేరుప్రతిష్టల భంగం, శరీరానికి కష్టం, స్థానచలనం విద్య ఆటంకాలు, తల్లి, వాహనం, స్థిరాస్తులకు సంబంధించిన చికాకులు, సుఖాలకి దూరం, సేవకులతో గొడవలు, ఇంట్లో సమస్యలు, మానసిక అశాంతి, పోటీదారుల సవాళ్ళు, కోర్టులో ఆశించని తీర్పులు, అనుకోని ప్రమాదాలు, అవమానాలు, చిక్కులు గతంలో చేసిన వాటికి పనిష్మెంట్.

కుజుడు తులలో సెప్టెంబర్ 4 దాకా ఉండుట వలన ఆకస్మిక ధనలాభం, స్నేహితులు సోదరుల వలన లాభము, ఇన్సూరెన్స్, చిట్స్ అనుకూలము. భూమి అమ్మటం వలన ధనం చేతికి రావటం, కుటుంబంలో గొడవలు, కంటికి ఇబ్బందులు, మాటపట్టింపు, గొడవలు, పిల్లలవిద్య, ఆలోచనలు, ఆటంకాలు, ధనం ఖర్చు, తండ్రికి, సోదరులకు, కుటుంబానికి, పుణ్యక్షేత్రాలకి, పుణ్యకార్యక్రమాలకి



Dr Edupuganti Padmaja Ra

ఖర్చు, నిలువ ధనం వుండదు.

కుజుడు వృశ్చికంలో అక్టోబర్ 18 దాకా ఉండుట వలన సోదరులతో, మిత్రులతో సత్సంబంధాలు దెబ్బతినే అవకాశాలు. ఇరుగుపొరుగువారితో గొడవలు, దగ్గర ప్రయాణాలు చేస్తారు. కోపం పెరుగుతుంది. వారసత్వపు ఆస్తులు అమ్మకం ఫలిస్తుంది. వాటాలు పంచుకుంటారు. విక్రయాల వలన కొన్ని చికాకులు, ప్రయాణాలలో ఆపదలు సంభవిస్తాయి. క్రీడాకారులకి ఉత్సాహం, విజయం, పనులలో వేగం, అనవసరకోపం ఉంటాయి. న్యాయపరమైన సమస్యలు అనుకూలమైన తీర్పు వస్తుంది. వృత్తిలో బదిలీలు, పోలీసు డిపార్టుమెంట్ వారికి మంచి అవకాశాలు. సీటు మార్పిడి, బదిలీలు, ఉద్యోగమార్పులు, కొత్త వృత్తికై యోచనలు, ఇతరుల జోక్యం వృత్తిలో ఇబ్బందులు, వృత్తిలో తాత్కాలిక అభివృద్ధి, తద్వార అదనపు ఆదాయం లభిస్తుంది.

కుజుడు నవంబర్ 27 దాకా ధనుస్సు రాశిలో ఉండుట వలన స్థాన చలనము, తల్లిగారి ఆరోగ్యం ఇబ్బందులు శస్త్ర చికిత్సకి సూచనలు, విద్య, వాహనం, గృహ, వ్యవసాయ ఫలితాలు ఆశాజనకంగా లేవు, సౌకర్యాలు, ఇంట్లో శాంతి తగ్గుతుయి. భార్యా ఆరోగ్యం ప్రయాణములు అకస్మిక ఇబ్బందులు వృత్తిపరమైన ఆదాయము పెరగటం, వృత్తిలో రావలసిన అభివృద్ధి, స్థిరాస్తులపైచ చిట్స్, ఇన్సూరెన్స్ స్థిరాస్తులపై ఆదాయం లభిస్తుంది. రావలసిన ధనం చేతికి చేరుతుంది. తాత్కాలిక అభివృద్ధి ఇంక్రిమెంట్స్ ఉంటాయి.

కుజుడు మకరంలోకి ఉచ్ఛరాశిలో జనవరి 4 దాకా ఉండుట వలన పిల్లల విషయంలో ఇబ్బందులు, సంతానార్ధులకి ఆటంకాలు, ఆకస్మిక వార్తలు మనసుకు కష్టం కలిగిస్తాయి, కోపం పెరుగుతుంది, నిర్ణయాలు వేగంగా తీసుకుంటారు, అనుకోని ఆపదలు, తగని నిర్ణయాల వలన ఇబ్బందులు, అవమానాలు, ఇష్టంలేని ప్రదేశాలకి వెళ్ళటం (కోర్టు, పోలీసుస్టేషన్), ఇష్టమైన వ్యక్తులు దూరం కావటం, మిత్రులు, ఇరుగుపొరుగు సోదరుల సహకారంతో సమస్య పరిష్కారము, స్పెక్యులేషన్, తెలివితేటలతో, మీడియేటర్ షిప్, సేవా వలన, పందాలు మొదలైన వాటి వలన లాభాలు ఉంటాయి. వ్యసనాలకై ఖర్చు, విందు వినోదాలు, వినోద వస్తువులు కొనడం, పురాతన వస్తువుల సేకరణ, భూసంబంధ పెట్టుబడులు ఉంటాయి. స్థిరాస్థి సేకరణ ప్రయత్నాలు, స్కీమ్స్ కట్టడం, మిత్రుల కొరకు అన్నదమ్ములకొరకు ప్రయాణాలకై వారి ఆరోగ్యంకై ఖర్చు ఉండే సూచన.

తృతీయ అష్టమాధిపతియైన కుజుడు కుంభరాశిలో (జనవరి 4 నుండి) ఉండుట వలన శత్రువులపై విజయం, సేవకుల సహకారం, శత్రు రోగ ఋణాలకి సంబంధించిన అంశాలలో అనుకూలత, పేరు ప్రఖ్యాతలు పెరుగుతాయి, తండ్రి వృత్తి పరమైన మార్పు, తండ్రిగారి సహకారంతో ఋణాలు తీర్చటం, క్రీడలలో రాణిస్తారు. గురువులు, పెద్దలు సహకారం ఉంటుంది. వ్యక్తిగతముగా, న్యాయ, వైద్య సంబంధ ఖర్చులుంటాయి. మంచి ఫలితముంటుంది, మిత్రుల, అన్నదమ్ముల అప్పులు తీరుస్తారు, దీర్ఘకాలిక ప్రయోజనాలకి స్థిరాస్తి కొనటం, డిపాజిట్స్, పెద్దల ఆస్తిని అభివృద్ధి పరచటం, రహస్య ఖర్చులు (అప్పులు), పెట్టుబడులు ఉంటాయి. వ్యక్తిగత పోటీ, హుషార్ పౌరుషంగా ఉంటారు, ధైర్య సాహసాలు పెరుగుతాయి, బంధుమిత్రుల సహకారం, మంచికి వెళితే చెడు కావచ్చు కనుక జాగ్రత్తలు తీసుకోవాలి.

కుజుడు మీనరాశియందు (ఫిబ్రవరి 12 నుండి) ప్రవేశము వలన భార్యభర్తలు, భాగస్వాముల మధ్య అపోహలు, భాగాస్వాములు ఇతరుల జోక్యంవల్ల విడిపోవడం, జీవిత భాగస్వామికి ఉద్యోగం వలన ఎడబాటు, వ్యాపారములో భాగస్వాముల మధ్య అపార్ధాలు, ఎడబాటు, పరిష్కారము, పనిభారం పెరుగుతు వృత్తిలో మార్పు అవకాశాలు, వ్యక్తిగత ప్రతిష్ట, చురుకు, కోపం, ఉత్సాహం, పనులు వేగవంతం అదనపు సంపాదనకి ప్రయత్నాలు, ప్రతిభకు గుర్తింపు, వ్యాయమము, కరాటే, యోగ ఫిజికల్ ఫిట్‌నెస్, రన్నింగ్ మొదలైన వాటికి అభిరుచి పెరుగుతుంది.

క్రీడాకారులకి ఆదాయం, అకస్మిక ధనం, జీవిత భాగస్వామి నుండి ఆదాయం, కుటుంబం నుండి ఒకరు బయటకు వెళ్ళటం, గొడవలు అవటం, పంటి సంబంధిత, కంటి అనారోగ్యం, మాటతీరువలన ఇబ్బందులు, అపనిందలు, ఆహారపు అలవాట్లు మార్పు చెందుతాయి. బంధువులతో పౌరుషంగా ఉంటారు.



# కన్యారాశి - నెలవారీ ఫలితాలు

**ఏప్రిల్ 1-7 :** అనవసర ప్రయాణాలు, వృధాఖర్చు, ముఖ్యమైన ప్రయాణాలు వాయిదాపడటము, వృత్తిలో గుర్తింపు లేకుండుట. బంధువులతో విరోధాలు, అధిక ధనవ్యయం, జీవిత భాగస్వామితో మనఃస్పర్థలు, సాహసవృత్తులవారు వాహన చోదకులు జాగ్రత్తలు తీసుకోవాలి. ఆరోగ్య విషయములో జాగ్రత్తలు తీసుకోవాలి.

**ఏప్రిల్ 8-15 :** వ్యాపారభాగస్తులతో విభేదాలు, భార్యభర్తల మధ్య పరస్పర నిందారోపణలు, కుటుంబ సభ్యుల మధ్య అవగాహనారాహిత్యం, అనవసర ప్రయాణాలతో సమయం వృధా. మాతృవర్గీయుల సహకారము. పెద్దల సహకారముతో వృత్తిసమస్యలు పరిష్కారము.

**ఏప్రిల్ 16-22 :** కంటి సంబంధ అనారోగ్యము. ప్రయాణాల్లో వస్తువులు నష్టము. స్త్రీలతో విరోధము. ఋణాలు తీర్చటము, కుటుంబ వ్యవహారాల్లో ఇతరుల జోక్యము, వృత్తిలో మార్పులకి చేసే ప్రయత్నాలు వాయిదాపడటము, మానసిక అశాంతి.

**ఏప్రిల్ 23-30 :** ఆకస్మిక ధనలాభము. క్రీడాకారులకి ప్రోత్సాహము, ఋణాలు తీర్చే ప్రయత్నాలు చేస్తారు. స్థిరాస్తులపై పెట్టుబడి, నూతన వ్యాపార ప్రారంభము, రియల్ ఎస్టేట్ వారికి కలసిరావటము, రావాల్సిన ఆదాయము సకాలంలో రాకపోవటము.

**మే 1-7 :** ప్రతిభకు ప్రోత్సాహము, జీవిత భాగస్వామినుండి ఆర్థిక సహకారము, వృత్తిరీత్య ప్రయాణాలు, మాతృవర్గీయుల సహకారము. వృత్తిలో గౌరవము, హోదా పెరగటము, వాహన లాభము, అనవసర ఖర్చులు, వృధా ప్రయాణాలు, విరామం లేని పనులు.

**మే 8-15 :** జీవితభాగస్వామికి ఉన్నత ఉద్యోగావకాశాలు. కంప్యూటర్, బ్యాంకింగ్ రంగాలవారికి నూతన ఉద్యోగావకాశాలు. స్త్రీలకి వ్యక్తిగత ప్రతిభను పెంచే ప్రయత్నము, ప్రతిభకు తగిన గుర్తింపు, మాతృవర్గీయులకి సహాయసహకారములు ఆర్థికముగా.

**మే 16-22 :** దూరప్రాంత ఉద్యోగావకాశాలు, విద్యార్థులకి పోటీపరీక్షలలో విద్య, ఉద్యోగావకాశాలు, వృత్తిలో హోదా, గౌరవము పెరగటము, స్థిరాస్తుల అభివృద్ధికి కృషిచేయటము, కుటుంబంలో ఇతరుల జోక్యము అసహనాన్ని కలిగించటం, దూరప్రాంతప్రయాణాలు, స్వంతవూరు సందర్శన, తల్లిఆరోగ్యము మెరుగు.

**మే 23-31 :** జీవితభాగస్వామికి వృత్తిలో గౌరవము, హూదా పెరగటం, అదనపు ఆదాయానికి పార్ట్‌టైం జాబ్, క్రొత్త విషయాలు తెలుసుకునే ప్రయత్నాలు, కంటి సంబంధిత అనారోగ్యాలతో చికాకులు, జీవిత భాగస్వామి వలన ధననష్టము, క్రీడాకారులకి, విద్యార్థులకి మంచి ఫలితాలు.

**జూన్ 1-7 :** ఆకస్మిక ధనలాభము, ఋణములు వసూలు అగుట, అదనపు ఆదాయప్రయత్నాలు, దూరప్రాంతంలో వున్నత విద్యావకాశాలు, శరీరానికి అధికశ్రమ వలన నలత, ప్రభుత్వ సహాయ సహకారాలు, తండ్రిగారి వలన ధనవ్యయము వుంటుంది. వృత్తిలోచేయు మార్పుల ప్రయత్నాలు ఫలింపు.

**జూన్ 8-15 :** అన్నదమ్ములతో, స్నేహితులతో విభేదాలు, వృత్తిరీత్యా దూరప్రాంత ప్రయాణాలు, కుటుంబములో కలతలు, విద్యార్థులకి మంచి గురువు లభించి, విద్యలో రాణింపు, కంప్యూటర్స్, ఎక్కౌంట్స్ రంగాలవారికి నూతన అవకాశాలు, తొందరపాటు చర్యలు, చికాకులు, మనశ్శాంతి లోపము.

**జూన్ 16-22 :** నాయకత్వ లక్షణాలు పెరగటము, వృత్తిలో అధికారహూదా, వృత్తిలో అభివృద్ధికై పోటీపరీక్షలలో విజయము, ప్రయాణాలలో విలువైన వస్తువులు పోవటము, స్పెక్యులేషన్ వ్యాపారము కలసి రావటము, మనసులో కోరికలు నెరవేరటము, ఇష్టమైన వ్యక్తులని కలవటము.

**జూన్ 23-30 :** ఋణప్రయత్నాలు ఫలింపు, కుటుంబ ఖర్చులు పెరగటము, తండ్రిగారినుంచి ఆర్థిక సహాయము లభ్యము. జీవితభాగస్వామి సహకారము పెరగటము, స్థిరాస్తులపై ఆదాయము,



Dr. Edupuganti Padmaja Rani

వృత్తిలో అధికారుల సహాయము, అభివృద్ధి, ప్రోత్సాహము వుంటాయి.

**జూలై 1-7 :** స్థిరాస్తులపై ఆదాయము పెరుగుదల, నూతన గృహ, వాహనాలు కొనుగోలు వారికి ప్రయత్నాలు ఫలిస్తాయి. అనవసర ప్రయాణాలతో కాలము వృధా. తెలివితేటలతో ధనము సంపాదిస్తారు. వ్యక్తిగతహూదా, పేరు, పరువుప్రతిష్టలు పెరుగుతాయి. తల్లితరపు బంధువులు సహకరిస్తారు.

**జూలై 8-15 :** సహోద్యోగులపై ఆధిపత్యము, పోటీతత్వము పెరుగుతుంది. వృత్తిరీత్యా అదనపు బాధ్యతలు, తద్వారా ఆదాయము పెరుగుదల. వృత్తిరీత్యా దూరప్రాంత ప్రయాణాలు, కుటుంబ విషయాలలో ఇతరుల జోక్యము అసహనాన్ని తెస్తుంది.

**జూలై 16-22 :** కుటుంబసభ్యులతో విభేదాలు, స్థిరాస్తుల విలువ పెరిగి వానికై ఆదాయము లభ్యము. చాలాకాలము ఎదురుచూసిన ధనము చేతికి అందటము, జీవితభాగస్వామికి వృత్తిలో హోదా, వారినుండి పూర్తి సహాయ సహకారము. విద్యార్థులు వున్నత విద్యకై చేయు ప్రయత్నాలు ఫలిస్తాయి.

**జూలై 23-30 :** స్త్రీలకు నూతన ఉద్యోగావకాశాలు. ఆర్థిక నష్టము. ఇన్సూరెన్స్, చిట్స్ ధనము రావటము, అధికారము లేని మిత్రుల సహకారము. సంతానము విషయంలో శుభవార్తలు వినటము, విద్యార్థులు చేయు ప్రయత్నాలు విద్యకై ఫలిస్తాయి. స్త్రీలతో విరోధాలు.

**ఆగస్ట్ 1-7 :** వృత్తిలో ఆదాయము పెరగటము, వ్యాపారాభివృద్ధికి అదనపు పెట్టుబడి పెట్టడము, అధికారుల ప్రోత్సాహము, కుటుంబ సభ్యులతో మనస్పర్థలు, పరస్పర దూషణ, భార్యభర్తల మధ్య తాత్కాలిక ఎడబాటు, అధికారములేని మిత్రులతో సహకారము, శుభవార్తలు వినటము, మంచివిషయాలకై ఆలోచనలు.

**ఆగస్ట్ 8-15 :** అనుకున్న పనులు ప్రోత్సాహము, సకాలములో నెరవేరి, వివిధ మార్గాలలో ఆదాయము, నిరుద్యోగుల ప్రయత్నాలు ఫలింపు, స్థిరాస్తుల కొనుగోలు ప్రయత్నాలు ఫలిస్తాయి. బ్యాంక్, కంప్యూటర్, సి.ఎ.న్యాయవాద వృత్తులవారికి నూతన అవకాశాలు, ఆదాయము పెరుగుదల, సకాలములో పనులు ప్రణాళికతో పూర్తిచేస్తారు.

**ఆగస్ట్ 16-22 :** దూరప్రాంత ఉద్యోగ ప్రయత్నాలు ఫలింపు, వ్యాపారములో మీ ద్వారా లాభము పొందిన వారు మీనుండి విడిపోవాలని ఆలోచిస్తారు. ప్రయత్నిస్తారు. కుటుంబములో ఒకరికి ఉద్యోగావకాశాలు, శుభకార్యాల ప్రయత్నాలు ఫలిస్తాయి. స్త్రీలకు నూతన ఉద్యోగావకాశాలు, ప్రయత్నాలు ఫలించి ఆనందకరమైన వాతావరణము.

**ఆగస్ట్ 23-30 :** తల్లిదండ్రుల నుండి ఆర్థిక సహకారము, కుటుంబ గౌరవము, ఆదాయము పెరుగుతుంది. వ్యాపారాభివృద్ధికి అదనపు పెట్టుబడి, కంప్యూటర్స్, ఎలక్ట్రానిక్ వస్తువుల కొనుగోలు, ప్రభుత్వానికి చెల్లించాల్సిన పన్నులు చెల్లిస్తారు. టెక్నికల్ రంగమువారికి బాగుంటుంది.

**సెప్టెంబర్ 1-7 :** విద్యార్థులు చదువులో వెనుకంజవేస్తారు. వృత్తిరీత్యా దూరప్రాంత ప్రయాణాలు చేస్తారు. నిరుద్యోగులకి దూరప్రాంత ఉద్యోగావకాశాలు వరిస్తాయి. స్థిరాస్తులపై ఆదాయము లభ్యము. వాహనాలు రిపేరు, అన్నదమ్ములతో విరోధాలు. సంబంధాలు దెబ్బతినే అవకాశముంది. ఇరుగుపొరుగువారితో పేచీలు.

**సెప్టెంబర్ 18-15 :** స్వయంకృషితో అనుకున్న కార్యక్రమాలు పూర్తి, ఋణాలు వసూలు, దీర్ఘకాలికమైన పెట్టుబడులుంటాయి. తండ్రిగారి వైద్యము కొరకై ధనము వెచ్చింపు, క్రీడాకారులకు ప్రోత్సాహము. నాయకత్వ లక్షణాలు పెరుగుతాయి. జీవితభాగస్వామి నుంచి మీకు ఆర్థిక సహాయము లభ్యము.

**సెప్టెంబర్ 16-22 :** పుణ్యక్షేత్రాల సందర్శన. ఆత్మీయులకి విలువైన కానుకలు బహూకరిస్తారు. నాయకత్వ లక్షణాలు పెరుగుతాయి. వ్యక్తిగత హోదా, గుర్తింపు, చాలాకాలంగా ఎదురుచూసిన ధనము అందుతుంది. దూరప్రాంతాల్లో వ్యాపార విస్తరణ ప్రయత్నాలు ఫలిస్తాయి.

**సెప్టెంబర్ 23-30 :** నిరుద్యోగులకి పోటీలో విజయము లభించి, ఆశించిన వృత్తి ఏర్పడుతుంది.



అదనపు ఆదాయ ప్రయత్నాలు ఫలిస్తాయి. వాక్చాతుర్యంతో కుటుంబసమస్యలు పరిష్కారము. స్త్రీలకై ధనము వ్యయము చేస్తారు. పుణ్యక్షేత్రాలు దర్శించి వాటికి విరాళాలు ఇస్తారు, అభివృద్ధికోసము.

**అక్టోబర్ 1-7 :** ఋణాలు వసూలు, వాహనాలు నడిపేవారు, ప్రమాదకరవృత్తులవారు జాగ్రత్తగా వుండాలి, స్థిరాస్తి కొనుగోలు ప్రయత్నాలు ఫలిస్తాయి. మాతృవర్గ ఆర్థికసహాయము. భార్యాభర్తల మధ్య తాత్కాలిక ఎడబాటు వస్తుంది.

**అక్టోబర్ 18-15 :** వ్యక్తిగత హూదా, పేరు ప్రతిష్టలు పెంపు. వృత్తిలో అధికారుల ఒత్తిడి, వృత్తిలో ఊహించని మార్పులు, అనవసర ప్రయాణాలతో కాలము వృధా. నూతన వ్యాపార ప్రారంభానికి ఏర్పాట్లు. భాగస్వాముల నుంచి అందవల్సిన ధనము అందుతుంది. చర్మసంబంధ అనారోగ్యాలతో ఇబ్బంది, ఔషధాలు.

**అక్టోబర్ 16-22 :** చెడ్డవ్యక్తుల పరిచయము, పేరుప్రతిష్టలకి భంగము, అనవసర ఆలోచనలతో మీ మనసు కలవరపెట్టుకుంటారు. వ్యక్తిగత హూదా పెరుగుతుంది. స్థిరాస్తులపై ఆదాయము పెరుగుతుంది. క్రీడాకారులకి ప్రోత్సాహము, పోటీలో విజయము సాధిస్తారు.

**అక్టోబర్ 23-30 :** విద్యార్థులకి చదువుపై శ్రద్ధ నశిస్తుంది. తండ్రివైపు నుంచి ఆర్థిక సహకారము, స్త్రీలకు ప్రభుత్వోద్యోగ అవకాశాలు. గృహము మారే అవకాశాలుంటాయి. ఆరోగ్యపరమైన చర్మసంబంధ వ్యాధులు, ఆకస్మిక ధనలాభము. మనసులో కోరికలు నెరవేరటం, సంతానశుభవార్తలు వింటారు.

**నవం 1-7 :** వ్యాపారవిస్తరణకి కావాల్సిన ప్రయత్నాలు చేస్తారు. చాలాకాలంగా అనుకున్న విషయాలు అమలు. మీలో ప్రతిభకు గుర్తింపు. ఆదాయము గణనీయంగా పెరుగుతుంది. స్థిరాస్తి కొనుగోలు ప్రయత్నాలు ఫలిస్తాయి. జీవితభాగస్వామి ఆదాయము పెరుగుతుంది. పిల్లలు అభివృద్ధి పథములో వుంటారు.

**నవంబర్ 8-15 :** విద్యార్థులు విద్యలో ముందంజ. వృత్తిలో ఆదాయము పెరుగుదల. కొన్నిముఖ్యమైన పనులు వాయిదా పడతాయి. కుటుంబ ఆదాయము పెంపు. శుభకార్యాలలో, విందు వినోదాలలో పాల్గొంటారు. ఉల్లాసంగా ఉంటుంది.

**నవంబర్ 16-22 :** వృత్తిలో ఆదాయము బాగుంటుంది. స్త్రీలకి ఉద్యోగావకాశములు. ప్రయాణాల్లో ముఖ్యమైన వ్యక్తుల పరిచయము. గృహములు మారే వారి ప్రయత్నాలు ఫలిస్తాయి. స్థిరాస్తులపై ఆదాయము. వ్యవసాయదారులకి ప్రోత్సాహము. జీవితభాగస్వామికి నూతన ఉద్యోగ అవకాశాలు, వ్యక్తిగత ఖర్చు పెరుగుతుంది.

**నవంబర్ 23-30 :** వృత్తిరీత్యా ప్రయాణములు. స్త్రీల వలన ధననష్టము. ఇరుగుపొరుగుతో చికాకులు. ఇబ్బందులు. విద్యార్థులకి చదువులో ఆటంకాలు. అజీర్ణ, చర్మసంబంధ వ్యాధుల వలన చికాకులు. తల్లితరుపు బంధువుల సహకారము. వ్యవసాయదారులకి ప్రోత్సాహకరముగా వుంటుంది.

**డిసెంబర్ 1-7 :** విద్యార్థులకు పోటీపరీక్షలలో విజయము. వృత్తిలో మార్పుకై చేయు ప్రయత్నాలు ఫలిస్తాయి. స్పెక్యులేషన్‌లో మీ నిర్ణయాలు అంచనా మారతాయి. స్త్రీలకి నూతన ఉద్యోగావకాశాలు, నూతన ఒప్పందాలు చేసుకుంటారు. క్రీడాకారులకి ప్రోత్సాహకరముగా వుంటుంది. ప్రయత్నాలు ఆశాజనకంగావుంటాయి.

**డిసెంబర్ 8-15 :** స్థిరాస్తుల కొనుగోలు, వాహనాలు కొనాలన్న యోచనలు ఫలిస్తాయి. వ్యవసాయదారులకి కలసివస్తుంది. వృత్తివ్యాపారాలలో మార్పులకి ప్రయత్నాలు చేస్తారు. సంతానవిషయంలో ఆందోళన కలిగించే అంశాలు వింటారు. వ్యసనాలపై ఆసక్తి పెరుగుతుంది. మీ ఆలోచనల విషయంలో జాగ్రత్తగా వుండండి.

**డిసెంబర్ 16-22 :** కుటుంబ సమస్యల పరిష్కారము. స్వంత గ్రామంలోని శుభకార్యాలలో పాల్గొంటారు. మాతృవర్గీయుల నుండి ఆదాయము లభ్యము. మిత్రులతో విరోధాలు, జీవితభాగస్వామికి అనారోగ్యము, విద్యార్థులకి విద్యలో అభివృద్ధి, వృత్తిలో హూదా, గౌరవము, అధికారుల సహకారము



Dr. Edupuganti Padmaja Ra

విలువైన వస్తువుల సమకూర్పు గృహములో.

**డిసెంబర్ 23-30 :** స్థిరాస్తులు, వాహనాలు, విలువైన గృహపరికరాలు కొనే ప్రయత్నాలు ఫలింపు. గృహములోని స్త్రీల మధ్య విభేదాలు, వృత్తిలో సౌకర్యాలు పెరుగుతాయి. స్పెక్యులేషన్, జూదం, రేసుల వలన నష్టాలు. విద్యార్థులకి దూరప్రాంత వున్నవిద్యావకాశాలు.

**జనవరి, 2015, 1-7 :** నూతన ఉత్సాహంతో కొత్తకార్యక్రమాలు ప్రారంభిస్తారు. ముఖ్యమైన పనులు ఒకటి, రెండుసార్లు ప్రయత్నించాలి. ప్రేమికులు వివాహ విషయములో ఒక అంగీకారానికి వస్తారు. తండ్రి తరపు బంధువులతో విరోధాలు, వృత్తిలో అధికారులకి సహకరిస్తారు.

**జనవరి 18-15 :** వ్యక్తిగత తెలివితేటలకి సంబంధించిన ప్రోత్సాహము లభిస్తుంది. దూరప్రాంతములో స్త్రీలకి ఉద్యోగావకాశములు కోర్టు సమస్యలు పరిష్కారము, జీవితభాగస్వామికి దూరప్రాంతములో ఉద్యోగావకాశములు లభ్యము.

**జనవరి 16-22 :** స్నేహితులని కలుస్తారు. బంధువులతో సమస్యలు పరిష్కారము. విద్యార్థులకి ఉన్నత విద్యావకాశాలు జీవితభాగస్వామికి అనారోగ్యము. అజీర్ణసంబంధ వ్యాధులు చికాకు, ముఖ్యమైన పనులు వాయిదా పడతాయి.

**జనవరి 23-30 :** నిరుద్యోగుల ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. ధననష్టము, ముఖ్యమైన స్నేహితులు బంధువులతో విరోధాలు. కోర్టుసమస్యలు ఇబ్బంది పెడతాయి. భార్యభర్తల మధ్య తాత్కాలిక ఎడబాటు. వృత్తివ్యాపాలలో చికాకులు, అడ్డంకులు.

**ఫిబ్రవరి 1-7 :** శుభకార్య ప్రయత్నాలు వాయిదాపడతాయి. వృత్తిలో ఆకస్మిక మార్పులు మనస్తాపం కలిగిస్తాయి. ఋణదాతల నుండి ఒత్తిడి, ప్రేమికుల మధ్య అవగాహనా లోపముంటుంది. ఆర్థిక నష్టము. విద్యార్థుల ఉన్నత విద్యకై ఆటంకాలు. కుటుంబ సభ్యులతో విరోధము, తండ్రిగారికి అనారోగ్యము.

**ఫిబ్రవరి 18-15 :** చెడ్డవ్యక్తుల పరిచయము వలన పేరుప్రతిష్టలకి భంగము కలుగుతుంది. ఋణదాతలనుండి ఒత్తిడి. తండ్రిగారి ఆరోగ్యము బాగుండదు. వృత్తిఉద్యోగాలలో చికాకులు. మనసుని కలవరపెట్టే ఆలోచనలు. వైద్యసంబంధ ఖర్చులు, ధన ఇబ్బందులు వుంటాయి.

**ఫిబ్రవరి 16-22 :** వ్యవసాయదారులకి ప్రోత్సాహకము వుంటుంది. వివాహ ప్రయత్నాలు వాయిదా పడతాయి. విద్యార్థులకి దూరప్రాంత ఉద్యోగావకాశాలు. వృత్తిలో మార్పుకై ప్రయత్నాలు, ప్రభుత్వోద్యోగులలో వ్యతిరేకత, చికాకులు అధికంగా వుంటాయి.

**ఫిబ్రవరి 23-30 :** చెడ్డవ్యక్తుల సహవాసము వలన పేరు ప్రతిష్టలకి భంగము. స్త్రీల వలన ధననష్టము. వైద్యులు, న్యాయవాదులకి ప్రోత్సాహము. స్పెక్యులేషన్ కలసి వస్తుంది. కొన్ని ముఖ్యమైన పనులు వాయిదా పడుతూవస్తాయి. వాహనాలు రిపేరు చెయ్యాల్సివస్తుంది.

**మార్చి 1-7 :** భార్యాభర్తల మధ్య అవగాహనా లోపము. తాత్కాలిక ఎడబాటు. వృత్తిలో ఆదాయము పెరుగుదల, స్థిరాస్తులు, వాహనాలు కొనుగోలు ప్రయత్నాలు ఫలిస్తాయి. తండ్రి తరపు బంధువులతో విరోధాలు, కోర్టుసమస్యలు పరిష్కారము అవుతాయి. వాహన, ధన లాభాలు.

**మార్చి 18-15 :** తల్లిగారి ఆరోగ్యంపై శ్రద్ధ, ప్రేమికుల మధ్య ఎడబాటు, అవగాహనా లోపము. క్రీడాకారులకి చక్కని అవకాశాలు. స్త్రీలకి అనారోగ్యము, అనవసర ఆలోచనలతో మనసుకి ఇబ్బంది. చర్మ, అజీర్ణ సంబందమైన అనారోగ్యముల వలన వైద్య, ఔషధ స్వీకరణలుంటాయి.

**మార్చి 16-22 :** ఆకస్మిక ధనలాభము, ఆర్థిక సమస్యలు పరిష్కారము. తల్లితరపు బంధువుల నుండి ఆదాయము అందుతుంది. వ్యాపారభాగస్తుల నుండి విడిపోయే అవకాశము. భార్యాభర్తలమధ్య అవగాహనా రాహిత్యము. స్థిరాస్థులపై పెట్టుబడులు వ్యవసాయదారులకి ప్రోత్సాహము.

**పరిహారం :** *ప్రతినెల మాస శివరాత్రి రోజు శివునికి అభిషేకం, ఒక శనివారం 800 గ్రా|| నల్ల నువ్వుల నూనెచే శనిగ్రహమునకు అభిషేకం జరిపించుట, వృద్ధులకు రోగగ్రస్తులకు సేవచేయుట, వారికి కావలసిన సదుపాయములు సమకూర్చుట, హనుమాన్ చాలిసా పారాయణం, అన్నదానము చేయు సంస్థలకు, దేవాలయములకు విరాళం ఇచ్చుట.*



***గమనిక :*** గోచార రీత్యా రాశి ఫలములు అశుభముగా వుండి, దోషములు వున్నప్పటికి, మీ జననకాల దశాఫలములు, శుభముగా వుంటే రాశి ప్రస్తుత అశుభ ఫలాలు స్వల్పంగా జరుగును, చిన్న చిన్న పరిహారాలు పాటించి శుభఫలితాలను పొందగలరు.

✤ ✤ ✤



## తులారాశి : చిత్త 3,4 పాదములు స్వాతి 1,2,3,4 పాదములు విశాఖ 1,2,3 పాదములు

**ఆదాయం 08 - వ్యయం 11    రాజపూజ్యం 01 - అవమానం 07**

స్వస్తిశ్రీ చాంద్రమాన శ్రీ జయనామ ఉగాది నుండి 18-06-2014 దాకా తృతీయ, షష్ఠాధిపతి గురుడు నవమస్థానమున మిథునరాశియందు, తర్వాత రాజ్యస్థానమున కర్కాటకరాశి యందు ఇక చతుర్థ, పంచమాధిపతి శని స్వరాశి: తులలో నవంబర్ 2 దాకా, తర్వాత ద్వితీయమున వృశ్చికములలో సంవత్సరము అంతా సంచారము, జూలై 12 దాకా రాహు,కేతువులు జన్మ, సప్తమస్థానములైన తుల,మేషములలో, ఆతర్వాత వ్యయ, షష్ఠస్థానములైన కన్య, మీన రాశులలో సంవత్సరము అంతా సంచారము. జూన్ 18 దాకా ఉన్నత విద్య అవకాశాలు పెరుగుతాయి. సంఘంలో పేరు ప్రతిష్టలు పెరుగుతాయి. పరిచయాలు పెరుగుతాయి, దూరప్రాంత విద్యలు కలసిరావడం, మంచి అలవాట్లు, గురువు లభ్యం కావటం, మిత్రులకి సహకారం, అన్నదమ్ములు, మిత్రులతో మంచిగా ఉంటు సాంప్రదాయ బద్ధమైన జీవితం గడుపుతారు. ప్రతిభకు గుర్తింపు వస్తుంది. పెద్దల ఆరోగ్యం ఆందోళనగా ఉంటుంది. తండ్రి సంబంధించిన శత్రు, రోగ, ఋణాలు పెరిగే అవకాశము ఉన్నవి. ఉన్నత విద్యకోసము తండ్రి ఆరోగ్యం కోసం, పిల్లల గురించి తెలిసిన వారినుండి ఋణం పొందదానికి ప్రయత్నాలు చేస్తారు. తండ్రి సంబంధిత పుణ్య కార్యక్రమాలు, పుణ్యక్షేత్రాలు, మొదలగు వానికి ధనం ఖర్చు అవుతుంది. ప్రయాణాలలో మిత్రులు పరిచయం అవటం, చిన్ననాటి మిత్రుల సహకారం ఉంటుంది. అభివృద్ధి కోసం చక్కని సలహాలు లభిస్తాయి. న్యాయ, వైద్య వృత్తుల వారి ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. వ్యక్తిగత విజయం పోటీలో ఆశించిన ఫలితాలు, ధైర్యం, కమ్యూనికేషన్స్ స్కిల్స్, వృత్తిలో ముందంజ, కళారంగాలలో ప్రతిభకు గుర్తింపు, మంచి పేరు లభిస్తుంది. టెలివిజన్, పాటలు, సంగీతం రంగాలవార్కి మంచి అవకాశాలు ప్రోత్సాహం లభిస్తుంది. వ్యక్తిగత హోదా, గౌరవం పెరుగుతాయి. చక్కెర వ్యాధిగ్రస్తులు అధిక ఆహార స్వీకరణ వలన ఇబ్బందులు పడే సూచనలున్నాయి. లివర్ సంబంధ వ్యాధులతో జాగ్రత్తగా ఉండాలి.

మంచి మిత్రులతో శత్రుత్వం, పోటీ పెరగటం, మిత్రులు మనకన్న ముందంజలో ఉండే అవకాశాలు, వారివల్ల చక్కని సహకారం లభిస్తుంది, ఇరుగుపొరుగులకి సహాయం, క్రీడాకారులకి గుర్తింపు, కళలకి ప్రతిభకు గుర్తింపు ప్రోత్సాహం లభిస్తుంది. ఇతరులకై ప్రోత్సాహం చేస్తారు, పుణ్య కార్యక్రమాలు సైతం ఇతరులతో చేయిస్తారు. సంఘంలో పేరు ప్రతిష్టలు ఉన్న వ్యక్తులతో పరిచయాలు పెరుగుతాయి. పిల్లల ఉన్నత విద్య ఉద్యోగ అవకాశాలు, వృత్తిలో వారు స్థిరపడటం, ఉన్నత విద్యకోసం వేరె ప్రాంతాలకు వెళ్ళటం జరుగుతుంది సంతానం అభివృద్ధిలో ఉంటారు. మంచి ఆలోచనలు, బంధువులు పెరుగుతారు. స్నేహితుల మధ్య అనురాగాలు, మనసులో కోరికలు నెరవేరటం, సంతోషకరమైన వార్తలు వినటం, ఉత్సాహంగా ఉల్లాసంగా ఉండటం జరుగుతుంది. ఆధ్యాత్మిక విద్యలపై ఆసక్తి, పరిశోధనలు, పిల్లలకి స్కాలర్‌షిప్‌లు లభిస్తాయి. వృత్తిలో మార్పులు, శ్రమ, పోటీదారులు పెరగటం, నూతన ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. అదనపు బాధ్యతలు స్వీకరిస్తారు. వృత్తి అభివృద్ధి కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. వైద్య న్యాయవాద, ఉపాధ్యాయ, జ్యోతిష్కులకి అభివృద్ధి ఉంటుంది. కుటుంబ ఆదాయం



Dr Edupuganti Padmaja Rani

పెరుగుతుంది. కటుంబంలో వ్యక్తులకి ఉపాధి అవకాశాలు, శుభకార్యాలు, గృహంలో వాతావరణం బాగుంటుంది, ఉల్లాసంగా బంధుమిత్రుల రాకపోకలు పెరుగుతాయి. సంఘంలో మాట విలువ, హోదా, వ్యక్తిగత గౌరవం పెరుగుతుంది, వృత్తి పరమైన వాహనం, ఋణం చేసి గృహ నిర్మాణం, తల్లి ఆరోగ్యం కొంచెం ఇబ్బందికరంగా ఉండటం జరుగుతుంది.

గృహ సంబంధ వస్తువులు అప్పుచేసి కొనటం (లోను తీసుకుంటారు) స్థిరాస్తులపై కలహాలు, మేనమామలతో, తల్లితండ్రులు, బంధువులతో స్థిరాస్తి వలన గొడవలు, గృహనిర్మాణంలో ఆటంకాలు అనారోగ్యం, వ్యక్తిగత ప్రాధమిక విద్యలో కారణాలవల్ల ఇబ్బందులు ఎదుర్కొంటారు. మాతృ వర్గీయులతో మిత్రులతో, ఇరుగుపొరుగుతో విభేదాలుండే అవకాశాలున్నాయి. వృత్తిలో పోటీ బంధుమిత్రులతో పోటీ, ఇతరుల జోక్యం వలన శత్రువుల వలన వృత్తి పరమైన ఇబ్బందులు అధికమవుతాయి. శత్రువుల ప్రయత్నాలు ఫలిస్తాయి క్రిందవారి వలన ఇబ్బందులు, సహోద్యోగుల సహకారం తగ్గటం, మీ అభివృద్ధి చూసి ఇతరులు ఈర్ష్య పడటం జరుగుతుంది. పోటీ పరీక్షలలో శ్రమాంతర విజయం ప్రతి విషయంలోను ఉంటుంది. ఎవరు మిత్రులో, శత్రువులో నమ్మలేని పరిస్థితి, అన్నదమ్ములకి, మిత్రులకిగాని పోటి పరీక్షల ద్వార వృత్తి ఏర్పడవచ్చు, అనారోగ్య సూచన మిమ్మల్ని కలవర పెడుతుంది. నవంబర్ దాకా చతుర్ధ పంచమాదిపతియైన శని రాశిలో ఉచ్చలో వుండటం వలన వ్యక్తిగతంగా అన్నింటిపై శ్రద్ధ ఆసక్తి తగ్గుతాయి. నిరాశ, నిస్పృహ, బద్ధకం పెరగటం, వృత్తిలో అపనిందలు, చిక్కులు ఎదుర్కోవటం, శరీరక ఆకర్షణ తగ్గుతుంది. చెడ్డ వ్యక్తుల సహవాసం వలన (శని,రాహువు కలసి జూలై 12 దాకా వుంటారు). చాల రకలైన ఇబ్బందులు ఎదుర్కొంటారు. దగ్గర వ్యక్తులు, ఆత్మీయులని దూరం చేసుకోవటం, స్వంత వ్యక్తులతో అవగాహన లోపం, సదుపాయాలు లేక పోవటం, పేరు ప్రతిష్టలకి భంగం కలగటం, వ్యాది నిరోధక శక్తి తగ్గటం, తక్కువ స్థాయి వ్యక్తుల సహకారం తీసుకోవటం, వారి వద్ద పని చేయటం, మనసుకి కష్టం కలిగే పనులు, మాటలు, అవమానాలు, బంధువులతో విమర్శలు ఎదుర్కొవడం, ఉ పాధి కోసం దూరప్రాంత ప్రయాణాలు, ప్రయాణాల్లో నష్టాలు, అసౌకర్యాలు, ఔషధ సేవ, దీర్ఘకాలిక వ్యాధులు బయట పడటం, నరాలు, చర్మం, సంబంధించిన బాధలు, జీవితంపైన ఆశలు సన్నగిల్లడం, వ్యక్తులపై నమ్మకం కోల్పోవటం, శక్తి నశించి పోతున్న భావన డిప్రెషన్, ప్రతి పనిని వాయిదా వేయటం ఉంటుంది. బంధు మిత్రులు దూరం అవడం, అన్నదమ్ములు ఇరుగు పొరుగుతో కమ్యూనికేషన్ గ్యాప్ ఉంటుంది. ప్రయాణాల్లో, సేవకులతో, పెంపుడు జంతువులతో ఇబ్బందికరంగా ఉంటుంది. విలువైన వస్తువులు పోవటం. వ్యసనాలు, మిత్రులు శత్రువులుగా మారటం, స్థిరాస్థులు అమ్మటం వ్యసనాలపై ఆశక్తి, తల్లి, గృహం, వాహనం, స్థిరాస్థులకి సంబంధించిన సమస్యలు, ఖర్చులుంటాయి. కులాంతర వివాహాలపై ఆసక్తి, స్థాయితక్కువగల వ్యక్తులతో ఇబ్బందులు, ప్రేమికుల మధ్య అవగాహన లోపం, చెడువ్యసనాలు, సాంప్రదాయ విరుద్ధం, పెద్దల మాటలని గౌరవించకపోవడం, మంచి వ్యక్తుల సలహాలను వ్యతిరేక భావాలతో దూరం చేసుకోవడం. వితండ వాదన, లెక్కలేని తనం, జీవన శైలిలో మార్పులు, విచిత్ర వస్త్రధారణ, అలంకరణపై మక్కువ, (రాహువు లగ్నంలో ఉంటు శని కలసి జూలై 12 దాకా సంచారం వలన) ఇష్టమైన వ్యక్తులకి దూరం, స్పెక్యులేషన్ నష్టం, సాఫ్ట్‌వేర్ వారికి దూర ప్రాంతాలలో ఉద్యోగం, ఆలోచనలు నిర్ణయాల ఇబ్బందికరంగా ఉండటం. కొత్త కోర్సులు నేర్చుకోవటం, తండ్రితో పెద్దలతో వ్యతిరేకత, వివాదాలు, వారి మనసుకి కష్టం కలిగించేటట్లు ప్రవర్తించటం, గొడవలు, కొత్త ఖర్చులు, అలవాట్లు స్థిరాస్థులపై ఖర్చులు (అనుకోని సంఘటనలతో ఇబ్బందులతో ఇరుక్కోవటం) పేరు (ప్రతిష్టలకి భంగం) సోదరులతో విబేధాలుంటాయి, విద్య, గృహ నిర్మాణ అసౌకర్యాలు, మనసుకి కష్టం కల్గిస్తాయి, ధైర్యం కోల్పోవడం, పోటిలో వెనుకంజ వెయ్యటం, ఆలోచనలు నిర్ణయాలు సరిగ్గా తీసుకోలేక పోవటం, రాజకీయ నాయకులకి కూడ శ్రమ అధికంగా ఉంటుంది.

భార్యభర్తలు, భాగస్వాముల మధ్య కలహాలు, చెరొక చోట భార్యభర్తలు వృత్తి పరంగా ఎడబాటు, సేవలు చేయటానికి భాగస్వామి సైతం విముఖత, శత్రువులు మనపై పట్టు సాధించి ముందంజ, సంఘంలో గౌరవం నశిస్తుంది, కళాకారులకి, కంప్యూటరు రంగం వారికి, విదేశి అవకాశాలు, ఇతర ప్రాంతాలలో గుర్తింపు లభ్యం. సిని పరిశ్రమ వారికి అభివృద్ధి, ప్రేమికుల మధ్య అపార్ధాలు, అవగాహన లోపాలు, ఎడబాటు, రావల్సిన వార్తలు సకాలంలో రాకపోవడం, ఒప్పందాలలో అననుకూలత, రద్దు



కావటం ఉంటుంది. శ్రమ పెరుగుదల, ఆదాయం తగ్గటం, ప్రమోషన్స్ రాకపోవడం, లాంగ్‌లీవ్ పెట్టడం, వృత్తిలో భంగాలు, పై అధికారుల ఒత్తిడి, సకాలంలో పనిపూర్తి చేయలేక నిర్వహణ లోపం, జన్మ శని వలన ఎంత ఉచ్చలో ఉన్న ఈరకమైన ఇబ్బందులు కొన్ని తప్పవు, తాత్కాలిక ఉద్యోగస్తులకి ఉద్యోగంలో అటంకాలు ఎదుర్కొంటారు.

భారీ పరిశ్రమలు పెట్టే యోచనలుంటాయి పెద్ద ప్రాజెక్ట్, నిర్మాణం వారికి సహకారం, ప్రోత్సాహం ఉంటుంది. నమ్మిన వారు మోసగిస్తారు. శక్తికి మించిన కార్యక్రమాలతో ఇబ్బందులకు గురి అవుతారు, రాహువు వ్యయంలో ఉండుట వలన తగిన పరిహారాలు పాటించటం మేలు, కేతువు సప్తమ స్థాన సంచార సమయంలో (భార్యభర్తల మధ్య ఎడబాటు దాంపత్య జీవనానికి ఇబ్బందులు భక్తి బావం పెరుగుదల బంధుమిత్రులకి దూరం స్థిరాస్థులు అమ్మే ప్రయత్నం క్రీడాకారులు వెనుకంజ, సాహస నిర్ణయాలు తీసుకోలేక పోవడం, రాజీ ధోరణి అధైర్యం) నరాలకి సంబంధించిన ఇబ్బందులుంటాయి. ఆశ్రమాల పర్యటన, వితంతువులకి సహకారం, పెద్ద వారి ఆశీస్సులు లభ్యము.

కేతువు షష్టమమున మీనరాశిలో ఉండుట వలన దీర్ఘకాలిక అనారోగ్యాలు భయటకి రావటం, లీగల్ సమస్యలు రాజీపడటం, పోలీస్, న్యాయవాద వృత్తుల వారికి పేరు పెరగటం వృత్తి మార్పుకై ప్రయత్నం చేయటం సాధువులతో, సన్యాసులతో అజీర్ణ సంబంధ వ్యాధులు ఇతరుల జోక్యం వలన సమస్యలు, మొహమాటానికి వెళ్లి చేసే పనుల వల్ల ఇబ్బందులు, ఆదాయం తగ్గడం శుభకార్యాలు వాయిదా, కుటుంబ వ్యాపారాలు దెబ్బతినటం, వృత్తిలో అవరోధాలు చికాకులు కుటుంబంలో వారికి భక్తి బావం పెరగటం ఉంటుంది.

ద్వితీయ, సప్తమాధిపతియైన కుజుడు జూలై 12 దాకా కన్యరాశిలో వ్యయమున వుండుట వలన ఆర్ధిక పరమైన నష్టాలు, కుటుంబానికి దూరంగా ఉండడం, శతృవుల వలన నష్టాలు, ఆయుధాల వలన శారీరక బాధలు, గాయాలు, భార్యభర్తల మధ్య విభేదాలు, జీవిత భాగస్వామి వలన నష్టాలు, భాగస్తులు మోసగించడం, మానసిక అశాంతి, దాంపత్య సౌఖ్యం లోపించడం. కుజుడు జన్మమున సెప్టెంబర్ 6 దాకా తులలో వుండుట వలన నూతన ఉత్సాహంతో పనులు ప్రారంభించడం, కోపం, అసహనం కలగడం, ఇతరులపై ఆదిపత్యం వహించడం, శారీరక బాధలు, ఆయుధాల వలన పదునైన వస్తువుల వలన గాయములు, స్వయంకృషితో ధనసంపాదన.

కుజుడు ద్వితీయమున అక్టోబర్ 18 దాక వృశ్చికములో ఉండుట వలన బంధువులతో విరోధం, పౌరుష పదజాలంతో దూషించుట, కుటుంబసభ్యులు దూరమగుట, భార్య భర్తల మధ్య అవగాహన లోపం, కుటుంబ సభ్యులమధ్య పరస్పర సహకారం లోపించడం, అధిక ధనవ్యయం, కంటికి,పంటికి సంబంధించిన అనారోగ్యాలు, ఆర్ధిక ఇబ్బందులు.

తృతీయములో నవంబర్ 27 దాకా కుజుడు వృశ్చికమున ఉండుట వలన, నూతన ఆదాయం కొరకు ప్రయత్నం చేయుట, పోటీలో విజయం, ఇరుగు పొరుగు వారితో విరోధాలు, ప్రయాణాలలో ప్రమాదాలు, వాహనముల వలన ఇబ్బందులు, సోదరులతో విభేదాలు.

చతుర్ధములో జనవరి 4 దాకా మకరములో ఉచ్చ లో ఉండుట వలన స్థిరాస్తులపై పెట్టుబడి, తల్లి తరపు బంధువులతో విరోధం, జీవిత భాగస్వామికి వృత్తిలో అభివృద్ధి, విద్యార్ధులకు విద్యలో ఆటంకాలు, తల్లిగార్కి అనారోగ్య సమస్యలు.

పంచమములో ఫిబ్రవరి 12 దాకా కుంభ సంచారముచే స్పెక్యులేషన్‌లో నష్టాలు, ఆత్మీయులు దూరం అవటం, ప్రేమికుల మధ్య ఎడబాటు, వివాదస్పద నిర్ణయాలు, నూతన అలవాట్లు, జీవిత భాగస్వామికి ఆకస్మిక ఆదాయం, వృత్తిలో అభివృద్ధి, పిల్లల అభివృద్ధికి ఆటంకాలు.

షష్టమున ఫిబ్రవరి 12 నుండి మీనరాశిలో కుజుడు సంచారము వలన కోర్టు సమస్యల నుండి విముక్తి, ఋణప్రయత్నాలు ఫలించడం, జీవిత భాగస్వామికి అనారోగ్యం, భార్యా భర్తల మధ్య ఎడబాటు, పోటీ పరీక్షలలో విజయం.



Dr. Edupuganti Padma ja Rani

# తులా రాశి - నెలవారీ ఫలితములు

**ఏప్రిల్ 1-7 :** కంప్యూటర్, బ్యాంకింగ్ మీడియా వారికి ప్రోత్సాహకరంగా వుంటుంది. విద్యార్థులకి ఉన్నత విద్యావకాశం, జీవిత భాగస్వామికి అనారోగ్యము, కోర్టు సమస్యల నుండి పరిష్కారము, తండ్రి తరపు బంధువులతో విరోధము, పుణ్యక్షేత్ర సందర్శనలు.

**ఏప్రిల్ 8-15 :** జీవిత భాగస్వామి వలన ధననష్టము, వ్యాపార భాగస్వాములతో విభేదాలు, ఋణం చెల్లించే ప్రయత్నాలు చేస్తారు. ఇష్టమైన వ్యక్తులని కలుసుకుంటారు. కళాకారులకి గుర్తింపు , రాణింపు వుంటాయి. నిరుద్యోగులకి ఉద్యోగావకాశాలు లభ్యము.

**ఏప్రిల్ 16-22 :** వృత్తిరీత్యా దూరప్రాంత ప్రయాణాలు, తల్లిగారికి అనారోగ్యము, బంధువులతో విరోధాలు, భార్య భర్తల మధ్య ఎడబాటు, పుణ్యక్షేత్ర సందర్శనలు, కుటుంబ ఖర్చులు, ఎక్కువగా పెరగటము, వృత్తిలో అభివృద్ధికి చేయు ప్రయత్నాలు ఫలిస్తాయి.

**ఏప్రిల్ 23-30 :** నూతన వ్యక్తుల పరిచయాలు, మనసులోని కోరికలు నెరవేరటం, వృత్తిలో మారే ప్రయత్నాలు చెయ్యటము, జీవిత భాగస్వామికై ధనము ఖర్చు, వ్యాపార భాగస్వాములతో విడిపోవటం, నూతన వ్యాపార ఒప్పందాలు చేసుకోవటము, సహోద్యోగులతో సమస్యలు, కంప్యూటర్ రంగము వారికి నూతన అవకాశాలు.

**మే 1-7 :** క్రీడాకారులకి పోటీలో విజయము, నిరుద్యోగులకు ఉద్యోగవకాశాలు, ముఖ్యమైన కార్యక్రమాలు వాయిదా, ఆదాయము కన్న వ్యయము అధికముగా వుండటము, ఆరోగ్య భంగాలు, అధికారులతో పేచీలు, మనస్పర్ధలు, అనారోగ్యంతో వైద్యులని కలవటము.

**మే 8-15 :** స్త్రీలకు ఉద్యోగవకాశాలు, క్రొత్త కోర్సులు నేర్చుకునే ప్రయత్నాలు, స్త్రీలతో విరోధాలు, వృత్తిలో ఆదాయము పెరుగుతుంది. ఆకస్మిక ధనలాభము కలుగుతుంది. వాహనాలు మొదలగునవి రిపేరు చేస్తారు. జీవిత భాగస్వామితో ధననష్టము, ఎడబాటు, చికాకులు.

**మే 16-22 :** ఎదురుచూసిన ధనము చేతికి అందుతుంది, ఋణము తీర్చే ప్రయత్నాలు చేస్తారు. శాశ్వత పెట్టుబడి పెడతారు, అధికారములో వున్న వ్యక్తులతో విరోధాలు, వృత్తిలో అభివృద్ధి, చెడ్డవ్యక్తులని దూరంగా ఉంచే ప్రయత్నాలు చేస్తారు.

**మే 23-30 :** కుటుంబ ఖర్చులు పెరుగుతాయి, స్త్రీల వలన ఆర్థిక నష్టము, విద్యార్థుల చదువులో ముందంజ, మీలో వున్న ప్రతిభకు సరైన గుర్తింపు, టి.వి కళారంగం, కంప్యూటర్ వారికి అభివృద్ధి ప్రోత్సాహము మరియు నూతన అవకాశాలు లభ్యము.

**జూన్ 1-7 :** విద్యార్థులకి దూరప్రాంత ఉద్యోగవకాశములు, అనవసర వ్యక్తులకి డబ్బు ఖర్చు, దూరప్రాంత ఉద్యోగవకాశాలు, పిల్లల అభివృద్ధి విషయములో అసంతృప్తిగా వుంటారు. స్త్రీలకి అనారోగ్యము, దూరప్రాంత పుణ్యక్షేత్ర సందర్శనలు, ఆశీస్సులు! కుటుంబంలో స్త్రీలకి వైద్య అవసరము.

**జూన్ 8-15 :** ఆదాయము కన్న ఖర్చు, చెడ్డవ్యక్తుల పరిచయము వలన పేరు ప్రతిష్టలకి భంగము, అనారోగ్య సమస్యలు, జీవిత భాగస్వామితో విభేదాల వలన దాంపత్యములో చికాకులు, సౌకర్యాలు లోపించటము, వృత్తిరీత్యా దూరప్రయాణ సూచనలు.

**జూన్ 16-22 :** పోటీ పరీక్షలలో విజయాలు, నూతన ఉన్నత ఉద్యోగాల మార్పులు, బదిలీ సూచనలు, నిరుద్యోగులకి ఉద్యోగ సూచనలు, స్త్రీలకి మంచి పదవులు, శుభకార్యాలు వాయిదా పడటం, అనవసర ఖర్చు, వృధావ్యయము.

**జూన్ 23-30 :** ప్రతిభకు తగిన గుర్తింపు, వృత్తిలో వైద్యుల సహకారము, స్థిరాస్తులపై పెట్టుబడి, జీవిత భాగస్వామి అనారోగ్యము, ముఖ్యపనులు వాయిదా!

**జూలై 1-7 :** ఎంతకష్టపడినా ఆశించని అభివృద్ధి లేకపోవటం, వృత్తి వ్యాపారాలపై శ్రద్ధ తగ్గటం, పుణ్యక్షేత్రాలు, తీర్థయాత్రలు సందర్శన, పిల్లల అభివృద్ధిలో ఆటంకాలు, అనారోగ్యము అజీర్ణ సంబంధ



వ్యాధుల వలన చికాకులు.

**జూలై 8-15 :** వృత్తిలో మార్పుకై చేయు ప్రయత్నాలు ఫలిస్తాయి, నిరుద్యోగులకి దూరప్రాంత అవకాశాలు, భారీ వాహనాలు కొనే వారికి సదావకాశము ఇది. వ్యాపార పార్ట్‌నర్స్ నుండి విడిపోతారు. విద్యార్థులకి విద్యలో అభివృద్ధి.

**జూలై 16-22 :** పిల్లలకి దూరప్రాంతములో ఉద్యోగావకాశములు, ఇష్టమైన వ్యక్తులని కలుసుకోవటము, నూతన ఉత్సాహములో అనుకున్న కార్యక్రమాలని పూర్తి చేయటము, విందు వినోదాల పేరిట వృధాఖర్చు, నమ్మిన వారి చేతిలో మోసము.

**జూలై 23-30 :** జీవిత భాగస్వామికి సమస్యలు పరిష్కారము, కళాకారులు, కంప్యూటర్, టెక్నికల్, బ్యాంకింగ్ వారికి ఉన్నత ఉద్యోగవకాశాలు, నిరుద్యోగులకి సైతము ఉద్యోగవకాశాలు, ప్రభుత్వోద్యోగులకి బదిలీలు, వృత్తిలో అధికశ్రమ, ఒత్తిడి, ముఖ్యమైన కార్యక్రమాలు వాయిదా పడుతుంటాయి.

**ఆగస్టు 1-7 :** లిటికేషన్ సమస్యలు, వ్యక్తిగత హోదా ప్రతిష్ట పెరుగుతుంది. ఉద్యోగంలో అభివృద్ధి, సహోద్యోగుల సహకారము పెరుగుతుంది. మనసులో పోటీ పెరిగి ఇతరులపై ఆధిపత్యానికి ప్రయత్నం, అసహనానికి గురి, అనవసర వ్యయాలు, ఇతరులకై ఖర్చు.

**ఆగస్టు 8-15 :** తండ్రి తరపు బంధువుల సహకారము, దాచిన సొమ్ము ఖర్చు, వ్యాపారభివృద్ధికి కావల్సిన ధనము సేకరణ వుంటుంది. స్త్రీలకు నూతన ఉద్యోగ అవకాశాలు, అనారోగ్య సమస్యలు, స్నేహితులతో మోసపోవటము, ఇబ్బందులు వుంటాయి.

**ఆగస్టు 16-22 :** వృత్తిలో మార్పుకొరకు చేయు ప్రయత్నాలు ఫలిస్తాయి. న్యాయవాదము, బ్యాంకింగ్ వారికి అవకాశము, అధికారుల నుండి ప్రోత్సాహము లభిస్తుంది. వృత్తిరీత్య ప్రయాణాలు చేస్తారు, సౌకర్యాలు తగ్గుతాయి.

**ఆగస్టు 23-30 :** వృత్తిరీత్యా అదనపు బాధ్యతలు పెరుగుతాయి. కుటుంబంలో స్త్రీల మధ్య అపార్థాలు, కలహాలు, స్త్రీలకి సంబంధించి ఖర్చు పెట్టాల్సి వస్తుంది. తండ్రి తరపు బంధువుల నుండి రావల్సిన ధనము వస్తుంది, టెక్నికల్ విద్య ఫలిస్తుంది, నేర్చుకోటానికి!

**సెప్టెంబర్ 1-7 :** బంధువులతో విరోధాలు, స్వంత ఊరులో స్థిరాస్తి అభివృద్ధికి ప్రయత్నాలు చేస్తారు. శుభవార్తలు వింటారు. ఆకస్మిక ధనలాభముంటుంది. ఇన్సూరెన్స్, చిట్స్ ద్వారా ఆదాయము, ఎలక్ట్రానిక్ వస్తువులు కొనుగోలు, విదేశీ సంస్థలకు పెట్టుబడులు.

**సెప్టెంబర్ 8-15 :** రాజకీయనాయకులకి ప్రోత్సాహము, గుర్తింపు, జీవిత భాగస్వామి నుండి ఆర్థిక సహకారము, దగ్గర బంధువులతో విభేదాలు, వృత్తిలో మార్పుకి ప్రయత్నాలు, అధికారములో వున్న స్త్రీలు సహకరిస్తారు.

**సెప్టెంబర్ 16-22 :** ఖర్చులు అధికము, ప్రభుత్వానికి టాక్స్ చెల్లిస్తారు. వైద్యులని సంప్రదిస్తారు, పుణ్య కార్యక్రమాలకి ధనము ఖర్చు చేస్తారు. విద్యార్థులు ఉన్నత విద్య కోసము దూరప్రాంత ప్రయాణాలు చేస్తారు. కుటుంబ ఆదాయము పెరుగుతుంది.

**సెప్టెంబర్ 23-30 :** నూతన వ్యాపార ప్రయత్నాలు చేస్తారు. భాగస్తుల నుండి రావల్సిన ధనము అందుతుంది, కోర్టు సమస్యలు పరిష్కారము అవుతాయి. స్త్రీల నుంచి సహకారము పెరుగుతుంది. ప్రభుత్వాధికారులచే వేధింపు, ధననష్టము.

**అక్టోబర్ 1-7 :** చిన్ననాటి మిత్రుల కలయిక, వ్యక్తిగత సామర్థ్యాన్ని పెంచే ప్రయత్నాలు, ప్రతిభకు తగిన గుర్తింపు, దీర్ఘకాలిక పెట్టుబడులు పెడతారు, వృత్తిలో ఆదాయము, న్యాయవాదులకి ప్రోత్సాహకరంగా వుంటుంది.

**అక్టోబర్ 8-15 :** ప్రభుత్వానికి చెల్లించాల్సిన పన్నులు చెల్లిస్తారు, కుటుంబ ఖర్చులు పెరుగుతాయి, ఆడంబరమైన ఖర్చులు చేస్తారు, ఋణాలు చెల్లించే ప్రయత్నాలు చేస్తారు, రహస్యమంతనాలు చేస్తారు,



Dr Edupuganti Padma ja Rani

అనవసర వివాదాల్లో చిక్కుకుంటారు.

**అక్టోబర్ 16-22 :** నిరద్యోగులకి ఉద్యోగవకాశాలు, కుటుంబ అవసరాలకి జీవిత భాగస్వామి నుండి ఆర్థిక సహాయము, శుభకార్యల కొరకు ఖర్చులు, న్యాయవాదులను సంప్రదింపులు, ఫీజులు చెల్లిస్తారు, వృత్తిలో అదనపు భాధ్యతలు శ్రమ.

**అక్టోబర్ 23-30 :** ప్రభుత్వోద్యోగము కొరకు చేయు ప్రయత్నాలు ఫలింపు, స్త్రీలకు నూతన ఉద్యోగ అవకాశాలు, బ్యాంకింగ్ రంగము వారికి ప్రోత్సాహకరంగా వుంటుంది. క్రీడాకారులకి ఉత్సాహము, ఇతరులపై ఆధిపత్యము, నాయకత్వ లక్షణాలు పెరుగుతాయి.

**నవంబర్ 1-7 :** ప్రభుత్వోద్యోగులకి ప్రోత్సాహకరంగా వుంటుంది. దూరములోని పుణ్యక్షేత్రాలు సందర్శన, నిరుద్యోగులకి ఉద్యోగావకాశాలు, వాహన లాభము, స్థిరాస్థులు స్వీకరించే ప్రయత్నాలు ఫలింపు, కోర్టు సమస్యలు ఆందోళనగా వుంటాయి.

**నవంబర్ 8-15 :** విద్యార్థులకి తగిన ప్రోత్సాహము లభిస్తుంది. చదువులో అనుకున్న లక్ష్యము సాధిస్తారు, కుటుంబ సభ్యుల మధ్య ఎడబాటు, ప్రయాణాల్లో ఆపదలు ముఖ్యమైన కార్యక్రమాలు వాయిదా పడుతూ వస్తాయి.

**నవంబర్ 16-22 :** ఆకస్మిక ధనలాభము, స్త్రీలకి ఉద్యోగ అభివృద్ధి, కంటికి సంబంధించి ఇబ్బందులు, ప్రయాణాల్లో జాగ్రత్త అవసరము. అపాత్ర దానములు చెయ్యటము, మీ బలహీనతలు గమనించి మిమ్మల్ని మోసము చేసే వ్యక్తులుంటారు. అన్ని విషయాలలో జాగ్రత్త అవసరము.

**నవంబర్ 23-30 :** వ్యక్తిగత సామర్ధ్యము హెూదా పెరుగుతాయి, కుటుంబ సభ్యుల మధ్య కలహాలు, స్త్రీలవలన ధననష్టము, కలహాలు! కుటుంబ వ్యక్తులకి దూరప్రాంత ఉద్యోగావకాశాలు, క్రీడారంగం వార్కి ప్రోత్సాహము, గుర్తింపు!

**డిసెంబర్ 1-7 :** నిరుద్యోగులకి ఉన్నత విద్యా అవకాశాలు స్థిరాస్థులపై పెట్టుబడి, కొనుగోలు ప్రయత్నాలు, ఋణదాతల నుండి ఒత్తిడి, చికాకులు, తల్లిగారి ఆరోగ్యముకై వైద్యులను సంప్రదిస్తారు, వృత్తిలో అభివృద్ధి వుంటుంది.

**డిసెంబర్ 8-15 :** స్త్రీలకు నూతన ఉద్యోగ అవకాశాలు, వ్యాపారములో అభివృద్ధి, ప్రభుత్వాధికారులకి సహకారము, కంటికి, పంటికి సంబంధిత అనారోగ్యాలు, చికాకులు విందు, వినోదాలలో పాల్గొనటము, స్త్రీలతో పరిచయాలు, అనవసర ఖర్చులు, ఋణ ప్రయత్నము ఫలించటము.

**డిసెంబర్ 16-22 :** మిత్రులు బంధువుల నుండి ప్రోత్సాహము, కొత్త విషయాలు తెలుసుకుంటారు, సంతానము కలసి వస్తారు, ప్రయాణాలలో స్నేహితుల పరిచయాలు, వాహనాలు స్థిరాస్థుల రిపేరులు, శుభకార్యాలకి చేయు ప్రయత్నాలు కలసి వస్తాయి.

**డిసెంబర్ 23-30 :** వ్యాపార విస్తరణకి చేయు ప్రయత్నాలు ఫలిస్తాయి. పిల్లలు ఆర్థికముగా సహకరిస్తారు, వ్యసనాలపై ఆసక్తి పెరుగుతుంది. అనవసర వ్యక్తులు మీ చుట్టు చేరతారు, వారి మాటల వలన మీరు మోసము! వృత్తిలో మార్పులు కొంత అసహనాన్కి గురి చేస్తారు!

**జనవరి 2015, 1-7 :** నూతన ఉత్సాహముతో కొత్తపనులు ప్రారంభిస్తారు, వాహనాల వలన ఇబ్బందులు, అధికారములో వున్న మిత్రుల సహకారము, ముఖ్యమైన పనులు వాయిదా పడతాయి. కుటుంబ అవసరాలకి పిల్లలు సహకరిస్తారు, స్థిరాస్థులపై ఆదాయము లభ్యమవుతాయి.

**జనవరి 8-15 :** ఉద్యోగరీత్యా ప్రయాణాలు చేస్తారు, గృహ అవసరాలకి విలువైన వస్తువులు సమకూర్పు, పిల్లల విషయములో ఆందోళన కరమైన వార్తలు! ఇష్టమైన వ్యక్తులు అకారణంగా దూరము, నాయకత్వ లక్షణాలు పెరుగుతాయి, వృత్తిలో స్త్రీల సహకారముంటుంది.

**జనవరి 16-22 :** వ్యక్తిగత సామర్ధ్యం పెరుగుతుంది, విద్యార్థులు విద్యలో మంచి ఫలితాలు





సాధిస్తారు, స్పెక్యులేషన్, జూదం, రేసులు మొదలగునవి వానివలన నష్టములుంటాయి, సౌకర్యాలు తగ్గుతాయి, ఇతరుల గృహములో బసచేస్తారు.

**జనవరి 23-30 :** ఆదాయముకన్న ఖర్చు ఎక్కువగా వుంటుంది. బంధువులతో విరోధాలు, స్త్రీల వలన చెడ్డపేరు, ధననష్టము కలుగుతాయి, ఋణదాతల నుంచి ఒత్తిడి, కుటుంబ విషయాలలో అశాంతిగా, వృత్తిలో ఇతరుల జోక్యము తీవ్రమైన అసహనాన్ని కలిగిస్తుంది !

**ఫిబ్రవరి 1-7 :** ప్రేమికుల మధ్య మనస్పర్థలు, ఎడబాటు, మనసుని కలవరపెట్టే వార్తలు వినటము, స్థిరాస్థులు కొనుగోలు ప్రయత్నాలు ఫలిస్తాయి, పుణ్యక్షేత్రాలు సందర్శనలు, స్నేహితుల చేతిలో మోసపోవటము, వేళకు సంబంధించిన సరియైన ఆహార స్వీకరణ లేక అనారోగ్యాలు!

**ఫిబ్రవరి 8-15 :** అనవసర ప్రయాణాలలో కాలము వృధా! గృహములో విలువైన వస్తువుల సమకూర్పు, రహస్యంగా ఇష్టమైన వ్యక్తులని కలవటము, ఋణ ప్రయత్నాలు వాయిదా పడటము, సంతానము, వివాహ విషయములో ఒక నిర్ణయానికి రావటము.

**ఫిబ్రవరి 16-22 :** వృత్తిలో మార్పు, అభివృద్ధి, స్థిరాస్తుల అభివృద్ధికి ప్రయత్నాలు చేయటము, సంతాన విషయములో శుభవార్తలు వినటము, కోర్టు సమస్యల నుంచి విముక్తి, స్త్రీలకు అనారోగ్యము, జీవిత భాగస్వామితో విరోధము.

**ఫిబ్రవరి 23-30 :** కుటుంబ సభ్యులు దూరము కావటము, ఇంట్లో విలువైన వస్తువులు పోవటము, జీవిత భాగస్వామికి అనారోగ్యము, అనవసర ప్రయాణాల వలన కాలము వృధా, సౌకర్యాలు తగ్గి ప్రతి పనిలోను అలసట! కుటుంబ అవసరాలకి సంతానం సహకారము.

**మార్చి 1-7 :** నివాసస్థలము మార్చే ప్రయత్నాలు, శుభకార్యాలు వాయిదా పడటము, బంధువులతో విరోధాలు, స్త్రీలకి అనారోగ్య సమస్యలు, అనవసర వ్యక్తుల వలన పేరు ప్రతిష్టలకి భంగము, చెడ్డ వ్యక్తులవలన అనుకోని కష్టములు, వృత్తి వ్యాపారాదులపై శ్రద్ధ తగ్గటము.!

**మార్చి 8-15 :** తల్లితండ్రుల సహకారముతో కుటుంబ సమస్యలు పరిష్కారము చేసుకోవటము, ఋణాల నుంచి విముక్తి, ఎలక్ట్రానిక్ వస్తువులు కొనుగోలు చెయ్యటము, వైద్యశాలలు సందర్శనలు, వృత్తిలో మార్పు కొరకై ప్రయత్నాలు చెయ్యటము.

**మార్చి 16-22 :** నిరుద్యోగులకి ఉద్యోగవకాశాలు, శుభకార్య ప్రయత్నాలు ఫలించటము, స్థిరాస్థులు పెట్టుబడి, స్వంత ఊరు సందర్శన, తల్లిగారి యోగక్షేమాలు, వారికి సౌకర్యాలు కలిగించటం, వృత్తి రీత్యా దూరప్రయాణాలు.

**పరిహారం** : *ప్రతి శనివారం దగ్గరలో ఉన్న ఆలయం సందర్శించి, నవగ్రహ ప్రదక్షిణలు చేయుట, శనివారం నియమంగా ఉండాలి. విష్ణు సహస్త్రనామ పారాయణం, ప్రతినెల మాసశివరాత్రి రోజు శివునికి అభిషేకం, హనుమాన్ ఆరాధన, 6 మంగళవారములు హనుమాన్ ఆలయంలో 108 తమల పాకులతో అర్చన, వృద్దులకు, అనాదలకు సేవచేయుట. లగ్న, చతుర్ధ, వ్యయస్థానములలో కుజుడు సంచారము చేయునపుడు హనుమంతునికి ఆకుపూజ, సుబ్రహ్మణ్యేశ్వరస్వామికి పాలభిషేకము చేయుట చాలా మంచిది.*

**గమనిక :** గోచార రీత్యా రాశి ఫలములు అశుభముగా వుండి, దోషములు వున్నప్పటికి, మీ జననకాల దశాఫలములు, శుభముగా వుంటే రాశి ప్రస్తుత అశుభ ఫలాలు స్వల్పంగా జరుగును, చిన్న చిన్న పరిహారాలు పాటించి శుభఫలితాలను పొందగలరు.



Dr Eduruganti Padmaja Rani

# వృశ్చికరాశి :

**విశాఖ 4వ పాదము అనూరాధ 1,2,3,4 పాదములు జ్యేష్ఠ 1,2,3,4 పాదములు**

**ఆదాయం 14 - వ్యయం 02 రాజపూజ్యం 04 - అవమానం 07**

స్వస్తిశ్రీ చాంద్రమాన శ్రీ జయనామ ఉగాది నుండి 18.06.2014 దాక ద్వితీయ, పంచమాధిపతియైన గురుడు అష్టమమున మిధునరాశి యందు, తర్వాత నవమమున కర్కాటక రాశియందు (ఉచ్ఛ), తృతీయ చతుర్ధాధిపతియై శని నవంబర్ 2 దాకా వ్యయస్థానమున తులారాశియందు, తర్వాత లగ్నములో వృశ్చికరాశి యందు, రాహు, కేతువులు వ్యయ, షష్ఠ స్థానములైన తులా, మేషములయందు, జూలై 12 దాకా, అటు పిమ్మట లాభ, పంచమ స్థానములైన కన్య మీనరాశుల యందు సంవత్సరము అంతా సంచరించును. జూన్ 18 వరకు గురు ప్రభావము వలన కుటుంబ పరమైన ఆదాయం, పేరు ప్రతిష్ఠలు పెరుగుతాయి. ఉపాధ్యాయులకి, జ్యోతిష్కులకి, పరిశోధనలు చేసేవారికి, ప్రోత్సాహకరంగా వుంటుంది. భాగస్వామికి సంబంధించి అనుకూలంగా వుంటుంది. కుటుంబ సభ్యుల సంఖ్య పెరగటం, కొత్తవారు రావటం, శుభకార్యాలు జరపటం, బహుమతులు, విరాళాల ద్వారా పెద్దమొత్తంలో ధనం చేకూరటం, ఆర్థిక సమస్యలు పరిష్కారం. జీవిత భాగస్వామికి వృత్తిలో అభివృద్ధి, వారి తరపు వ్యక్తులనుండి సహకారం, శుభకార్యాలు జరగటం. పిల్లలకి సంబంధించి అభివృద్ధి వుంటాయి. శుభకార్యాల నిమిత్తమై పుణ్య, దైవకార్యక్రమాల కొరకై, యాత్రస్థల సందర్శనకై ఖర్చు ఉంటుంది. మంచికార్యక్రమాలపై ఆసక్తి, దీర్ఘకాలిక వ్యాధుల నుండి ఉపశమనం, ఆకస్మిక బదిలీలు, కోరుకున్నచోటుకి, ప్రతిభకు గుర్తింపు, విరాళాలు ఇవ్వాల్సి రావటం, పిల్లల ఉన్నత విద్యకై దూరంగా వెళ్ళటం, కుటుంబ సభ్యులకి, ఆరోగ్యపరంగా మెడికల్ ఖర్చులు, స్పెక్యులేషన్‌లో లాభం, కుటుంబ ఆదాయం పెరగటం, మాట చలామణి, స్కాలర్‌షిప్స్ అందటం, భార్యాభర్తల అనురాగం పెరగటం, కొన్ని అనవసర ఖర్చులు ఉన్నప్పటికి చాల వరకు సమస్యలు తీరుతాయి ఆర్థికంగా. తల్లి, గృహం, వాహనము స్థిరాస్తులు, భూమిపై ఆదాయం అభివృద్ధికి కృషి చేస్తారు. పెద్దల నుండి ఆస్తులు సంక్రమిస్తాయి. వాహనం కొనుగోలు, గృహ నిర్మాణం లేదా ఇల్లు మారటం వాహనలాభం, వ్యవసాయం, అభివృద్ధి, తల్లి ఆరోగ్యం బాగుంటుంది. క్షేమసమాచారాలు తెలుసుకోవటం తల్లి దైవభక్తి పెరగటం మనసులో కోరికలు నెరవేరటం, ప్రాథమిక విద్య, కొత్త విద్యల ఆలోచనలు ఫలిస్తాయి. జూన్ 19 నుండి ద్వితీయ పంచమాధిపతియైన గురుడు భాగ్యస్థానమైన కర్కాటరాశియందు (ఉచ్ఛ)సంచారము వలన దూర ప్రయాణాల వలన లాభం, ఉన్నత విద్య సంతానం అభివృద్ధి, విద్యాసంస్థల స్థాపన గ్రంథ రచన అనుకూలత, శరీర సౌఖ్యం, సౌకర్యాలు, హుందాగా హెూదాగా, శరీర పోషణపై శ్రద్ధ, గౌరవ ప్రదముగా కనబడుతారు. మంచి ఆలోచనలు మంచి పనులపై ఆసక్తి, ఆరోగ్యం, ఆకర్షణ, దైవభక్తి పెరుగుతాయి. తండ్రి, గురువు నుండి ఆశీస్సులు, ప్రోత్సాహం లభిస్తాయి. వారితో పరస్పర సహకారం ఉంటుంది. కుటుంబం పేరు ప్రతిష్ఠలు, ఆదాయం పెరుగుతాయి. పిల్లల వల్ల పేరు ప్రతిష్టలు పెరుగుతాయి. సంతానం కలగటం, శుభవార్తలు వినటం, సంతానానికి పేరు వున్న విద్యాసంస్థలలో సీటు లభ్యం, మంచి వ్యక్తుల సహాయ సహకారం తోడ్పాటు లభ్యం. ఊహించని విధంగా బంధువులు, చిన్ననాటి మిత్రులు సహకరిస్తారు. దగ్గరి బంధువుల నుండి శుభవార్తలు, గృహములో స్థిరాస్తులు, వాస్తుపరంగా సరిచేసుకొని అభివృద్ధి చేసుకుంటారు. వివిధ రంగాలలోని నిష్ణాతులకి అవార్డులు, గుర్తింపు. పనివారు సహకరిస్తారు. కమ్యూనికేషన్ స్కిల్స్ మెరుగుపడతాయి. బంగారం, వెండి విలువైన వస్తువుల సేకరణ, వెనక పుట్టిన తోబుట్టువులకి అభివృద్ధి, సలహాలు ఇవ్వటం,కథలు, కవిత్వం, పుస్తక ప్రచురణ, గ్రంథరచనకి అనుకూలం. దీర్ఘకాలికమైన ఒప్పందాలు చేసుకుంటారు, గృహవాతావరణం బాగుంటుంది.

శని తులారాశియందు ఉచ్ఛలో రాహువుతో కలసి (జూలై 12వరకు) సంచరించు సమయాన మిత్రులను, ఇరుగుపొరుగు, బంధువులను నమ్మి పెట్టిన పెట్టుబడులయందు, సేవకుల వల్ల నష్టం వాటిల్లుతుంది. స్థిరాస్తులమ్మి పెట్టుబడులు వలన నష్టం, ధనం మంచినీరులా ఖర్చు, తోడబుట్టినవారి వల్ల, తల్లివల్ల గాని గృహనిర్మాణరీత్యా ఖర్చు, వాహనాలు పాతవి అమ్మి కొత్తవి కొనటం. వృత్తిపరంగా



దూరప్రాంతానికి బదిలీలు, కుటుంబానికి దూరంగా వెళ్ళటం, కష్టానికి తగిన ప్రతిఫలం లేకపోవటం, సౌకర్యాలు తగ్గడం, మాటవల్ల కూడా ఇబ్బందులు ఎదుర్కోవటం ఉంటుంది. ఋణం సులభంగా లభిస్తుంది. పెట్టుబడికై ఋణప్రయత్నాలు చేస్తారు. కోర్టుకేసులు కుటుంబ సభ్యులతో గొడవ, ఇరుగుపొరుగు, సేవకులతో అనారోగ్యం, గొడవలు, స్థిరాస్తులపై ఆదాయం లభ్యం, మాతృసంబంధ ధనం లభ్యం. కుటుంబంలోని వ్యక్తికి అపనిందలు, దూరంగా వెళ్ళటం, నిద్రాసౌఖ్యం, ఆహార స్వీకరణ, దాంపత్య అనురాగం కొరత, ధనం లభించిన దానికన్న ఎక్కువ ఇబ్బందులు, జూదాలు, వ్యసనాలకి సులభంగా డబ్బు ఖర్చు పెట్టాలనియోచన, విలాసాలకి గురి అవుతారు. స్మగ్లింగ్ వస్తువులు కొని ఇక్కట్లు, దుబార ఖర్చులు ఎక్కువగ ఉంటాయి. పాపం పనులవలన మరియు ఉద్యోగపరమైన ఇబ్బందులుంటాయి. ఇతరుల జోక్యం వలన వృత్తిపరమైన చిక్కులు వుంటాయి. దూరప్రాంత ప్రయాణాలు వాయిదా, ఋణంచేసి పేరుప్రతిష్టలకి ఖర్చు చేస్తారు. విందు వినోదాలు, సుభవార్త శ్రవణం, మిత్రుల కార్యక్రమాలకి ప్రోత్సాహం అందిస్తారు. ఉద్యోగం, ధనం కుటుంబ సమస్యలకి ఖర్చులు చేస్తారు. మానసికంగా ఇబ్బంది పడతారు. వ్యసనాలు, అసాంఘిక కార్యక్రమాలు, ఖర్చులు నష్టాన్ని కల్గిస్తాయి. కనుక దూరంగా ఉండటంమేలు.

తృతీయ చతుర్థాధిపతియైన శని నవంబర్ నుండి జన్మరాశి అయిన వృశ్చికంలోకి ప్రవేశిస్తాడు. ఈ రాశివారికి ఏలినాటి శని వలన శరీర సామర్థ్యం తగ్గడం, మానసిక కుంగుబాటు, అవమానం, శరీరశ్రద్ధ లోపించటం, దీర్ఘకాలిక వ్యాధులు బయటపడటం, ఇతరుల విమర్శలు, బంధుమిత్రులు దూరం కావటం, వృత్తిపైన శ్రద్ధ తగ్గటం, ముఖ్యమైన పనులు వాయిదా వేయటం, బాధ్యతలు తగ్గించుకోవటం, శత్రువులు, సేవకులు మోసగించటం. ఇరుగుపొరుగు, ద్వేషం, తల్లితో చికాకులు ప్రతిపనికి వెనుకంజ, భూ వాహన సంబంధ ఇబ్బందులు, స్థిరాస్తులలో చికాకులు, సౌఖ్యం కోల్పోవటం, జీవిత భాగస్వామితో అపార్థాలు, వారి ఆరోగ్యం కొరకు ఖర్చు, భాగస్వాములతో విడిపోవటం, జీవిత భాగస్వామికి దూర ప్రాంత వృత్తి, వారి ప్రవర్తన వలన ఇబ్బంది, ఇద్దరి మధ్య అపార్థాలు అవగాహన లోపాలు, ఇతరుల జోక్యం వలన కుటుంబంలో స్త్రీల మధ్య విభేధాలు, కలహాలు, తద్వారా అశాంతికి గురి అవటం.

వృత్తిలో భంగం, వ్యాపార నష్టాలు, వ్యాపారం మార్చుకోవాలన్న యోచన, ఆరోగ్య రీత్యా దీర్ఘకాలిక సెలవు, వాలంటరీ రిటైర్‌మెంట్ లేదా పదవి వదలేయాన్ని ఆలోచన (ఏలినాటిశని ప్రభావం వలన) నిర్ణయాలు బాగా ఆలోచించి తీసుకోవాల్సిన ఆవశ్యకత వుంది. రాహువు వ్యయస్థానమైన తులారాశిలో కేతువు షష్టస్థానమైన మేషరాశియందు జూలై 12 వరకు సంచరించును. చెడు ప్రోత్సహించటం, రహస్య జీవనం, అసాంఘిక కార్యక్రమాలపై అభిరుచి, ఆపదల్లో చిక్కుకోవటం సంబంధంలేని వ్యవహారాల వల్ల నష్టం, ఊహించని శిక్షలకి గురికావటం, తల్లి, గృహం, వాహనానికి సంబంధించి సౌకర్యాలు దూరం కావడం, గొడవలు, కొత్త ఖర్చులు అలవాట్లు స్థిరాస్తులపై ఖర్చులు అనుకోని సంఘటనలతో ఇబ్బందులలో ఇరుక్కోవటం, పేరుప్రతిష్ఠలకి భంగం, భారీ పరిశ్రమలు పెట్టేయోచనలు వుంటాయి. పెద్ద ప్రాజెక్టు నిర్మాణాల వారికి సహకారం, ప్రోత్సాహం ఉంటుంది. నమ్మినవారు మోసగిస్తారు. శక్తికిమించిన కార్యక్రమాలు చేస్తారు. దానితో ఇబ్బందులకు గురిఅవుతారు. దీర్ఘకాలిక అనారోగ్యాలు బయటికి రావటం, లీగల్ సమస్యలు రాజీపడటం, పోలీస్, న్యాయవాద వృత్తుల వార్కి పేరు పెరగటం, వృత్తిమార్పుకే ప్రయత్నం చేయటం, సాధువులతో, సన్యాసులతో సమస్యలు, అజీర్ణసంబంధ వ్యాధులు, ఇతరుల జోక్యం వలన సమస్యలు, మొహమాటానికి వెళ్ళి చేసే పనుల వలన ఇబ్బందులు, ఆదాయము తగ్గటం, శుభకార్యాల వాయిదా, కుటుంబ వ్యాపారాలు దెబ్బతినటం, వృత్తిలో అవరోధాలు, చికాకులు కుటుంబంలో వారికి భక్తి భావం పెరగటం ఉంటుంది.

జూలై 12 తరువాత రాహువు లాభస్థానమైన కన్యారాశియందు, కేతువు పంచమ స్థానమైన మీనరాశియందు సంచరించును. రాహువు ప్రభావం వల్ల, విదేశీ మిత్రుల సహకారం, భార్యమూలక ధనలాభం ఉంటాయి. ఇతరులపై ఆధిపత్యం, పోటి, పందాలు నెగ్గటం, ప్రతిభ ఆధారంగా కంప్యూటర్, క్రీడ, వార్త సేకరణ, సాహిత్యం (వ్యక్తిత్వ వికాస నిపుణులకి) ప్రచురణ, గుర్తింపు లభ్యం. నూతన



Dr Edupuganti Padmaja Rani

వ్యవహారాల ప్రయత్నాలు ఫలిస్తాయి. మిత్రుల నుంచి అందే సమాచారము ఆనందాన్ని తెస్తుంది. సామర్థ్యం పెంచుకునే ప్రయత్నాలు చేస్తారు. ఎలక్ట్రాన్ వస్తువుల సేకరణ, స్నేహితులు అంగీకారానికి రావటం, వ్యాపారాన్ని ప్రారంభించటం, పరిచయస్తుల మధ్య సంబంధాలు మెరుగు, మిత్రుల ప్రోత్సాహంతో దూర, విదేశీ ప్రయాణాలు కలసి రావటం, భార్యకి గర్భసంబంధ అనారోగ్యాలు, ఆమె పేరిట వ్యాపారాలు ఇబ్బంది కావటం, జీవిత భాగస్వామి నిర్ణయాలు మనకు వ్యక్తిగతంగా ఇబ్బందులకి గురిచేయటం, భాగస్తుల నష్టం, మనకి ప్రభావం చూపటం, ఆరోగ్య భంగాలు ఉంటాయి.

కేతు ప్రభావం వలన ఇష్టమైన వ్యక్తుల ఎడబాటు, నిర్ణయ సామర్థ్యం లోపించటం, కులదేవత ఆరాధన, మంత్ర శాస్త్రము, ఉపాసన, వృత్తి విద్యలపై మమకారం, ప్రేమికుల మధ్య వైరాగ్యం, స్పెక్యులేషన్‌లో అసంతృప్తి, పుణ్యక్షేత్రాలు, దూరప్రాంతాలు సందర్శన, పెద్దలు, గురువు, తండ్రి ఆశీస్సులు పొందటం, ప్రతిఫలం లేని ప్రయాణాలు, గుళ్ళు, గోపురాలు, స్కూల్స్ నెలకొల్పే ఆలోచన, విపరీతమైన అనవసర ఖర్చు ఉంటాయి.

వ్యక్తిగత శ్రద్ధలోపించటం, జీవన శైలిలో మార్పు, ఉపవాసాలు, శరీరానికి కష్టం, యోగా, మెడిటేషన్‌పై మక్కువ, నిరాశ, నిస్పృహ, భక్తి, పూజ్య భావాలు పెరుగుతాయి. నరాల వ్యాధులు ఇబ్బందిపెట్టే అవకాశాలున్నాయి.

లగ్న షష్ఠాధిపతి అయిన కుజుడు కన్యారాశి లాభస్థానమున జూలై 13 దాకా ఉండుటవలన దీర్ఘకాలిక ఋణాలు వసూలు, శత్రువులపై విజయము, వ్యక్తిగత సామర్థ్యము పెంపు, శత్రు, రోగ, ఋణముల నుంచి విముక్తి, ఆలోచనలు అమలు పరుస్తారు. అధికారంలోని మిత్రులు లభిస్తారు, వృత్తిలో ఆదాయము పెరుగుతుంది. పోటీ, ఉద్యోగ పరీక్షలలో విజయము ధైర్యము, ఉత్సాహము పెరిగి, ఆశించిన వారి నుండి ప్రోత్సాహము.

కుజుడు తులారాశిలో వ్యయస్థానమున సెప్టెంబర్ 4 దాకా ఉండుట వలన ఋణ సమస్యల నుండి విముక్తి, దూరప్రాంత ఉద్యోగ ప్రయత్నాలు ఫలింపు, స్థిరాస్తులపై పెట్టుబడి, తోడబుట్టిన వారు సహకారము, వృత్తిలో బాధ్యతలు పెరిగి శ్రమ, అలసట, కటుంబ ఖర్చులు పెరుగుతాయి. పిల్లలభివృద్ధిలో ఆటంకాలు ఏర్పడతాయి.

కుజుడు వృశ్చికములో స్వరాశిలో అక్టోబర్ 18 దాక ఉండుటవలన వ్యక్తిగత సామర్థ్యము, నూతన ఉత్సాహంతో కార్యక్రమాలు పూర్తి, నాయకత్వ లక్షణాలు పెంపు, తొందరపాటు నిర్ణయాలు, వైద్య, పోలీస్ రంగాలలో నున్న వారికి ప్రోత్సాహము, అనారోగ్య సమస్యల నుండి విముక్తి వుంటుంది. వైద్యుల సంప్రదింపు, ఔషధసేవ శస్త్రచికిత్సలకు కూడా అవకాశములున్నాయి.

కుజుడు ధనూరాశిలో ద్వితీయమున నవంబర్ 27 దాక ఉండుటవలన పౌరుష పదజాలముచే ఆత్మీయులు, బంధువులతో విరోధాలు, వృత్తిలో ఆదాయము పెరగటం, న్యాయవాదులు ఉపాధ్యాయులకి ప్రోత్సాహము, స్థిరాస్థులకై ఆదాయము లభ్యము, ఋణాలు వసూలు అవుతాయి, కుటుంబ అభివృద్ధికి ప్రయత్నాలు చేస్తారు. కంటికి సంబంధ వైద్యములుంటాయి. కుటుంబ గౌరవము, పేరు ప్రతిష్టలు పెరుగుతాయి.

కుజుడు మకరరాశిలో తృతీయమున జనవరి 4 దాక ఉండుటవలన నాయకత్వ లక్షణాలు పోటీ తత్త్వము పెరుగుతాయి. బంధువులు, ఇరుగు పొరుగు, స్నేహితులపై ఆధిపత్యము, వృత్తిలో మార్పు అభివృద్ధి ఆశించినట్లుగా ప్రయాణాలలో జాగ్రత్తలు వహించాలి. నూతన ఒప్పందాలు చేసుకుంటారు. స్థిరాస్తులు వాహనాలు పెట్టుబడి, తల్లికి సంబంధ వైద్య ఖర్చులు వాహనాలు వేగంగా నడిపేవారు జాగ్రత్తలు వహించాలి శత్రువులు పెరుగుతారు.

కుజుడు కుంభరాశిలో అర్ధాష్టమున ఫిబ్రవరి 12 దాకా ప్రవేశించుట వలన స్థిరాస్తులపై వున్న సమస్యలు పరిష్కారము తల్లికి వైద్యసేవలు, వాహనాలు, గృహములో మరమ్మత్తులు, స్థిరాస్థి సేకరణ ప్రయత్నాలు ఋణము చేసి ఆస్తులు కొనటం, స్వంత ఊరు సందర్శన, తల్లికి సంబంధించిన స్థిరాస్థులపై



ఇబ్బందులు సంతానానికి విద్యపరమైన ఖర్చులు పెరగటం, వృత్తిలో అభివృద్ధి వుంటుంది. జీవిత భాగస్వామికి నూతన ఉద్యోగ అవకాశాలుంటాయి.

కుజుడు మీనరాశిలో పంచమమున ఫిబ్రవరి 12 నుండి ప్రవేశించుట వలన, వ్యక్తిగత సామర్థ్యము పెరుగుతుంది. ఆత్మీయులను కలుసుకుంటారు. ఋణాలు తీర్చే ప్రయత్నాలు, సంతాన అభివృద్ధికి కృషి, స్పెక్యులేషన్, షేరులు పెట్టుబడి, నూతన విషయాలు తెలుసుకోవటం, ఉన్నత విద్య ప్రయత్నాలు, వృత్తిలో ఆకస్మిక మార్పులు, సంతానానికి విదేశీ విద్య పిల్లల కొరకు వైద్యుల సంప్రదింపు, సంతానానికి కోపము పట్టుదల పెరగటముంటాయి.

## వృశ్చిక రాశి - నెలవారీ ఫలితాలు

**ఏప్రిల్ 1-7 :** ఆకస్మిక ధనలాభం, మీలో ఉన్న ప్రతిభకు తగిన గుర్తింపు, ఋణములు వసూలు అగును. పోటీ పరీక్షలలో విజయం, కోర్టు సమస్యలు వాయిదా పడుట, వృత్తిలో అధికారుల వలన ఇబ్బందులు, తండ్రి తరుపు బంధువులతో విరోధాలు, స్థిరాస్తులు, వాహనాలు కొనుగోలు చేయుటకు చేయు ప్రయత్నాలు ఫలిస్తాయి.

**ఏప్రిల్ 8-15 :** స్వయంకృతాపరాధం వలన నష్టపోతారు. దూరప్రాంతంలో ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. అనవసర వ్యక్తుల కొరకు ధనం వృధా చేస్తారు. గృహ అవసరాలకు విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. విద్యార్థులు చదువులో అనుకున్న ఫలితాలు సాధిస్తారు. కోర్టు సమస్యలు పరిష్కారం అవుతాయి. వాహనాల రిపేరు చేయిస్తారు. నూతన విషయాలు తెలుసుకుంటారు.

**ఏప్రిల్ 16-23 :** వృత్తిలో మార్పుకొరకు చేయు ప్రయత్నాలు ఫలిస్తాయి. గృహ అవసరాలకు అన్నదమ్ముల కొరకు ధనం వ్యయం అవుతుంది. తల్లిగారి ఆరోగ్య విషయంలో వైద్యులను సంప్రదిస్తారు. అధికారంలో ఉన్న వ్యక్తులతో విరోధం, ఇన్సూరెన్సు, చిట్‌ఫండ్స్‌ద్వార రావలసిన ధనం రావటం, ఆత్మీయులు ప్రియమైన వారిని కలుసుకోవటం, వృత్తిరీత్యా దూరప్రాంత ప్రయాణాలు.

**ఏప్రిల్ 24-30 :** గృహంలో స్త్రీలమధ్య తగాదాలు, భార్య వలన ధననష్టం, నివాస గృహం మారే ప్రయత్నం ఫలిస్తుంది. విలువైన వస్తువులు పోగొట్టుకుంటారు. నమ్మి వ్యక్తుల వలన మోసపోతారు. వాహనముల వలన ఇబ్బందులు, ఋణములు వసూలు అగును. వ్యసనముల కొరకు ధనవ్యయం, బంధువులతో విరోధం, స్నేహితులకు ఆర్థిక సహాయం.

**మే 1-8 :** ఉద్యోగస్తులు ట్రాన్స్‌ఫర్లకు చేయు ప్రయత్నాలు ఫలిస్తాయి. ప్రేమికులమధ్య ఎడబాట్లు, మనఃస్పర్థలు, బంధువులతో విరోధములు, కోర్టు సమస్యలు, చర్మ, కంటి సమస్యల వలన ఇబ్బందులు, గృహ అవసరాలకు కావలసిన వస్తువుల సేకరణ, స్త్రీలకు విలువైన వస్తువులు కానుకగా ఇస్తారు.

**మే 8-15 :** మీలో ఉన్న ప్రతిభకు తగిన గుర్తింపు వస్తుంది. నిరుద్యోగులకు దూరప్రాంతంలో ఉ ద్యోగ ప్రయత్నం ఫలిస్తుంది. కోర్టు సమస్యలు పరిష్కారం అవుతాయి. తండ్రిగారి వృత్తిలో హోదా పెరుగుతుంది. ఇతరుల మాటలు నమ్మి మోసపోతారు. శుభకార్య ప్రయత్నాలు ఫలిస్తాయి. ఆత్మీయులను కలుసుకుంటారు.

**మే 16-23 :** భార్యాభర్తల మధ్య మనఃస్పర్థలు, తాత్కాలిక ఎడబాటు, వ్యాపార భాగస్తులు మీపై ఆదిపత్యం కొరకు ప్రయత్నిస్తారు. స్పెక్యులేషన్ చేయువార్కి కలసి వస్తుంది. ఆలోచనలు అమలు పరుస్తారు. తండ్రి తరుపునుండి ఆర్థిక సహాయం అందుతుంది. వాక్చాతుర్యం పెరుగుతుంది. సమయస్ఫూర్తితో సమస్యలు పరిష్కరించుకుంటారు.

**మే 24-31 :** ఆర్థిక సమస్యలు పరిష్కారం అవుతాయి. భార్యాభర్తల మధ్య విరోధాలు, ఎడబాటు, దీర్ఘకాలిక పెట్టుబడులు పెడతారు. పాతబాకీలు వసూలు అగును. పోటీ పరీక్షలలో విజయం సాధిస్తారు. ప్రభుత్వ ఉద్యోగులు సహకరిస్తారు. నమ్మకద్రోహం జరుగుతుంది. విందు వినోదాల కొరకు ధనం దుబారా చేస్తారు. స్త్రీలకు అనారోగ్యం.

Dr Edupuganti Padmaja Rani

**జూన్ 1-8 :** విద్యార్థులు ఉన్నతవిద్య కొరకు దూరప్రాంత ప్రయత్నాలు ఫలిస్తాయి. పరిశోధనరంగంలో వారికి గుర్తింపు వస్తుంది. కొత్తవిషయాలు తెలుసుకుంటారు. స్థిరాస్తులు కొనుగోలు చేస్తారు. ప్రయాణంలో వస్తువులు పోగొట్టుకుంటారు. అనవసర ఖర్చులు ఎక్కువగా ఉంటాయి.

**జూన్ 8-15 :** వృత్తిలో పోటీ పెరుగుతుంది. స్త్రీలతో విరోధం. స్థిరాస్తులపై పెట్టుబడి పెడతారు. మిత్రుల వలన నష్టపోతారు. ఋణములు వసూలు అగును. బాకీలు వసూలు అగును. ప్రతిభకు తగిన గుర్తింపు వస్తుంది. గురువులను కలుసుకుంటారు. విద్యార్థులు కొత్త కోర్సులు నేర్చుకుంటారు.

**జూన్ 16-23 :** విద్యార్థులు ఉన్నత విద్యలో చేరుటకు చేసిన ప్రయత్నాలు ఫలిస్తాయి. పెట్టుబడులపై ఆదాయం లభిస్తుంది. ఆకస్మిక ధనలాభం, ప్రతిభకు తగిన గుర్తింపు, పుణ్యక్షేత్రాల సందర్శన, వృధాధన వ్యయం, నీచులతో పరిచయాలు.

**జూన్ 24-31 :** కోర్టు సమస్యలు పరిష్కారం అవుతాయి. నిరుద్యోగులకు దూరప్రాంతంలో ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. నూతన పరిచయాలు కలుగుతాయి. స్త్రీల వలన నష్టం. భార్య తరపు బంధువులతో విరోధం, సంతానం విషయంలో శుభవార్తలు, కుటుంబం పేరు, ప్రతిష్టలు పెరుగుతాయి.

**జూలై 1-7 :** కోర్టుసమస్యలు, బంధువులతో ఉన్న విరోధాలు పరిష్కారం అవ్వి వారిద్వారా రావలసిన ధనం లభిస్తుంది. విద్యార్థులకు ప్రతిభకు తగిన గుర్తింపు వస్తుంది. కంటికి సంబంధించిన అనారోగ్యం, వైద్యులను సంప్రదిస్తారు. స్థిరాస్తులపై పెట్టుబడి, ప్రయాణంలో ఇబ్బందులు, వృధా ఖర్చులు.

**జూలై 8-15 :** జీవిత భాగస్వామి కొరకు ధనవ్యయం, వృత్తిలో మార్పుకు ప్రయత్నాలు ఫలిస్తాయి. వృత్తిరీత్యా దూరప్రాంతం ప్రయాణం చేయవలసి వస్తుంది. వాహనముల వలన ఇబ్బందులు, విద్యార్థులు ఉన్నత విద్యలో ప్రవేశం, పాటలలో విజయం, సౌకర్యాలు తగ్గడం.

**జూలై 16-23 :** దీర్ఘకాలంగా ఉన్న సమస్యల నుండి విముక్తి కలుగుతుంది. చెడ్డ స్నేహములను దూరంగా ఉంచే ప్రయత్నం చేస్తారు. వైద్యులకు, న్యాయవాదులకు చెల్లించవలసిన ఫీజులు చెల్లిస్తారు. స్పెక్యులేషన్ చేయువారు జాగ్రత్తగా చేయవలసి వస్తుంది. ఆత్మీయులు దూరం అవుతారు. తండ్రిగారి హోదా, గౌరవం పెరుగుతాయి.

**జూలై 23-30 :** విద్యార్థులకు ఉన్నత విద్యలో ప్రవేశం లభిస్తుంది. ఆకస్మిక ధనలాభం, స్త్రీల వలన ధననష్టం. దీర్ఘకాలిక పెట్టుబడులు పెడతారు. వృత్తిలో హోదా, గౌరవం పెరుగుతాయి. పిల్లల విషయంలో శుభవార్తలు వింటారు. పుణ్యక్షేత్రాలు దర్శిస్తారు.

**ఆగస్ట్ 1-7 :** శుభవార్తలు వింటారు. స్థిరాస్తులపైన ఆదాయం లభిస్తుంది. సొంత ఊరిలో గృహనిర్మాణం కొరకు చేయు ప్రయత్నాలు ఫలిస్తాయి. ఉద్యోగస్తులకు ట్రాన్స్‌ఫర్లు వస్తాయి. జీవిత భాగస్వామికి ఆదాయం పెరుగుతుంది. వ్యక్తిగత లేదా పేరుప్రతిష్టలు పెరుగుతాయి.

**ఆగస్ట్ 8-15 :** బంధుమిత్రులతో గృహం కళకళలాడుతుంది. ఆదాయం పెరుగుతుంది. శుభకార్యప్రయత్నాలు ఫలిస్తాయి. సంతానం విషయంలో శుభవార్తలు వింటారు. వృత్తిలో హోదా, గౌరవం పెరుగతుంది. స్థిరాస్తులపై పెట్టుబడిపెడతారు. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. సేవాకార్యక్రమాలలో పాల్గొంటారు.

**ఆగస్ట్ 16-23 :** స్త్రీలకు నూతన ఉద్యోగ అవకాశములు, కుటుంబంలో ఒకరికి దూరప్రాంతంలో ఉన్నత ఉద్యోగ అవకాశం. ప్రభుత్వం వారికి చెల్లించవలసిన పన్నులు చెల్లిస్తారు. ఆత్మీయులు దూరం అవుతారు. గృహం మారే ప్రయత్నాలు ఫలిస్తాయి. వృత్తిలో మార్పు, అభివృద్ధి ఉంటుంది.

**ఆగస్ట్ 24-31 :** ప్రభుత్వ ఉద్యోగులకు హోదా, గౌరవం గుర్తింపు కలుగుతుంది. దూరప్రాంతంలో ఉన్న పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. మీ సంతానంలో ఒకరికి విదేశీ అవకాశం వస్తుంది. స్త్రీలకు దూరప్రాంతంలో ఉద్యోగ అవకాశాలు, జీవిత భాగస్వామికి వృత్తిలో హూదా, గౌరవం పెరుగుతాయి. స్నేహితులకు సహాయపడతారు.



**సెప్టెంబర్ 1-7 :** దీర్ఘకాలిక ఋణప్రయత్నాలు ఫలిస్తాయి. స్థిరాస్తులపై పెట్టుబడి పెడతారు. ఆత్మీయులతో ఎడబాటు కలుగుతుంది. కుటుంబ ఆదాయం పెరుగుతుంది. జీవితభాగస్వామి నూతన ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. వృత్తిమార్పుకి చేయు ప్రయత్నాలు ఫలిస్తాయి. మిత్రులకు, ఆత్మీయులకు ఆర్థిక సహాయం చేస్తారు.

**సెప్టెంబర్ 18-15 :** వ్యక్తిగత సామర్థ్యం పెరుగుతుంది. ఉత్సాహంగా అనుకున్న కార్యక్రమాలు పూర్తిచేస్తారు. గృహములో విలువైన వస్తుల సేకరణ, స్పెక్యులేషన్‌లో అంచనాలు తప్పుతాయి. వృత్తిలో అధికారుల వేధింపులు, చికాకులు. మిత్రుల ద్వారా శుభవార్తలు వింటారు. ఆకస్మిక ధన లాభము కలుగుతుంది.

**సెప్టెంబర్ 16-22 :** పోటీ పరీక్షలలో విజయం లభిస్తుంది. నిరుద్యోగులకు దూరప్రాంత ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. వృత్తిలో మార్పు వస్తుంది. ఆశ్చర్యకరమైన వార్తలు వింటారు. సంతానము విద్యలో ముందుకు వుంటారు. విదేశీ మిత్రుల సహకారము లభిస్తుంది. స్వయంకృతము వల్ల నష్టపోతారు. ముఖ్యమైన పనులు వాయిదా.

**సెప్టెంబర్ 23-30 :** పోటీదారులపై విజయము సాధిస్తారు. వైద్య, పోలీసు రంగాల వారికి ప్రోత్సాహము, సాహసంతో కూడిన నిర్ణయాలు. పుణ్యక్షేత్ర సందర్శన వుంటుంది. గృహనిర్మాణ ప్రయత్నాలు ప్రారంభిస్తారు. ఎలక్ట్రానిక్, కంప్యూటర్ వస్తువులు కొంటారు. దీర్ఘకాలిక పెట్టుబడులు పెడతారు. ధైర్యంగా ఉంటారు నిర్ణయాలలో.

**అక్టోబర్ 1-7 :** వృత్తిలో ఆదాయం, హూదా పెరుగుతాయి. తండ్రి తరపు బంధువులను కలుస్తారు. వాక్చాతుర్యం పెరుగుతుంది. ఆధ్యాత్మిక ప్రసంగాలు చేస్తారు. గృహ మార్పు ప్రయత్నాలు ఫలిస్తాయి. అధికారంలోని స్త్రీలు సహకరిస్తారు. వ్యాపారాభివృద్ధికి ప్రయత్నిస్తారు. తల్లితండ్రుల యోగక్షేమాలు తెల్సుకొని సహకరిస్తారు.

**అక్టోబర్ 18-15 :** అధికార హోదా కల వ్యక్తులతో పరిచయము కలుగుతుంది. జీవితభాగస్వామికి వృత్తిలో హోదా పెరుగుతుంది. స్త్రీలకు ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. భాగస్థులనుండి రావల్సిన ధనము వస్తుంది. వ్యాపార విస్తరణకి కావల్సిన ప్రయత్నాలు ఫలిస్తాయి. దూరప్రాంత పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు.

**అక్టోబర్ 16-22 :** ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. చిట్స్, ఇన్సూరెన్స్ ఆదాయము లభిస్తుంది. తండ్రితరపు బంధువులు సహకరిస్తారు. స్థిరాస్తి కొనుగోలు ప్రయత్నాలు ఫలిస్తాయి. బంగారము కంటే విలువైన ఆభరణాలు కొంటారు. పాతవస్తువులు రిపేరు, ప్రత్యర్థులపై విజయము సాధిస్తారు. ఆత్మీయులు దూరముఅవుతారు.

**అక్టోబర్ 23-30 :** జీవితభాగస్వామి వలన ధననష్టము. వృత్తిరీత్యా దూరప్రాంత ప్రయాణాలు చేయవలసి రావటం, వృత్తిలో అనుకోని మార్పులు, తండ్రిగారి ఆరోగ్యంలో వైద్య సంప్రదింపులు, ఋణాలు వసూలు, కుటుంబ సభ్యుల మధ్య విభేదాలు, పౌరుషంగా మాట్లాడటం వలన ఆత్మీయులు దూరము, విద్యార్థులకి విద్యలో ఆటంకము, చర్మ, కంటి సంబంధ అనారోగ్యాలు.

**నవం 1-7 :** ప్రభుత్వోద్యోగులకి అధికారుల వేధింపులు, ఆందోళన. జీవిత భాగస్వామికి విలువైన కానుకలు ఇవ్వటం, కుటుంబంలో అపార్థాలు, కలతలు, వైద్యులకి, ప్రభుత్వానికి చెల్లించాల్సిన ఖర్చులు, స్పెక్యులేషన్ కలసి రాకపోవటము, విదేశీ మిత్రుల ఆర్థిక సహకారము, స్త్రీలకు నూతన ఉద్యోగ అవకాశములు.

**నవంబర్ 8-15 :** టెక్నికల్ రంగము వారికి నూతన ఉద్యోగ అవకాశాలు. క్రీడాకారులకు ప్రోత్సాహము, గుర్తింపు. దూరప్రాంత ఉద్యోగ ప్రయత్నాలు ఫలింపు. అనారోగ్య విషయములో వైద్యుల సంప్రదింపు. కుటుంబములో ఉద్యోగ అవకాశాలు, అభివృద్ధి. తండ్రి తరపు బంధువుల సహకారము, వాహనాలు కొనుగోలు చెయ్యటము, పెట్టుబడి పెట్టటము.



Dr. Edupuganti Padma Ja Rani

**నవంబర్ 16-22 :** జీవిత భాగస్వామి నూతన ఉద్యోగ అవకాశాలు. ఋణాలు వసూలు కావటము. ప్రేమికుల మధ్య ఎడబాటు, పోటీ పరీక్షలలో విజయము, గురువులను కల్సుకోవటం, టెక్నికల్ విద్య నేర్చుకోవటము, వ్యాపార విస్తరణకి కావల్సిన పెట్టుబడి పెట్టడం, మేధావుల సలహాలు స్వీకరించటము, దీర్ఘకాలిక పెట్టుబడులు పెట్టడము.

**నవంబర్ 23-30 :** వృత్తిలో హెూదా పెరుగుట, స్త్రీల వలన ధనవ్యయము, ఉద్యోగము, వృత్తి వ్యాపారాలలో మార్పులు, ఎలక్ట్రానిక్ పరికరాలు కొనుగోలు చెయ్యటం, కుటుంబ ఆదాయము పెరగటము, లిటిగేషన్ పరిష్కరించబడి ధనము రావటం, గుప్తదానాలు చెయ్యటము, ఆత్మీయులను కలుసుకోవటము, అధికారుల నుండి ప్రోత్సాహము.

**డిసెంబర్ 1-7 :** నిరుద్యోగులకి ఉద్యోగ అవకాశములు. విందు, వినోదాలలో పాల్గొనుటము, శుభకార్యప్రయత్నాలు ఫలించటం, పోలీస్ డిపార్ట్‌మెంట్ న్యాయ, వైద్య క్రీడాకారులకి ప్రోత్సాహము, వారి ప్రతిభకు తగిన గుర్తింపు లభిస్తుంది. స్త్రీలకు ఉద్యోగావకాశాలు. దూరమున పుణ్యక్షేత్ర సందర్శన ఇరుగు, పొరుగు సత్సంబంధాలు, మిత్రుల సహకారము.

**డిసెంబర్ 8-15 :** వృత్తిలో హెూదా, గౌరవము పెరుగుతాయి. కుటుంబ అవసరాలకి జీవిత భాగస్వామి నుండి ఆర్థిక సహకారము లభిస్తుంది. నాయకత్వ లక్షణాలు పెరుగుతాయి. పోటీలలో విజయము లభిస్తుంది. గురువులను కలుస్తారు. ఆధ్యాత్మిక ప్రసంగాలు చేస్తారు. లాభము కలిగించే వార్తలు వింటారు. ముఖ్యమైన పనులు వాయిదా.

**డిసెంబర్ 16-22 :** నూతన ఒప్పందాలు చేసుకుంటారు. టెక్నికల్ రంగము వారికి నూతన అవకాశాలు, వృత్తిలో ఆదాయము లభిస్తుంది. బంధువుల నుండి రావాల్సిన ధనము వస్తుంది. శుభకార్యాలు చేస్తారు వృత్తిలో మార్పు ప్రయత్నాలు ఫలిస్తాయి. జీవితభాగస్వామికి ఆదాయము పెరిగి కుటుంబ గౌరవం పెరిగి ప్రభుత్వ ప్రోత్సాహము వుంటుంది.

**డిసెంబర్ 23-30 :** దీర్ఘకాలిక ఋణప్రయత్నాలు ఫలిస్తాయి. గతములోని పెట్టుబడులు అధిక లాభముతో వస్తాయి. ప్రభుత్వ అధికారుల సహాయము, వృత్తిలో అభివృద్ధి, మిత్రుల ద్వారా శుభవార్తలు వింటారు. విద్యార్థులకి తగిన గుర్తింపు వుంటుంది. ఆర్థిక సమస్యలు పరిష్కారము, పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. జీవిత భాగస్వామి సహకారం పెరుగుతుంది.

**జనవరి, 2015, 1-7 :** నూతన ఉత్సాహంతో క్రొత్తకార్యక్రమాలు ప్రారంభిస్తారు. అధికారుల నుండి సహకారం లభిస్తుంది. వ్యక్తిగత విబేదాలు మిత్రులతో వుంటాయి. ధనలాభాన్ని కలిగించే వార్తలు వింటారు. క్రీడాకారులకి ప్రోత్సాహకరంగా వుంటుంది. ప్రేమికుల మధ్య ఎడబాటు, అనారోగ్య సూచనలు ఇరుగుపొరుగువారికి ఆర్థిక సహకారము.

**జనవరి 8-15 :** నూతన ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. కుటుంబ సభ్యులతో కలసి దూరప్రాంత ప్రయాణములు. సంతానములో నూతన ఉద్యోగ అవకాశాలు. ఇరుగుపొరుగువారితో సత్సంబంధాలుంటాయి. స్థిరాస్తులు కొనుగోలు ప్రయత్నాలు, వృత్తిలో ఆదాయము పెరుగుదల, మిత్రుల చేతిలో మోసాలకి గురి అవుతారు.

**జనవరి 16-22 :** వృత్తిరీత్యా దూరప్రాంత ప్రయాణము, వాహనాల వలన ఇబ్బందులు, జీవితభాగస్వామి వృత్తిలో అభివృద్ధి, బంధువులను కలుసుకోవటము, వ్యాపార విషయములో నూతన ఒప్పందాలు, మేధావుల సలహాలు తీసుకోవటము, తల్లిగారి ఆరోగ్యముకై వైద్యుల సంప్రదింపు, అదనపు ఆదాయానికి చేయు ప్రయత్నాలు ఫలింపు, చెడ్డవ్యక్తుల స్నేహాలు.

**జనవరి 23-30 :** వృత్తిలో ఆకస్మిక మార్పు, వ్యక్తిగత సామర్థ్యాన్ని పెంచే ప్రయత్నాలు చేయటము, గృహములో స్త్రీమధ్య విభేధాలు విలువైన వస్తువులను పోగొట్టుకోవటము, దూరప్రాంతము నుండి శుభవార్తలు వినటము, పిల్లల అభివృద్ధి విషయములో అసంతృప్తి, వాహనాల విషయములో చికాకులు.

**ఫిబ్రవరి 1-7 :** ముఖ్యమైన కార్యక్రమాలు వాయిదా, స్థిరాస్తులపై పెట్టుబడి, వృత్తిలో మార్పుకి



ప్రయత్నాలు, ప్రభుత్వాధికారులను కలవటము, స్నేహితుల చేతిలో మోసము, గృహెూపకరణములు రిపేరు, ఆరోగ్యముకై వైద్యులను కలవటము, ఒప్పందాలు రద్దు చేసుకోవటము, వృత్తిలో మార్పులు, చికాకులు, స్పెక్యులేషన్ నష్టములు.

**ఫిబ్రవరి 18-15 :** వృత్తిలో నిందలు, వ్యక్తిగత పేరు ప్రతిష్ఠలకి భంగము, మీ నిర్ణయాలవల్ల ఇతరులకి నష్టము. ఆధ్యాత్మిక కేంద్రాల సందర్శన, అనవసర ప్రయాణాలు, చెడ్డవ్యక్తుల స్నేహము వలన నష్టములు, ఇతర గృహములలో బస చేయటము, గృహమార్పుకై ప్రయత్నాలు చెయ్యటము.

**ఫిబ్రవరి 16-22 :** జీవిత భాగస్వామికి వృత్తిలో హెూదా పెరగటము, గృహ అవసరాలకి విలువైన వస్తువులు కొనుగోలు చెయ్యటము, నూతన వ్యాపార ఒప్పందాలు చేసుకోవటము, శుభకార్య ప్రయత్నాలు ఫలిస్తాయి. తండ్రి తరపు బంధువులను కలుసుకుంటారు. కుటుంబ సభ్యుల సమస్యలు పరిష్కారము.

**ఫిబ్రవరి 23-30 :** వ్యక్తిగత సామర్థ్యాన్ని పెంచుకునే ప్రయత్నాలు చేస్తారు. క్రొత్త స్నేహితులు ఏర్పడతారు. వివాహ ప్రయత్నాలు వాయిదా, భార్యాభర్తలమధ్య అవగాహనా లోపము ఏర్పడుతుంది. నూతన ఒప్పందాలు చేసుకుంటారు. శుభవార్తలు వింటారు. తండ్రి తరపు బంధువులతో విరోదాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు.

**మార్చి 1-7 :** ముఖ్యమైన కార్యక్రమాలు ఒప్పందాలు వాయిదా పడతాయి. అనవసర ప్రయాణాలలో కాలము వృధ. మిత్రుల చేతిలో మోసాలు, బాధలు. వృత్తిలో అధికారుల వలన వేధింపులు. ప్రేమికుల మధ్య అవగాహనా లోపము, చెడ్డవ్యక్తులను కలుసుకోవటము. వ్యక్తిగత సంతోషానికి ధనము వృధా చెయ్యటము, స్పెక్యులేషన్ నష్టము.

**మార్చి 18-15 :** వ్యక్తిగత సామర్థ్యము పెంచుకోవటము, మేధావులైన గురువులని కలుసుకోవటము, వారివలన మంచి విషయాలు తెల్సుకోటం, ఇరుగుపొరుగుతో సత్సంబంధాలు, తండ్రితరపు బంధువుల నుండి రావల్సిన ధనము చేతికి అందటము, శుభకార్యప్రయత్నాలు వాయిదా పడటము, ఇబ్బంది కరమైన పరిస్థితులు.

**మార్చి 16-22 :** వృత్తిలో ఆకస్మిక మార్పులు. నిందలు. అధికారుల వలన వేధింపులు. మీ నిర్ణయాల వలన ఇతరులు నష్టపోవటము. వ్యవసాయ భూములలో పెట్టుబడి, జీవిత భాగస్వామికి అనారోగ్యము, ఆదాయము తగ్గటము, గౌరవ ప్రదమైన వ్యక్తులని కలుసుకోవటము.

**పరిహారం** : *ప్రతి శనివారం దగ్గరలో ఉన్న ఆలయాన్ని సందర్శించి, నవగ్రహములకు ప్రదక్షిణలు చేయాలి, 8 శుక్రవారములు కనకదుర్గ అమ్మవారి ఆలయాన్ని దర్శించి, కుంకుమ అర్చన చేయాలి, విష్ణు సహస్రనామ పారాయణం, ప్రతినెల మాస శివరాత్రి రోజు శివునికి అభిషేకం, అనాద శరణాలయాలకు శక్తి కొలది విరాళం ఇచ్చుట, వృద్ధులకు సేవచేయుట. రుద్ర నమక త్రిశతి నామావళి పఠించాలి, నల్ల నువ్వులు, బెల్లం ఆవుకి తినిపించాలి, పుణ్యబలము పెంచుకోవాలి, శ్రీరామ జయ రామ జయ జయ రామ పఠించాలి.*

**గమనిక :** గోచార రీత్యా రాశి ఫలములు అశుభముగా వుండి, దోషములు వున్నప్పటికి, మీ జననకాల దశాఫలములు, శుభముగా వుంటే రాశి ప్రస్తుత అశుభ ఫలాలు స్వల్పంగా జరుగును, చిన్న చిన్న పరిహారాలు పాటించి శుభఫలితాలను పొందగలరు.



Dr Edupuganti Padmaja Rani

వ్యవహార ప్రయత్నాలు ఫలిస్తాయి. మిత్రుల నుంచి అందె సమాచారము ఆనందాన్ని తెస్తుంది. సామర్థ్యం పెంచుకునే ప్రయత్నాలు చేస్తారు. ఎలక్ట్రానిక్ వస్తువులు సేకరణ, స్నేహితులు అంగీకారానికి రావటం, వ్యాపారాన్ని ప్రారంభించడం, పరిచయస్తుల మధ్య సంబంధాలు మెరుగు, మిత్రుల ప్రోత్సాహంతో విదేశీ ప్రయాణాలు కలసి రావటం, భార్యకి గర్భ సంబంధ అనారోగ్యాలు ఆమె పేరిట వ్యాపారాలు ఇబ్బంది కావటం, జీవిత భాగస్వామి నిర్ణయాలు మనకు వ్యక్తిగతంగా ఇబ్బందులకి గురి చేయటం, భాగస్తుల నష్టం మనకి ప్రభావం చూపటం, ఆరోగ్య భంగాలు ఉంటాయి.

ఇష్టమైన వ్యక్తుల ఎడబాటు, నిర్ణయ సామర్థ్యం లోపించటం, కులదేవత ఆరాధన, మంత్రశాస్త్రము, ఉపాసన వృత్తి విద్యలపై మమకారం, ప్రేమికుల మధ్య వైరాగ్యం, స్పెక్యులేషన్‌లో అసంతృప్తి పుణ్యక్షేత్రాలు, దూరప్రాంతాల సందర్శన పెద్దలు, గురువు తండ్రి ఆశీస్సులు పొందడం, ప్రతిఫలం లేని ప్రయాణాలు, గుళ్ళు, గోపురాలు, స్కూల్స్ నెలకొల్పె ఆలోచన, విపరీతమైన అనవసర ఖర్చు ఉంటాయి. వ్యక్తిగత శ్రద్ధలోపించి జీవన శైలిలో మార్పు, ఉపవాసాలు శరీరానికి కష్టం యోగా, మెడిటేషన్ పై మక్కువ నిరాశ, నిస్పృహ, భక్తి, పూజ్య జవాబు పెరుగుతాయి, నరాలు వ్యాదులు ఇబ్బందిపెట్టె అవకాశాలున్నాయి.

రాహు రాజ్యస్థానమైన కన్యారాశి యందు కేతువు చతుర్ద స్థానమైన మీనరాశి యందు ప్రవేశించి, సంవత్సరాంతము ప్రయాణించును. తండ్రిగారి ఆదాయ అభివృద్ధి వృత్తిలో ఇతరుల జోక్యం ఆక్రమంగా ఆర్జించే వారికి ఆదాయము పెరుగును, మంచి కార్యక్రమానికి ఆటంకాలు, వృత్తి వ్యాపారాలలో ఉత్సాహం తగ్గుదల. నూతన వ్యాపారం ప్రారంభానికి మిత్రుల సహకారము, వ్యాపార అభివృద్ధికి ఋణం లభిస్తుంది. వృత్తిలో బాధ్యతలు పెరుగుతాయి. వ్యక్తుల మధ్య ఎడబాటు, కంప్యూటర్, వైద్యం, నటన, టెలివిజన్, కళా, న్యాయ సంబంధ వృత్తుల వారికి మంచి అవకాశము పేరు ప్రతిష్టలు, సేవకుల సహకారం గుర్తింపు ఏర్పడతాయి.

పుణ్యక్షేత్రాల సందర్శన, విరాళాలు, గుప్తదానాలు, స్థిరాస్తులు వ్రాసేయటం, అలంకరణపై విముఖత, డిప్రెషన్ విద్యపై అనాశక్తి, నిద్ర లేమి భ్రాంతి చెడు వార్తలు విస్మయానికి గురి అవటం. పిల్లలు చదువు రీత్యా హాస్టలులో వుండటం. ఇంటికి దూరంగా వెళ్ళే అవకాశాలు, జీవితంపై భయము నిరాశ నిస్పృహ, స్వంత ఇంటికి దూరం, తల్లి ప్రేమకు దూరము, సుఖాలపై విరక్తి.

కుజుడు జూలై 12 దాకా రాజ్యాస్థానమైన కన్యారాశిలో సంచారము వలన వృత్తిపరమైన బదిలీలు. వృత్తిలో కొలిగ్స్ శ్రేయోభిలాషులకై ఖర్చు, తోటి వారితో వృత్తి పరమైన సహకార లోపం, అదనపు బాధ్యతలు, సంతానానికి వారివృత్తి రీత్యా ఖర్చు చేయాల్సి రావటం, సంతానం, వృత్తి నిమిత్తమై దూరప్రాంతాలకి వెళ్ళడం, తల్లిగారి స్థిరాస్తులను పెట్టుబడి పెట్టి వృత్తి ప్రారంబించటానికి ఆలోచనలు, సంతానార్దులు జాగ్రత్తగా ఉండాలి. స్పెక్యులేషన్, షేర్స్, పందాలు, లాటరీలు మొదలైన వాటిలో జాగ్రత్తగా ఉండాలి, దూర ప్రాంతంలో వ్యాపార విస్తరణ ఆలోచనలు, ఉద్యోగస్థులకు ట్రాన్స్ఫర్లు వృత్తిలో నిందలు అపవాదులు.

కుజుడు లాభస్థానమైన తులారాశిలో సెప్టెంబర్ 6 దాకా దూరప్రాంతంలో వుండే విదేశీ మిత్రుల సహకారంతో సంతానం ఉన్నత విద్యకై చేయు ప్రయత్నాలు ఫలిస్తాయి. కుటుంబ సభ్యుల ఆదాయము పెరుగుతుంది. విదేశీ ద్రవ్యం వలన లాభం ఉంటుంది. సంతానం పోటీ పరీక్షలలో విజయం సాధించి దూరంగా వెళ్ళే అవకాశాలు, కంటికి, పంటి సంబంధించిన విషయాలలో జాగ్రత్తలు అవసరము, న్యాయపరమైన అంశాలలో అనుకున్న తీర్పులు, ఋణాలు తీర్చటం, భూ సంబంధిత పన్నులు చెల్లించటం, స్థిరాస్తిపై పెట్టుబడి యోచన, స్థిరాస్థులపై ఆదాయం, స్పెక్యులేషన్ కలసి వచ్చును.

కుజుడు వ్యయ స్థానమైన వృశ్చికరాశి అక్టోబర్ 12 దాకా ఉండుట వలన సోదరులు, మిత్రులకి సహకారం అందించటం వారితో అభిప్రాయ బేధాలుకి స్పర్ధలకి అవకాశాలు న్యాయ సంబంధ తీర్పులు, అనారోగ్యాలు, ఋణాలు మొదలైన వాటికై తోబుట్టువులకి సహకారం, ఇరుగు పొరుగుతో సత్సంబంధాలు తగ్గడం, భాగస్వామి ఆస్తులను పెట్టుబడి, స్థిరాస్తుల పెట్టుబడితో వ్యాపార ఆలోచన, స్పెక్యులేషన్, షేర్స్ మొదలైనవి నష్టం. సంతానార్దులు, విద్యార్థులు ఆరోగ్య, ఆలోచన పరంగా జాగ్రత్త వహించాలి, సంతానం కొరకు విందు వినోదముల కొరకు, కోరికలు తీర్చుకొనుటకు అధిక మొత్తంలో ధనం ఖర్చు



చేయుదురు, దీర్ఘకాల పెట్టుబడులపై ఆలోచన, సంతానంలో ఒకరికి విదేశి అవకాశం.
కుజుడు లగ్న స్థానమైన ధనురాశిలో నవంబర్ 27 దాకా వుండుట వలన నిర్ణయాలు వేగంగా ఇబ్బందికరంగా వుంటాయి. ఉద్రేకం, కోపం పెరుగుతాయి, ఎలక్ట్రిక్, సహాయ వృత్తుల వారు జాగ్రత్తగా వుండాలి, స్థిరాస్తులు పెట్టుబడి పెట్టెవాళ్ళు వాహనాలు నడిపేవారు జాగ్రత్తగా వుండటం మేలు, వృత్తిలో అదనపు బాధ్యతలు, శ్రమకు తగిన ఫలితము లేకపోవటం, కలహాల పరుస్తాయి. మీ ఆలోచనలు మిమ్మల్ని ఇబ్బందికి గురి చేస్తాయి. సంతానం విద్యకై స్థిరాస్తుల పెట్టుబడికై అధిక ధన వ్యయం.
కుజుడు ద్వితీయ స్థానమైన మకర రాశిలో (ఉచ్ఛ) జనవరి 4 దాకా ఉండుట వలన సంతానం, కుటుంబానికి సంబంధించిన ఖర్చు, స్పెక్యులేషన్, షేర్స్ విషయంలో ముందు చూపుతో వ్యవహరిస్తారు, ఆకస్మిక ధనలాభం కుటుంబం నుంచి, స్థిరాస్తుల నుంచి, ఆదాయం ప్రోత్సాహకరంగా ఉంటుంది. వ్యవసాయానికి సంబంధించిన ఆలోచనలు చేస్తారు. ఉన్నత విద్య నిమిత్తం పిల్లలు దూరంగా వెళతారు, ప్రయాణాలలో జాగ్రత్తలు అవసరం, పౌరుష పదజాలం వలన ఆత్మీయులకి ఇబ్బంది, కంటికి సంబంధించిన వ్యాధులు, కుటుంబ కలహాల వలన ఆత్మీయులు దూరం అగుదురు.

కుజుడు తృతీయ స్థానమైన కుంభరాశిలో ఫిబ్రవరి 12 దాకా వుండుట వలన తోబుట్టువులపై, ఇరుగు పొరుగు, స్నేహితులు సత్సంబంధాల ఇబ్బంది స్థిరాస్తులు, వాహనాలు, విక్రయించడానికి ప్రయత్నం శత్రువులు ముందంజలో వుంటారు. సంతానం పోటీ పరీక్షలో విజయం సాదించి, దూర ప్రాంతాల విద్యకై వెళ్ళే అవకాశము. కొందరికి నూతన ఉపాధి అవకాశాలు. దూర ప్రయాణాలు, తండ్రి శ్రేయోభిలాషులకై ఖర్చు. చికాకులు, అదనపు బాధ్యతలు, నిద్ర లేమి, ఋణాలు తీర్చే ప్రయత్నాలు చేస్తారు. పన్నులు చెల్లిస్తారు వృత్తిపరంగా అననుకూలం, ప్రయాణంలో ప్రమాదములు జరుగును, క్రీడా కారులకు ప్రోత్సాహకరం పోటీలలో విజయావకాశము.

కుజుడు చతుర్థం స్థానమైన మీనరాశిలో ఫిబ్రవరి 12 నుండి వుండుట వలన గృహానికి సంబంధించి, స్థిరాస్తుల అభివృద్ధికై, తల్లి ఆరోగ్యం, భూసంబంధ, అంశాలకై ఖర్చులు పెరుగుతాయి, జీవిత భాగాస్వామికి వ్యాపార భాగస్తులతోను సెటిల్‌మెంట్‌లు స్థిరాస్తులతో వ్యాపారం చేసేవారికి ఖర్చులు అధికం, రియల్ ఎస్టేట్ వారు కొత్త పెట్టుబడులకై ఆలోచించవలసిన సమయం, గృహ మరమ్మత్తులు, పిల్లల విద్యకై అధిక మొత్తం వెచ్చిస్తారు. కుటుంబ సభ్యులతో పేచీలు, వృత్తిపరంగా తోటివారి సహకార లోపము, దూరప్రాంత బదిలీలు, అలసట అనారోగ్యానికి హేతువులు.

## ధనుస్సు రాశి - నెలవారీ ఫలితములు

**ఏప్రిల్ 1-7 :** వివాహ ప్రయత్నాలు ఫలిస్తాయి, వృత్తిలో ప్రోత్సాహకరంగా వుంటుంది. మిత్రులనుండి సహాయ, సహకారాలు, ఇష్టమైన వ్యక్తులని కలుసుకుంటారు, తండ్రి, తల్లి యోగక్షేమ విచారణకు వృత్తిలో మార్పుకి ప్రయత్నాలు, అన్నదమ్ములను ఆదుకుంటారు. ఆర్థిక సమస్యలు పెరుగుతాయి. రావల్సిన ధనము సకాలంలో రాక, ముఖ్యమైన పనులు వాయిదా.

**ఏప్రిల్ 8-15 :** మిత్రుల తోడ్పడుతారు, సహకారము విద్యార్థులు విద్యలో వెనుకంజ, ఆత్మీయులైన వ్యక్తులు దూరము కావటము, వివాహ ప్రయత్నాలు ఫలిస్తాయి, ముఖ్యమైన కార్యక్రమాలు వాయిదాలు, వృత్తిలో కొలిగ్స్, సహకారలోపము, ఇతరుల వేధింపులు, ధనము వృధా, ధనము విషయములో ఇతరుల చేతిలో మోసాలు.

**ఏప్రిల్ 16-22 :** చిన్ననాటి మిత్రుల కలయిక, విద్యపై అశ్రద్ధ, విద్యార్థులకి వృత్తిరీత్యా దూరప్రాంత ప్రయాణాలు, వాహనాల వలన ఇబ్బందులు, ముఖ్యమైన డాక్యుమెంట్స్ పోగొట్టుకోవటము, వృత్తిలో నమ్మకద్రోహము, కంగారు, చికాకులు పెద్దల సహకారములో సమస్యా పరిష్కారము దైవభక్తి పెరగటము.

**ఏప్రిల్ 23-30 :** ఆకస్మిక ధనలాభము, కుటుంబములో శుభకార్యక్రమాలు చెయ్యటము, దగ్గర మిత్రుల సహకారం, విద్యార్థులకి విద్యలో ప్రోత్సాహము, వృత్తిలో సమస్యలు పరిష్కారము, దూరప్రాంత మిత్రుల సహకారము, ఊహించని విధముగా అనారోగ్య సమస్యలలో వైద్యుల సంప్రదింపులు, సరైన నిర్ణయములు లేక వృత్తిలో నష్టాలు.



Dr. Edupuganti Padmaja Rani

**మే 1-7 :** ఆత్మీయులని కలవటము, గృహము అవసరాలకై విలువైన వస్తువులు లభ్యము కావటము, ఋణప్రయత్నాలు ఫలింపు, వృత్తి ప్రోత్సాహకరంగా లేకపోవటము, స్నేహితుల వల్ల మోసాలు, నష్టాలు చెవి వంటి సంబంధ వ్యాధుల వలన ఇబ్బందులు, భార్యభర్తల నడుమ అపోహలు, అపార్ధాలు, విబేధాలు, జాగ్రత్తగా ఉండాలి!

**మే 8-15 :** వృత్తిలో మార్పుకి ప్రయత్నాలు చెయ్యటము, జీవిత భాగస్వామికి అనారోగ్యము, పరిచయంలేని వ్యక్తులతో మోసాలు, తండ్రిగారి పేరు ప్రతిష్టలు పెరగటము, వృత్తిలో ఇతరుల జోక్యములో అసహనమునకు గురికావటము, స్పెక్యులేషన్‌లో నష్టాలు సరైన నిర్ణయాలు లేక ముఖ్యమైన విషయాలు వాయిదా!

**మే 16-22 :** దీర్ఘకాలిక పెట్టుబడులు పెట్టడం, స్థిరాస్తులపై ఆదాయము లభ్యము, కుటుంబ సభ్యుల మధ్య విబేధాలు, కోర్టు సమస్యల వలన చికాకులు, వృత్తి ప్రోత్సాహకరంగా లేకపోవటం, శుభకార్యాలలో పాల్గొనటం, చెడ్డవార్తలు వినటం, వృత్తిలో అసహనము, ఒకరు భాగస్థుల మధ్య విబేధాలు అధికముగా వుండటం.

**మే 23-30 :** అధికారులలో మనస్పర్ధలు, కోర్టు సమస్యల నుంచి పరిష్కారము, నూతన వ్యాపార ఒప్పందాలు చేసుకోవటము, మేధావులైన వ్యక్తుల సలహాలు స్వీకరించటం, దూరప్రాంత ప్రయాణాలు చెయ్యటము, ఇష్టమైన వ్యక్తులని కలుసుకోవటం, మీరు వినోదాలకి, స్వంత అవసరాలకి ధనము వృధా చేసుకోవటము.

**జూన్ 1-7 :** విద్యార్ధులకి దూరప్రాంత ఉద్యోగావకాశాలు, విద్యావకాశాలు, జీవిత భాగస్వామి హోదా పెరగటము, సహోద్యోగుల సమస్యలు పరిష్కారము, అధికార హోదా లభ్యము, వారి పరిచయం లేని వ్యక్తులని నమ్మి మోసపోవటం, అజీర్ణ సంబంధ వ్యాధుల వలన ఇబ్బందులు, పోటీ పరీక్షలలో విజయము సాధించటం.

**జూన్ 8-15 :** వివాహ ప్రయత్నాలు ఫలించటము, వృత్తిలో అభివృద్ధి, తండ్రి తరపు బంధువులతో విబేధాలు, విదేశీ మిత్రుల నుండి ఆర్ధిక సహకారము, తలపెట్టిన ప్రతిపని అతికష్టంగా నెరవేరటము, సరైన నిర్ణయాలు తీసుకోలేక పోవటం, ముఖ్యమైన పనులు వాయిదా పడటము, మేధావులైన వ్యక్తులతో పరిచయాలు పెరగటము.

**జూన్ 16-22 :** ఆకస్మిక ధనలాభము, జీవిత భాగస్వామితో ఎడబాటు, వ్యాపార భాగస్థులు మీపై పట్టు సాధించటము, ఋణ ప్రయత్నాలు ఫలిస్తాయి. స్నేహితులను నమ్మి మోసపోవటం, అత్తవారి తరపు బంధువులతో విరోధాలు, స్థిరాస్తులపై పెట్టుబడులు, నూతన విషయాలు తెలుసుకునే ప్రయత్నాలు, విద్యార్ధులకి ఉన్నత విద్యావకాశాలు.

**జూన్ 23-30 :** స్త్రీలలో విబేధాలు, ఆర్ధిక నష్టము, జీవిత భాగస్వామికి అనారోగ్యము, వృత్తిలో ఆకస్మిక మార్పులు, రావల్సిన ధనము సకాలములో రాకపోవటము, ఋణదాతల నుంచి ఒత్తిడి, అభివృద్ధి ప్రోత్సాహకరంగా లేకపోవటం, అనారోగ్య సమస్యలు వేధించుట, స్పెక్యులేషన్ వ్యాపారము ఆశాజనకంగా లేకపోవటము.

**జూలై 1-7 :** వృత్తిలో అభివృద్ధికి ప్రయత్నాలు, దూరప్రాంతములో వ్యాపార విస్తరణకి ప్రయత్నాలు, బంధువులు, మిత్రుల నుండి ఆర్ధిక సహకారము లభ్యము కావటం, వృత్తిలో ఇతరులపై ఆధిపత్య ప్రయత్నం, నాయకత్వ లక్షణాలు పెరగటము, నమ్మిన వ్యక్తులు మోసము చేయడం, చెడ్డవారితో స్నేహాలు.

**జూలై 8-15 :** వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా లేకపోవటం, సకాలంలో సరైన నిర్ణయాలు తీసుకోలేక పోవటం, వలన వృత్తి వ్యాపారులలో నష్టము, విమర్శలు కూడా ఎదురవ్వటం, జీవిత భాగస్వామికి అధికార హోదా! మిత్రుల సహకారము లభించటము, వృత్తిలో మార్పుకి ప్రయత్నాలు చెయ్యటము.

**జూలై 16-22 :** నూతన ఒప్పందాలు చేసుకోవటము, సంతానములో ఒకరికి ఉద్యోగవకాశములు,



సంపాదనా, ధనాదాయము పెరగటము, వ్యాపారాభివృద్ధికి నూతన భాగస్థులను చేర్చుకోవటము, స్థిరాస్థులపై పెట్టుబడి, వ్యక్తిగత సామర్ధ్యము పెరగటము, ఆర్ధిక సమస్యలనుండి విముక్తి పొందుతారు.

**జూలై 23-30 :** వృత్తి వ్యాపారాలలో అభివృద్ధి, నూతన పరిచయాలు ఏర్పడటము, వృత్తిలో హోదా, ఆదాయము పెరగటము, పిల్లలు ఆర్ధికంగా సహకరించటము, జీవిత భాగస్వామికి నూతన ఉద్యోగ అవకాశాలు, స్థిరాస్థులపై ఆదాయము పెరగటము, సంతానం సంబంధ శుభవార్తలు.

**ఆగస్టు 1-7 :** విద్యార్ధులకి ప్రోత్సాహక గుర్తింపు, ఉన్నత విద్యలో ప్రవేశము, వృత్తిలో ఆదాయము, హోదా, గౌరవము పెరగటము, సంతానము ఆర్ధికంగా సహకరించటం, శుభవార్తలు, భూములు, వ్యవసాయము వలన లాభాలు, కుటుంబంలోని కావల్సిన శుభకార్యాలు, వివాహ ప్రయత్నాలు ఫలించటము.

**ఆగస్టు 8-15 :** ఆకస్మిక ప్రయాణాలు, కుటుంబంలో శుభకార్యాలు జరగటం, విద్యార్ధులకి ఉన్నత విద్యావకాశాలు, వృత్తి వ్యాపార అభివృద్ధికి అధికారుల సహకారము, పరిశోధనా రంగము వారికి గుర్తింపు, నూతన విషయాలు తెలుసుకోవటం, ప్రభుత్వ ప్రోత్సాహం, నిరుద్యోగులకి, స్త్రీలకి ఉద్యోగావకాశములు, తెలివితేటలకి గుర్తింపు.

**ఆగస్టు 16-22 :** ఆత్మీయులైన వ్యక్తుల కలయిక, పిల్లల అభివృద్ధిలో శుభవార్తలు వినటము, జీవిత భాగస్వామికి ఆదాయము పెరగటము, దగ్గర బంధువుల ఇంట శుభకార్యాలలో పాల్గొనటం, కుటుంభం లేని వారికి వివాహాలు నిశ్చయము కావటం, వృత్తిలో ఆకస్మిక అభివృద్ధి, ఆదాయము పెరగటము.

**ఆగస్టు 23-30 :** విద్యార్ధులకి ఉన్నత విద్య ఆటంకాలు, మిత్రుల నుండి రావల్సిన ధనము చేతికి అందటం, పిల్లల అభివృద్ధిలో శుభవార్తలు వినటము, కుటుంబ సభ్యులతో కలసి పుణ్యక్షేత్రాలు, సందర్శనలు చేయటము, తండ్రిగారి వృత్తిలో హోదా, గౌరవము పెరగటము, వృత్తిలో అనవసర వ్యక్తుల జోక్యము వలన ఇబ్బందులు, బంధువుల వలన ఆర్ధిక నష్టము.

**సెప్టెంబర్ 1-7 :** అదనపు ఆదాయానికి కృషి చేస్తారు, టెక్నికల్ రంగం, ఉపాధ్యాయులకి ప్రోత్సాహకరంగా వుంటుంది. తెలివితేటలు ఉపయోగించి ధనసంపాదన వుంటుంది. ఇంట్లో ఎలక్ట్రానిక్ వస్తువుల రిపేరు, వస్తువులు పొందుతారు, సంతానములో ఒకరికి నూతన ఉద్యోగావకాశాలుంటాయి. మీలో ఉన్న ప్రతిభకు సరియైన గుర్తింపు.

**సెప్టెంబర్ 8-15 :** సంతానానికి దూరప్రాంత ఉద్యోగావకాశాలు, వ్యక్తిగత అలవాట్లకు, ధనము వ్యయము, ప్రయాణములో విలువైన వస్తువులు పోగొట్టుకుంటారు. కుటుంబ ఆదాయము పెరుగుతుంది, శుభకార్య ప్రయత్నాలు ఫలిస్తాయి. స్థిరాస్థులకై పెట్టుబడులు పెడతారు. పుణ్య కార్యక్రమాలలో పాల్గొంటారు.

**సెప్టెంబర్ 16-22 :** మీలో ఉన్న ప్రతిభకు సరైన గుర్తింపు ప్రభుత్వాధికారులకి, రాజకీయ నాయకులకి పేరు ప్రతిష్టలు పెరుగుతాయి. అదనపు ఆదాయము కొరకు చేయు ప్రయత్నాలు ఫలిస్తాయి. పిల్లల విద్య కొరకు సంతాన అవసరాలకు ఎక్కువ మొత్తంలో ధనవ్యయము, ఆధ్యాత్మిక ప్రసంగాలు వింటారు. క్రొత్త విషయాలు తెలుసుకుంటారు.

**సెప్టెంబర్ 23-30 :** మీ తెలివితేటలకు తగిన గుర్తింపు వస్తుంది. నూతన ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి, వృత్తిలో హోదా పెరుగుతుంది. అధికారంలోని స్త్రీలలో విబేధాలు వస్తాయి. జీవిత భాగస్వామి ఆదాయము పెరుగుతుంది. నూతన వ్యాపార ఒప్పందాలు చేసుకుంటారు!

**అక్టోబర్ 1-7 :** నూతన ఉత్సాహంతో క్రొత్త కార్యక్రమాలు ప్రారంభము, స్థిరాస్థులకై పెట్టుబడులు, విద్యా చదువుపై శ్రద్ధ తగ్గుతుంది, నూతన వ్యాపార ఒప్పందాలు కలసి వస్తాయి. ఆత్మీయులు దూరము అవుతారు. జీవిత భాగస్వామి ఆదాయము, హోదా పెరుగుతుంది. వృత్తిలో ఇతరుల జోక్యము వలన అసహనము.



Dr Edupuganti Padmaja Rani

**అక్టోబర్ 8-15 :** తల్లిగారి ఆరోగ్య విషయములో జాగ్రత్త అవసరము, రావల్సిన ధనము చేతికి అందుతుంది, బంధుమిత్రుల సహకారముంటుంది. కుటుంబములో శుభకార్యాలు చేస్తారు. ప్రభుత్వోద్యోగులకి అధికారుల వలన చికాకులు, వేధింపులు జీవిత భాగస్వామి నూతన ఉద్యోగ అవకాశాలు.

**అక్టోబర్ 16-22 :** ముఖ్యమైన కార్యక్రమాలు, పనులు వాయిదా భాగస్వాముల వలన విబేధాలు, చికాకులు, సంతానము వలన అధిక ఖర్చులు, ఆధ్యాత్మిక కేంద్రాలు సందర్శన, ఉద్యోగస్తులకి సహోద్యోగుల వలన స్త్రీల వలన ఇబ్బందులు, పేరు ప్రతిష్టలకి భంగముంటుంది. వ్యసనాలకి ధనము వృధా చేస్తారు. గౌరవ ప్రదమైన వ్యక్తుల్ని విమర్శిస్తారు.

**అక్టోబర్ 23-30 :** వ్యక్తిగత సామర్థ్యం పెంపు, నూతన ఉత్సాహంతో క్రొత్త పనులు ప్రారంభము, ఇతరులపై ఆధిపత్య ప్రయత్నాలు, ఋణ ప్రయత్నాలు ఫలిస్తాయి. వృత్తిలో ఆదాయము పెరగటము, వ్యాపారాభివృద్ధికి ప్రయత్నాలు, బ్యాంకింగ్, మేనేజ్‌మెంట్, కళారంగం వారికి నూతన అవకాశాలు.

**నవంబర్ 1-7 :** నిరుద్యోగులకు, స్త్రీలకు నూతన ఉద్యోగ అవకాశాలు, మీలో ఉన్న ప్రతిభకు సరైన గుర్తింపు నూతన వ్యాపార ఒప్పందాలు చేసుకుంటారు, ప్రభుత్వ అధికారుల నుండి ప్రోత్సాహము, కోర్టు సంబంధ సమస్యలు పరిష్కారము, తద్వారా రావల్సిన ధనము చేతికి వస్తుంది.

**నవంబర్ 8-15 :** స్థిరాస్థులు కొనుగోలు చేయు ప్రయత్నాలు ఫలిస్తాయి. పోటీలో విజయము సాధిస్తారు. నిరుద్యోగులకు నూతన ఉపాధి అవకాశాలు, జీవిత భాగస్వామికి హోదా, ఆదాయము పెరుగుదల, వృత్తిలో ఆదాయము పెంపు, భాగస్థుల సహకరింపు, దగ్గర బంధువులకి ఆర్థిక సహాయము చేస్తారు.

**నవంబర్ 16-22 :** ఋణాలు తీర్చే ప్రయత్నము చేస్తారు. వైద్యులకి, ప్లీడర్‌లకి చెల్లించే ఫీజు చెల్లిస్తారు. దూరప్రాంత ఉద్యోగ ప్రయత్నాలు ఫలింపు, ఉద్యోగ నిమిత్తం దూరప్రాంతానికి వెళ్ళాల్సి వస్తుంది. రహస్యంగా చెడ్డ వ్యక్తులని కలిసే ప్రయత్నాలు చేస్తారు.

**నవంబర్ 23-30 :** కుటుంభంలో ఒకరి ఆరోగ్యంకై వైద్యులను సంప్రదిస్తారు. తొందరపాటు నిర్ణయాల వలన ధననష్టము, ఖర్చులు ఎక్కువ ఆదాయము కన్నా జీవిత భాగస్వామి నుండి ఆర్థిక సహాయము పొందుతారు, అధికారులను కలసి విలువైన కానుకలు ఇస్తారు.

**డిసెంబర్ 1-7 :** వ్యక్తిగత సామర్థ్యంతో ధనసంపాదన, సంతానము కుటుంబ అవసరాలకి సహకరింపు, వ్యాపార భాగస్థుల వలన నష్టాలు, విబేధాలు వస్తాయి. ఋణాలు తీర్చే ప్రయత్నాలు చేస్తారు. వృత్తిలో మార్పుకి ప్రయత్నాలు చేస్తారు. ఆదాయము కన్నా ఖర్చులు ఎక్కువ, వృత్తి ప్రోత్సాహకరంగా లేకపోవటం, అన్నీ ఇబ్బందికరంగా వుంటాయి.

**డిసెంబర్ 8-15 :** వ్యక్తిగత అవసరాలకి కావల్సిన సౌకర్యాలు సమకూర్పు. పౌరుష పదజాలంతో ఆత్మీయులు బంధువులను దూరము చేసుకోవటం, స్వంత నిర్ణయాలలో నష్టము ఇంట్లో ముఖ్య కార్యక్రమాలు వాయిదా, అనవసర ప్రయాణాల వలన కాలము, ధనము వృధా! నిరుద్యోగులకి దూరప్రాంత ఉపాధి!

**డిసెంబర్ 16-22 :** వ్యక్తిగత సామర్థ్యం పెంచుకునే విధానము, ప్రభుత్వోద్యోగులకి, మేనేజ్‌మెంట్ వార్కి ప్రోత్సాహకరంగా వుంటుంది. విద్యార్థులు శ్రమకి తగిన ఫలితాన్ని పొందుతారు. క్రొత్త విషయాలు తెలుసుకునే ప్రయత్నాలు, వాక్చాతుర్యంతో ఇతరులపై ఆధిపత్య ప్రయత్నాలు చేస్తారు.

**డిసెంబర్ 23-30 :** స్థిరాస్థులు విక్రయించే ప్రయత్నాలు ఫలింపు కుటుంబ సభ్యుల మధ్య తగాదాల వల్ల మనశ్శాంతి కరువు. ధనవ్యయము స్త్రీల వలన కలుగుతుంది. సంతానము సహకారంలు ఆర్థిక సమస్యలు పరిష్కారము అవుతాయి. నిరుద్యోగులకి ఉద్యోగవకాశాలు, దూరప్రాంతాల్లో విద్యార్థులకి శ్రమకి తగిన గుర్తింపు లభ్యము అవుతాయి.



**జనవరి 2015, 1-7 :** వ్యక్తిగత సామర్థ్యం, హోదా పెరుగుదల, ఇతరులపై ఆధిపత్యం, వృత్తిలో ఆదాయము పెరుగుదల, జీవిత భాగస్వామి సహకారము, కుటుంబ సభ్యుల మధ్య విబేధాలు, దీర్ఘకాలిక పెట్టుబడులు పెడతారు. నివాసగృహము మార్చే ప్రయత్నాలు ఫలిస్తాయి. దగ్గర బంధువులకి ఆర్థిక సహకారము చేస్తారు.

**జనవరి 8-15 :** ప్రభుత్వోద్యోగులు, రాజకీయ నాయకులకి ప్రోత్సాహము, వృత్తి వ్యాపారాలలో ఆదాయము పెంపు, క్రీడాకారులకి పోటీలో విజయం, ప్రభుత్వ గుర్తింపు, నాయకత్వ లక్షణాలు, జీవిత భాగస్వామి హోదా పెరుగుతాయి. కుటుంబంలో శుభకార్యాలు చేస్తారు.

**జనవరి 16-22 :** దూరప్రాంత బంధువులని కలుస్తారు. నిరుద్యోగులకి, స్త్రీలకి నూతన ఉపాధి అవకాశాలు, వృత్తి వ్యాపారాలలో ఆదాయము పెరుగుదల, కుటుంభ సభ్యుల సంఖ్య పెరుగుదల, ఇరుగు, పొరుగుతో సత్సంబంధాలు, పిల్లల అభివృద్ధి ప్రోత్సాహకరంగా వుంటుంది. స్థిరాస్థి అమ్మే ప్రయత్నాలు చేస్తారు.

**జనవరి 23-30 :** కుటుంబ గౌరవము, హోదా పెరుగుతాయి. బంధుమిత్రుల సహకారముంటుంది. గృహనిర్మాణ ప్రయత్నాలు చేస్తారు. వృత్తి వ్యాపారాలలో ఆదాయము బాగుంటుంది. వ్యాపార విస్తరణ ప్రయత్నాలు ఫలిస్తాయి. తండ్రి గారి నుంచి ఆర్థిక సహకారము లభ్యము.

**ఫిబ్రవరి 1-7 :** జీవిత భాగస్వామి హోదా, గుర్తింపు శుభకార్య ప్రయత్నాలు ఫలిస్తాయి. విద్యార్థులు పోటీ పరీక్షలకు విజయము సాధిస్తారు, క్రొత్త విషయాలు తెల్సుకునే ప్రయత్నాలు చేస్తారు. రహస్యంగా చెడ్డ వ్యక్తులని కలుస్తారు. ముఖ్యమైన పనులు వాయిదా పడతాయి.

**ఫిబ్రవరి 8-15 :** స్థిరాస్థులు కొనే ప్రయత్నాలు వాయిదా పడతాయి. వృత్తిలో అభివృద్ధి, ఆదాయము పెరుగుతాయి. తండ్రి తరపు బంధువుల నుండి రావల్సిన ఆదాయము చేతికి వస్తుంది. క్రీడాకారులకి ప్రోత్సాహకరంగా వుంటుంది. ఆత్మీయులతో విరోధాలు, జీవిత భాగస్వామి నుండి కుటుంబానికి ఆర్థిక సహాయం.

**ఫిబ్రవరి 16-22 :** వృత్తిలో ఆదాయము పెంపు, ఆకస్మిక ధనలాభము, చిట్స్, ఇన్సూరెన్స్ మీకు రావలసినది వస్తుంది. రాజకీయ నాయకులు, గవర్నమెంట్ వృత్తుల వారు సహకరిస్తారు. గృహ అవసరాలకి విలువైన వస్తువులు కొంటారు. బంధువులకి ఆర్థికంగా సహకరిస్తారు.

**ఫిబ్రవరి 23-30 :** స్థిరాస్థులకై పెట్టుబడి, నూతన వ్యాపార ఒప్పందాలు కలసి వస్తాయి. నాయకత్వ లక్షణాలు పెరుగుతాయి. స్థిరాస్థులకై తగాదాలు, చికాకులు, ఆధ్యాత్మిక విషయాలు తెలుసుకుంటారు. పుణ్య కార్యక్రమాల పాల్గొనుట, గృహములో శుభకార్యాలలో పాల్గొనటం.

**మార్చి 1-7 :** క్రీడాకారులు, రాజకీయ నాయకులకి ప్రోత్సాహము, నిరుద్యోగులకు దూరంగా ఉద్యోగాలు రావటం, ప్రేమికుల మధ్య ఎడబాటు, తాత్కాలిక చికాకులు, వృత్తిలో ఆదాయము పెంపు, వాహనాల వలన ఇబ్బందులు, అధికారంలో వున్న వ్యక్తులతో పరిచయాలు, అధిక ధనవ్యయము.

**మార్చి 8-15 :** కుటుంభంలో శుభకార్యాలు, ఆధ్యాత్మిక కేంద్రాల సందర్శన, వాని అభివృద్ధికి సహకారము, వృత్తిలో మార్పుకి ప్రయత్నాలు, పిల్లల అభివృద్ధికి ఆందోళన, వ్యక్తిగత అవసరాలు, విందు వినోదాలకి ధనము వ్యయము, వృత్తిలో ఇతరుల జోక్యముతో అసహనము.

**మార్చి 16-22 :** ఆకస్మిక ధనలాభము. వృత్తిలో మార్పుకి ప్రయత్నాలు చెయ్యటము, స్థిరాస్థులపై పెట్టుబడి ప్రయత్నాలు, జీవిత భాగస్వామి సహకారము, ఆత్మీయులకి ఆర్థికసహకారము, గృహమార్పుకి ప్రయత్నాలు.

**పరిహారం** : *సంకటనాశన గణేష స్తోత్రం పారాయణం, ప్రతిరోజు సూర్య నమస్కారం, ఆదివారం నియమంగా ఉండుట, ఆదిత్య హృదయం పారాయణం, దగ్గరలో ఉన్న సూర్య లేదా రామాలయములను సందర్శించుట, 4 మంగళ వారములు హనుమాన్ ఆలయంలో 108 తమల పాకులతో అర్చన,*



Dr. Eduruganti Padmaja Rani

గోవులకు సేవచేయుట, రక్షించుట తండ్రి సమానులైన వారికి గౌరవించుట. లగ్న, చతుర్థస్థానాల్లో, కుజగ్రహ సంచారసమయమున, సుబ్రహ్మణ్య స్వామికి పాలాభిషేకము, హనుమంతునికి ఆకుపూలు, వడమాల వేయుట మంచిది.

**గమనిక :** గోచార రీత్యా రాశి ఫలములు అశుభముగా వుండి, దోషములు వున్నప్పటికీ, మీ జననకాల దశాఫలములు శుభముగా వుంటే రాశి ప్రస్తుత అశుభ ఫలాలు స్వల్పంగా జరుగును. చిన్నచిన్న పరిహారాలు పాటించి శుభఫలితాలను పొందగలరు.

✪ ✪ ✪



## మకర రాశి : ఉత్తరాషాఢ 2,3,4 పాదములు శ్రవణం1,2,3,4 పాదములు ధనిష్ఠ 1,2 పాదము

**ఆదాయం 05 - వ్యయం 05 రాజపూజ్యం 03 - అవమానం 03**

స్వస్తిశ్రీ చాంద్రమాన శ్రీ జయనామ ఉగాది నుండి 18.06.2014 దాకా తృతీయ వ్యయాధిపతియైన గురుడు మిధునరాశిలో షష్ఠమున, అటు తర్వాత కర్కాటక రాశిలో సప్తమ స్థాన సంచారము చేయును. ఇక లగ్న ద్వితీయాధిపతియైన శని నవంబర్ 2 దాకా రాజ్యస్థానమైన తులలో అటు తర్వాత లాభస్థానమైన వృశ్చికములో సంచారం. ఇక రాహు, కేతువులు జూలై 12 దాక రాజ్యస్థానమైన తులలో, చతుర్థస్థానమైన మేషంలోనూ, అటు తర్వాత నవమ, తృతీయ స్థానాలైన కన్య, మీన రాశుల్లో సంచారము చేయును సంవత్సరము అంతా. జూన్ 18 దాకా మిత్రులు, స్నేహితులతో శత్రుత్వం, న్యాయ వైద్యపరమైన ఖర్చులు పెరుగుట, ఋణాల ఒత్తిడి తీర్చుటకై ప్రయత్నాలుంటాయి. అతికష్టంమీద పోటీలో విజయం సాధించగలరు. సంతానం, సోదర సంబంధ ఖర్చులు, సంతాన ఉద్యోగ ప్రయత్నాలకై లంచాలకి ఖర్చు, విలువైన వస్తువులు చేజారటం, కోర్టు తీర్పులు అననుకూలం. శత్రువులు ముందంజ, అనారోగ్య సమస్యలు బాధిస్తాయి. వాత సంబంధ, చక్కెర వ్యాధులకి అవకాశాలున్నాయి. లిటిగేషన్స్, ధనం కోల్పోవటం, అనుకోని ఆపదలు, చేసిన ప్రయత్నాలలో విఫలం, సమయానికి ఆహారం అందకుండా ఇబ్బందులు, మానసిక అశాంతి, ఊబకాయం, నేరారోపణకి గురి అవ్వటం. వాహన చోదకులు అప్రమత్తంగా వుండాలి. వృత్తి మార్పు, అధికారుల వేధింపులు, శ్రమకితగ్గ ప్రతిఫలము లేకపోవటం, అదనపు బాధ్యతల స్వీకరణ, వృత్తి మార్పుకై ఉబలాటపడటం, బదిలీలు, మంచికర్మలు చేయటం, సమీపాన ఉన్న క్షేత్ర సందర్శన, సేవా కార్యక్రమాలలో పాల్గొనటం, మిత్రులకి మాట సాయంతో మన ద్వారా ఉద్యోగం లభ్యం. మిత్రులకు, దగ్గర ప్రయాణాలకు, వాహనాలకి, గృహ నిర్మాణాలకి, తల్లిగారి ఆరోగ్యానికి ఖర్చులు, గృహ అవసరాలకై కొత్త వస్తువులు సేకరణ. లీగల్, ఋణాలకి ఖర్చు, ఇన్‌స్టాల్‌మెంట్స్, పిల్లల ఫీజులు చెల్లించటం, భార్య సహకారంతో అతికష్టంగా కట్టడం జరుగుతుంది. తనకోసం స్వంత ఖర్చులుంటాయి. చేతిలో ధనం లేకున్నా ధనం బాగా ఖర్చు చేయాల్సి వస్తుంది. వృత్తిపరంగా ప్రమోషన్స్, అభివృద్ధి వాయిదా పడతాయి. జూన్ 18 తరువాత నుండి గురు సప్తమ స్థానమైన కర్కాటకరాశి (ఉచ్ఛ)లో ప్రవేశించుట వలన భార్యతో ఎడబాటు, వృత్తిపరంగా వ్యాపార భాగస్వాములు విడిపోవటం, గతంలో ఒప్పందాలు రద్దు అవ్వటం, అన్నదమ్ములు, చిన్ననాటి స్నేహితులు దూరంగా వెళ్ళటం, వివాహ ప్రయత్నాలు వాయిదా, దాంపత్య సుఖంలో దంపతులకు అవరోధాలు. జ్ఞాపకశక్తి తగ్గటం, నిద్రలేమి, బంధువుల వ్యతిరేకత, ప్రయాణాల్లో ఇక్కట్లు, శత్రువుల చేతిలో పరాజయం, శుభకార్యాలు వాయిదా పడటం. కొనుగోలు, అమ్మకాలలో నష్టాలు చవిచూడటం, దూరప్రాంత నివాసము ఇతరుల తప్పు ఎంచటం, ద్వితీయ సంతానానికి ఇబ్బంది, కుటుంబ సంబంధాలలో దూరప్రాంత మిత్రులు, అన్నదమ్ములవలన ఆర్థికపరమైన సహకారం, పార్టనర్ విభేదాలు, గతంలో అగ్రిమెంట్స్ రద్దు కావటం వల్ల ధనం చేతికి వస్తుంది. శ్రేయోభిలాషుల నుండి శుభవార్తలు వింటారు. మధ్యవర్తిగా వ్యవహరించటం, సమస్యల పరిష్కారం వలన, సమయస్ఫూర్తి వలన కూడ లాభం వస్తుంది. బయటవారు ప్రతిభను



గుర్తిస్తారు. దానివలన స్వంత ప్రాంతంలోనేకాక వేరేచోట ధన సంపాదనకి అవకాశాలు తాత్కాలికంగా ఎక్కువగా ఉంటాయి. భార్య తరపు బంధువుల సహకారంతో ఆదాయం పెరుగుతుంది. పాడిపరిశ్రమ, మినరల్ వాటర్, రెస్టారెంట్, కన్‌స్ట్రక్షన్ కంపెనీ వారికి లాభం ఉంటుంది. వ్యక్తిగతంగా ప్రోత్సాహానికి, అభివృద్ధికి బంధుమిత్రుల సహకారం తీసుకొని కృషిచేస్తారు. మిత్రులతో అవగాహనాలోపం, సన్నిహితులతో ఒప్పందాలు, సత్సంబంధాలు రద్దు, ప్రయాణాలు కూడ రద్దు. తోడబుట్టినవారు దూరప్రాంతాలకి వెళ్ళడం, ప్రతిభ, సమయస్ఫూర్తికి ఉపయోగం లేకపోవటం, పోటీ, జ్ఞాపకశక్తి తగ్గటం, నైపుణ్యాలు నశించటం, సరియైన నిర్ణయాలు తీసుకోలేకపోవటం, తోడబుట్టిన వారికి సంతానలాభం, గుర్తింపు, శుభకార్యాలు, వృత్తి, సంఘంలో పేరు ప్రతిష్టలు అన్ని శుభకార్యాలలో పాలుపంచుకోవటం, భారీమొత్తంలో కానుకలు ఇవ్వటానికై ఖర్చులు. శని రాజ్య స్థానమైన తులారాశి (ఉచ్ఛ)లో నవంబర్ 2 దాకా ఉండటంవలన స్వయంకృషితో అభివృద్ధి రాహువుతో కలిసి వుండటంచే (జూలై 12 దాకా) పెద్ద సంస్థలలో ఉద్యోగ అవకాశాలు, భారీపరిశ్రమలు, సినిరంగాలు, మెడికలె మొ॥న వాటిలో స్వయంకృషితో చేపట్టిన వ్యాపార అభివృద్ధికి ప్రయత్నాలు, కుటుంబ సంబంధ వ్యాపారాన్ని సైతం అభివృద్ధి చెయ్యటం, ఇతరుల మాయకి, ప్రలోభాలకి లొంగటం వల్ల వృత్తి వ్యాపారాలకి భంగం కలుగుతుంది. పతనం కాకుండా జాగ్రత్తపడాలి. కుటుంబసభ్యులు ధనం పెట్టుబడ్డి పెట్టే అవకాశాలున్నాయి. స్థిరాస్తి అభివృద్ధికి ప్రయత్నాలు చేస్తారు. వ్యక్తిగత సౌకర్యాలు తగ్గుతాయి. దూరప్రాంత వృత్తి ప్రయత్నాలు ఫలిస్తాయి. కుటుంబానికి దూరంగా ఉండే సూచనలు. వృత్తిలో సౌకర్యాలు పెరుగుతాయి. స్వంతంగా సేకరించిన ధనంతో వాహనాలు కొనుక్కోవటం, మాతృవర్గీయులకి సహకారం, స్థిరాస్తుల సంపాదన, పిల్లల విద్య నిమిత్తం ఖర్చులు పెరగటం, వ్యాపార అవసరాలకి స్వంత ఆస్తులు స్థిరాస్తి పెట్టుబడిదారులకి, అపార్ట్‌మెంట్స్‌వారికి, రియల్ ఎస్టేట్ వారికి అనుకూలంగా ఉంటుంది. స్కూల్స్, రెస్టారెంట్స్, బార్స్ వారికి బాగుంటుంది. తల్లిగారి సహకారంతో స్థిరాస్తులు పెట్టుబడితో చేసే వ్యాపారాలు బాగుంటాయి. ప్రయత్నాలు ఫలిస్తాయి. పార్ట్‌నర్స్, భార్య వర్గీయుల వారి పెట్టుబడి సహకారం వృత్తిలోనూ వ్యాపార అభివృద్ధిలోను పెరుగుతుంది. వ్యాపార విస్తరణ, దూరప్రాంతాలలో ఉంటుంది. అన్నిరకాలుగా కష్టపడి పనిచేసే వారికి కష్టానికి తగిన ప్రతిఫలము లభిస్తుంది. రాహువు కలిసి ఉండటం వలన భారీఎత్తున చేస్తారు. విదేశీ సంస్థలు, విదేశీయుల సహకారం, నూతన యంత్రాలు, కంప్యూటర్లు పెద్ద పెద్ద యంత్రాలు విదేశీ సహకారం, విదేశీ ద్రవ్యం మొ॥న వాటివల్ల అభివృద్ధి ఉంటుంది. ఎంత అభివృద్ధి ఉన్నా అంత జాగ్రత్తగా ఉండాలి. అదనుచూసి పతనం చెందించే మోసగాళ్ళు పక్కనే ఉండే అవకాశము ఉన్నాయి. ప్రతి విషయంలో అప్రమత్తంగా వ్యవహరించే ఆవశ్యకత ఉంది. నవంబర్ 2 తర్వాత నుండి సంవత్సరాంతము వరకు శని లాభస్థానమైన వృశ్చికరాశిలో ప్రవేశించటం వలన వ్యక్తిగత అభివృద్ధి, పేరు ప్రతిష్టలు, స్వయంకృషితో ఆదాయం, కుటుంబ సభ్యుల సహకారం ఉత్సాహంగా ప్రోత్సహకరంగా ఉంటాయి. రాబోయే అవసరాలని దృష్టిలో పెట్టుకుని దీర్ఘకాలిక పెట్టుబడులు, ధనం దాయటం, కుటుంబం స్టేటస్ పెరుగుతుంది. సంతానం ఆర్థిక అవసరాలు, వారికై మంచి నిర్ణయాలు తగిన ఫలితాలుంటాయి. పిల్లలు విద్యాపరంగా రాణిస్తారు. స్పెక్యులేషన్ బాగుంటుంది. మేధావుల సలహాలు స్వీకరిస్తారు. ఇష్టమైన వ్యక్తులు దగ్గరవ్వటం, మనసులోని కోరికలు నెరవేరటం, వినోద, విచిత్ర వస్తువుల సేకరణ, నూతన అలంకార వస్తువులు సమకూర్చుకుంటారు. మిత్రుల కలయిక, విందు వినోదాలలో పాల్గొనటం, షేర్స్‌లో ఇన్వెస్ట్‌మెంట్స్, భార్యకు కావలసిన అవసరాలు సమకూరుస్తారు. భార్య నుండి, కుటుంబసభ్యుల నుండి ఆకస్మిక ధనలాభం, ఇన్స్యూరెన్స్ కట్టడం, డిపాజిట్స్, కొన్ని సందర్భాలలో స్వయంకృతాపరాధం వల్ల పేరు ప్రతిష్టలకి భంగం, అవమానాలు. మనసుకి నచ్చిన వారిని మన ప్రవర్తనతో బాధపెట్టడం వలన వారు దూరం కావటం, గుప్త ధనం లభించటం జరుగుతుంది. జూలై 12 దాకా రాహువు రాజ్యస్థానమైన తులారాశియందు, కేతువు చతుర్థ స్థానమైన మేషరాశియందు సంచారము చేయును.

నూతన వ్యాపారం ప్రారంభానికి మిత్రుల సహకారము, వ్యాపార అభివృద్ధికి ఋణం లభిస్తుంది. వృత్తిలో బాధ్యతలు పెరుగుతాయి. ధనం లేకపోవటం, తండ్రిగారి ఆదాయ అభివృద్ధి, వృత్తిలో ఇతరుల జోక్యం, అక్రమంగా ఆర్జించే వారికి ఆదాయం పెరుగును. మంచి కార్యక్రమానికి ఆటంకాలు, వృత్తి వ్యాపారాలలో ఉత్సాహం తగ్గదల, మానసిక అశాంతి, కుటుంబంలో వ్యక్తికి ఉపాధి నిమిత్తం దూరం



Dr. Edupuganti Padmaja Rani

కావటం, న్యాయపరమైన సమస్యలు పరిష్కారము. కంప్యూటర్, వైద్యం, నటన, టెలివిజన్, కళ, న్యాయ సంబంధ వృత్తులవారికి మంచి అవకాశము. పేరు ప్రతిష్టలు, సేవకుల సహకారము, గుర్తింపు ఏర్పడతాయి. జీవితంపై భయము, నిరాశ, నిస్పృహ, స్వంత ఇంటికి తల్లి ప్రేమకు దూరము. సుఖాలపై విరక్తి, విరాళాలు, గుప్తదానాలు. స్థిరాస్తులు వ్రాసేయడం. అలంకరణపై విముఖత, డిప్రెషన్, విద్యపై అనాసక్తి, నిద్రలేమి, భ్రాంతి, చెడు వార్తలు విస్మయానికి గురి అవటం, పిల్లల చదువురీత్యా హాస్టలులో వుండటం, ఇంటికి దూరంగా వెళ్ళే అవకాశాలు. విదేశ గమనం, పెద్దలు, గురువులని విమర్శించటం, మంచి వ్యక్తులని దూరంగా ఉంచటం, మంచిమాటను పెడచెవిన పెట్టడం, వ్యక్తిగత సంతోషంకోసం విలాసవంతమైన ప్రయాణాలు, ఖర్చులు, అక్కరలేని పనులలో జోక్యం, ఇతరులకి అడగకుండానే పనులు చక్కబెట్టడం, వితండవాదం, ఆధిపత్యానికి ప్రయత్నం, ఆత్మవిశ్వాసం పెరగటం. వ్యసనాలపై ఆసక్తి, అన్యవ్యక్తుల పరిచయాలు, మంచివారిని విమర్శించటం, వ్యక్తిగత స్వార్థం పెరిగే సూచనలు. వాక్కు ఇబ్బందులు ఎదురౌతాయి. కాబట్టి అన్నీ ఆచితూచి అడుగులు వేయటం మంచిది. స్థాయితగని వారితో పరిచయం, మనసుకి నచ్చిన వాళ్ళు దూరం కావటం, సరియైన నిర్ణయాలు తీసుకోకపోవటం, ఉన్నతవిద్య భంగం. మోసగాళ్ళ చేతిలో ఇబ్బందులు, ఉపాసనామంత్రశాస్త్రముపై ఆసక్తి మీద సలహాల వలన ఇతరులకి నష్టం. మీనరాశిలో కేతువు వలన అన్నదమ్ములు, స్నేహితుల మధ్య అపార్థాలు, విడిపోవటం, సంబంధ బాంధవ్యాలు దెబ్బతినటం, అపార్థాలు, దగ్గర ప్రయాణాలలో ఇబ్బందులు, ధైర్యం సన్నగిల్లడం, వనవాసాలు, చిన్నవృత్తిలో ప్రవేశించటం.

చతుర్థ లాభాధిపతి కుజుడు నవమస్థానమైన కన్యరాశిలో జూలై 13 దాకా ఉండుట వలన దూర ప్రాంత ప్రయాణాలు, ఉన్నత విద్య తల్లి తండ్రులకి సంబంధించిన ఖర్చులు, గృహ మరమ్మత్తులకి, వాహనాలు మార్చడానికి ఖర్చులు, స్థిరాస్తులపై పెట్టుబడి, తండ్రిగారి సహకారము పెరుగుతుంది. గతంలో మనస్పర్థలు సోదరులు, మిత్రులతో తొలగుతాయి. అన్నదమ్ముల అభివృద్ధికై సహకరిస్తారు, సొంత ఇల్లు సొంత ఊరిపై మమకారము పెరుగుతుంది. స్వగ్రామమంలో పేరు, ప్రతిష్ట పెరుగుతాయి. తల్లిగారికి, జనాలకి సహకరించె పనులు చేస్తారు.

కుజుడు దశమ స్థానమైన తులారాశిలో సెప్టెంబర్ 14 దాకా ఉండుట వలన తల్లిగారితో సత్సంబంధాలు మెరుగుపడతాయి వ్యక్తిగత పోటీ ధైర్య సాహసాలు, పౌరుషం పెరుగుతాయి. వృత్తి పరంగా పని భారం పెరుగుతుంది, మంచి అవకాశాలు ఆదాయం పెరుగుతుంది. పనులు వేగవంతం, ప్రతిభకు గుర్తింపు, అదనపు సంపాదన చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. గృహ ఆదాయం స్థిరాస్థి మార్పిడికై చేసే ప్రయత్నాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. సంతానానికి వృత్తిరీత్యా దూరంగా వెళ్ళే అవకాశము నూతన నిర్మాణాల కోసం ప్రయత్నాలు.

కుజుడు లాభస్థానమైన వృశ్చిక రాశిలో (స్వక్షేత్రం) అక్టోబర్ 18 దాకా ఉండుట వలన వృత్తి పరమైన లాభం వుంటుంది. ఆశించిన వృత్తిలో ప్రవేశము, కుటుంబ వ్యక్తుల సహకారము, తల్లికి స్థిరాస్తుల మార్పు, ఆదాయము పెరుగుదల, సేవకుల సహకారము, సంతానానికి వృత్తి పరంగా అభివృద్ధి ఆలోచనలు ఫలిస్తాయి. తల్లిగారి ప్రోత్సాహంతో లాభసాటి నిర్ణయాలు, పోటీ పరీక్షలలో విజయం. పోలీస్, వైద్య వృత్తుల వారికి ప్రోత్సాహం ఋణాలు తీరుస్తారు, వృత్తి పరంగా శ్రమకు తగిన ప్రతిఫలము లభిస్తుంది.

కుజుడు వ్యయస్థానమైన ధనుస్సులో నవంబర్ 27 దాకా సోదరులు, మిత్రులు సంబంధించిన ఋణాలు తీర్చటం. మెడికల్ బిల్స్, ఇన్‌స్టాల్‌మెంట్స్ కట్టడం, స్థిరాస్థి కొనుగోలు ప్రయత్నాలు అన్నదమ్ములకి ఆర్థిక సహాయం అందించటం, ఋణాలు తీర్చటం, శత్రువులపై కేసులు వేయటం, పెట్టుబడులకి అవకాశము, కొన్ని అనవసరమైన ఖర్చులు కూడా ఎక్కువగా ఉంటాయి. భాగస్వాములతో లిటికేషన్ సెటిల్ మెంట్స్. జీవిత భాగస్వామికి, సోదరులకి వైద్యపరమైన ఖర్చు ఆకస్మిక నిర్ణయాలు.

కుజుడు మకరరాశిలో (ఉచ్ఛ)లో జనవరి 4 దాకా ఉండుట వలన ఉత్సాహంగా చరుకుగా ధైర్యంగా ఉంటారు. నిర్ణయాలు వేగంగా తీసుకుంటారు. ఎలక్ట్రిక్ పదునైన వస్తువులు, శస్త్రములు మొదలైన వాటికి దూరంగా వుండటం మంచిది, వాహన చోదకులు ప్రయాణ సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలి, స్థిరాస్తులపై పెట్టుబడులు పెరుగుతాయి, నూతన వాహన, గృహనిర్మాణ ప్రయత్నాలు ఫలిస్తాయి,



భాగస్వాములతో విభేధాలు పరిష్కారము, జీవిత భాగస్వామికి ఆకస్మిక లాభాలు, అనుకూలమైన సేవకులు, ఆకస్మిక ధన లాభాలు, రియల్ ఎస్టేట్ రంగం వారికి అనుకూలం, ఇతరులపై పట్టు పేరు ప్రతిష్టలు పెరగటం, కోర్టు తీర్పులు అనుకూలం, తల్లిగారి స్థిరాస్తులపై ఆదాయం పెరగటం.

కుజుడు కుంభరాశిలో ఫిబ్రవరి 12 దాకా ఉండుట వలన స్థిరాస్తి మార్పుకై ప్రయత్నాలు, పాతవి మార్చే కొత్తవి మొదలు పెట్టడం, భూ, గృహ, స్థిరాస్తులపై ఆదాయము, తల్లి నుండి ఆర్థిక సహకారము, ప్రోత్సాహం పిల్లలకి ఉన్నత విద్య స్కాలర్ షిప్స్ అందుతాయి. సొంత తెలివి తేటలతో వ్యవసాయ అభివృద్ధి సంతాన సంబంధ శుభవార్తలు, స్పెక్యులేషన్ లభించటం, ఆకస్మిక ధన ఆదాయం, స్థిరాస్తిపై పెట్టుబడి చేసే వ్యాపారాలు అనుకూలం, వ్యక్తిగతంగా కుటుంబ సభ్యుల హోదా ప్రతిష్ట పెరగటం, ఆత్మీయుల మధ్య మాట చలామణి.

కుజుడు మీనరాశి ప్రవేశం వలన 12 ఫిబ్రవరి నుండి తోబుట్టువులతో సంబంధాలు ఆశాజనకంగా ఉంటాయి. క్రీడారంగంవారికి విజయం, పనులలో ఉత్సాహం స్థిరాస్తులు, వాహనాలు విక్రయించుట వల్ల లాభం, న్యాయ సంబంధ తీర్పులు అనుకూలం, రోగాలు, ఋణాల నుంచి విముక్తి, శత్రువులపై పట్టు, తల్లితండ్రులు, శ్రేయోభిలాషుల సహకార లాభం, ఉన్నత విద్యలో ప్రవేశం, వృత్తిలో లాభం, అనుకూలమైన మార్పులు, మాట చలామణి, వృత్తిలో అదనపు బాధ్యతల వల్ల ఆదాయం పెరగటం, వృత్తి పరమైన వాహనము లభించటం.

## మకర రాశి - నెలవారీ ఫలితములు

**ఏప్రిల్ 1-7 :** కుటుంబంలో శుభకార్యాలు, బాకీలు వసూలు, తల్లి తరపు బంధువుల సహకారము, పోటీ పరీక్షలలో విజయము, వాహనాలతో ఇబ్బందులు, వృత్తిలో అభివృద్ధి, అపనిందలు, సంబంధంలేని సమస్యలలో ఇరుక్కోవటం, వాక్చాతుర్యంతో సమస్యలు పరిష్కారాలు అవుతాయి. సమయస్ఫూర్తితో అధిగమిస్తారు.

**ఏప్రిల్ 8-15 :** వ్యక్తిగత అభివృద్ధి. నూతన ఉద్యోగ అవకాశాలు, వృత్తిలో అదనపు ఆదాయము, ప్రభుత్వోద్యోగులు రాజకీయ నాయకులతో పరిచయాలు, ముఖ్యమైన పనులు వాయిదా పడటముంటుంది. స్థిరాస్తులు ఆలోచనలు, విద్యార్థులకి విద్యలో ఆటంకాలు, అభివృద్ధి లేకపోవటం. స్థిరాస్తి కొనుగోలు ప్రయత్నాలు వాయిదాపడటం.

**ఏప్రిల్ 16-22 :** దగ్గర బంధువులతో విరోధాలు. ఒప్పందాలు రద్దు. శుభకార్య ప్రయత్నాలు ఫలిస్తాయి. వృత్తిలో మార్పులు, ఆకస్మిక ధనలాభం. వృత్తిరీత్యా దూరప్రాంత ప్రయాణాలుంటాయి. విద్యార్థులకి విద్యలో అనుకోని ఆటంకాలు. ప్రచురణలు, పుస్తకాలు, ప్రింటింగ్‌లు, ప్రయాణాలలో ఇబ్బందులు అలసటకి గురిచేస్తాయి.

**ఏప్రిల్ 23-30 :** కుటుంబ అవసరాలకి భర్తనుండి ఆర్థిక సహకారము. కుటుంబంలో స్త్రీల మధ్య విభేదాలు. వృత్తిలో నిందలు, పుణ్యక్షేత్ర సందర్శనలు. గృహము మారే ప్రయత్నాలు ఫలింపు. శుభకార్యాలు వింటారు. పిల్లల నుండి ఆర్థిక సహకారము. అనారోగ్య సమస్యలు, వైద్య, ఆరోగ్యము గురించి ఖర్చులు.

**మే 1-7 :** వృత్తిలో మార్పులు అభివృద్ధి. బంధువులతో కోర్టు సమస్యలుంటాయి. విద్యార్థులకి దూరప్రాంత ఉన్నత విద్యావకాశాలు. అధికారములో ఉన్న స్త్రీల సహకారము. జీవితభాగస్వామికి వృత్తిలో అభివృద్ధి. సంతానము విషయములో శుభవార్తలు.

**మే 8-15 :** గృహములో విలువైన వస్తువులు పోతాయి. కంప్యూటర్, ఫైనాన్స్, బ్యాంకింగ్ వారికి నూతన ఉద్యోగ అవకాశాలు. స్థిరాస్తుల విలువ పెరిగి వాటిపై ఆదాయము లభ్యము. విద్యార్థుల జ్ఞాపకశక్తి పెరిగి గుర్తింపు. న్యాయవాదుల, వైద్యుల ఫీజులు చెల్లిస్తారు.

**మే 16-22 :** వృత్తిరీత్యా జీవితభాగస్వామి దూర ప్రయాణాలు. భార్యాభర్తల మధ్య తాత్కాలిక



Dr Edupuganti Padmaja Rani

ఎడబాటు, అధికారములో ఉన్న స్త్రీల పరిచయాలు, వారినుండి సహకారము. విద్యార్థులు చదువులో ముందంజ. సంతానంలో ఒకరి విద్య, ఉద్యోగావకాశాలు, వృత్తిలో అభివృద్ధి, ఆనందకరంగా ఉండే వాతావరణము.

**మే 23-30 :** వృత్తిలో ఆకస్మిక మార్పులు. నిందలు, కోర్టు సమస్యలు రాజీకి ప్రయత్నాలు, ఋణాలు చెల్లించే ప్రయత్నము చేస్తారు. స్త్రీలకి అనారోగ్య సమస్యలు, వాహనలాభము, అజీర్ణ సంబంధ సమస్యలు. దగ్గర ఉన్న దేవాలయ, పుణ్యక్షేత్రాలు సందర్శించే యోచనలుంటాయి.

**జూన్ 1-7 :** వృత్తిలో ఇతరుల జోక్యంవలన ఇబ్బందులు. టి.వి., సినీరంగం వారికి నూతన అవకాశాలు. గృహ అవసరాలకి విలువైన వస్తువుల సేకరణ. గురువులు, స్నేహితుల సమస్యలు పరిష్కారము. ముఖ్యమైన పనులు వారము చివరలో వాయిదా పడతాయి.

**జూన్ 8-15 :** నిరుద్యోగులకి దూరప్రాంత ఉద్యోగ అవకాశాలు. సేవాకార్యక్రమములో పాల్గొనటం, స్త్రీలకి నూతన ఉద్యోగ అవకాశాలు, కుటుంబసభ్యుల మధ్య విభేదాలు, అనారోగ్య సమస్యలు, వృత్తిలో సహ ఉద్యోగుల వేధింపులు, చికాకులు, వాహనము వలన ఇబ్బందులు.

**జూన్ 16-22 :** నూతన ఉత్సాహంతో కొత్త కార్యక్రమాల ప్రారంభింపు, వృత్తిరీత్యా ప్రయాణాలు చేస్తారు. అధికారుల సహకారముతో కోర్టు సమస్యలు పరిష్కారము. శత్రువులపై విజయము. నిరుద్యోగులకి ఉద్యోగ అవకాశాలు. గృహ అవసరాలకి విలువైన వస్తువుల సేకరణ. పేరు ప్రతిష్టలు పెరుగుతాయి. తండ్రిగారి వృత్తిలో హోదా పెరుగుదల.

**జూన్ 23-30 :** అనారోగ్య సమస్యల నుండి విముక్తి. జీవితభాగస్వామికి తాత్కాలిక ఎడబాటు. ప్రేమికులు వివాహ విషయములో ఒక అంగీకారానికి రావటం. నూతన పరిచయాలు. దూరప్రాంత ఉద్యోగ ప్రయత్నాలు ఫలింపు. స్థిరాస్తులు అమ్మే ప్రయత్నాలు చేస్తారు. దూరప్రాంత నివాస ఆలోచనలు.

**జూలై 1-7 :** కళాకారులకి ఉత్సాహం, ప్రోత్సాహం, టాలెంట్‌కి తగిన అవకాశాలు, నిరుద్యోగులకి పోటీ పరీక్షలలో విజయము. బంధువులతో రాజీ పడటం. వారం మధ్యలో ముఖ్యమైన పనులు వాయిదా పడటం, గృహము మారే ప్రయత్నము. ఇష్టమైన వ్యక్తులని కలుసుకోవటం.

**జూలై 8-15 :** జీవిత భాగస్వామికి వృత్తిలో అభివృద్ధి. కుటుంబంలో స్త్రీల మధ్య విభేదాలు. వ్యక్తిగత అవసరాలకి, విందువినోదాలకి ధనవ్యయము. స్థిరాస్తుల క్రయవిక్రయాలలో లాభము. ప్రభుత్వ ఉద్యోగులు, లాయర్లకి గుర్తింపు, అదనపు ఆదాయము.

**జూలై 16-22 :** రియల్ ఎస్టేట్ వారికి ప్రోత్సాహకరంగా ఉంటుంది. వృత్తిలో పోటీ పెరుగుతుంది. భార్య తరపు బంధువులతో విరోధాలు. విదేశీ ప్రయత్నాలు ఫలిస్తాయి. వృత్తిలో సహోద్యోగుల నుండి చికాకులు. తల్లిగారికి అనారోగ్యము. ఇరుగుపొరుగులతో సత్సంబంధాలు దెబ్బతింటాయి.

**జూలై 23-30 :** క్రీడాకారుల ప్రోత్సాహకరంగా ఉంటుంది. వృత్తిలో సహోద్యోగులపై పెత్తనము చెలాయిస్తారు. గృహములో విలువైన వస్తువులు పోవటం, శత్రువుల వలన ధననష్టముంటుంది. విద్యార్థులకి ఉన్నతవిద్యకై చేయు ప్రయత్నాలు వాయిదా పడతాయి.

**ఆగస్ట్ 1-7 :** నూతన భాగస్వామ్య ఒప్పందాలు, జీవితభాగస్వామికి విదేశీ అవకాశము. వారి ప్రవర్తన, అలవాట్లలో మార్పులు. రియల్ ఎస్టేట్, బ్యాంకింగ్, పోలీస్ డిపార్ట్‌మెంట్‌లోని వారికి గుర్తింపు, ప్రోత్సాహము. క్రీడాకారులకి నూతన అవకాశాలు. పోటీలో విజయము. శ్రమకు తగిన ఫలితాలు దక్కుతాయి.

**ఆగస్ట్ 8-15 :** ప్రేమికులు వివాహ విషయములో ఒక అంగీకారానికి రావటం. నూతన వ్యాపార ఒప్పందాలు చేసుకోవటం. తండ్రిగారికి వృత్తిలో అభివృద్ధి. వారి ఆదాయము పెరగటం. శుభకార్య ప్రయత్నాలు ఫలింపు. కుటుంబ అవసరాలు జీవితభాగస్వామి సహకారము పెరుగుతుంది.

**ఆగస్ట్ 16-22 :** పరిశోధకులకి, విద్యార్థులకి కృషికి తగిన గుర్తింపు. నూతన విషయాలు కనుక్కోవటం, ప్రభుత్వం నుండి ప్రోత్సాహముంటుంది. దూరప్రాంత ఉద్యోగ అవకాశాలు. వివాహ ప్రయత్నాలు



ఫలింపు. అనారోగ్య సమస్యలనుండి విముక్తి. స్థిరాస్తుల అభివృద్ధికి ప్రయత్నాలు చేస్తారు.

**ఆగస్ట్ 23-30 :** ఆకస్మిక ధనలాభముంటుంది. వృత్తిలో అభివృద్ధి. ఋణ ప్రయత్నాలు ఫలిస్తాయి. విద్యార్థులు ఉన్నతవిద్యకై దూరప్రాంతానికి వెళ్ళే ప్రయత్నాలు ఫలిస్తాయి. ప్రేమికులు వివాహ విషయములో ఒక చక్కని అంగీకారానికి వస్తారు. ముఖ్యమైన పనులు వాయిదా పడతాయి.

**సెప్టెంబర్ 1-7 :** కోర్టు సమస్యల నుండి విముక్తి. జీవితభాగస్వామి సహకారము. అనారోగ్య సమస్యలు. స్థిరాస్తుల విలువలు పెరిగి వానికై ఆదాయము లభ్యము. వ్యాపార ఒప్పందాలు రద్దు. వృత్తిలో పోటీ సమర్థవంతంగా ఎదుర్కోటం, అధికార హోదా లభ్యము.

**సెప్టెంబర్ 8-15 :** కుటుంబంలో శుభకార్యాలు. తల్లి తరపు బంధువుల సహకారము. స్థిరాస్తులపై ఆదాయము లభ్యము. తండ్రిగారి అనారోగ్య సమస్యలుంటాయి. కుటుంబంలో ఒక వ్యక్తికి ఉద్యోగావకాశాలు విద్యార్థులకి దూరప్రాంత విద్యావకాశాలు లభిస్తాయి.

**సెప్టెంబర్ 16-22 :** విద్యార్థులకి శ్రమకి తగిన గుర్తింపు. గృహ నిర్మాణముకై చేయు ప్రయత్నాలు ఫలింపు. అధికారంలోవున్న వ్యక్తులతో విరోధాలు. వృత్తిలో తాత్కాలిక అభివృద్ధి. వ్యవసాయదారులకి ప్రోత్సాహంగా ఉంటుంది. వ్యాపార భాగస్తులతో విభేదాలు వస్తాయి.

**సెప్టెంబర్ 23-30 :** స్థిరాస్తుల విలువ పెరిగి ఆదాయము లభ్యము. అధికారంలో ఉన్న వ్యక్తులని కలవటం, వ్యక్తిగత ప్రయత్నంతో సమస్యలు పరిష్కారము. క్రొత్త విషయాలు తెల్సుకోవటం. నూతన వ్యాపార ప్రయత్నాలు ఫలించుట. వృత్తిలో నూతన సేవకులని నియమించుకోవటం, స్నేహితులతో విరోధాలు అకారణంగా.

**అక్టోబర్ 1-7 :** జీవితభాగస్వామి వలన ఆర్థిక నష్టము. వృత్తిలో అధికారుల సహకారము. అదనపు ఆదాయానికి చేయు ప్రయత్నాలు ఫలిస్తాయి. బ్యాంకింగ్ రంగము వారికి, ఉపాధ్యాయులకి నూతన ఉద్యోగ అవకాశాలు. స్త్రీలకి అనారోగ్యములు, పోటీలో విజయము సాధిస్తారు.

**అక్టోబర్ 8-15 :** వృత్తిలో అభివృద్ధి. అదనపు బాధ్యతలు. మిత్రులతో కలసి పుణ్యక్షేత్ర సందర్శన. నిరుద్యోగులకి ఉపాధి అవకాశాలు. విద్యార్థులకి దూరప్రాంతములో ఉన్నతవిద్యకు అవకాశాములు. కంప్యూటర్, సినీ, మీడియా రంగము వారికి విదేశీ అవకాశాలు. ప్రతిభకు తగిన మంచి గుర్తింపు.

**అక్టోబర్ 16-22 :** రాజకీయ నాయకులకి గుర్తింపు, ప్రోత్సాహము, ప్రజలనుండి సహకారము, స్థిరాస్తుల విలువ పెరిగి వాటికై ఆదాయము. జీవిత భాగస్వామికి అనారోగ్య సమస్యలుంటాయి. అధికారములో ఉన్న వ్యక్తులను కలుసుకుంటారు.

**అక్టోబర్ 23-30 :** ఇల్లు మారే ప్రయత్నాలు ఫలిస్తాయి. స్థిరాస్తులపై పెట్టుబడి ఉంటుంది. వాహనాలు రిపేరు, శుభకార్య ప్రయత్నాలు ఫలిస్తాయి. వృత్తిలో సహ ఉద్యోగుల వలన పేరు ప్రతిష్టలకి భంగము. అధికారుల నుంచి విమర్శలు ఎదుర్కొంటారు. పిల్లలకి దూరప్రాంత ఉద్యోగావకాశాలు వస్తాయి.

**నవంబర్ 1-7 :** కుటుంబ ఆదాయము పెరుగుదల. చాలాకాలంగా పెండింగ్ పనులు నెరవేర్చుకుంటారు. భాగస్తుల నుండి రావలసిన ధనము చేతికి వస్తుంది. గృహనిర్మాణ ప్రయత్నాలు ఫలిస్తాయి. ఇరుగుపొరుగుతో సత్సంబంధాలు దెబ్బతింటాయి. చర్మసంబంధ వ్యాధులచే ఇబ్బందులు.

**నవంబర్ 8-15 :** తల్లి తరపు బంధువుల నుండి ప్రోత్సాహము, ఆర్థిక సహకారము. కుటుంబంలో ఒకరికి దూరప్రాంత ఉద్యోగ అవకాశాలు. అన్నదమ్ముల కోరకు ఖర్చు ఉంటుంది. నూతన వ్యాపార ప్రయత్నాలు ప్రారంభిస్తారు. వివాహ ప్రయత్నాలు ఫలిస్తాయి. సంతానము విషయములో శుభవార్తలు వింటారు.

**నవంబర్ 16-22 :** దూరప్రాంతాల్లో స్థిరాస్తులు సమకూర్పు. వ్యవసాయదారులకి కలసి వస్తుంది. జీవిత భాగస్వామికి దూరప్రాంతాల్లో ఉద్యోగ అవకాశాలుంటాయి. అనవసర ఆలోచనలతో మానసిక వ్యథ. ఇష్టమైన వ్యక్తులని కలుసుకుటారు. పిల్లలు ఆర్థికంగా సహకరిస్తారు.



Dr. Edupuganti Padmaja Rani

**నవంబర్ 23-30 :** వ్యక్తిగత అలవాట్లు, పేరు ప్రతిష్టలకు భంగము కలిగిస్తాయి. జీవిత భాగస్వామి అనారోగ్య సూచనలు. వ్యక్తిగత సామర్థ్యము పెరుగుతుంది. సంతాన విషయములో శుభవార్తలు. రహస్యంగా ఉంచే విషయాలు బయటికి వస్తాయి. నిరుద్యోగులకి నూతన ఉపాధి.

**డిసెంబర్ 1-7 :** వ్యక్తిగత సామర్థ్యం పెరుగుతుంది. నాయకత్వ లక్షణాలు, ఆధిపత్యానికై పోరాటం, తండ్రి తరపు బంధువుల సహకారము. విద్యార్థులకి నూతన అవకాశాలు, శ్రమకు తగిన గుర్తింపు, ప్రోత్సాహము, క్రీడాకారులకి నూతన అవకాశాలకి ప్రభుత్వం సహకరిస్తుంది.

**డిసెంబర్ 8-15 :** రియల్ ఎస్టేట్ రంగం, వ్యవసాయదారులకి ప్రోత్సాహకరంగా ఉంటుంది. పిల్లల ఉన్నత విద్య కొరకు వ్యక్తిగత అలవాట్లకు, విందువినోదాలకి అధికమొత్తంలో ధనవ్యయము. కోర్టు సమస్యలు పరిష్కారము అవుతాయి. రావల్సిన ధనము చేతికి అందుతుంది.

**డిసెంబర్ 16-22 :** దూరప్రాంతములో ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. భార్యాభర్తల మధ్య ఎడబాటు. వ్యక్తిగత అలవాట్ల గురించి, విలాసయాత్రలకై ఖర్చు. మంచి కార్యక్రమాలకు ప్రోత్సాహము. స్త్రీలకు విలువైన కానుకలు ఇవ్వటం, రహస్యంగా ఇతరులను కలుసుకోవటం.

**డిసెంబర్ 23-30 :** భాగస్తులతో ఒప్పందాలు రద్దు. కళాకారులకి, సినీరంగమువారికి విదేశీ అవకాశాలు. స్పెక్యులేషన్‌లో ఆకస్మిక నష్టాలు. దీర్ఘకాలిక పెట్టుబడి పెట్టడం, ప్రభుత్వానికి చెల్లించాల్సిన పన్నులు చెల్లించుట. వ్యాపార భాగస్తులతో ఒప్పందాలు రద్దు.

**జనవరి, 2015, 1-7 :** వ్యక్తిగత సామర్థ్యం, పేరు ప్రతిష్టలు పెరుగుతాయి. స్వయంకృషితో పనులు పూర్తి చేస్తారు. కుటుంబంలో ఒకరికి దూరప్రాంత ఉద్యోగావకాశాలు. ఒకరికి ఆదాయము పెరుగుదల. మంచి గురువు సహకారముతో విద్యార్థులు విద్యలో రాణిస్తారు.

**జనవరి 8-15 :** వ్యక్తిగత అవసరాలకి నూతన వస్తువుల సమకూర్పు. విలువైన దుస్తులు, బంగారు ఆభరణాలతో డాబుగా కనిపిస్తారు. వివాహ వేడుకలలో పాల్గొంటారు. ఎదుటివారిపై ఆధిపత్యము చెలాయిస్తారు. పౌరుష పదజాలముతో కావల్సినవారిని దూరము చేసుకుంటారు.

**జనవరి 16-22 :** నిరుద్యోగులకి ఉద్యోగ అవకాశాలు. కుటుంబ ఆదాయము పెరుగుదల. స్థిరాస్తులపై ఆదాయము లభ్యము. అనారోగ్య సమస్యలు. భాగస్తులతో విభేదాలు, వృత్తిరీత్యా దూరప్రాంత ప్రయాణాలు, బంధువుల నుండి విమర్శలు, మానసికంగా చికాకులు.

**జనవరి 23-30 :** వృత్తిలో ఆదాయము పెంపు. పిల్లలు ఆర్థికంగా సహకరిస్తారు. ఇరుగుపొరుగు వారితో సమస్యలు పరిష్కారము. నూతన వ్యాపార ఒప్పందాలు చేసుకుంటారు. మంచి కార్యక్రమాలని ప్రోత్సాహపరుస్తారు. శుభకార్య ప్రయత్నాలు వాయిదా పడతాయి.

**ఫిబ్రవరి 1-7 :** వృత్తిలో ఆదాయము పెరుగుతుంది. కుటుంబ సభ్యుల మధ్య విరోధాలు, జీవిత భాగస్వామికి అనారోగ్యాలు, ఋణదాతల నుండి ఒత్తిడి ఉంటుంది. వృత్తిలో మార్పుకి ప్రయత్నాలు చేస్తారు. సంతాన విషయంలో శుభవార్తలు వింటారు. క్రీడాకారులకి ప్రోత్సాహకరంగా ఉంటుంది.

**ఫిబ్రవరి 8-15 :** విద్యార్థులకి శ్రమకి తగిన ప్రోత్సాహము లభిస్తుంది. విదేశీ ప్రయత్నాలు ఫలిస్తాయి. జీవిత భాగస్వామి ప్రవర్తనలో మార్పు వస్తుంది. తండ్రి తరపు బంధువులతో ప్రోత్సాహము లభిస్తుంది. కుటుంబ సభ్యుల మధ్య పరస్పర అంగీకారము లేకపోవటం వలన శుభకార్యాలు వాయిదా, విమర్శలు ఎదుర్కొంటారు.

**ఫిబ్రవరి 16-22 :** విద్యార్థులు ఉన్నతవిద్యకై దూరప్రాంతాలకు వెళతారు. ఆకస్మిక ధనలాభముంటుంది. ప్రయాణాలు, చిట్స్, ఇన్సూరెన్స్ ద్వారా రావల్సిన ధనము వస్తుంది. వృత్తిలో మార్పుకి చేయు ప్రయత్నాలు ఫలిస్తాయి. ఒప్పందాలు రద్దు చేసుకుంటారు. కోర్టు సమస్యలు అనుకూలంగా ఉంటాయి.

**ఫిబ్రవరి 23-30 :** పుణ్యకార్యక్రమాలలో పాల్గొంటారు. దైవభక్తి పెరుగుతుంది. గౌరవప్రదమైన వ్యక్తులు స్నేహితులుగా లభిస్తారు. మీ యొక్క ప్రవర్తనలో ఇతరులను కష్టపెడతారు. ఆత్మీయులు దూరము అవుతారు. వృత్తిరీత్యా ప్రయాణము చెయ్యాల్సి వస్తుంది. వాహనాల వలన ఇబ్బందులు.



**మార్చి 1-7 :** వ్యక్తిగత సామర్థ్యము, తెలివితేటలు పెరుగుతాయి. న్యాయవాదులకి ప్రోత్సాహకరంగా ఉంటుంది. అదనపు ఆదాయము లభిస్తుంది. ప్రయాణాలలో జాగ్రత్త అవసరము. విలువైన వస్తువులు పోగొట్టుకుంటారు. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు.

**మార్చి 8-15 :** మంచి గురువు సహకారముతో విద్యార్థులు ఉన్నతవిద్యను పూర్తిచేస్తారు. పరిశోధకులకి ప్రోత్సాహకరంగా ఉంటుంది. పోటీ పరీక్షలలో విజయము. ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. ఉద్యోగ విషయంలో శుభవార్తలు కూడా వింటారు.

**మార్చి 16-22 :** నూతన ఉత్సాహంతో కొత్తపనులు ప్రారంభిస్తారు. చెడ్డ వ్యక్తులతో స్నేహమువలన పేరు ప్రతిష్టలకి భంగము. గృహ అవసరాలకి ఖరీదైన వస్తువులు సమకూర్చుకుంటారు. తండ్రి తరపు బంధువుల నుండి రావాల్సిన ధనము అందుతుంది. వాక్చాతుర్యంతో సమస్యలు పరిష్కారము.

**పరిహారం :** *దగ్గరలో ఉన్న పుణ్య నదిలో స్నానము చేయుట, విష్ణు సహస్త్ర నామ పారాయణం, సంకట చతుర్థి వ్రతము చేయుట, ప్రతి మంగళవారం హనుమాన్ ఆలయం సందర్శించుట, 4 మంగళవారములు సుబ్రహ్మణ్య స్వామి వారికి ఆవుపాలతో అభిషేకం, పేద విద్యార్థులకు చదువుకు కావలసిన పుస్తకములు దానం చేయుట. గురు, శని, రాసు, కేతు గ్రహసంబంధ జపాలు, దానాలు, దత్తాత్రేయ, దక్షిణమూర్తి స్తోత్రము, శ్రీ సాయిబాబాకు సంబంధించిన పారాయణములు ఎంతోమేలు.*

**గమనిక :** గోచార రీత్యా రాశి ఫలములు అశుభముగా వుండి, దోషములు వున్నప్పటికి, మీ జననకాల దశాఫలములు, శుభముగా వుంటే రాశి ప్రస్తుత అశుభ ఫలాలు స్వల్పంగా జరుగును, చిన్న చిన్న పరిహారాలు పాటించి శుభఫలితాలను పొందగలరు.

★ ★ ★



## కుంభరాశి : ధనిష్ఠ 3,4 పాదములు శతభిష 1,2,3,4 పాదములు పూర్వాభాద్ర 1,2,3 పాదములు

**ఆదాయం 05 - వ్యయం 05 రాజపూజ్యం 05 - అవమానం 03**

స్వస్తిశ్రీ చాంద్రమాన శ్రీ జయనామ ఉగాది నుండి 18-6-2014 దాకా, ద్వితీయ లాభాధిపతియైన గురుడు మిధునరాశియందు, పంచమస్థానమున తర్వాత షష్టస్థానమైన కర్కటక రాశియందు సంచారము, లగ్న, వ్యయధిపతియైన శని నవంబర్ 2 దాక నవమున తులారాశిలో అటుతర్వాత దశమములో వృశ్చికములో సంచారము. ఇక రాహు కేతువులు జూలై 12 దాకా నవములో తులలో, తృతీయమున మేషములో సంచారం. అటుతర్వాత అష్టమ ద్వితీయములైన కన్య మీన రాశుల్లో సంచారం. జూన్ 18 వరకు ఆర్థిక సంబంధమైన అభివృద్ధి, సంతానపరంగా, స్పెక్యులేషన్, ఉన్నతవిద్య, ప్రతిభకు సరియైన గుర్తింపు, పూర్వ పుణ్యం బాగుంటుంది. ఇష్టమైన వారిని కలవడం, కోరికలు తీరటం, పెద్ద హోదా, యాత్రలు, గౌరవ మర్యాదలు సంఘంలో వివిధ అంశాలు నేర్చుకోవటం, అకౌంట్స్, అతిథి మర్యాదలు, ప్రేమ, అభిమానము, భగవదారాధన, సంతానం, అదృష్టం, భార్య తరపున సహకారము, మంచి నిర్ణయాలు, యోగ మొ॥నవి అనుకూలంగా ఉంటాయి. కుటుంబం పేరు ప్రతిష్టలు పెరుగుతాయి. దూరప్రాంత పుణ్యక్షేత్ర సందర్శన, సంతాన దూరప్రాంత ఉన్నతవిద్యకై ధనం ఖర్చు, స్పెక్యులేషన్ ద్వారా ఆదాయము, విద్యకి సంబంధించిన కార్యక్రమాలలో, పుణ్యకార్యక్రమాలు, చారిటీ కార్యక్రమాలు, ఉన్నతవిద్యలచే గుర్తింపు వల్ల పేరు ప్రతిష్టలు, తెలివితేటలకు గుర్తింపు, స్పెక్యులేషన్, లాటరీ, జూదాలవల్ల లాభాలు కల్గుతాయి. అన్నివిధాల లాభాలు, ఇష్టమైన వ్యక్తుల సహకారం, ప్రేమ ఫలించటం, కోరికలు తీరటం, ఉన్నత, ఆధ్యాత్మిక, విద్యలో ప్రతిఫలము జ్యోతిష్కులకి ధన సంపాదన బాగుంటుంది. విదేశీ మిత్రుల సహకారం, పెద్దన్నకి ధనలాభం వ్యక్తిగత హోదా ఆదాయం బాగుంటుంది. సౌఖ్యవంతంగా, ఆడంబరంగా, డాబుగా ఉండటం, ఆరోగ్యం బాగుంటుంది. జీవన విధానంలో మంచి అలవాట్లు, ఫలించే ఆలోచనలు, దైవభక్తి, మంచి వ్యక్తుల సలహాలు, సహకారాలు, శిష్యరికం, మంచి గురువు



Dr Edupuganti Padmaja Rani

లభ్యం అవటం, కుటుంబ సభ్యులకి కూడా అన్నివిధాల బాగుంటుంది. వంశ గౌరవం, సంతానంవల్ల అభివృద్ధి, కీర్తి ప్రతిష్టలు, జ్యోతిష్కులకి విదేశీ అవకాశాలు, దూరప్రాంతాలలో ప్రతిభ ప్రదర్శన, సత్కారాలు, వాక్కు ఉపయోగించేవారు, ప్రవచన కర్తలు, ప్రొఫెసర్లు, లాయర్లు, ఉపాధ్యాయులు అన్నివిధాల గౌరవం కీర్తి ప్రతిష్టలు దూరప్రాంత సత్కారాలుంటాయి. ధనాదాయము బాగుంటుంది. వృత్తిలో లాభం, సంపాదన పెరగటం, శత్రువులనుండి రోగ, ఋణాల నుంచి విముక్తి, పోయిన వస్తువు దొరకటం, ఇంటర్వ్యూలలో విజయం, శత్రువులనుండి సపోర్ట్, కోర్టు కేసులు నెగ్గటం వలన రావాల్సిన ధనం వస్తుంది. దీర్ఘకాలిక బాకీలు వసూలు, కుటుంబ సభ్యుల సమస్యల పరిష్కారము, వృత్తి వ్యాపారులలో బంధుమిత్రుల సహకారం శ్రమ పెరిగినా తగిన ఫలితము ఉంటుంది. శత్రువులు మిత్రులుగా మారుతారు. మేనమామకి ఆర్థికపరంగా బాగుంటుంది. ఋణాలు తీర్చటం (కుటుంబ సంబంధమైన) కుటుంబసభ్యులకి హాస్పిటల్ ఖర్చులు, శుభకార్యానికి ధనం ఖర్చు. వచ్చిన ధనం వచ్చినట్లు ఖర్చు అవటం, పుణ్యకార్యక్రమాలకి, బాకీలకి, ఫీజులకి తప్పనిసరి ఖర్చువల్ల పెట్టుబడులు, ఇన్‌స్టాల్‌మెంట్స్ కూడ కట్టవచ్చు. కుటుంబంలో వారికి వివాహాలు, ఉద్యోగాలు లాంటి బరువు బాధ్యతలు మోయాల్సి ఉంటుంది. కుటుంబ భారం పెరగటం అప్పుచేసి ఖర్చులు పెట్టడం, సకాలంలో అప్పులు తీర్చగలరు. తన సుఖాన్ని త్యాగంచేసి ఇతరులకై కష్టపడతారు. శని భాగ్యస్థానమైన తులారాశియందు (ఉచ్ఛ)లో సంచారం వలన నవంబర్ 2 దాకా (రాహువుతోకలసి జూలై 12 దాకా) సంప్రదాయ వ్యతిరేకంగా అన్యమతస్థుల స్నేహాలుంటాయి. విదేశీ ప్రయత్నాలు ఫలిస్తాయి. విదేశీ పర్యటనకి అవకాశం, అక్కడివారితో స్నేహాలు, వారి సంప్రదాయాలు, అలవాట్లు గౌరవించి అలవాటు చేసుకోవడం, తండ్రిగారితో సత్సంబంధాలలో నిరాశ, అపాత్రదానం చేసి తరువాత ఆలోచించటం, ఉన్నతవిద్యావకాశాలు విదేశాలలో రావటం, మత మార్పిడికై ఆసక్తి, సొంత సంప్రదాయాలపై ఆనాసక్తి, చెడ్డవ్యక్తుల స్నేహంవలన పేరు ప్రఖ్యాతులకి భంగం, తండ్రిగారు కూడ ఇతరుల చేతిలో మోసపోవటం, విదేశీ స్నేహితులతో సంపాదనపరంగా నూతన ఆలోచనలు, మిత్రులు దూరప్రాంతాలలో లభించటం వారితోకలసి వారి అభివృద్ధి కృషిచేయటం అక్కడ స్థిరాస్తులు కొనుగోలుకై ప్రయత్నం చేయటం, రచన, టెలిఫోన్, టెక్నికల్ రంగం వారికి అభివృద్ధి అధికార వృత్తిలో, ఉన్నత పదవుల్లో, పోటీల్లో విజయం లభిస్తుంది. ఇతరులతో వాదనలో నెగ్గడం, శత్రువుపై పట్టు దీర్ఘకాలిక రోగాల నుండి విముక్తి మోకాళ్ళ నొప్పులు, కీళ్ళ నొప్పులు, పాదాలకు సంబంధించి అనారోగ్యాలు, ఎముకలు, బాడీ పెయిన్స్ విషయంలో జాగ్రత్తలు అవసరం.

నవంబర్ 2 తరువాత శని రాజ్యస్థానంలో ప్రవేశిస్తాడు. స్వయంకృషితో దూరప్రాంత ఉద్యోగ అవకాశాలు, ప్రయత్నాలు ఫలిస్తాయి. వ్యక్తిగత హోదా, పేరు ప్రతిష్టలు పెరుగుతాయి. వ్యాపార అభివృద్ధిలో అదనపు పెట్టుబడులు పెడతారు. అదనపు బాధ్యతలతో హోదాసైతం పెరుగుతుంది. స్వతంత్ర వృత్తుల వారికి ప్రోత్సాహకరంగా ఉంటుంది. మతపరమైన కార్యక్రమాలు పాటిస్తారు. వ్యక్తిగత స్వాతంత్ర్యము పెరుగుతుంది. సత్కర్మలు పాటిస్తారు. వ్యక్తిగత అవసరాలకి ఖర్చు, తోబుట్టువులతో, స్నేహితులకి సహకరిస్తూ చారిటీగా ఆశ్రమాలకి వృద్ధులకి తోడ్పడతారు. వ్యాపార అభివృద్ధికి సొంత బిల్డింగ్‌లు, స్థిరాస్తులు, భూమిపై పెట్టుబడి తోటలు అభివృద్ధి, పాడిపరిశ్రమలు మొదలైన వాటికి ఖర్చులు, జీవిత భాగస్వామికి ఉద్యోగావకాశాలు రావటం, ఉద్యోగరీత్యా తాత్కాలిక ఎడబాటు, వ్యక్తిగత కారణాలుగా కొంచెం అన్యోన్యత, ఆటంకాలుండటం వలన ఇబ్బందులు అపార్థాలు, దూరప్రాంతంలో వృత్తి విస్తరణ నూతన బ్రాంచిలు ఓపెన్ చేయటం, సౌకర్యాలకై బాగా ఖర్చు పెట్టుకోవటం ఉంటుంది. రాహువు జూలై 12 దాకా తులారాశియందు నవమ స్థాన సంచారమువలన సాఫ్ట్‌వేర్ వారికి దూరప్రాంతాలలో ఉద్యోగం ఆలోచనలు నిర్ణయాలు ఇబ్బందికరంగా ఉండటం, క్రొత్త కోర్సులు నేర్చుకోవటం, తండ్రితో, పెద్దలతో వ్యతిరేకత, వివాదాలు, వారి మనసుకి కలిగించేటట్లు ప్రవర్తించటం, కులాంతర వివాహాలపై ఆసక్తి, స్థాయి తక్కువగల వ్యక్తులతో ఇబ్బందులు ప్రేమికుల మధ్య అవగాహనాలోపం, చెడు వ్యసనాలు, సంప్రదాయ విరుద్ధం, పెద్దల మాటలని గౌరవించకపోవటం, మంచి వ్యక్తుల సలహాలను వ్యతిరేక భావాలలో దూరం చేసుకోవటం వితండవాదన, లెక్కలేనితనం, జీవనశైలిలో మార్పులు, విచిత్ర వస్త్రధారణ, స్పెక్యులేషన్ నష్టం. రాహువు జూలై 12 తర్వాత అష్టమ స్థానములో ఉండుట వలన అనుకోని సంఘటనలతో ఇబ్బందులలో ఇరుక్కోవటం, పేరు ప్రతిష్టలకి భంగం, ప్రమోషన్స్ రాకపోవటం, లాంగ్ లీవు పెట్టడం, వృత్తిలో భంగాలుపై అధికారుల ఒత్తిడి. సకాలంలో పని పూర్తిచేయలేక నిర్వహణాలోపం,



తాత్కాలిక ఉద్యోగస్తులకి ఉద్యోగంలో ఆటంకాలు ఎదుర్కొంటారు. భారి పరిశ్రమలు పెట్టే యోచనలుంటాయి. నమ్మినవారు మోసగిస్తారు. దానితో ఇబ్బందులకి గురౌతారు. మతమార్పిడిపై ఆసక్తి, వినోద విలాస యాత్రలకి మనసు. చెడ్డవి ప్రోత్సహించటం, రహస్యజీవనం, అసాంఘిక కార్యక్రమాలకి అభిరుచి ఊహించని శిక్షలకి గురికావటం, ఇతరుల కొత్త ఖర్చులు, అలవాట్లు, స్థిరాస్తులపై ఖర్చులు సోదరులతో విబేదాలుంటాయి. కష్టం కల్గిస్తాయి. ధైర్యం కోల్పోవడం, పోటీలో వెనుకంజ వేయటం, ఆలోచనలు నిర్ణయాలు సరిగ్గా తీసుకోకపోవడం, రాజకీయ నాయకులకి కూడ శ్రమ అధికంగా ఉఇటుంది.

భార్యాభర్తలు, సేవలు చేయటానికి భాగస్వామిసైతం విముఖత. శత్రువులు మనపై పట్టు సాధించి ముందంజ, సంఘంలో గౌరవం నసిస్తుంది. కళాకారులకి, కంప్యూటరు రంగం వారికి విదేశీ అవకాశాలు. ఇతర ప్రాంతాలతో గుర్తింపు లభ్యం. సినీపరిశ్రమ వారికి అభివృద్ధి, ప్రేమికుల మధ్య ఎడబాటు, ప్రేమికుల మధ్య అపార్థాలు, అవగాహన లేకపోవటం, ఒప్పందాలలో అనుకూలత రద్దుకావడం ఉ ంటుంది. శ్రమ పెరుగదల ఆదాయం తగ్గటం.

కేతువు మేషరాశియందు సంచరించుట వలన క్రీడాకారుల వెనుకంజ, సాహస నిర్ణయాలు తీసుకోలేక పోవటం, ధోరణి అధైర్యం, భార్య భర్తల మధ్య ఎడబాటు, దాంపత్య జీవనానికి ఇబ్బందులు, భక్తి భావం పెరుగుదల, బంధుమిత్రులకి దూరం, స్థిరాస్తులు అమ్మే ప్రయత్నం. నరాలకి సంబంధించిన ఇబ్బందులుంటాయి. ఆశ్రమాల పర్యటన, వితంతువులకి సహకారం, పెద్దవారి ఆశిస్సులు లభ్యం. కేతువు మీనరాశిలో ప్రవేశించిన తరువాత, కుటుంబ వ్యాపారాలు దెబ్బతినటం, వృత్తిలో అవరోధాలు, చికాకులు, కుటుంబంలో వార్కి భక్తి భావం పెరగటం ఉంటుంది. దీర్ఘకాలిక అనారోగ్యములు బయటకి రావటం, లీగల్ సమస్యలు రాజీపడటం, పోలిస్, న్యాయవాద వృత్తుల వార్కి పేరు పెరగడం, వృత్తి మార్పుకై ప్రయత్నం చేయటం, సాధువులతో, సన్యాసులతో చికాకులుంటాయి. అజీర్ణ సంబంధ వ్యాధులు, ఇతరుల జోక్యం వలన సమస్యలు, మొహమాటానికి వెళ్ళి చేసే పనులు వల్ల ఇబ్బందులు, ఆదాయం తగ్గటం, శుభకార్యాలు వాయిదా పడటం.

కుజుడు కన్యారాశియందు (జూలై 13 దాకా) అష్టమస్థాన సంచారము వలన వాహనాలు నడిపేవారు జాగ్రత్తగా ఉండాలి, అనుకోని నిందలు అవమానాలు నమ్మిన వ్యక్తుల చేతిలో మోసం, ఇతరుల తప్పుకు బలికావడం అకస్మిక ఇబ్బందులు, వృత్తిలో భంగం, అప్రతిష్ట మార్పులు నేరారోపణలు, రావలసిన ఆదాయం తగ్గి ఇతరులకు లభ్యం కావడం, వస్తువులు పోగొట్టుకోవడం, అన్నివిధాల ఖర్చులు పెరుగుతాయి, కుటుంబ పరంగా మాటలు అపార్ధము చేసుకోవటం, కుజుడు నవమస్థానమైన తులారాశిలో (సెప్టెంబర్ 4 దాకా) ప్రవేశించునపుడు, ఉత్సాహం పెరగటం, దూరప్రాంత ప్రయాణాలు, ఖర్చులు, సోదరులకి గాని, తల్లికి గాని, గృహ మరమ్మత్తులు కాని ఖర్చు పెట్టాల్సి వస్తుంది, దగ్గర ప్రయాణాలు, ఇరుగు, పొరుగు, అన్నదమ్ముల అభివృద్ధికి సహకారాము, ఉన్నత విద్య, స్థిరాస్తిపై నూతన గృహనిర్మాణలకై ప్రయత్నాలు, తండ్రికి సంబంధించిన ఖర్చులు, జనాలకు సహకరించే పనులు చేస్తారు.

కుజుడు దశమస్థాన (వృశ్చికం) ప్రవేశం వల్ల అక్టోబర్ 18 దాకా వృత్తిలో మార్పిడికి ప్రయత్నాలు ఫలిస్తాయి, ఉద్యోగస్తులకి ఉద్యోగంలో మార్పు (బదిలీ) వ్యాపారభివృద్ధికి అదనపు పెట్టుబడి ఉంటుంది, మిత్రులు, సోదరుల నుంచి ధనం లభిస్తుంది, వ్యక్తిగత అభివృద్ధి, సంతానానికి వృత్తి పరమైన అవకాశాలు, నూతన వ్యాపారాలలో చేసే ఆలోచనలకి సోదరులు, ఇరుగు, పొరుగు సహకరిస్తారు.

కుజుడు లాభస్థానమైన ధనుసు రాశియందు (నవంబర్ 27 దాకా) ప్రవేశించుట వలన మిత్రులు సోదరులు సహకారం, ప్రోత్సాహం లభిస్తాయి, స్థిరాస్తులపై ఆదాయం పెరుగుతుంది, పోటీలో విజయం సాధిస్తారు, నూతన ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి, సంతానానికి సహకారం, వారి అభివృద్ధి వుంటుంది, మాట విలువ పెరుగుతుంది, ఆలోచనలు ఫలిస్తాయి. శత్రువులపై పట్టు సాధిస్తారు, పోలీస్ డిపార్ట్‌మెంట్ వారికి నూతన అవకాశాలు, రియల్ ఎస్టేట్ వారికి అనుకూలం, ఆర్ధిక సమస్యలు పరిష్కార సూచనలు.

కుజుడు మకరరాశి(ఉచ్ఛ)లో జనవరి 4 దాకా ప్రవేశించటం వలన, అన్నదమ్ములకి, జీవిత భాగస్వామికి, ఖర్చు పెట్టవలసి వస్తుంది. స్థిరాస్తులపై పెట్టుబడి పెడతారు, ఋణాలు తీర్చే ప్రయత్నాలు



Dr. Edupuganti Padmaja Rani

ఫలిస్తాయి. ఆర్థిక లావాదేవిలు ఫలిస్తాయి. దగ్గర ప్రయాణాలలో విలువైన వస్తువులు కోల్పోవటం జరుగుతుంది. ఉపాధి నిమిత్తం కోసం చేసే ప్రయత్నాలలో ధనం ఖర్చు భాగాస్వాములతో సోదరుల సహకారంతో సెటిల్‌మెంట్స్.

కుజుడు లగ్నంలో కుంభరాశి ప్రవేశం వలన ఫిబ్రవరి 12 దాకా వృత్తిపరమైన స్థల మార్పు, సేవకులతో ఇబ్బందులు, అనుకోని అవమానాలు, కోర్టులో ఆశించని ఫలితాలు, మనకన్న ఇతరులు అనుకోని అవమానాలు, కోర్టులో ఆశించని ఫలితాలు, మనకన్న ఇతరుల ముందంజ వారి మాట నెగ్గటం, పోటీదారులతో సవాళ్ళు, పేరు ప్రతిష్టలకి ఇబ్బంది, వృత్తిలో అదనపు బాధ్యతలు, కుటుంబపరమైన చికాకులు, మానసిక అశాంతి, గతంలో చేసిన వాటికి వృత్తి పరంగా ఇబ్బందులు వర్తమానంలో ఎదుర్కొనటం.

కుజుడు ద్వితీయమైన మీనరాశిలో ప్రవేశించుట వలన ఫిబ్రవరి 12 దాకా సోదరులు, తండ్రిగారికి సంబంధించిన ఖర్చులు, వారికి సంబంధించిన ఆర్థిక విషయాలలో ముఖ్యంగా గృహం భూమి, స్థిరాస్తులపై ఆదాయము తగ్గుతుంది, తండ్రిగారి సహకారం పెరుగుతుంది, పిల్లలకి సంబంధించిన ఉన్నత విద్య స్కాలర్‌షిప్స్ లభిస్తాయి. కుటుంబ ప్రతిష్ట పెరుగుతుంది. పౌరుష పదజాలం వలన ఆత్మీయులపై ఇబ్బంది ఖర్చులు కూడా పెరిగె నూతన ప్రయాణాలలో జాగ్రత్తలు అవసరం. కుటుంబ సభ్యులు తండ్రి ఆర్థికంగా సహకరిస్తారు, కుటుంబంలో వ్యక్తి పెరగటం, స్వంత తెలివి తేటలతో అభివృద్ధి.

## కుంభ రాశి - నెలవారీ ఫలితములు

**ఏప్రిల్ 1-7 :** వ్యక్తిగత సామర్థ్యం పెరుగుతుంది, ఆకర్షణీయంగా కనపడే ప్రయత్నము చేస్తారు. విలువైన వస్తువులు, ఆభరణాలు సమకూర్చుకుంటారు. కుటుంబ అవసరాలకి జీవిత భాగస్వామి నుండి ఆర్థిక సహకారము, బంధువులతో విరోధాలు, సంతానము విషయములో శుభవార్తలు వింటారు.

**8-15 :** ఆకస్మిక ధనలాభము, జీవిత భాగస్వామితో సహకారము, ఇరుగుపొరుగు వారితో విరోధాలుంటాయి. స్పెక్యులేషనన్ జూదం మొదలగు వానిలో ప్రోత్సాహము, దానికై పెట్టుబడి, వాహన ప్రమాదాలుంటాయి. ఆకస్మిక సంఘటనలు, వృత్తిలో మార్పులు, స్త్రీలతో విరోధముంటుంది. జాగ్రత్తగా వ్యవహరించాలి.

**16-22 :** వృత్తిలో అదనపు ఆదాయముంటుంది. తమ తరపు బంధువుల నుండి ఖరీదైన కానుకలు పోటీ తత్వము, ఇతరులకై ఆధిపత్యము పెరుగుతాయి, మనసులో ఉన్న కోరికలు నెరవేరటము, పిల్లల విషయములో శుభవార్తలు వినటము వుంటుంది. ఇరుగు పొరుగుతో సత్సంబంధాలు దెబ్బ, చెడ్డ వార్తలు (మనసుకి బాధ కలిగే) వినటం, నిరుద్యోగులకి దూరప్రాంత ఉద్యోగ అవకాశాలు.

**23-30 :** ఆత్మీయులను కలుసుకొనుట, దైవభక్తి పెరగటం, పెద్దల యెడ గౌరవము ఒప్పందాలు రద్దు, కంప్యూటర్ రంగం, కళాకారులు, సినిమా, టి.వి. వారికి నూతన అవకాశాలు వారిలో ప్రతిభకు తగిన గుర్తింపు లభ్యము, వృత్తిలో తాత్కాలిక అభివృద్ధి వుంటుంది. స్వంత అవసరాలకి విలువైన వస్తువుల సేకరణ.

**మే 1-7 :** స్థిరాస్థులపై ఆదాయము లభ్యము, తల్లి తండ్రులనుండి ఆర్థిక సహకారము, శుభకార్య ప్రయత్నాలు ఫలిస్తాయి. వృత్తిలో అభివృద్ధి, అధికార హెూదా, వాహనాలు రిపేరు వుంటుంది. స్థిరాస్తులపై పెట్టుబడులు, వృత్తిలో నిందలు చెడ్డవ్యక్తులను రహస్యంగా కలిసే యోచన.

**మే 8-15 :** గృహము మారే ప్రయత్నాలు ఫలిస్తాయి. దగ్గర బంధువులని కలుస్తారు, పోటీలో విజయము, అధికారంలో వున్న వ్యక్తులతో పరిచయం. రాజకీయ నాయకుల సహకారము కోరుతారు, విలువైన వస్తువులు పోవటం, ముఖ్యమైన పనులు వాయిదా పడతాయి.

**మే 16-22 :** గృహములో శుభకార్యాలు నిర్వహిస్తారు, ఆధ్యాత్మిక ప్రసంగాలు చేస్తారు. ఉపాధ్యాయులకి కంప్యూటర్ రంగము వారికి నూతన అవకాశాలు, విద్యార్థులకి శ్రమకి తగిన గుర్తింపు. బంధువుల నుండి ఆర్థిక సహకారము, ఋణము వసూలు ప్రయాణాల్లో జాగ్రత్త అవసరం.





**మే 23-31 :** కుటుంబ సభ్యుల మధ్య విబేధాలు, భక్తి ప్రచార కార్యక్రమములో పాల్గొనటము, విద్యార్థులకి విద్యలో గుర్తింపు, ఉన్నత విద్యలో సులభంగా ప్రవేశిస్తారు. మీలో ఉన్న చెడ్డ అలవాట్లకు దూరంగా వుండే ప్రయత్నాలు చేస్తారు. తండ్రిగారి ఆరోగ్యంకై వైద్యులను సంప్రదింపు.

**జూన్ 1-7 :** నూతన వ్యాపార ఒప్పందాలు, సమయానికి ధనము సర్దుబాటు కాక ముఖ్యమైన పనులు వాయిదా పడతాయి, గృహములో ఒకరికి అనారోగ్యము, మీకు చాలా ఆందోళనగా వుంటుంది. మీ ప్రతిభకు తగిన గుర్తింపు, వృత్తిలో తాత్కాలిక అభివృద్ధి, అదనపు బాధ్యతలుంటాయి. ఋణ దాతల నుండి ఒత్తిడి, తలపెట్టిన పనులు జాప్యము.

**జూన్ 8-15 :** మేధావులు, విద్యావంతుల పరిచయాలు, దూరప్రాంత ఉద్యోగ ప్రయత్నాలు ఫలింపు, పిల్లల విషయములో శుభవార్తలు, వారి ఆదాయము పెరగటము, తండ్రిగారికి అనారోగ్యము, వృత్తిరీత్యా అధిక ప్రయాణాలు, అనారోగ్య సమస్యలు, వృత్తిలో నిందలు, అపవాదులు, ఆకస్మిక సంఘటనలు ఉంటాయి కలవరపడతారు.

**జూన్ 16-22 :** ఏ పని ప్రారంభించినా కష్టంగా పూర్తవుతుంది. వాహనాలు, గృహాలు రిపేరు అవుతాయి, వైద్య ఖర్చులు చెల్లింపులుంటాయి. నిరుద్యోగులు ఉపాధి కొరకు దూరప్రాంతాలు వెళ్ళటము, వివాహ విషయములో ఒక అంగీకారానికి రావటము, ఆర్థిక సమస్యలు, వృత్తిలో అధిక శ్రమ అలసట!

**జూన్ 23-31 :** కుటుంబ సభ్యుల మధ్య విబేధాలు, ఋణ ప్రయత్నాలు, ఫలిస్తాయి క్రొత్త విషయాలు తెలుసుకునే ప్రయత్నాలు, గృహములో శుభకార్యాలు చేయటము, తల్లితరపు బంధువులను కలుసుకోవటము, జీవిత భాగస్వామితో మనస్పర్థలుంటాయి. అత్తవారి బంధువులతో ఆర్థిక సహకారముంటుంది.

**జూలై 1-7 :** విద్యార్థులు, ఉన్నత విద్యలో ప్రవేశించుట, భర్తకి అనారోగ్యము, అనవసర వ్యక్తుల పరిచయము వలన ఇబ్బందులు, ఋణ ప్రయత్నాలు ఫలిస్తాయి, కోర్టు సమస్యలు వేధిస్తాయి, వ్యక్తిగత ఆరోగ్యములో లోపాలు, నిందలు వుంటాయి.

**జూలై 8-15 :** ప్రయాణాల్లో ఇబ్బందులు, ఇరుగు పొరుగుతో సత్సంబంధాలు దెబ్బతింటాయి. గృహ అవసరాలకి విలువైన వస్తువుల సమకూర్పు, కుటుంబ సభ్యుల మధ్య విబేధాలు, విలువైన వస్తువులు చేజార్చుకోవటం వాహనాల వలన ఇబ్బందులు, ప్రయాణాల్లో జాగ్రత్తలు అవసరము, వృత్తిలో తాత్కాలికమైన అభివృద్ధి.

**జూలై 16-22 :** కోర్టు సమస్యలు పరిష్కారము, రావల్సిన ఋణాలు వసూలు, జీవిత భాగస్వామికి అనారోగ్య సమస్యలు, కంటికి సంబంధిత అనారోగ్యములు, వ్యక్తిగత తెలివితేటలు పెరగటము, విద్యార్థులకి ప్రోత్సాహము, పోటీ పరీక్షలలో విజయం, ఆత్మీయుల కలయిక.

**జూలై 23-31 :** విద్యార్థులకి దూరప్రాంతాల్లో వున్నత విద్యావకాశాలు, బంధువులతో విబేధాలు, తాత్కాలిక ఎడబాటు, పేరు ప్రతిష్టలకి భంగము రావటము, వివాహ విషయములో ఒక అంగీకారాన్కి రావటము, రచయితలకి, పరిశోధనులకి వారి శ్రమకు తగిన గుర్తింపు ప్రోత్సాహం, పేరు ప్రతిష్టలు పెరుగుతాయి.

**ఆగష్టు 1-7 :** దైవ సంబంధ కార్యక్రమాలలో పాల్గొంటారు. ఆధ్యాత్మిక ప్రసంగాలు చేస్తారు. కుటుంబ పరిస్థితి ఆర్థికంగా సహకరిస్తారు. దగ్గర బంధువులతో విమర్శలు ఎదుర్కొంటారు. గతములోని పొరపాట్లకి ఇపుడు ఫలితాన్ని ఎదుర్కోవలసి వుంటుంది. తగిన ధనము చేతిలో లేక ముఖ్యమైన పనులు వాయిదా పడతాయి.

**ఆగష్టు 8-15 :** ఋణ ప్రయత్నాలు ఫలింపు, వృత్తిలో అభివృద్ధి వుంటుంది, తల్లి తరపు బంధువులతో విరోధము వృత్తిలో సహ ఉద్యోగులచే చికాకులుంటాయి. నూతన ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. తండ్రిగారి ఆరోగ్యంలో వైద్యుల సంప్రదింపు, స్నేహితులు బంధువులే శత్రువులుగా మారతారు, కష్టం కలిగించే వార్తలు వింటారు.

**ఆగష్టు 16-22 :** గురువుని కలుసుకుంటారు, దగ్గర బంధువులతో సమస్యలు పరిష్కారము



Dr. Edupuganti Padmaja Rani

అవుతాయి. నూతన ఒప్పందాలు చేసుకుంటారు. శుభకార్యాలు తాత్కాలికంగా వాయిదాలు, స్త్రీలతో విరోధాలు, తల్లిగారికి అనారోగ్యం, ఔషధసేవ, చెడు వ్యసనాలకై ఆసక్తి, పేరు ప్రతిష్టలకి భంగము వస్తుంది.

**ఆగష్టు 23-31 :** ఋణ ప్రయత్నాలు ఫలిస్తాయి, అధికారంలో వున్న వ్యక్తులతో శతృత్వముంటుంది. వ్యాపార భాగస్తులు మీపై అజమాయిషీ ప్రయత్నాలు చేస్తారు, సమయస్ఫూర్తితో సమస్యలు పరిష్కారము, ఆత్మీయులని కలుసుకుంటారు. మంచికార్యక్రమాలకి సహకరిస్తారు.

**సెప్టెంబర్ 1-7 :** జీవిత భాగస్వామి, హెూదా, పలుకుబడి, గుర్తింపు పెరుగుతాయి. ఋణాలు తీర్చే ప్రయత్నాలు చేస్తారు. వృత్తిలో ఇతరుల జోక్యము వలన ఇబ్బందులుంటాయి. చెడు కార్యక్రమాలు ప్రోత్సాహపరుస్తారు. మీ తెలివి తేటలను ఇతరులకి ఉపయోగిస్తారు, గురువులని సత్కరిస్తారు.

**సెప్టెంబర్ 8-15 :** నూతన ఉత్సాహంతో క్రొత్త కార్యక్రమాలు ప్రారంభిస్తారు, భార్య భర్తల మధ్య పరస్పర సహకారము లోపిస్తుంది. ఒకరిపై ఒకరు ఆధిపత్యానికి ప్రయత్నిస్తారు, కుటుంబ సభ్యుల నుంచి విమర్శలు ఎదుర్కొంటారు. రహస్య విద్యలు నేర్చుకునే ప్రయత్నాలు చేస్తారు.

**సెప్టెంబర్ 16-22 :** వృత్తిలో మార్పుకి చేయు ప్రయత్నాలు ఫలిస్తాయి, వృత్తిరీత్యా కుటుంబానికి దూరంగా ఉండాల్సి వస్తుంది. సౌకర్యాలు లోపిస్తాయి. విద్యార్ధులకి చదువుపై శ్రద్ధ తగ్గుతుంది. కళాకారులకి, రాజకీయ నాయకులకి ప్రోత్సాహకరంగా.

**సెప్టెంబర్ 23-30 :** కుటుంబ సభ్యులతో కలసి పుణ్యకార్యక్రమాలలో పాల్గొంటారు. కుటుంబ సభ్యులను మంచి మార్గంలో పెట్టే ప్రయత్నాలు, వృత్తిలో హెూదా, పోటీ పెరుగుతాయి. వాహనాలు సమకూర్చుకుంటారు. అనవసర వ్యక్తుల పరిచయము వలన కాలము, పేరు ప్రతిష్టలకి ఇబ్బందులుంటాయి.

**అక్టోబర్ 1-7 :** క్రీడాకారులకి ప్రోత్సాహం, పోటీలో విజయము లభిస్తాయి, గురువులు మేధావులతో విరోధాలు, దీర్ఘకాలిక రోగాల వలన ఇబ్బందులుంటాయి. చెడ్డ వ్యక్తులను రహస్యంగా కలుసుకోవటం, వ్యసనాలపై ఆసక్తి వానికై ధనము వెచ్చింపు, గుప్తరోగాలు బయట పడటం, ఔషధ సేవలుంటాయి.

**అక్టోబర్ 8-15 :** ఋణ ప్రయత్నాలు ఫలింపు, భక్తి ప్రచార కార్యక్రమాలలో పాల్గొంటారు. వృత్తిలో సహెూద్యోగులపై ఆధిపత్యముంటుంది. అదనపు బాధ్యతలు స్వీకరించాల్సి వస్తుంది. వృత్తిలో నిందలు, పనిష్మెంట్‌లకి అవకాశముంది, కుటుంబ సభ్యులే మీకు వ్యతిరేకంగా శత్రువులుగా మారుతారు.

**అక్టోబర్ 16-22 :** వృత్తిలో మార్పుకి ప్రయత్నాలు, నూతన ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. రహస్య విద్యలు నేర్చుకుంటారు. చెడ్డకార్యక్రమాలకి ప్రోత్సాహం, గతంలోని పొరపాట్లకి ప్రతిఫలము, ఆర్ధిక సమస్యలు ఇబ్బంది పెడతాయి, ఋణదాతల నుండి ఒత్తిడి, కోర్టు సమస్యలు బంధువులతో విరోధాలు వస్తాయి.

**అక్టోబర్ 23-31 :** మిత్రుల నుండి ప్రోత్సాహము, వృత్తిలో ఆదాయము పెరుగుతుంది. నిరుద్యోగులలో నూతన ఉద్యోగ అవకాశాలు, దూరప్రాంత పుణ్యక్షేత్ర సందర్శన, తండ్రి తరపు బంధువులతో విరోధాలు, స్త్రీలకి నూతన ఉద్యోగ అవకాశాలు, చర్మ సంబంధ అనారోగ్యాలు వస్తాయి.

**నవంబర్ 1-7 :** నూతన ఉత్సాహంతో కొత్త పనులు ప్రారంభిస్తారు, వ్యక్తిగత సామర్థ్యం పెరుగుతుంది, మిత్రుల నుండి ప్రోత్సాహము, భూములు, స్థిరాస్తులకై ఆదాయము లభిస్తుంది, అధికారంలో వున్న స్త్రీలు సహకరిస్తారు, దూరప్రాంత ఉద్యోగ అవకాశాలు వుంటాయి.

**నవంబర్ 8-15 :** తల్లిగారికి అనారోగ్యము, న్యాయవాదులకి ఆధ్యాత్మిక రంగము వారికి గుర్తింపు, ఆదాయము లభిస్తుంది, టెక్నికల్ రంగము వారికి నూతన ఉద్యోగావకాశములు విద్యార్ధులకి విద్యలో ప్రోత్సాహము గుర్తింపు, జీవిత భాగస్వామికి వృత్తిలో అభివృద్ధి, వృత్తిలో మార్పుకి ప్రయత్నాలు ఫలిస్తాయి, ఋణాలు తీర్చే ప్రయత్నాలు ఫలిస్తాయి.

**నవంబర్ 16-22 :** ముఖ్యమైన పనులు ప్రయాణాలు వాయిదా పడతాయి, చెడ్డ వ్యక్తులతో





కాలక్షేపం వృధా ధనవ్యయము, వృత్తిలో అదనపు బాధ్యతలు, అధికారుల నుండి విమర్శలు వేధింపులుంటాయి. ఋణ ప్రయత్నాలు ఫలిస్తాయి, పిల్లల విషయములో శుభకార్యాలు.

**నవంబర్ 23-31 :** జీవిత భాగస్వామికి వృత్తిలో అభివృద్ధి, నూతన ఒప్పందాలు లభిస్తాయి, వృత్తిలో ఆదాయము పెరగటము, అదనపు ఆదాయానికి చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి, నిరుద్యోగులకి నూతన ఉపాధి అవకాశాలుంటాయి, పుణ్య కార్యక్రమాల్లో పాల్గొంటారు.

**డిసెంబర్ 1-7 :** వృత్తిలో మార్పుకి ప్రయత్నాలు, స్థిరాస్థులకై పెట్టుబడి పెట్టడం, కుటుంబ సభ్యుల మధ్య విబేధాలు, రాజకీయ నాయకులు, ప్రభుత్వోద్యోగులకి ప్రోత్సాహం వృత్తిలో అదనపు బాధ్యతలు, పేరు ప్రతిష్టలు పెరుగుతాయి.

**డిసెంబర్ 8-15 :** ఆధ్యాత్మిక ప్రసంగాలు చేస్తారు, కుటుంబ సభ్యులకి ఆర్థిక సహకారం, కంటికి అనారోగ్యము, స్నేహితుల వలన నష్టాలు, విందు వినోదాలలో పాల్గొటం, ఇష్టమైన వార్త కలవటం, స్పెక్యులేషన్ పై ఇష్టము, కుటుంబ సభ్యులకి అనారోగ్యము, సంతానానికి పోటి పరీక్షలలో విజయము, చెడ్డవ్యక్తుల కలయిక, పేరు ప్రతిష్టలకి ఇబ్బంది.

**డిసెంబర్ 16-22 :** స్థిరాస్థులకై ఆదాయము, తల్లికి ఆరోగ్యం, విద్యలో అభివృద్ధి, గృహ వాహనాల విలువలు, అభివృద్ధి, జీవిత భాగస్వామితో సహకారము, విద్యార్థులు విద్యలో మంచి ఫలితాలు, ప్రేమికులు వివాహ విషయంలో అంగీకారం రావటం, పేరు ప్రతిష్టలు పెంపు, ముఖ్యమైన పనులు వాయిదా, అనవసరమైన ఆలోచనలు, మంతనాలు వుంటాయి.

**డిసెంబర్ 23-31 :** ఋణాలు చెల్లించే ప్రయత్నాలు చేస్తారు. పుణ్యకార్యక్రమాలలో పాల్గొనటముంటుంది. దీర్ఘకాలిక పెట్టుబడులు లభ్యము, వృత్తిలో మార్పులుంటాయి. ఆకస్మిక ధనలాభము, షేర్లు, లాటరీలు మొదలగునవి పెరుగుతాయి. వ్యక్తిగత సామర్థ్యానికి తగిన గుర్తింపు, కళాకారులు, కవులు, రచయితలకి ప్రోత్సాహము.

**జనవరి 2015, 1-7 :** స్థిరాస్థులకై పెట్టుబడి, ఎలక్ట్రానిక్ మొదలగు వస్తువులు, పుస్తకాలు కొనుగోలు స్టేషనరీ, ప్రింటింగ్, పిల్లల ఉన్నత విద్యకై ఖర్చు, పిల్లలు దూరప్రాంతము విద్యకై, మేనమామలు, ఆత్మీయులు, స్త్రీలకై ఖర్చు. ఊరు/ఇల్లు మార్చే యోచనలు ఫలిస్తాయి, పుణ్య కార్యక్రమాలకి ఆర్థిక సహకారము, గురు సత్కారము.

**జనవరి 8-15 :** వ్యక్తిగత సామర్థ్యం పెంపు, పోటీతత్వం పెరుగుతుంది, వృత్తిలో పోటీ పెరగటం ఉత్సాహంగా, పనులు పూర్తి, ఉష్ణప్రభావము, శరీరానికి ఏదైనా ఇబ్బందులు స్థిరాస్తులు, నూతన వాహనాలు కొనుగోలు ప్రయత్నాలు, ఉన్నత విద్యకై దూరప్రాంత ప్రయాణాలు మిత్రులతో విరోధాలు.

**జనవరి 16-22 :** క్రీడాకారులకి, పోలీస్ డిపార్ట్‌మెంట్‌కి ప్రోత్సాహకరంగా వుంటుంది. నిరోద్యోగులకు నూతన అవకాశాలు, వృత్తిరీత్యా ప్రయాణాలు, జీవిత భాగస్వామికి అనారోగ్యం, గృహ అవసరాలకి విలువైన వస్తువులు సేకరణ, పుణ్య కార్యక్రమాలకి, గురువుల తండ్రికి ఆర్థిక సహకారము.

**జనవరి 23-31 :** తల్లితండ్రులతో సత్సంబంధాలు, వ్యక్తిగత అలంకరణకు ఖరీదైన వస్తువులు సేకరణ, భక్తి భావము పెరుగుతుంది, పెద్దలను గౌరవిస్తారు. హెూదా, గౌరవము పెరుగుతాయి, పేరు ప్రతిష్టలున్న స్త్రీలతో మంచి పరిచయాలు, లాభాలుంటాయి. కుటుంబ సభ్యులమధ్య విబేధాలు వస్తాయి.

**ఫిబ్రవరి 1-7 :** నూతన ఉత్సాహంతో క్రొత్త పనులు ప్రారంభిస్తారు, వ్యక్తిగత సామర్థ్యము పెంపు, ఆత్మీయుల కలయిక, వారికి విలువైన వస్తువులు కానుకలు ఇస్తారు, భార్య భర్తల మధ్య తాత్కాలిక ఎడబాటు, నూతన పరిచయాలు ఆనందాన్ని, ఆహ్లాదాన్ని కలిగిస్తాయి, వృత్తిలో మార్పులు, పేరు ప్రతిష్టలకి భంగము.

**ఫిబ్రవరి 8-15 :** జీవిత భాగస్వామితో ఆర్థిక వ్యయము, వైద్య పరమైన ఖర్చులు, ప్రభుత్వము వారు చెల్లించాల్సిన పన్నులు, బకాయిలు చెల్లింపు షేర్ల పై ఇన్‌వెస్ట్‌మెంట్‌లుంటాయి. ముఖ్యమైన కార్యక్రమాలు, పనులు వాయిదా, చెడ్డ వ్యక్తులతో మంతనాలు, చెడు కార్యక్రమాలు ప్రోత్సాహముగా.



Dr. Edupuganti Padmaja Rani

**ఫిబ్రవరి 16-22 :** అనారోగ్య సమస్యలు, వృత్తిలో ఆదాయము పెరుగుదల, కుటుంబ సభ్యుల మధ్య విభేదాలు, కంటికి సంబంధ అనారోగ్యాలు, తండ్రిగారి నుండి ఆర్థిక సహకారం, ఋణాలు తీర్చే ప్రయత్నాలు, పిల్లలు ఉన్నత విద్యకై దూరంగా వెళ్ళటం, అనవసర ధనవ్యయము చేస్తారు.

**ఫిబ్రవరి 23-31 :** కుటుంబంలో స్త్రీల మధ్య విభేదాలు, పౌరుష పదజాలముతో ఆత్మీయులు దూరము, వారి వలన విమర్శలు, దూరప్రాంత ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి, వృత్తిలో నిందలు, చికాకులు, అపార్థాలు, వృత్తిలో అదనపు ఆదాయము, ఇరుగుపొరుగుకై అనవసర ధనవ్యయము, వృత్తి పరమైన పరిహారాలు చెల్లింపు.

**మార్చి 1-7 :** జీవిత భాగస్వామితో పరస్పర అవగాహన, జీవిత భాగస్వామికి ఆదాయం, వృత్తిలో అదనపు బాధ్యతలుంటాయి. తల్లి తరపు బంధువులతో విభేదాలుంటాయి. అధిక ధనవ్యయముంటుంది. కుటుంబ వ్యవహారాలలో ఇతరుల జోక్యముంటుంది, పిల్లల విద్యకై ధనవ్యయముంటుంది.

**మార్చి 8-15 :** ముఖ్యమైన పనులు వాయిదా పడతాయి. చెడ్డ వ్యక్తుల మంతనాలు, పరిచయాలు వ్యక్తిగత అవసరాలు, అలవాట్లకి ధనము వృథా, షేర్లకై పెట్టుబడి వుంటుంది. కుటుంబ సభ్యులు మధ్య అవగాహనరాహిత్యం, శుభకార్యాలు వాయిదాపడటం.

**మార్చి 16-22 :** వ్యక్తిగత సామర్థ్యం, చమత్కారం, సమయస్ఫూర్తిగా నిర్ణయాలు తీసుకుంటారు. చురుగ్గా వ్యవహరిస్తారు, జీవిత భాగస్వామి సహకారంతో సమస్యలు చర్చిస్తారు. కంటి సంబంధ వైద్యం, కొంత ఆందోళనకి దారితీస్తాయి. శత్రువులతో సెటిల్‌మెంట్స్ అవకాశాలున్నాయి, ఇరుగు పొరుగుతో సత్సంబంధాలు, మేధావి యైన స్త్రీ పరిచయము.

**పరిహారాలు** : *8 శుక్రవారములు కనకదుర్గ అమ్మవారి ఆలయంలో కుంకుమ అర్చన, గురు చరిత్ర పారాయణం, 3 గురువారములు 750 గ్రా॥ శనగలు, గుగ్గిళ్ళుగా చేసి సాయి ఆలయంలో ఇవ్వవలెను, వృద్ధులకు రోగగ్రస్తులకు సేవ చేయుట, వారి మందులకు కావలసినధనం ఇచ్చుట, వారికి ఉపయోగపడే వస్తువులు దానం చేయుట.*

**గమనిక** : గోచార రీత్యా రాశి ఫలములు అశుభముగా వుండి, దోషములు వున్నప్పటికి, మీ జననకాల దశాఫలములు, శుభముగా వుంటే రాశి ప్రస్తుత అశుభ ఫలాలు స్వల్పంగా జరుగును, చిన్న చిన్న పరిహారాలు పాటించి, శుభఫలితాలను పొందగలరు.

✦ ✦ ✦



## మీనరాశి : పూర్వాభాద్ర 4 పాదము ఉత్తరాభాద్ర 1,2,3,4 పాదములు రేవతి 1,2,3,4 పాదములు

**ఆదాయం 02 - వ్యయం 11 రాజపూజ్యం 02 - అవమానం 06**

స్వస్తిశ్రీ చాంద్రమాన శ్రీ జయనామ ఉగాది నుండి 18.06.2014 దాకా లగ్న, రాజ్యాధిపతి యైన గురుడు తృతీయమున మిధునరాశి యందు, ఆ తరువాత చతుర్థస్థానమైన కర్కాటకము నందు సంచరించును. లాభాధిపతి, వ్యయాధిపతియైన శని నవంబర్ 2 దాకా అష్టమమున తులారాశిలో ఆ తర్వాత నవమమున వృశ్చికరాశిలో సంచారము. ఇక రాహు,కేతువులు అష్టమమున, ద్వితీయమున తులారాశి, మేషరాశుల యందు జూలై 12 దాక, ఆ తరువాత సప్తమ, లగ్నములో కన్యా, మీన రాశులలో సంవత్సరము అంతా సంచారము. జూన్ 18 వరకు స్వయం కృషితో స్థిరాస్తులు అభివృద్ధికి ప్రయత్నం. విద్యార్థులు విద్యలో రాణిస్తారు, వృత్తిలో అదనపు సౌకర్యాలు, గృహంలో వేడుకలు, శుభకార్యాలు, తల్లి ఆరోగ్యం అనుకూలము, వ్యక్తిగత ప్రతిష్ట, వృత్తిలో సౌకర్యాలు, స్థిరాస్తులు ఉపయోగించి చేసే వ్యాపారాలు అభివృద్ధి, వాహనాలు సమకూర్పు, వ్యవసాయం కలసి రావటం, వృత్తిలో బదిలీలు, సొంత ప్రాంతాలు సందర్శన, మాతృభూమి దర్శనం, తల్లితండ్రుల కలయిక, విద్య పరంగా అభివృద్ధి,



మంచి శుభకార్యాలలో పాల్గొనటం. స్థిరాస్తుల విలువ ఆదాయము పెరుగుట, గృహంలో సౌకర్యాలు ఏర్పరుచుకోవటం. స్థిరాస్తుల విలువ, ఆదాయం పెరుగుట, వారసత్వం ఆస్తులు అందుతాయి. సమస్యలు పరిష్కారము. వృత్తిలో ఆకస్మిక అభివృద్ధి. వ్యాపారాభివృద్ధికి నిధులు ఏర్పరచటం, వ్యాపార సంబంధ వాహనాలు మరమ్మత్తు చేయిస్తారు. వృత్తి, వ్యాపార, ఉద్యోగావసరాలకి వాహనాల సమకూర్పు, తల్లి తరపు బంధువులు, వ్యాపార అభివృద్ధికి సహకరిస్తారు. పేరు ప్రతిష్టలున్న పెద్దల సహకారం కావలసిన చోటుకు బదిలీలు, వ్యక్తిగత సామర్థ్యం పెరగటం, లిటికేషన్ సమస్యలు పరిష్కారము, సొంత విద్య, సంతానము కొరకై ఖర్చులు, వ్యవసాయం, పాడి పరిశ్రమ, మెటల్స్ ప్రోత్సాహకరంగా ఉంటాయి. దూర ప్రాంతాలలో ఉద్యోగ నిమిత్తం తాత్కాలికంగా వెళ్ళడం, స్థిరాస్తుల సేకరణ, దూర ప్రాంతాలలో ఇంటిని ఎక్స్ఛేంజ్ చెయ్యటం. వాహనాలు, దూర ప్రాంత ఉద్యోగ ప్రయత్నాలు ఆశించిన విధంగా ఉంటాయి. తల్లికి తీర్థయాత్రలకై ఏర్పాట్లు చెయ్యటం, పుణ్యకార్య క్రమాలకి, విద్యా సంస్థలకి, అనాధ ఆశ్రమాలకి, దైవకార్యక్రమాలకి ధనాన్ని వెచ్చిస్తారు. వృత్తిలో కొలిగ్స్, మిత్రుల సహకారం ఉంటుంది. స్థిరాస్తులపై పన్నులు చెల్లిస్తారు. పాత వాహనాలు, గృహానికి సంబంధించిన పాత వస్తువులు అమ్మకం లేదా దానం చేస్తారు, గురుడు పంచమ స్థానమైన కర్కాటక రాశి (ఉచ్ఛ) ప్రవేశం వలన వ్యక్తిగత తెలివి తేటలకి గుర్తింపు, ఉన్నత విద్యలో ఆశించిన ఫలితాలు, సంతానార్థులకి సంతాన లాభము, సంతానం విషయంలో శుభం, స్పెక్యులేషన్ కలసి రావటం, ప్రేమికుల మధ్య అవగాహన, నచ్చిన వ్యక్తులు దగ్గరవ్వడం, కొత్త విషయాలపై ఆసక్తి, దైవభక్తి, వ్యక్తిగత హోదా పెరగడం, తాత్కాలిక ప్రమోషన్లు రావటం, మేధావుల సలహాలు స్వీకరించటం, శ్రేయోభిలాషుల సహకారం, భాగస్వామికి వాహన యోగం, స్థిరాస్తులకై ఆదాయము, అనుకోని పనులు జరగటం, మనసులో ఆలోచనలు అమలు పరచటం, కోరికలు నెరవేర్చు కోవటం, సంతానానికి వృత్తి పరమైన అభివృద్ధి, భాగస్వామికి విలువైన కానుకలు లభించటం, వారి పేరుపై స్థిరాస్తులు ఏర్పడటం, గురువులు పెద్దలని సత్కరించటం, మంచి విషయాలు తెలుసుకోవటం, మంచిస్నేహితులు, శాస్త్రములు అధ్యాయనములు, పూజా కార్యక్రమాలు నిర్వహించటం, జాలి దయ పెరగటం, తండ్రిగారికి ఆరోగ్యం ఆదాయం. పూర్వీకుల ఆస్తులు కలవడం, మంత్రసిద్ధి, పెద్దన్న సహకారం ఉంటుంది. అన్య వ్యక్తులతో పరిచయం, ఎడమ చెవి, చెయ్యి సంబంధ వ్యాధులు, జాయింట్ నొప్పులు, మాటకి సంబంధ రోగాలు, ఆధ్యాత్మిక భావనలు, న్యాయవాదులు, పూజారులు, టీచింగ్ వారికి ప్రతిభకు తగిన గుర్తింపు. ఆదాయము గౌరవం వృత్తి పరమైన ఆదాయము పెరుగుతుంది. శని నవంబర్ 2 దాకా అష్టమ స్థానమైన తులారాశిలో (ఉచ్ఛ)లో ఉండుట వలన దీర్ఘకాలిక వ్యాధులచే ఇబ్బంది. శత్రువుల భయం, వారసత్వ ఆస్తులు చేజారటం, ఇతరుల జోక్యం స్వయంకృతంతో జరిగిన పొరపాట్ల వల్ల వృత్తి భంగం, అవమానాలు తద్వారా వ్యక్తిగత పేరు ప్రతిష్టలకి ఇబ్బందులు, దీర్ఘకాలిక ఋణాలు తీర్చే ప్రయత్నం చేస్తారు. అన్నదమ్ములతో గొడవలు శత్రుత్వం, చివరకి ఓడిపోవటం, చర్మ వ్యాధులు, స్వయంకృత ఇబ్బందులచే, మానసిక అశాంతి, వడ్డీ వ్యాపారంలో ఎదురుదెబ్బలు ఇతరుల వేదింపుకి గురి, ఉన్నతస్థాయి నుంచి పతనం, జగడం, పాపపు పనులపై ఆలోచన, ప్రభుత్వ శిక్షకి గురి అయ్యే అవకాశాలు, ఆటంకాలు వ్యక్తుల చేత మోసగింపబడతారు. ఇతరులని నమ్మి ఇచ్చిన ధనం రాకపోవటం, అనవసర భ్రమలు, అంతులేని చికాకులు, కష్టాలు, మిత్రులే శత్రువులుగా మారే అవకాశాలు, మొదలైన ఇబ్బందులు, అష్టమశని ప్రభావం వలన ఇబ్బంది పెట్టినప్పటికి, తగిన పరిహారాలు పాటించినట్లయితే, వాటిని సునాయసంగా దాటవచ్చు, భయపడవలసిన అవసరం లేదు.

స్థాన చలనము వృత్తి భంగం చేసేపనులకి అవరోధము సాంప్రదాయలపై విరక్తి ఇష్టంలేని ప్రదేశాలకు వెళ్ళవలసిన పరిస్థితి అభివృద్ధి ఆటంకాలు కుటుంబంలో నిత్యం గొడవలు చెడ్డవారి సలహాతో వృత్తిలో ఇబ్బందులు, కంటి,పంటి అనారోగ్యాలు కుటుంభ సభ్యుల మధ్య స్పర్థలు, వారి పేరు ప్రతిష్టలకి భంగం ఆర్థిక నష్టం, కుటుంబ ఖర్చులు పెరగటం, ఒకానొక సందర్భంలో ఆకస్మిక ధన లాభము. ఇంట్లో విలువైన వస్తువులు పోవడం గృహ వాతావరణం అశాంతిగా ఉండటం, గృహం నుండి వ్యక్తులు దూరంగా వెళ్ళటం, కుటుంభ వ్యక్తులకి చెడ్డ స్నేహాలు మొదలయిన ఇబ్బందులుంటాయి. ఇంట్లో సభ్యులు కూడా మోసాలకి సరి అవుతారు. సంతానానికి సంబందించిన చికాకులు, దూర ప్రాంతము విద్య ఉద్యోగ నిమిత్తం సంతానం వెళ్ళడం వారి అభివృద్ధికి ఆటంకాలుంటాయి. సంతానానికి జీవిత



Dr Edupuganti Padmaja Rani

భాగస్వామికి మధ్య అవగాహన లోపము, సౌకర్యాలు తగ్గటం వలన కూడ విద్యపరంగా పిల్లలు ఆశించిన ఫలితాలు పొందడం కష్టం. నవంబర్ 2 తరువాత శని వృశ్చిక రాశి యందు నవమ స్థానమున ప్రవేశము వలన తల్లి తండ్రుల మధ్య విభేదాలు తండ్రికి సంబంధించిన ఖర్చులు సమస్యలు, ఉన్నత విద్య అవరోధాలు, పెద్దలు, గురువులతో అననుకూలతతో పెద్దల ఆస్తికి నష్టం వాటిల్లే ప్రమాదం వుంది. వ్యక్తిగత గౌరవానికి భంగం, అత్తగారింట్లో బంధువులతో సమస్యలు రావటం, అనుకోని విధంగా ఆర్థిక నష్టం, శ్రేయోభిలాషులు అనుకున్న వారితోనే వృత్తిలో చికాకులు, తల్లికి వైద్య ఖర్చులు, గృహంలో అశాంతి కారణంగా ఒంటరితనం కోరుకోవటం, మత సంస్థలు, పెద్దలు నుండి లాభం, పెద్దన్నకి ఇబ్బంది అనుకున్న చోట్ల ఆశించిన లాభాలు రాకపోవటం. తోబుట్టువులకి ఆర్థిక సహకారము, ఎడమ భుజానికి నొప్పి, సేవకుల వలన లాభం, సమయానికి ధనం సర్దుబాటుకాక ఆందోళన, ఆధ్యాత్మిక చింత, పిల్లలకి, దూరప్రాంత పుణ్యక్షేత్రాలకి, దేవాలయాలకి ఖర్చు పెరుగుతుంది. గతంలో పోయిన వస్తువులు చేజారినవి. తిరిగి లభ్యం. పెద్దల సేవ వలన లాభం, దూరప్రాంత ప్రయాణాలకి విద్య, వృత్తిపరంగా కావల్సిన ఏర్పాట్లు చేసుకోవడం, ఆశాజనకమైన ఫలితాలు పొందడం, గతంలో సహాయంగా ఇచ్చిన ధనం తిరిగి వస్తుంది. ఉన్నత విద్యకై అప్పు లభిస్తుంది, శత్రు, రోగ, ఋణ విముక్తి, తండ్రికి శ్రేయోభిలాషులు పెద్దల సహకారంతో కోర్టు సమస్యల పరిష్కారము, అత్తగారింటికి సంబంధించిన అదనపు బాధ్యతలు మోస్తారు, జీవిత భాగస్వామి తరపు వారికి ఖర్చులు, నష్టాలు దూర ప్రయాణాలలో ఊహించని చికాకులు, సమయానికి సౌకర్యాలు లేక విశ్రాంతి లేక విరోధులు పెరగటం, వచ్చిన ధనం అంతా బాగా ఖర్చు చేయాల్సి రావటం, (సూచన: తగిన పుణ్యబలాన్ని పెంచుకొని ఇబ్బందులని అదిగమించగలరు.)

రాహువు ఈ రాశి వారికి రాహువు అష్టమస్థానమైన తులారాశియందు జూలై 12 దాకా ఆ తరువాత సప్తమ స్థానమైన కన్యరాశియందు సంవత్సరాంతము వరకు సంచరించును. ఆపదల్లో చిక్కుకోవటం, సంబంధం లేని వ్యవహారాల వల్ల నష్టం, ఊహించని శిక్షలకి గురి కావటం, ఇతరుల ఇంట్లో జీవించటం, చెడ్డవి ప్రోత్సహించటం, రహస్య జీవనం, అసాంఘిక కార్యక్రమాలపై అభిరుచి, తల్లి గృహం వాహనానికి సంబంధించి సౌకర్యాలు దూరం కావడం, గొడవలు, కొత్త ఖర్చులు అలవాట్లు, స్థిరాస్థులపై ఖర్చులు, అనుకోని సంఘటనలతో ఇబ్బందులలో ఇరుక్కోవటం. పేరు ప్రతిష్టలకి భంగం. పెద్ద ప్రాజెక్ట్ నిర్మాణాల వారికి సహకారం, ప్రోత్సాహం ఉంటుంది. నమ్మిన వారు మోసగిస్తారు, శక్తికి మించిన కార్యక్రమాలు చేస్తారు. దానితో ఇబ్బందులకు గురి అవుతారు.

రాహువు కన్యరాశిలో స్నేహితుల అంగీకారానికి రావటం, వ్యాపారాన్ని ప్రారంభించటం, పరిచయస్తుల మధ్య సంబంధాలు మెరుగు, మిత్రుల ప్రోత్సాహంతో దూర విదేశీ ప్రయాణాలు కలసి రావటం. భార్యకి గర్భ సంబంధ అనారోగ్యాలు, ఆమె పేరిట వ్యాపారాలు ఇబ్బంది కావటం. జీవిత భాగస్వామి నిర్ణయాలు మనకు వ్యక్తిగతంగా ఇబ్బందులకి గురి చేయటం, భాగస్తులు నష్టం మనకి ప్రభావం చూపటం ఆరోగ్య భంగాలుంటాయి. విదేశీ మిత్రుల సహకారం, భార్య మూలక ధనలాభం ఉంటాయి. ఇతరులపై ఆధిపత్యం. పోటీ, పందాలు నెగ్గటం, ప్రతిభ ఆదారంగా కంప్యూటర్, క్రీడ, వార్త సేకరణలు, సాహిత్యం (వ్యక్తిత్వ వికాశ నిపుణులకి) ప్రచురణ, గుర్తింపు లభ్యం నూతన వ్యవహార ప్రయత్నాలు ఫలిస్తాయి.

ఈ రాశి వారికి జూలై 12 వరకు కేతువు ద్వితీయ స్థానమైన మేషరాశి యందు తదుపరి మీనరాశియందు ఆదాయము తగ్గటం. శుభకార్యాలకు వాయిదా, కుటుంబ వ్యాపారాలు దెబ్బ తినటం, వృత్తిలో అవరోధాలు, చికాకులు, కుటుంబంలో వారికి భక్తిభావం ఉంటుంది. దీర్ఘకాలిక అనారోగ్యాలు బయటికి రావటం, లీగల్ సమస్యలు, రాజీపడటం, పోలిసు, న్యాయవాద వృత్తుల వారికి పేరు పెరగటం, వృత్తి మార్పులపై ప్రయత్నం చేయటం. సాధువులతో సన్యాసులతో సమస్యలు, అజీర్ణ సంబంధ వ్యాధులు, ఇతరుల జోక్యం వలన సమస్యలు, మొహమాటానికి వెళ్ళి చేసే పనుల వలన ఇబ్బందులు. కేతువు మీనరాశిలో ప్రవేశించుట వలన వ్యక్తిగత శ్రద్ధ లోపించడం. జీవనశైలిలో మార్పు ఉపవాసాలు, శరీరానికి కష్టం యోగా, మెడిటేషన్ పై మక్కువ నిరాశ, నిస్పృహ, భక్తి, పూజ్య భావాలు పెరుగుతాయి. నరాల సంబంధ వ్యాధులు ఇబ్బంది పెట్టె అవకాశాలున్నాయి. ఇష్టమైన వ్యక్తుల ఎడబాటు, నిర్ణయ సామర్థ్యం లోపించటం.



ద్వితీయ నవమాధిపతియైన కుజుడు కన్యరాశియందు జూలై 12 దాకా ఉండుట వలన భాగస్వాములతోను తండ్రి సంబంధించిన విషయాలలోను, కుటుంబానికి సంబంధించి కొంత చికాకులు కలుగుతాయి, మాట పట్టింపులు పెరగటం, ధనానికి సంబంధించి చికాకులు, ఉన్నత విద్య ప్రయత్నంలో అవరోధాలు ఎదుర్కోంటారు. పౌరుష పదజాలం ఉపయోగిస్తారు. వృత్తిలో బాధ్యతలు పెరుగుతాయి.

కుజుడు అష్టమరాశి అయిన తులారాశియందు సెప్టెంబర్ 6 దాకా ఉండుటవలన వాహన చోదకులు ప్రయాణంలో అప్రమత్తంగా ఉండాలి, దగ్గరి ప్రయాణాలలో జాగ్రత్తలు వహించాలి. కుటుంబానికి గాని ధనానికి సంబంధించి గాని, తండ్రిగారి విషయంలో గాని, ఆచీ తూచి ప్రవర్తించాలి, వృత్తిలో అదనపు బాధ్యతలు పెరుగుతాయి. కుటుంబ పరంగా ఆకస్మిక ధనలాభం, మిత్రులు, అన్నదమ్ములతో విభేదాలకి అవకాశము, తండ్రిగారికి వైద్యపరమైన ఖర్చు, సాహస వృత్తులలో వుండేవారు, ఎలక్ట్రిక్ పనులు చేసేవారు తగిన జాగ్రత్తలు తీసుకొనవలెను. అష్టమ స్థానములో కుజుడు నడిచే సమయంలో మంచి పరిహారాలు పాటించినట్లయితే ఆందోళన చెందవలసిన అవసరం లేదు.

కుజుడు నవమ స్థానమైన వృశ్చికంలో అక్టోబర్ 18 దాకా ఉండుట వలన దూర ప్రయాణాలకి అవకాశాలు, రాజకీయ నాయకుల ప్రోత్సాహం పెద్దవారితో కలసి నూతన వ్యవహారాలకి అగ్రిమెంట్స్‌కి అవకాశము, తల్లికి సంబంధించిన ఖర్చు స్థిరాస్తి పెట్టుబడులు ఋణాలు పొందటం. కుజుడు దశమ స్థానము అయిన ధనుసురాశియందు నవంబర్ 27 దాకా వృత్తి పరంగా బాధ్యతలు తీసుకొంటారు. మీ సంతానానికి కూడ వృత్తి ఏర్పడే అవకాశము వేగంగా నూతన కార్యక్రమాలు ప్రారంభిస్తారు. తండ్రి సంబంధించిన ఆదాయము పెరుగుదల, కుటుంబంలో ఒకరికి హోదా పెరగటం వుంటుంది. భూములు స్థిరాస్తులు కొత్త వెంచర్లు కొత్త ఆలోచనలు చేస్తారు, పిల్లల సహకరిస్తారు.

కుజుడు లాభస్థానమైన మకరరాశి (ఉచ్చ)లో జనవరి 4 దాకా ఉండుట వలన అధిక మొత్తంలో ధనం చేకూరుతుంది. సంతానానికి సంబంధించి విద్యపరంగా మంచి అవకాశాలు వస్తాయి. మీ మాటవల్ల కుటుంబం వల్ల చాలా లాభసాటిగా ఉంటుంది. రోగాల నుంచి ఋణాల నుంచి ఉపశమనము లభిస్తుంది. పోటీలో విజయం పొందుతారు. కుటుంబంలో వ్యక్తికి పోటీ పరీక్షలలో ఆశించిన అభివృద్ధి వస్తుంది.

కుజుడు వ్యయ స్థానము అయిన కుంభరాశియందు ఫిబ్రవరి 12 దాకా ఉండుట వలన అప్పులు తీర్చే ప్రయత్నాలు చేస్తారు. స్థిరాస్థి కొనుగోలు ప్రయత్నాలు అన్నదమ్ములకి ఆర్థిక సహాయ సహకారాలు అందిస్తారు. వైద్య పరమైన ఖర్చులు, లీగల్ ఖర్చులు కూడా ఉంటాయి. భూమి అభివృద్ధికై కృషి చేస్తారు. ఋణాలు పెట్టుబడులకి అవకాశం, న్యాయపరమైన అంశాలలో శత్రువుల పై కేసులు వేయటం, మిత్రులకి కూడా ఖర్చు పెట్టవలసిన పరిస్థితి రావటం జరుగుతుంది.

కుజుడు రాశిలో ప్రవేశించటం ఫిబ్రవరి 12 నుండి మార్చిదాకా వలన సాహసమైన నిర్ణయాలు తీసుకుంటారు, కోపం పెరుగుతుంది, తలపెట్టే కార్యక్రమాలు దీక్షగా నెరవేరుస్తారు. వాహనాలకై ధనం వెచ్చిస్తారు, తండ్రి నూతన ఆలోచనలకి స్వీకారం చుడతారు.

## మీన రాశి - నెలవారీ ఫలితములు

**ఏప్రిల్ 1-7 :** శత్రువులపై విజయము, స్థిరాస్తులకై పెట్టుబడి పెడతారు, విద్యార్థులకి ఉన్నత విద్యావకాశాలు, గృహములో శుభకార్యాలు, నిరుద్యోగులకు నూతన ఉపాధి అవకాశాలు, స్థిరాస్థులకై పెట్టుబడి, మిత్రుల కోసము దీర్ఘకాలిక పెట్టుబడి, వృత్తిలో అభివృద్ధికి ఆటంకాలు వుంటాయి.

**ఏప్రిల్ 8-15 :** భాగస్థులలో విభేదాలు, వ్యాపారాభివృద్ధికి ప్రయత్నాలు, ఆత్మీయుల కలయిక, మనసుకి కష్టం కలిగే వార్తలు వినటము, వాహనాల వలన ఇబ్బందులు, ఆధ్యాత్మిక ప్రసంగాలు చెయ్యటము, విందు, వినోదాలలో పాల్గొనటము, నూతన వ్యక్తులతో పరిచయాలు, జీవిత భాగస్వామికి వృత్తిలో హోదా.

**ఏప్రిల్ 16-22 :** గురువును కలుసుకుంటారు, సత్కరిస్తారు. జీవిత భాగస్వామికి వృత్తికి అభివృద్ధి,

Dr. Edupuganti Padmaja Rani

అనవసర ప్రయాణాలు, వృత్తిలో అడ్డంకులు రహస్యంగా చెడ్డ వ్యక్తులను కలుసుకోవటము, స్త్రీలకు విలువైన కానుకలు ఇవ్వటము, కుటుంబములో వ్యక్తుల మధ్య అవగాహనా రాహిత్యము.

**ఏప్రిల్ 23-30 :** కుటుంబ అవసరాలకి జీవిత భాగస్వామినుండి ఆర్థిక సహాయము, వాక్చాతుర్యంతో కుటుంబ సమస్యలు పరిష్కారము, కంటికి సంబంధ అనారోగ్యము, గృహములో విలువైన వస్తువులు పోవటము, పిల్లల చదువు గురించి ధనము వ్యయము చేయుటము వుంటుంది. ఆశ్రమాలని సందర్శించటము.

**మే 1-7 :** నూతన ఉత్సాహముతో పనులు ప్రారంభము, విలువైన వస్త్రాలు, అలంకరణ వస్తువులు, సువర్ణ ఆభరణాలు సమకూర్పు, న్యాయవాదులకు, ఉపాధ్యాయులకు ఆధ్యాత్మిక రంగము వారికి తగిన గుర్తింపు, అభివృద్ధి వుంటుంది. కుటుంబ ఖర్చులు పెరగటము, ఇరుగుపొరుగు వారితో సత్సంబంధాలుంటాయి.

**మే 8-15 :** కుటుంబ సభ్యుల మధ్య విబేధాలు, వివాహ ప్రయత్నాలు వాయిదా పడటము, నూతన ఒప్పందాలు చేసుకోవటము, ఋణాలు వసూలు కావటము, స్థిరాస్థులభివృద్ధికి కృషి చేయటము, వృత్తిలో అధికశ్రమ, ఆందోళన కలిగించే వార్తలు వినటము.

**మే 16-22 :** విద్యార్థులకి శ్రమకి తగిన గుర్తింపు, క్రొత్త ప్రదేశాలు సందర్శన, వ్యక్తిగత అవసరాలకి సౌకర్యవంతమైన వస్తువులు సమకూర్పు, ఇంటర్వ్యూలు, పోటీలలో విజయము, నూతన ఉద్యోగ ప్రయత్నాలు ఫలింపు, స్వంతఊరిలో తల్లి తరపు బంధువుల కలయిక వుంది.

**మే 23-30 :** నూతన ఉత్సాహంతో క్రొత్త పనులు ప్రారంభము, ఆకస్మిక ధనలాభము, క్రీడాకారులకి ప్రోత్సాహము, నూతన అవకాశాలు, ప్రభుత్వ అధికారుల సహకారము, విద్యార్థులలో సరైన గురువు లభించి, వారు ఉన్నత స్థానాన్ని అలంకరించటము, భార్యభర్తల మధ్య తాత్కాలిక ఎడబాటు.

**జూన్ 1-7 :** ప్రయత్న కార్యక్రమాలు అతి కష్టంగా నెరవేరటం, ఆత్మీయులను కలవటము, ఇన్సూరెన్స్, చిట్స్ ద్వారా రావల్సిన ధనము రావటము, కుటుంబములోని స్త్రీల అనారోగ్య సమస్యలుంటాయి. వ్యాపార ఒప్పందాలు రద్దు కావటము. వ్యక్తిగత సామర్థ్యము పెంచుకొనుటకు, క్రొత్త విద్యలు నేర్చుకొవటము.

**జూన్ 8-15 :** ఆకస్మిక ధనలాభము, కోర్టు సమస్యల నుండి విముక్తి, ముఖ్యమైన కార్యక్రమాలు పనులు వాయిదా, వృత్తులో మార్పుకి చేయు ప్రయత్నాలు ఫలించుట, వ్యాపార భాగస్వామితో మాట పట్టింపులు, ఆధిపత్య చెలాయింపుకి ప్రయత్నాలు దీర్ఘకాలిక వ్యాధులతో ఇబ్బందులు, ఔషధసేవలు.

**జూన్ 16-22 :** పిల్లల నుంచి ఆర్థిక సహకారము, మనసులోని కోరికలు ఫలించటము, తల్లి తరపు బంధువుల సహకారము, కుటుంబ అవసరాలకి విలువైన వస్తువులు కానుకగా రావటము, విద్యార్థులు విద్యలో అభివృద్ధి, తల్లిగారికి అనారోగ్యము, రహస్య పెట్టుబడులు, ఖర్చులు.

**జూన్ 23-30 :** వృత్తిలో మార్పులు, ఉద్యోగస్తులకి ట్రాన్స్‌ఫర్‌లు కుటుంబానికి దూరంగా వుండాల్సి రావటము, ప్రయాణాలలో నష్టాలు, ఇబ్బందులు, నిందలు, నేరారోపణలు, ఇరుగుపొరుగుతో చికాకులు, ధననష్టము వుంటుంది. దైవభక్తి పెరగటము, పిల్లల విషయములో శుభవార్తలుంటాయి. తలపెట్టిన కార్యక్రమాలు ఆలస్యం కావటము.

**జూలై 1-7 :** ఆధ్యాత్మిక ప్రసంగాలు చేస్తారు, ఇతరుల అభివృద్ధికి ప్రయత్నము చేస్తారు. పిల్లలకి నూతన ఉద్యోగ అవకాశాలుంటాయి. స్థిరాస్థులపై కోర్టు సమస్యలు, సంతానము ఆశించే విద్యార్థులు శుభవార్త శ్రవణములుంటాయి. నమ్మిన వారివలన మోసము జరగుతుంది, చెడ్డ వ్యక్తులని ఆశ్రయించటము వుంటుంది.

**జూలై 8-15 :** వృత్తులో మార్పు అభివృద్ధి, కుటుంబ సభ్యుల మధ్య ఎడబాటు, దైవసంబంధ కార్యక్రమాల్లో పాల్గొంటారు, ఆధ్యాత్మిక ప్రసంగాలు చేస్తారు. నూతనవ్యక్తులతో పరిచయాలు, వాహనాలు మరమ్మత్తు, భాగస్థుల మధ్య తగవులు, పరిష్కారమునకు ప్రయత్నాలు, సంతానము నుండి ఆర్థిక సహకారముంటుంది.



**జూలై 16-22 :** నూతన ఉత్సాహంతో పనులు ప్రారంభిస్తారు, గృహములో శుభకార్యలు నిర్వహిస్తారు. దైవభక్తి పెరుగుతుంది. వ్యక్తిగత అలవాట్లలో మార్పులుంటాయి. శరీర పోషణకై శ్రద్ధ తగ్గుతుంది. జీవితంపై అనాసక్తి వైరాగ్యము, జీవిత భాగస్వామితో ఎడబాటు, జీవిత భాగస్వామి ప్రవర్తనలో మార్పు మీలో ఆందోళనకి దారీ తీస్తుంది.

**జూలై 23-30 :** పిల్లల అభివృద్ధికి శుభవార్తలు వింటారు. రహస్య ఆదాయము, భాగస్థులతో సెటిల్‌మెంట్ స్థిరాస్థుల విషయములో ఒక ఆలోచనకి రావటము, గృహ అవసరాలకి విలువైన వస్తువుల సమకూర్పు, అనారోగ్య సమస్యలు, ఉపవాసాల వలన మనసులో కలత, మనిషి దుఖించే అవకాశాలు.

**ఆగస్టు 1-7 :** వారసత్వంగా రావల్సిన ఆస్తులు వస్తాయి, దైవభక్తి పెరుగుతుంది. పుణ్యకార్యక్రమాలలో పాల్గొంటారు, వృత్తిలో అభివృద్ధికరమైన మార్పులు వస్తాయి. నిరుద్యోగులకు నూతన ఉద్యోగ అవకాశాలుంటాయి. అనుకోని సంఘటనలుంటాయి. వాహనప్రయాణము చేసేవారు మెలకువగా వుండటము మంచిది.

**ఆగస్టు 8-15 :** విద్యార్థులకి చదువులో గుర్తింపు, అభివృద్ధి, వ్యక్తిగత సామర్థ్యము, తెలివి తేటలకి గుర్తింపు, వృత్తులో అదనపు బాధ్యతలు, ఆత్మీయులని కలుసుకోవటము, ప్రేమికులు వివాహ విషయములో ఒక అంగీకారానికి రావటము, పిల్లల విషయం శుభవార్తలు వింటారు. ఆనందాన్కి లోనవుతారు.

**ఆగస్టు 16-22 :** నటులు, కళాకారులకి ప్రతిభకు తగిన గుర్తింపు, నూతన అవకాశాలు కుటుంబ అవసరాలకి పిల్లల నుండి ఆర్థిక సహకారాలు, స్త్రీలకి ఉద్యోగ అవకాశాలు భార్య భర్తల మధ్య ఎడబాటు, ఇతరుల మాటలు నమ్మి మోసపోవటము, గతములో చేసిన పొరపాట్లు సరిదిద్దుకునే ప్రయత్నాలు.

**ఆగస్టు 23-30 :** ఇతరుల మాట విని జీవిత భాగస్వామిని అపార్థము చేసుకోవటము, తల్లితరపు బంధువులతో విబేధాలు, విందు, వినోదాల్లో పాల్గొనటము, మీలో ఉన్న ప్రతిభకు గుర్తింపు, మనసుకి కష్టము కలిగించే వార్తలు వినటము, ఆకస్మిక ధనలాభము, అధికారులతో విరోధాలు.

**సెప్టెంబర్ 1-7 :** పుణ్యకార్యక్రమాలలో పాల్గొనటం పుణ్యక్షేత్ర సందర్శన, స్థిరాస్థులపై ఆదాయము, వృత్తిలో అభివృద్ధి. సంతానములో ఒకరికి ఉద్యోగావకాశములు, అత్తవారి తరపు బంధువులతో విబేధాలు, అధికారంలో వున్న స్త్రీలతో ఇబ్బందులుంటాయి.

**సెప్టెంబర్ 8-15 :** పిల్లల ఉన్నత విద్యకు కావల్సిన ఏర్పాట్లుంటాయి. షేర్స్, మొదలయిన వానిలో పెట్టుబడులు కోర్టు సమస్యలు పరిష్కారము, కుటుంబ గౌరవము పెరగటము, క్రొత్త పరిచయాలు విలువైన వస్తువులు పోగొట్టుకొనుట, వృత్తిలో నిందలుంటాయి.

**సెప్టెంబర్ 16-22 :** మంచి కార్యక్రమాలకి సహకరించటం, అనారోగ్య సమస్యలు తల్లితరపు బంధువులను కలుసుకోవటం, వృత్తిలో మార్పుకి ప్రయత్నం. భాగస్థుల చేతిలో మోసము, శత్రువులపై విజయము, స్త్రీలకు ఉద్యోగ అవకాశాలు, ఆందోళన కలిగించే వార్తలు వినటము. పిల్లల విషయంలో శుభవార్తలు వినటం.

**సెప్టెంబర్ 23-30 :** స్థిరాస్తులకై ఆదాయము లభ్యము వాని విలువ పెరుగుతుంది. జీవిత భాగస్వామి ప్రవర్తనలో మార్పు, భాగస్తులుతో పేచీలు, ఎడబాటులు, వారితో ఒప్పందాలు రద్దు చేసుకోవటము, కవులకు కళాకారులకి ఆధ్యాత్మికులకి, ఉపాధ్యాయులకి ప్రతిభకు తగిన గుర్తింపు, క్రొత్త విషయాలు తెలుసుకోవటము.

**అక్టోబర్ 1-7 :** వృత్తిలో అభివృద్ధి మార్పులు, చెడ్డవారితో పరిచయాలు ఇతరుల జోక్యం, జీవిత భాగస్వామితో తగాదులు, మాతృ వర్గీయులతో తోడ్పాటు, గౌరముంటుంది. పేరు ప్రతిష్టలకు భంగము, వ్యక్తిగత అలవాట్ల వలన పేరు ప్రతిష్టలకి భంగము ఆరోగ్య ఇబ్బందులుంటాయి. జాగ్రత్తగా వుండటం మంచిది.

**అక్టోబర్ 8-15 :** మీలో వున్న తెలివికి తగిన గుర్తింపు, దైవభక్తి పెరుగుతుంది. సంతానం కోరుకునే దంపతులకు శుభవార్తలు వింటారు. స్థిరాస్థులు కొనుగోలు ప్రయత్నాలు చేస్తారు. చెడ్డ



Dr. Edupuganti Padma Ja Rani

వ్యక్తుల పరిచయము వలన కుటుంబంలో చెడ్డపేరు, పేరు ప్రతిష్టలకి భంగము, చికాకులు ఎక్కువగా వుంటాయి.

**అక్టోబర్ 16-22 :** విద్యార్థులకి దూరప్రాంతములో ఉద్యోగావకాశములు, ఉద్యోగస్థులకి ట్రాన్స్‌ఫర్‌లు మార్పులు, వ్యాపారభివృద్ధికి మేధావులతో చర్చలు, వారి సలహాలు స్వీకరించటం వుంటుంది. రాజకీయ నాయకులకి గుర్తింపు, తండ్రితరపు నుండి ఆర్థిక సహకారము, వృత్తిరీత్యా అధిక ప్రయాణాలుంటాయి.

**అక్టోబర్ 23-30 :** వృత్తిలో ఇతరులపై ఆధిపత్యము వహించటము, స్త్రీలతో విరోధములుంటాయి. ఆకస్మిక ధననష్టము, చెడ్డవార్తలు వినటము, వృధా ప్రయాణములు అనవసర వ్యక్తులని కలుసుకోవటము, ముఖ్యమైన పనులు వాయిదా పడటము, తల్లిగారికి అనారోగ్యముగా వుంటుంది.

**నవంబర్ 1-7 :** పిల్లల ఉన్నత విద్యకు ఏర్పాట్లు, భార్యతో విబేధాలు, మనస్పర్ధలుంటాయి. ప్రభుత్వ అధికారులలో వ్యతిరేకత, వృత్తిలో నిందలు, ప్రయాణాలలో ఇబ్బందులుంటాయి. వాహనాలతో సమస్యలు, ఆర్థిక పరమైన సమస్యలు పుణ్యకార్యక్రమాలలో పాల్గొనటము వుంటుంది.

**నవంబర్ 8-15 :** వృత్తిలో పేరు ప్రతిష్టలు, అధిక శ్రమ వుంటుంది. ఇరుగు పొరుగుతో సత్సంబంధాలు, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు, విలువైన వస్తువులు కానుకగా లభించటము, బంధువుల ఇంట శుభకార్యాలకి హాజరు అవ్వటము, ఆత్మీయుల నుండి శుభవార్త శ్రవణము ఉ ంటుంది.

**నవంబర్ 16-22 :** స్థిరాస్థులలో పెట్టుబడి, తండ్రిగారికి వృత్తిలో ఇబ్బందులు, సమస్యలు, అనవసర ప్రయాణాలు, చెడ్డవ్యక్తులతో పరిచయాలు, క్రొత్త విషయాలు తెలుసుకోవటం, శుభవార్తలు వినటము దూరప్రాంతాన్కి కావల్సిన ఏర్పాటు చేయటము.

**నవంబర్ 23-30 :** వృత్తిలో అభివృద్ధి, ఆకస్మిక మార్పులు, జీవిత భాగస్వామికి నూతన ఉద్యోగ అవకాశాలు, పుణ్య, సేవా కార్యక్రమాలలో పాల్గొనటము, మంచి పనులు సహకారము, అధికారులు, గురువుల సత్కారము, పిల్లలకి ఉద్యోగావకాశాలు, సంతానాన్కి శుభవార్తలుంటాయి.

**డిసెంబర్ 1-7 :** ఆధ్యాత్మిక ప్రసంగాలు, గురువులు మేధావులని కలవటం, వారి దీవెనలు తీసుకోవటము, కుటుంబ ఆదాయము పెరుగుతుంది. దూరప్రాంతాల్లో ఉన్నత విద్యావకాశాలుంటాయి. పేరు ప్రతిష్టలు పెరుగుతాయి. గురువులను సత్కరిస్తారు. తండ్రిగా హోదా పెరుగుతుంది.

**డిసెంబర్ 8-15 :** జీవిత భాగస్వామికి వృత్తిలో హోదా, గౌరవము పెరుగుతాయి. విద్యార్థులకి, నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు, వృత్తిలో తాత్కాలిక అభివృద్ధి, కుటుంబాన్కి ఆర్థికసహకారము, గృహములో శుభకార్యాలు చెయ్యటము, తల్లిగారికి విలువైన వస్తువులు కానుకగా ఇస్తారు.

**డిసెంబర్ 16-22 :** దైవభక్తి పెరుగుతుంది, మంచి కార్యక్రమాలను ప్రోత్సహిస్తారు, జీవిత భాగస్వామితో అంగీకారాన్కి వస్తారు, చెడ్డవ్యక్తులకి అలవాట్లకి దూరంగా వుండే ప్రయత్నాలు చేస్తారు. వృత్తిలో అధికారులు సహకరిస్తారు.

**డిసెంబర్ 23-30 :** ఆకస్మిక ధనలాభము, అక్రమ సంపాదన, సంతానమునకు దూరప్రాంతముల ఉద్యోగావకాశములు నూతన వ్యాపార ఒప్పందాలు, అదనపు ఆదాయానికి ప్రయత్నాలు, తండ్రిగారి నుండి సలహాలు సూచనలు స్వీకరిస్తారు. పుణ్యక్షేత్ర సందర్శనలు.

**జనవరి 2015, 1-7 :** స్థిరాస్థులపై ఆదాయము పెరుగుతుంది, దూరప్రాంతములో ఉన్న మిత్రుల శుభవార్తలు వింటారు. జీవిత భాగస్వామి నుంచి ఆర్థిక సహకారము, దీర్ఘకాలిక పెట్టుబడులు లభిస్తాయి. ఇరుగుపొరుగుతో సత్సంబంధాలు, బంధువులతో, స్నేహితులతో కలసి విందు వినోదాలలో పాల్గొనటము.

**జనవరి 8-15 :** వ్యక్తిగత శ్రద్ధ తగ్గుతుంది. మెడిటేషన్, యోగా వంటి విద్యలు నేర్చుకుంటారు. శరీర బరువుని నియంత్రించుకునే ప్రయత్నాలు చేస్తారు. కుటుంబంలో శుభకార్యాలు, ధనము వ్యయము చేస్తారు. విద్యార్థులు విద్యలో అనుకున్న గమ్యము చేరుకుంటారు. పూజ్యులు గౌరవనీయులైన వ్యక్తుల్ని కలుసుకుంటారు.





**జనవరి 16-22 :** మీ కుటుంబంలో ఒకరు దూరప్రాంత ప్రయాణము చేస్తారు. వృత్తిలో మార్పుకై చేయు ప్రయత్నాలు ఫలిస్తాయి. జీవిత భాగస్వామితో సమస్యలు, సర్దుబాటు అవుతాయి. తండ్రిగారికి వృత్తిలో అభివృద్ధి, పేరు ప్రతిష్టలు పెరుగుతాయి. సంతోషకరమైన వార్తలు వింటారు.

**జనవరి 23-30 :** దీర్ఘకాలిక పెట్టుబడులు పెడతారు, మిత్రుల సహకరిస్తారు, ఋణాలు వసూలు అవుతాయి, ఆర్థికావసరాలకి జీవిత భాగస్వామి తోడ్పడుతుంది. తల్లిగారి బంధువు వైపు నుండి రావల్సిన ధనము వస్తుంది. శుభకార్య ప్రయత్నాలు ఫలిస్తాయి. నూతన వస్తు వాహనాలు సమకూర్చుకుంటారు.

**ఫిబ్రవరి 1-7 :** నూతన ఒప్పందాలు లభిస్తాయి, జీవిత భాగస్వామికి నూతన ఉపాధి అవకాశాలు, తల్లితరపు బంధువుల కలయిక, దూరప్రాంతములో శుభకార్యాలకి హాజరు అవుతారు. పుణ్యకార్యక్రమాలకి, స్నేహితులకి ధనము ఖర్చుంటుంది. చెడ్డ అలవాట్లు, స్నేహితులు దూరంగా వుండే ప్రయత్నాలు.

**ఫిబ్రవరి 8-15 :** నూతన వస్తువాహనాలు సమకూర్పు, స్త్రీలకి విలువైన కానుకలు సమర్పిస్తారు, ప్రేమికుల మధ్య ఎడబాటు, మనస్పర్ధలుంటాయి, సమయానికి తగిన ధనము లేక ముఖ్యమైన పనులు వాయిదా ఋణ ప్రయత్నాలు వాయిదా పడటము, చెడ్డ వ్యక్తులతో పరిచయాలు పెంచుకుంటారు.

**ఫిబ్రవరి 16-22 :** నూతన ఉత్సాహంతో కొత్త పనులు ప్రారంభము, వ్యక్తిగత అవసరాలకి, ఆడంబరాలకి ధనము వ్యయము, నూతన అలంకరణ వస్తువులు సమకూర్పు, ప్రభుత్వానికి చెల్లించే పన్నులు, ఫీజులు చెల్లింపు సంతానం నుండి, భాగస్వామి నుండి. ఆర్థిక సహకారము, ప్రోత్సాహము లభిస్తుంది.

**ఫిబ్రవరి 23-30 :** వ్యక్తిగత సామర్థ్యము పెరుగుతుంది. పోటీ దారులపై విజయము లభిస్తుంది. పిల్లల విషయములో శుభవార్తలు, ఇరుగుపొరుగుతో సత్సంబంధాలు, మేధావులు గురువుల సలహాలు స్వీకరిస్తారు. వైద్యపరమైన ఖర్చులు చెల్లిస్తారు.

**మార్చి 1-7 :** మీ అభివృద్ధిని చూసి ఇతరులు అసూయ పడతారు, నిరుద్యోగులకి నూతన అవకాశాలు విద్యార్థులకి శ్రమకి తగిన గుర్తింపు, ప్రోత్సాహము లభ్యము. స్థిరాస్థులపై ఆదాయము లభ్యము, తండ్రిగారి ఆరోగ్యము జాగ్రత్త, ఋణాలు తీర్చే ప్రయత్నాలు చేస్తారు, మేధావుల సలహాలు స్వీకరిస్తారు.

**మార్చి 8-15 :** ఆత్మీయులను కలుసుకుంటారు, కళాకారులకి ప్రోత్సాహకరంగా వుంటుంది. నూతన అలంకార వస్తువులు సమకూర్పు, నడవడివలె మార్పు వస్తుంది, మీ పిల్లలభివృద్ధి మీకు గర్వకారణము అవుతుంది. స్థిరాస్థులపై ఆదాయము లభ్యము.

**మార్చి 16-22 :** విదేశాలలో వున్న మిత్రుల సహకారము, ప్రోత్సాహము వుంటాయి. జీవిత భాగస్వామి సహకారము, ఆకస్మిక ధనలాభము, స్థిరాస్థులపై పెట్టుబడి, కుటుంబంలో శుభకార్యక్రమాలు, పిల్లలనుండి ఆర్థిక సహకారము, సంతానము విషయములో శుభకార్యాలు, జీవిత భాగస్వామితో చికాకులు.

**పరిహారాలు** : *అనాథ శరణాలయాల అభివృద్ధికి శక్తికొలది విరాళము చేయుట, శనివారం రోజు శనిగ్రహమునకు 800 గ్రా॥ నల్లనువ్వుల నూనెతో అభిషేకం, విష్ణు సహస్రనామ పారాయణం, దగ్గరలో ఉన్న పుణ్యనదిలో స్నానం చేయుట, వృద్ధులైన స్త్రీలకు సేవ చేయుట, వారికి కావలసిన వస్తువులను దానం చేయుట, విష్ణు సహస్రనామ పారాయణం. లగ్న, వ్యయ, అష్టమ స్థానాలలో కుజ సంచార సమయములలో సుబ్రహ్మణ్య స్వామికి పాలాభిషేకము మరియు హనుమంతునికి ఆకుపూజ, వడమాల అవసరం.*

**గమనిక :** గోచార రీత్యా రాశి ఫలములు అశుభముగా వుండి, దోషములు వున్నప్పటికీ, మీ జననకాల దశాఫలములు శుభముగా వుంటే, రాశి ప్రస్తుత అశుభ ఫలాలు స్వల్పంగా జరుగును. చిన్నచిన్న పరిహారాలు పాటించి, శుభఫలితాలను పొందగలరు.

Dr. Edupuganti Padmaja Rani